శ్రీ

మహాభారతము

వచనము

శల్యపర్వము



ఇది
శ్రీ మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రి గారిచే
వ్రాయబడి
శ్రీ జయంతి జగన్నాథశాస్త్రి గారిచే
సంస్కరింపఁబడినది.



ప్రకాశకులు :
కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,
రాజమండ్రి.

 1976 [వెల 5.00

ముద్రణ:
శ్రీకొండపల్లి ముద్రాక్షరశాల,
రాజమండ్రి.

విషయసూచిక

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

శ్రీ

మ హా భా ర త ము



వ చ న ము

శ ల్య ప ర్వ ము

దేవా! భూరిహారనాథా! జనమేజయమహారాజు వైశంపాయన మునీంద్రుని జూచి యిట్లనెను. కర్ణుడీవిధముగా చచ్చిపోయిన పిమ్మట దుర్యోధనుడు మిగిలిన స్వల్పసైన్యముతో పాండవులను ఏమి చేసెనో చెప్పుము. వైశంపాయనమునీంద్రా! కౌరవపాండవ చరిత్రను నీవు చెప్పగా యిప్పటివరకు వింటిని. నామనస్సుపరమసంతోషమును పొందియున్నది. ఆ కౌరవ పాండవులు కర్ణుడు చచ్చినపిమ్మట ఎట్లు ప్రవర్తించిరో చెప్పుము. అని జనమేజయ మహారాజడుగగా వైశంపాయన మునీంద్రు డిట్లనెను.

జనమేజయమహారాజా! కర్ణుడుచచ్చినపిమ్మట దుర్యోధనుడు చావగా మిగిలినరాజులను నడపించుకొని కొంచెముసైన్యముతో తన శిబిరమునకు వెళ్ళెను. అంతటమిత్రులుకృపాచార్యుగాదుర్యోధనుడు దుఃఖమునువిడిచి అధికోత్సాహముగలవాడై శల్యునకు సేనాధిపత్యము నిచ్చెను. ఆరాత్రి యచ్చటగడిపి తెల్లవారినపిమ్మట గల బలములను నడిపించుకొని యుద్ధభూమికి వెళ్ళెను. పాండవులును తమ సైన్యములను తీసుకొని యుద్ధమునకు వచ్చిరి. రెండుపక్షములవారికిని దేవరాక్షసులకుజరిగిన యుద్ధమువంటి గొప్పయుద్ధముజరిగెను. ఆ మధ్యాహ్న కాలమందు కౌరవసేనాపతియగు శల్యుడు ధర్మరాజుచేత చచ్చెను

పిమ్మటదుర్యోధనుని సైనికులును, స్నేహితులును, చుట్టములును అంద రును చచ్చిరి. అంతటదుర్యోధనుడుదీనుడై యుద్ధము చాలించి దుః ఖించుచు, ఒక్కడేతొలగిపారిపోయి ఒకసరస్సునందుదాగియుండెను. విజయమునుబొందిన పాండవులు దుర్యోధనుడు దాగియున్న స్థలము నెరిగి అక్కడికివెళ్ళి చుట్టుకొని దుర్యోధనుని యుద్ధమునకు బిలిచిరి. దుర్యోధనుడు భీమునితోగదాయుద్ధముచేసి చాలసేపుపోరాడి ప్రొద్దు పడమటిదిశనువాలినపుడు భీమునిగదదెబ్బచేత తొడలువిరిగి పడెను. ఆరాత్రి అశ్వత్థామ, కృపాచార్య, కృతవర్మలను సహాయముగా చేసి కొని ధర్మరాజుయొక్క శిబిరములోప్రవేశించి శేషించినపాండవసైన్య ములను చంపివేసెను. మరునాడుమధ్యాహ్నమునకు సంజయుడు కురు క్షేత్రమునుండి హస్తినాపురమునకువచ్చెను. ఆ వచ్చునపుడు సంజ యుడు రెండుచేతులను పైకెత్తి వెక్కివెక్కి ఏడ్చుచు కాళ్ళుతడబడు చుండగానడచుచు హస్తినాపురములో రాజమార్గమునవచ్చుచుతనకు గనబడిన జనులనుచూచి హా! దుర్యోధనా! హా! దుర్యోధనా! యని తలచుచు గద్గదకంఠధ్వనితో యేడ్చుచు నిట్లనిచెప్పసాగెను. ఆహా! దుర్యోధనమహారాజు జనుల నేత్రములకు ఆనందమునుకలిగించు రాజ చంద్రుడు. అట్టిదుర్యోధనమహారాజు నీచమైనమరణమునుపొందెను. అని సంజయుడు రాజమార్గమందు చెప్పుచు తనలోతాను దైన్య మును పొందుచు వచ్చుచుండెను.

జనమేజయమహారాజా! సంజయుడు యిట్లువచ్చిధృతరాష్ట్రుని గృహములోప్రవేశించెను. ఆగృహమునకు లోపలకొలువునందుధృత రాష్ట్రుడుండెను. అతని దగ్గర గాంధారియు, అతని కోడండ్రును విదు రుడును, తగినబంధువులునుచుట్టుకొనియుండిరి. ధృతరాష్ట్రుడు కర్ణుడు తేఘంధ్రుడవిచారించుచుతల్లడిల్లుచుండెను. అధృతరాష్ట్రుని సంజయుడు చూచిగద్గదస్వరంతోతననుధృతరాష్ట్రునకుతెల్పుకొనిదగ్గరకుపోయెను.

సంజయుడు ధృతరాష్ట్రుని పాదములకు నమస్కరించి, పెద్దగా నేడ్చుచు యిట్లనిచెప్పెను. ధృతరాష్ట్రమహారాజా! ఆరాత్రికాలమున నేనిక్కడకువచ్చి కర్ణునియుద్ధమంతయు చెప్పితిని. ఆ మఱునాటి ఉదయకాలమందు నేను యుద్ధభూమికి వెళ్ళి యుద్ధపరిసమాప్తిని చూచివచ్చినాను. ముఖ్యములైన మాటలను చెప్పెదను వినుము. మహారాజా! యుద్ధమందు శల్యుడు చచ్చెను. శకుని చచ్చెను. ఉలూకుడు ప్రాణములు విడిచెను. సంశప్తకులందరును పరలోకగతులైరి. మన కౌరవ పక్షమందుగల కాంభోజదేశపు సైన్యములన్నియు నశించెను. కురుకుమారులందరును యుద్ధమందు చచ్చిరి. కర్ణుని కుమారులందరును చచ్చిరి. భీముని ప్రతిజ్ఞ తప్పకుండ భీమునిగదచేత దుర్యోధనమహారాజు తొడలువిరిగి పడిచచ్చెను. ఇట్లు మనవారందరును చచ్చిరి. పాండవపక్షమందు ధృష్టద్యుమ్న, శిఖండి ఉత్తమౌజ, యుధామన్యులు మొదలగు పాంచాలు లందరును చచ్చిరి. పాండవపక్షమందుగల మిగిలియున్న చేది, మత్స్య. ప్రభద్రక దేశముల బలము లన్నియు చచ్చిపోయెను.

ద్రౌపదీపుత్రులైదుగురును పాండవపక్షమందుగలసకల రథములును, ఏనుగులును, గుఱ్ఱములును, భటులును అన్నియు దైవాధీనము వలన చచ్చిపోయెను. ధృతరాష్ట్ర మహారాజా! యిట్లు కౌరవ శిబిరమందును, పాండవశిబిరమందును దైవవశమువలన సకలసైన్యములును నశించెను. మనపక్షమందుండు వారిలో కృపాచార్య కృతవర్మ అశ్వత్థాములు ముగ్గురును బ్రతికియున్నారు. పాండవపక్షమందుండువారిలో పాండవులైదుగురును కృష్ణ, సాత్యకులిద్దరును నీకొడుకగు యుయుత్సుడును యీ ఎనమండ్రును బ్రతికియున్నారు. ఇట్లు మనకౌరవులయొక్క పదునొకండు అక్షౌహిణులసైన్యములును, పాండవుల ఏడుక్షౌహిణుల సైన్యములును దుర్యోధనుని సకలభూమికి ప్రభువునిగా చేయుటకును దుర్యోధనుని చంపుటకు పూని యుద్ధముచేసెను. కాలపరిపక్వమైనందున ఆపదునెనిమిది అక్షౌహిణుల సైన్యములును నిశ్శేషముగా

వచ్చెను. అని సంజయుడు చెప్పగా ధృతరాష్ట్రుడామాటలువిని మూర్ఛిల్లెను. విదురుడు దుఃఖముచేత బుద్ధి నశించినదగు లేనివాడై క్రిందవ్రాలెను. గాంధారీదేవియు, ధృతరాష్ట్రుని కోడండ్రును స్మృతి దప్పి భూమిమీదపడిరి. తక్కిన బంధు జనులందరును నిశ్చేష్టితులై చిత్రపుబొమ్మలవలె నిలిచియుండిరి. సంజయుని ప్రయత్నమువలన వారందరును తెలివి తెచ్చుకొనిరి.

ధృతరాష్ట్రుడు పలుదిక్కులకు ముఖమును త్రిప్పి దేహము వణకుచుండగా విదురునుద్దేశించి యిట్లనెను. విదురుడా! నేను పుత్రులు లేనివాడను. దిక్కులేనివాడను అయితిని. నేనిట్టివానని ఇప్పుడు తెలుసుకొంటిని నీవు నా తమ్ముడవు నీవే నాకు గతి అని ధృతరాష్ట్రుడు విదురుని ఉద్దేశించి చెప్పుచు మరల మూర్ఛనొందెను. అంత విదురుడు స్త్రీజనులును చల్లని నీరు తెచ్చి ధృతరాష్ట్రుని దేహముమీద చల్లిరి. మృదువులైన వింజామరలచేత విసరిరి. అంతట కొంతసేపటికి ధృతరాష్ట్రుడు మూర్ఛనుండి తేరెను. ధృతరాష్ట్రుడు లేచి కూర్చుండి కుండలోనుండు పామువలె నిట్టూర్పులు విడుచుచు ఊరకుండెను. అక్కడుండు స్త్రీలందరును సంజయుడును ధృతరాష్ట్రుని చూచి ఏడ్చిరి. అప్పుడు ధృతరాష్ట్రుడు విదురునితో యిట్లనెను.

విదురుడా! స్త్రీలందరును విచారించుచుండగా వారి దుఃఖమును నివారింప జేయుట మనకు సాధ్యముగాదు. మన కోడండ్రను నీ వదినయగు గాంధారిని, బంధుజనులను వారి వారి గృహములకు పంపుము. ఈ ప్రకారము గద్గదస్వరముతో ధృతరాష్ట్రుడు చెప్పెను. విదురుడు తగురీతిని గృహములకు వెళ్ళుడని స్త్రీలతో చెప్పెను అంతట ఆ స్త్రీలందరును దుఃఖించుచు తిన్నతిన్నగా తమగృహములకు వెళ్ళిరి. పిమ్మట సంజయుడు మిక్కిలి విచారముతో బిగ్గరగా నేడ్చుచు కన్నీరు కార్చుచుండెను. ధృతరాష్ట్రుడు తనకు ఏమిగతియోయని తలచి, మిక్కిలి దుఃఖముచేత చేతులువిదల్చుచు సంజయునితట్టు ముఖముంచి యిట్లనెను.

సంజయా ! పాండవులకు దుర్గుణను చావ లేదనియు, గాంధనంద లేదనియు, నీవు చెప్పితివి. ఈ మాట నీవు చెప్పుటవలన నేను వినినందున విచారముచేత నామనస్సు దహింపబడుచున్నది. నా కొడుకులందరును, యుద్ధమందు చచ్చిరని చెప్పితివి. ఈమాటలను వినియు నామనస్సు వేయి వ్రక్కలు గాకున్నది. అందువలన నామనస్సు వజ్రతుల్యమని తలచెదను. మరియు సంజయా! నాకు కన్నులు లేకున్నను నా కుమారు లందరును బాలక్రీడలచేత విహరింపుచుండగా నాడుచున్నను విని యుంటిని, నాబంధుజను లందరును ఆ సమయమునందు తిరుగులాలన మాటలను వినుచుండగా నా చెవులార విని సంతోషించుచుంటిని. అట్టి నా చెవులు యిప్పుడు గోరవిగాల్చి చిల్లు పడి యున్నవి. అని సంజయునితో ధృతరాష్ట్రుడు చెప్పెను. దుర్యోధనను నుద్దేశించి ధృతరాష్ట్రుండు యిట్లని దుఃఖించెను.

కొడుకా! దుర్యోధనా! యెక్కడ నున్నావు. నన్ను కౌగలించు కొనుము. మీ యమ్మయగు గాంధారిని ఓదార్చుటకు రమ్ము. నేనును గాంధారియు ముసలివారము. నీవు మమ్ముల విడువరాదు. మేమిద్దరము గుడ్డివాండ్రమగుదుము. వగపడ పోగలమా చెప్పుము. మా యిద్దరిని నీవు విచారింపక ఉపేక్షించితివి. నామీద నీకు గల ప్రేమ, దయ ఎక్కడకు పోయెనో తెలియకున్నది. అయ్యో ! కుమారా ! దుర్యోధనా ! సకలరాజులును సేవింపుచుండగా నీవు మిక్కిలి ప్రకాశించితివి. ఇప్పుడొంటరిగా నుంటివిగదా ! అయ్యో దుర్యోధనా ! నీవు మహాబలవంతుడవు. అట్టి నీకు పాండవుల చేత ఆవిధముగా చావు సంభవించెను. నిత్యమువచ్చి భక్తిచేత నన్ను గౌరవించువారు యిక నెవ్వరును లేరుగదా ! యుద్ధ విషయములగు మాటలు వచ్చినపుడు నీవు నాతో యిట్లని చెప్పితివి.

తండ్రీ! ధృతరాష్ట్రమహారాజా! భీష్మ, ద్రోణ, కృపాచార్య, అశ్వత్థామ లుండగా పాండవుల నెదిరింపజాలరు. కర్ణుడొక్కడే పాండవుల నందరిని చంపగలడు. నేనొక్కడనే నా బాణములచేత పాం

డవుల నైదుగురిని చంపెదనని. ధృతరాష్ట్రమహారాజా! యీ చెప్పిన
భీష్మ ద్రోణాదులు కాక బాహ్లీక, భగదత్త, సోమదత్త, భూరి
శ్రవ, శల, శల్య, సైంధవ, విందానువిందులు మొదలుగా అనేకమంది
రథికశ్రేష్ఠులు మన పక్షమందు గలరు. వీరుగాక యోగమున్న దుశ్శా
సనాదులును, కర్ణ, భీష్మ, ద్రోణ, కృపాచార్య, అశ్వత్థామాదులును యుద్ధ
మునకు బలము లేకపోయెను. పాండవు [illegible] గెల్చినారనుచుం
దురు. నా బలములను నీవు నమ్మినావు అని నీవు నాతో చెప్పితివి.
అయ్యో! కుమారా! దుర్యోధనా! నీవిట్లు నాతో చెప్పుటచేత నీ
పరాక్రమములవలన పాండవులు యుద్ధమందు చస్తారని నమ్మితివి. కాని
ఆ పాండవులచేత నీవే యుద్ధమందు చచ్చితివి. కుమారా! దుర్యోధనా
భీష్ముడు సింహమువంటివాడు గాని మనుష్యుడు కాడు. శిఖండి నక్క
వంటివాడు. అర్జునుడు శిఖండిచేత అట్టిభీష్ముని చంపించెను. దైవమునకు
సాధ్యముగాని కార్యమొక్కటియును లేదు. అయ్యో! కుమారా!
దుర్యోధనా! ద్రోణాచార్యుడును భీష్మునివంటివాడే! అట్టి ద్రోణుడు
యుద్ధమందు బలహీనుడై ధృష్టద్యుమ్నునిచేత చచ్చెను అయ్యో
సైంధవుడు మహాబలవంతుడు అతని బలపరాక్రమములు జనులందరును
మిక్కిలి మెచ్చుకొనుచుందురు ఆ సైంధవుడును, పాండవులలో నొకని
నైనను చంపనేరక వ్యర్థముగా చచ్చిపోయెను. మహాబలపరాక్రమ
ములు గల బాహ్లీక సోమదత్తులను పాండవులు అతి సులభముగా
చంపిరి. దైవశక్తి నేమని చెప్పుదుము. అయ్యో! కుమారా! దుర్యోధనా!
నీవు నమ్మిన భూరిశ్రవుడు మహాబలపరాక్రమ శౌర్యవంతుడు. ఆ భూరి
శ్రవుడును యుద్ధమందు చచ్చెను. భగదత్తుడపరిమితమైన బలపరా
క్రమ దివ్యాస్త్ర మహిమగలవాడును. అతడు శత్రువులచేత చచ్చెను.

దుర్యోధనా! నీవు కర్ణుని ముఖ్యముగా నమ్మియుంటివి. ఆ కర్ణుని
పరాక్రమమువలన ఐదుగురు పాండవులలో ఒకడైనను చావలేదు.
శల్యుని బలపరాక్రమములు లోకమంతయు మెచ్చుకొనెను. అతని పరా
క్రమమువలన పాండవులలో ఒకడైనను చచ్చెనని ఒకశుభవార్తయై

నను వినలేదు. మహాత్ములగు కర్ణ శల్యులను ద్రోణులను చంపినట్లు పాండవులు చంపిరి. ఆ పాండవులకు దైవబలమున్నందున జయించిరని తలచెదను. అయ్యో! దుర్యోధనా! హితవులగు దుశ్శాసనాదులను సహాయముగా చేసికొని పాండవులను గెలిచెదనని చెప్పితివి. మీలో ఒక్కనినైనను బ్రతుకనీయక దైవము మిమ్ముల నందరిని నశింపజేసెను. ఇక నేనెవరికి చెప్పుదును? అయ్యో, కుమారా! దుర్యోధనా! భీముడు నీమీదకువచ్చి గదచేత నీ తొడలు విరుగగొట్టగా తొడలువిరిగి క్రింద పడితివి. అప్పుడు నీవేమని తలచితివో తెలియదు. ఓ జనమేజయ మహారాజా! యిట్లు ధృతరాష్ట్రుడు అనేకవిధములుగా దుర్యోధనుని తలచుకొని దుఃఖించి మరియు నిట్లనెను.

సంజయా! భాగ్యసంపన్నులగు వారికి శుభములు కలుగునేగాని పుణ్యము లేని వారికి శుభములు కలుగవుగదా! పాండవులు పుణ్యాత్ములైనందున పాండవులకు సకలశుభములు కలుగగలవు. నా కుమారులు మూర్ఖులును యుద్ధమందు చచ్చిరి. ఇక నేను పాండవులకు దాస్యము చరించెదను. యిదిగాకను అట్లుగాక శూరుడనై సంగ్రామమందు నిలిచి యుంటినని ప్రతిసత్యము మాటలచేత నే భీముడు నన్ను బాధించు చుండును. సంజయా! భీముడు ప్రతినిత్యము దుర్యోధన, దుశ్శాసను లను గురించి చెడుమాటలను పలికి నిత్యము చెప్పినట్లు నాకు దుఃఖము కలిగింపకుండును గనుక యిక నేను వనమునకు వెళ్ళుటయే తగిన కార్యమైయున్నది. అని ధృతరాష్ట్రుడు సంజయునితో చెప్పుచు అత్యంతమైన దుఃఖముగలవాడై నిట్టూర్పులు పెద్దగా విడుచుచు మరల యిట్లనెను. సంజయా! మన దుర్యోధనాదులు, భీష్మ, ద్రోణ, కర్ణులు చచ్చుటకు భయపడక ఎవరియొక్క భుజబలమును నమ్మి యుద్ధము నకు పోయిరో చెప్పుము అని యడిగి దుర్యోధనుని మాత్సర్యమును గ్రహించి యిట్లనెను.

సంజయా! దుర్యోధనుడు అతి మూర్ఖుడనియు, యితని చరిత్రము వలన భూజనుల కందరికిని కీడు కలుగుననియు పూర్వము విదు

రుడు చెప్పియున్నాడు. ఆ విదురుని మాటలను కొందరు మనస్సు నందు నుంచుకొనలేరు. దైవవశమువలన నేనును కుత్సితబుద్ధి గల వాడనై ఆమాటలను మనస్సునందుంచలేకపోతిని. అప్పుడావిదురుడు చెప్పిన మాటలను నేను యోచించి నాగుర్తిని చేసిన యెడల నిప్పుడీ కీడు కలుగదు. [illegible] విధముగా జరుగదుకదా! అది యట్లుండనిమ్ము. నీవు చెప్పిన పిమ్మట మన సైన్యములకు ఎవరు సేనాపతియో చెప్పుము. అర్జునుని భుజబలమును [illegible] బలవంతుడైన శల్యుడు ఏవరిచేత చంపబడెనో చెప్పుము. కౌరవులందరును ఎట్లు చచ్చిరో, చెప్పుము. భీముని గదదెబ్బచేత దుర్యోధనుడు యెట్లుపడెనో చెప్పుము. కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు యీముగ్గురును ఎట్లు బ్రతికిరో, చెప్పుము. పాండవపక్షమందుగల ధృష్టద్యుమ్ను, శిఖండి మొదలగు పాంచాలురు ఎట్లుచచ్చిరో చెప్పుము. పాండవపక్షమందు గల చేది దేశపు బలములును, మత్స్యదేశ బలములును, ప్రభద్రక బలము లును, ఎట్లు చచ్చెనో చెప్పుము. నామనుమలగు ద్రౌపదీపుత్రులెట్లు చచ్చిరో చెప్పుము. పాండవపక్షపు తక్కిన యోధులందరును ఎట్లు చచ్చిరో చెప్పుము. పాండవు లైదుగురును, కృష్ణ సాత్యకులిద్దరును, యుయుత్సుడును, ఏ ప్రకారముగా చావక బ్రతికియుండిరో చెప్పుము. ఈ విషయములన్నియు స్పష్టముగా తెలియజెప్పుము. అని ధృతరాష్ట్రుడడుగగా సంజయుం డిట్లు చెప్పుటకు ప్రారంభించెను.

ధృతరాష్ట్రమహారాజా! కర్ణుడును, కౌరవపక్షపు యుద్ధశూరులును, శౌర్యవంతులగు రాజులును, ఏనుగుల గుంపులును రథసమూహములును, గుఱ్ఱపుదండులును, భటసమూహములును యీమొదలైనవన్నియు అనేకములు కర్ణుడు చావకముందే చచ్చెనని యిదివరకే కర్ణ యుద్ధమును చెప్పినప్పుడు చెప్పితిని. కర్ణుడు పాండవులచేత చచ్చినప్పుడు దుర్యోధనుడు ఓడి స్వల్పసైన్యములతో శిబిరములకు వెళ్ళెను.

అట్లు పారిపోయిన దుర్యోధనుడు తన శిబిరమును చేరక ఒక బయలున నిలిచియుండెను. అశని-చుట్టూను బంధువులును, స్నేహితులును, పరిచారకులును నిలిచియుండిరి. (ఈ విషయము కర్ణుడు చచ్చిన నాటి సాయంకాలమున జరిగెను.)

కృపాచార్యుడు దుర్యోధనునకు హితోపదేశము చేయుట

ధృతరాష్ట్ర మహారాజా! ఆ సమయమున కృపాచార్యుడు దుర్యోధనున కిట్లనెను. దుర్యోధనా! రాజులకు బాగుగ తమకు పుణ్యగతులును కీర్తియు కలుగునని యుద్ధము చేయుదురు. కనుక మీవంటి రాజులు యుద్ధము చేయుటకు తగుదురు. పూర్వము రాజులును యీ ప్రకారమే యుద్ధములను చేసియున్నారు. అయినను నిన్నొక మాట చెప్పెదను. అది నీకు మేలని తోచినయెడల నేను చెప్పినట్లు చేయుము. మేలు కాదని తోచినయెడల నామాట ప్రకారము నీ వాచరింపకుము. కనుక నేను చెప్పు మాటలను చక్కగా వినుము. దుర్యోధనా! భీష్మ, ద్రోణ, కర్ణులు ముగ్గురును మహా పరాక్రమవంతులు, యుద్ధమందు గొప్పసమర్థులు. ధనుర్విద్యయందు గొప్పపండితులు. భీష్మాదులతో సమానులైన అనేకమంది రాజులును యుద్ధమందు చచ్చిరి. ఆ భీష్మ, ద్రోణ, కర్ణులును యుద్ధమందు చచ్చిరి. మన పక్షమందు గొప్ప యుద్ధవీరులందరిని పాండవులు యుద్ధమందు చంపిరి. ఆ పాండవులకు భుజబల దైవబలము లధికముగానున్నవి. అందుచేతనే పాండవులు భీష్మ ద్రోణాదులందరిని గెలిచిరి. మనపక్షమందు గల వీరులందరును యుద్ధమందు చచ్చినందున మన మొకగ్గుడకుకు వచ్చితిమి. శస్త్రాస్త్రముల దెబ్బలచేత మనమందరము నొచ్చితిమి. మనవైపునగల యుద్ధవీరులందరను చచ్చిరి. కంటికి రెప్ప కాపాడినట్లు కృష్ణుడు పాండవులను కాపాడుచున్నందున పాండవులై దుగురును బాధలేక ప్రకాశించుచున్నారు. నాలుగుకొమ్ములుగల యేనుగు జలస్నానలో విహరించునట్లుగా, నాలుగు తెల్లనిగుర్రములుగల రథముచేత అర్జునుడు కౌరవసైన్యములో విహరించుచుండెను. అర్జునుడు మునింతకాడు

వంటివాడు. అర్జునుని క్షురబాణములు గోరులవంటివి. అర్జునుని గాండీవధ్వని సింహముయొక్క కేక వంటిది. అర్జునుడను సింహము కౌరవులను మేకగుంపులను చెండాడును. దుర్యోధనా! అర్జునుడు కార్చిచ్చువంటివాడు. కృష్ణుడు గాలివంటివాడు. కృష్ణుని ప్రేరేపణము చేత అర్జునుడు శత్రుసైన్యమను అడవిని దహించివేయును. అట్టి అర్జునుని తలయెత్తి చూచుట యెవరికిని శక్యము కాదు. ఈ అభిప్రాయము అందరికిని తెలిసియేయున్నది. ద్రోణ, కర్ణ, అశ్వత్థామలు నేనును, శల్యుడు, నీవును నీ తమ్ముడగు దుశ్శాసనుడును, సైంధవుని ప్రాణములను కాపాడదలచి అర్జునునిపైన క్షురబాణములను కురిపితిమి. మన యావచ్ఛక్తిని జూపి, సైంధవుని కాపాడదలచితిమి. అర్జునుడు మనలందరిని అతిక్రమించి తుదకు సైంధవుని ప్రాణములను తీసుకొనెను. ఈ విషయమును యోచించగా, కృష్ణార్జునులు మనుష్యులు కారని తోచుచున్నది. సామాన్య మానవులు సైంధవుని శిరస్సును నరుకజాలరు.

దుర్యోధనా! ఇంతవరకు పాండవులకును, మనకును పదియేను దినములనుండి ఘోరయుద్ధము జరిగెను. మనపక్షమున గల సైనికులందరును అర్జునుని బలమువలన అధికోత్సాహము గలిగి విశ్రాంతితో ప్రకాశించుచు చెక్కు చెదరకయున్నారు. పాండవులకు కోపము గలిగినయెడల మనబలములు [illegible] చందమై యుండగలవు. అట్లుండ మనసైన్య శేషములను అర్జునుడు సులభముగా చంపివేయును. అని కృపాచార్యుడు దుర్యోధనునితో చెప్పి తనను, కృతవర్మ, శల్య, అశ్వత్థామలను [illegible] యిట్లనెను. దుర్యోధనా! అర్జునుడు భీమ సాత్యకులను తన రెండు ప్రక్కలనుంచుకొని వచ్చినయెడల మేము నలుగురము ఒక్కసారే అర్జునుని బాణములకు ఆహారమగుదుము. భీముడు తన ప్రతిజ్ఞలో దుశ్శాసనుని రక్తముద్రాగి ఒక ప్రతిజ్ఞను తీర్చెను. రెండవ ప్రతిజ్ఞను తీర్చుటకు ప్రయత్నింపక మానడు. గనుక మనమిప్పుడు ధర్మరాజుతో పొత్తును

మాటలను చెప్పవలయును. సంధిచేయుట తగియున్నది. ఇది సంధి చేయుటకు తగుకాలము నీ చిత్తమందు ఆగ్రహమును పొందకుము. మనకును పాండవులకును నిష్కారణమైన విరోధము చేత యుద్ధము సంభవించెను. ఆయుద్ధమందు సకల రాజులును, నీభ[illegible]స్థులును వచ్చిరి. కోపమును విడువుము. దీర్ఘక్రోధముగల రాజు కీడుపొందును. మనకు బలమెక్కువగా నున్నప్పుడు యుద్ధము చేయుట తగును. శత్రువులకు ఉత్సాహమధికమైనప్పుడు సంధిచేయవలయును. అని పెద్దలు చెప్పుట వినుచున్నాను మా పక్షమునగల యుద్ధవీరులందరును చచ్చినందున యుద్ధభారము నీయందు నిలిచియున్నది కనుక సంధిచేయుటకు సమ్మతింపుము. వ్యర్థముగా అన్నహాన్యచేయుట మానివేసి సమసి పండితులు చెప్పినగు. సకలభోగములను కోరుట తగదు [illegible] కొనుము. కాని వచ్చిన యెడల ఎక్కువగా భోగపడుచున్నాము [illegible] ప్రయోజనము లేదు. కనుక నిన్ను నీవే రక్షించుకొనుము. నీవు బ్రతికియున్న యెడల సకల శుభములును కలుగగలవు ఇప్పుడు తిరిగివెళ్ళి ధర్మరాజును చూడుము. రాజును గర్వమదము గోచరించను ఆ ధర్మరాజునకు లేదు. నీవు యిప్పుడు సంధిచేసితి వేని అర్ధరాజ్యభాగమును ధృతరాష్ట్రునకును, నీకును, యిప్పుడు బ్రతికియుండు నీ తమ్ములకును ధర్మరాజు పంచియిచ్చును. ధర్మరాజు గురుజనులకు శుశ్రూషలను చేయువలయునని తలచుచుండును. కనుక ఆ ధర్మరాజుతో స్నేహము కలిగి యుండుట తగును. దుర్యోధనా! నీవు సంధికి పోయిన యెడల కృష్ణుడును కాదనక సంధికి సమ్మతించును. ఆ మహాత్ములైన కృష్ణధర్మరాజులిద్దరును సంధికి సమ్మతించినపుడు భీమార్జున నకుల సహదేవులు నలుగురును అడ్డుమాట చెప్పరు కనుక నీవు అసూయ లేనివాడవై యిప్పుడు సంధిచేయుము నేనిట్లు చెప్పెదను యుద్ధమునకు భయపడి ప్రాణములను కాపాడుకొనుటకు కాదు. నీకు మేలును కోరి చెప్పుచు

న్నాను. నామాట వినుము. ఇప్పుడు విననియెడల పిమ్మట నొచ్చుకొనియెదవు, నామాట తలచుకొనగలవు. ఇట్లు కృపాచార్యుడు విచారమైన మనస్సుకలవాడై దుర్యోధనునకు హితోపదేశము చేసెను. ఆమాటలను దుర్యోధనుండు విని వేడినిట్టూర్పు విడిచి కొంతసేపు చింతాక్రాంతుడై యూరకుండి అదివరకు మూసికొనియుండు కన్నులు దెరచి కృపాచార్యుని ముఖము చూచి యిట్లనెను.

కృపాచార్యుడా! నీవు యుద్ధమునకు చెడుటకు సమ్మతింపక యిట్లు చెప్పుచున్నావు. మిక్కిలి స్నేహముగల బంధువు నీవు. తెల్పి హితోపదేశము చేయుట మంచిది. శ్రమను పొందితివైనను నీవు యుద్ధమునగా శత్రువులను చంపి నాకు హితమును కూర్చినయెడల నన్ను నీవు రక్షించినవాడవు. నీవు నాయందుగల స్నేహముచేత నాశనమును తప్పించదలంచి సంధిచేయుమని చెప్పితివిగాని నీమాటలు నాకు రుచింపలేదు. అది ఎట్లనగా చెప్పెదను వినుము. కృపాచార్యా! పూర్వము నేను కపటజూదమున నోడించి రాజ్యమును తీసికొని ధర్మరాజు మనస్సును బాధించితిని. ద్రౌపది ఏకవస్త్రము కట్టుకొని రజస్వలయైనప్పుడు ద్రౌపదియొక్క కొప్పుపట్టుకొని యీడ్చుచు కొనివచ్చి సభలో అవమానించితిని. పిమ్మట కృష్ణుడు సంధిచేయుటకు వచ్చినప్పుడు వినక అతనికి అవమానము కలిగించితిని. అనేక రథికులను చేర్చి ఒకబాలుడైన అభిమన్యుని అన్యాయముగా చంపించితిని. ఈదినమున దుశ్శాసనుని రొమ్మును చీల్చి భీముడు రక్తమును త్రాగెను. అట్టి భీముడు నన్ను చంపి రెండవ ప్రతిజ్ఞ తీర్చుకొనునని భయపడి స్నేహము గోరినచో అది కుదరనేరదు. అదిగాక యింతవరకు నేను సకలరాజులచేత సేవింపబడుచు సకలభూమండలములను పరిపాలించితిని.

స్నేహితులను రక్షించుచు, శత్రువులను చంపుచు, భూమిని పరిపాలించుచు మిక్కిలి పరాక్రమమును గలిగి ప్రకాశించుచుంటిని. అట్టి నాకు యుద్ధమే తగియున్నది. ఒకని దయకు పాత్రుడనైన రాజ్యసుఖ

ములను అనుభవింపను. నా నిశ్చయము యిటువంటిది. అందువలన పాండవులతో ఎట్లైనను యుద్ధమే చేయుదును. నేను పాండవులను వందరిని చంపి వేయుదును, ఇందుకు నీవు సమ్మతింపుము. నేను విన కుండుమాటలను మాటలాడకుము. తగిన కార్యపద్ధతి ధైర్యవంతులకు తెలియగలదు. కృపాచార్యా! సంధి చేసిన యెడల ధర్మరాజుయొక్క-భటులతో సమముగా నేనును ధర్మరాజుయొక్క దయకు పాత్రుడనై యుండవలసి వచ్చును. అట్టిదైన్యమును పొందుటకు నా మనస్సు సహింపదు. కనుక నిర్భయముగా యుద్ధముచేసి ఆ యుద్ధమందు చచ్చి భీష్మ ద్రోణ సైంధవాదులు పొందిన పుణ్యస్థానమును పొందెదను. మగతనమునుబట్టి యిట్లు చెప్పితి నేగాని నేను తెగించి యుద్ధముచేసి పాండవులను. వారి రథికులను చంపి నిన్ను మెప్పించెదనని చూచుచుండుము. అని దుర్యోధనుడు కృపాచార్యునితో చెప్పెను. ఆదుర్యోధనుని మాటలను అతని దగ్గరనుండు రాజులందరును విని సంతోషించి దుర్యోధనుని పొగడిరి. ఆ రాజులందరు అదివరకు తాము పాండవులచే దుర్యోధనుడు ఓడుటకు దుఃఖింపుచుండిరి. ఆ దుఃఖమును దుర్యోధనుని మాటలవలన విడిచిరి అతడు ఉత్సాహముగలవాడై తన సేనలకు తగిన వాక్యములచేత గర్వోత్సాహములు కలిగింపుచుండెను.

దుర్యోధనుడు శిబిరము విడిచి సరస్వతీ తీరము చేరుట

ధృతరాష్ట్రమహారాజా! కృపాచార్యు, కృతవర్మ, అశ్వత్థామ శకుని, శల్యుడు చేయదగిన కార్యమును గురించి యోచించి దుర్యోధనుని ముఖముచూచి యిట్లనిరి. దుర్యోధనా! మనము ఈ రాత్రియందు మన శిబిరములో నిద్రించరాదు. అది ఎట్లనగా చెప్పెదవినుము ఈదినమందే కర్ణుడు చచ్చినందున పాండవులీరాత్రియందు పరాక్రమించి మనమీదికి వత్తురు. కనుక శిబిరమును విడిచి మరియొక చోటికి వెళ్ళవలెనని తలచుచున్నాము, వంచనచేత మనము మరియొక చోటికి

తొలగిపోయి మనకుగల సమస్త చతురంగబలమును బాగుగా చేసుకొని పాండవులకు తెలియక మనమిప్పుడు పోయి ఉదయమున యుద్ధమునకు వత్తము. పాండవులకు భయము కలిగింపగ భయంకరముగా ఎదిరించి పాండవులతో యుద్ధము చేయుదము. అంతట మనము విజయమును బొందవచ్చునని కృపాది రథిక శ్రేష్ఠులందరును చెప్పగా ఆమాటలను దుర్యోధనుడు విని సంతోషించి ఉపాయము తెల్పగానున్నది మీరు చెప్పినట్లే చేయుదము అని దుర్యోధనుడు కృపాచార్యాది రథికులతో ఎవరికి తగురీతిని వారికి తెలియ జెప్పి బయలుదేరెను.

దుర్యోధనుడట్టి బలములను నడిపించుకొని అక్కడకు రెండామడ దూరములోనుండు సరస్వతీనదీతీరమందు ఒక బయలులో దిగెను. ఆ సరస్వతీనదియందు బాహ్మణ సహితముగా అందరును తమ యిష్ట ప్రకారము స్నానము చేసి నీళ్ళు త్రాగి, అంతట తగిన విధముగా నానావిధములైన ఆహారములను జనులు తెచ్చిరి. దుర్యోధనాదులందరును ఆ యాహారములను భక్షించి తృప్తిజెంది సుఖముగా మాటలాడుచుండిరి. ఆసమయమున కృపాచార్య, కృతవర్మ, శల్య, శకుని, అశ్వత్థామలు దుర్యోధనుని తమ్ములగు చిత్రసేనాదులు కర్ణుని కుమారుడు సత్యసేనుడు మొదలగు ఆప్తజనులు దుర్యోధనుని జూచి యిట్లనిరి. దుర్యోధనమహారాజా! మన బలములు మంచి పరాక్రమముచేత యుద్ధము చేయుటకు ఒక సేనాపతిని వరింపుము. అట్లు చేసితివేని నీకు వ్యూహముగా నేర్పరచి మన సేనాపతి ముందుండి సైన్యములను నడిపించును. అట్టి ధైర్యవంతుని నొకనిని సేనాపతిగా జేయుము, అని వారందరు చెప్పగా దుర్యోధనుడు రుద్రుని వరమువలన బుట్టిన అశ్వత్థామను జూచి యిట్లు అనెను.

మహాత్మా! అశ్వత్థామా! ద్రోణుని వలెనె నీవును నాకుదిక్కు-కాగలవు. గనుక నీవు నాకుహితమును చెప్పదగుదువు. ఇప్పుడు మనకు మన సేనలకు ఒక సేనాపతిని నియమించి అందరు బ్రతుకునట్లుగా చెప్పుము,

అని దుర్యోధనుడడుగగా అశ్వత్థామ యిట్లనెను. దుర్యోధనా! శల్యుడు యుద్ధమునందు నేర్పరి. శల్యుడు సాహస శౌర్య బలపరాక్రమ ధైర్యవంతుడు. సమగ్రములైన దివ్యాస్త్రములను నెరింగినవాడు. ఆ శల్యుని సేనాపతినిగా జేయుము. అతడు పాండవులకు మేనమామ యగును అయినను నీ మిత్రమై వారిని విడిచి నీపక్షమునందు జేరెను. ఇతనికంటె మిక్కిలి హితుడు మనకు లేడు. శల్యుడు గుణముచేత స్తుతింప దగినవాడు పూర్వము దేవతలు కుమారస్వామిని సేనాపతినిగా జేసుకొని బోయి రాక్షసులను గెలిచినట్లు మనము శల్యుని సేనాపతినిగా జేసుకొని బోయి పాండవులను జయింతము. అని అశ్వత్థామ అందరు వినునట్లుగా దుర్యోధనునితో జెప్పెను. ఆమాటలను అక్కడనుండు రాజులందరును జయజయ అని అనుచు శల్యుని చుట్టును జేరి యుద్ధమునకు ఉత్సాహము కలిగి సంతసించుచుండిరి. అంత దుర్యోధనుడు సింహాసనము మీదనుండి క్రిందికిదిగి శల్యుని యెదుట నిలిచి యిట్లనెను.

స్నేహితుడైనవాడు కపటము లేని స్నేహితుని రక్షింప దలచును. అట్టి స్నేహితుడు ఆపదలను బొందినవ్వడు. నీవు నాకు స్నేహితుడవు ఇప్పుడు నేను ఆపదను బొంది యున్నాను. ఈ సమయమున నీ భుజబలము వలన నన్ను గెలిపించి కృతార్థుని జేయుము నీ సహాయమును బొందిన నను చాపోను, నీవు నాకై స్వయముగా సేనాపతివి కావలయును నేనును, నా బలములును, నా రాజులును, నీకు పరివారికులుగానుండి నీవెంబడి వచ్చెదము. నీవు శత్రువులను జయింపుము. అని దుర్యోధనుడు చెప్పగా శల్యుడిట్లనెను. దుర్యోధనా! నీవు నన్ను యింతగా ప్రార్థించ వలసిన పని లేదు. నేను నీ పక్షమునందు చేరినప్పుడే నా ధనమును, నా ప్రాణములను, నా బలములను నీకు సమర్పించితిని. నీవు చెప్పినట్లు నీకు సేనాపతినై నీ సేనను కాపాడెదను. భుజబలమందు కృష్ణార్జునులు నాతో సమానులు కారు. నేను కోపించుకొని

యుద్ధము చేయుటకు ప్రారంభించితినేని దేవతలైనను నాయెదుట నిలువజాలరు. నా భుజబల గర్వములు జూపితినేని పాండవులు నిలువ జాలరు. నా ఆటోపమును చూచి పాండవ సైన్యములను చెదరగొట్టి కౌరవసేన కుత్సాహము కలిగించి, బాణసమూహము చేత పాండవ సైన్యములను తరిమి వేసెద నెదిరించి యుద్ధము చేయు రథికులను నరికి వేసి ఆకాశమునందుండి చూచు దేవతలకు ఆశ్చర్యము కలిగించి, పాండవులను పారిపోవునట్లు చేసెదను. అట్లు వారు పారిపోక నిలిచిరేని వారిని చంపివేసెదను దుర్యోధనా! ధనుర్విద్యా పాండిత్యము చేత నేను విహరించి జనులందరును భీష్ముని యుద్ధమును గాని ద్రోణుని పరాక్రమమును గాని, కర్ణుని యుద్ధమును గాని పొగడకుండునట్లుగా జేసెదను. ఇతడెవడో దేవుడు గాని సామాన్యుడు గాడని తలచునట్లుగా జేసెదను. శల్యునివంటి పరాక్రమ శౌర్యశాలిని యిదివరకెన్నడును చూడలేదని జనులు వేయి విధములుగా బొగడునట్లు యుద్ధము చేసెదను. సకల జనులచేతను స్తుతింపబడెను. అని శల్యుడు దుర్యోధనునితో చెప్పెను. శల్యుడు చెప్పిన మాటలకు దుర్యోధనుడు సంతసించెను.

దుర్యోధనుడు శల్యుని సేనానాయకునిగా జేయుట

ధృతరాష్ట్రమహారాజా! దుర్యోధను బంగారు కుండలతో, సరస్వతీ నదీజలమును తెప్పించి శాస్త్రప్రకారముగా తగినరాజులను, తానును సేనామధ్యమందు శల్యుని కభిషేకము చేసిరి. ఇట్లు భద్ర విధాన సహితముగ శల్యునకు సేనాధిపత్య పట్టబంధము జరిపిరి. అనవయమున శంఖములు భేరిలు మొదలగు మంగళ వాద్యములు మ్రోగెను. కౌరవసైనికులు సింహనాదములను చేయుచుండిరి. సకలజనులును శల్యుని దీవించుచు పొగడుచు సంతోషించిరి. ఇట్లు దుర్యోధను డా రాత్రికాలమందు సరస్వతీ నదీతీరమున శల్యునకు సేనాధిపత్యము నిచ్చి పరిజన సహితముగా విశ్రమించెను. ఇక పాండవుల సమాచారమును చెప్పెదను వినుము. ఆనాటి రాత్రియందు ధర్మరాజు తనకు విజయము

కలిగెనని సంతోషించుచు కర్ణుని కళేబరమును తీసికొని శిబిరమునకు వెళ్ళెను. ధర్మరాజు తన బంధుమిత్ర పరిజనులను వారి వారి నివాసములకు పంపక తగిన ప్రదేశమందు సభ జేసి యుండెను. ధర్మరాజు అంతకుముందే కౌరవుల వృత్తాంతము నెరుంగుటకై చారులను పంపించెను. ఆ చారులు మరలవచ్చు పర్యంతము అక్కడనే నానావిధములైన వినోదముల చేత ప్రొద్దుపుచ్చు చుండెను. చారులువచ్చి కౌరవుల ఉత్సాహపద్ధతి నంతయు ధర్మరాజునకు తెలిపిరి. ధర్మరాజు కృష్ణునిజూచి యిట్లనెను మహాత్మా! కృష్ణా! దుర్యోధనుడు శల్యునకు సేనాధిపత్యముకట్టి మనతో యుద్ధముచేయుటకు ఉత్సాహము గలిగియున్నాడు. దుర్యోధనునిసైన్యము మిక్కిలి స్థిరముగా సంతోషముతో నిలిచియున్నది. అని మన చారులవలన సమాచారము తెలిసెను. ఇందుకు ఏమిచేయవలయునో కార్యాలోచనము నీవు నీమనస్సునందు చేయుము. నీవు మమ్ము రక్షించుటకు సర్వదా ఉత్సాహముకలిగి యుందువు నీవే ప్రకారముగా సెలవిచ్చి చెప్పెదవో ఆప్రకారమే చేయుదును. అని ధర్మరాజడుగగా కృష్ణుడిట్లనెను.

ధర్మరాజా! నేను శల్యుని ఎరుగుదును. శల్యుడు అధిక పరాక్రమ శౌర్య ధైర్యవంతుడు. భుజబలముతో శల్యుడు, భీష్మ, ద్రోణ, కర్ణులకంటె అధికుడు అధికుడుగాకున్నను సమానుడగును గాని భీష్మాదులకన్న తక్కువకాడు! దుర్యోధనుడు శల్యుని సేనాపతినిగా జేసినందున అతడు తన బలపరాక్రమముల నత్యధికముగా జూపును. ఆ శల్యుని ఎదిరించుటకు భీమార్జునులు సమర్థులు కారు. సాత్యకి శల్యుని ఎదుట నిలువజాలడు. ధృష్టద్యుమ్నుడు, శిఖండి మొదలగు పాంచాలురు శల్యుని ఎదిరించి బ్రతుకజాలరు. ఆ శల్యునితో సమానమైన రథికుడు మన పక్షమున ఎవ్వరును కనబడుట లేదు. నీవు సింహమువంటి పరాక్రమవంతుడవు, నానావిధములైన దివ్యబాణములను ఎరిగియున్నావు. నీ వొక్కడవుమాత్రమే ఆశల్యునితో సమాన రథికుడ వగుదువు. అతనితో యుద్ధము చేసి చంపుటకు

పూర్ణపక్షమున నీవు దప్ప నాకెవ్వరు రథికుడు కనుపడుటలేదు. ధర్మరాజా! మరియొకడు శల్యునితో పోరాడుచున్నయెడల అతడు నీ సైన్యము నంతను చంపివేయును. శల్యునితో యుద్ధముచేసినయెడల రేపటి దినముండే నీవాశల్యుని చంపగలవు. శల్యుడు నీకు మేనమామ యని అతనిమీద కృప నుంచకుము. రాజధర్మము ననుసరించి అధికోత్సాహముతో పరాక్రమముచేసి శల్యుని చంపుము. అతడు నీ మేనమామ, సైనను శత్రువులలో కూడి యున్నందున శత్రువే యగును. ధర్మరాజా! భీష్మ, ద్రోణ, కర్ణులను చంపివేసితిమి. ఇక శల్యుని చంపివేయుము. శల్యుడు చచ్చినవెంటనే దుర్యోధనుడు చచ్చును. కనుక నీవు శల్యుని చంపి విజయమును పొందుము. అని కృష్ణుడు చెప్పగా ధర్మరాజిట్లనెను.

కృష్ణా! నీవు చెప్పిన ప్రకారము నేను శల్యునితో యుద్ధముచేసి వానిని చంపెదను. పూర్వము ఉద్యోగపర్వమునందు అందరూ వినుచుండగా నేను శల్యుని చంపెదనని చెప్పితిని. అట్టి నా భాగమునకు వచ్చెను. కనుక అవశ్యముగా శల్యుని చంపెదనని ధర్మరాజు కృష్ణునితో చెప్పి కృష్ణా మీరు వెళ్ళి సుఖముగా నిద్రింపుమని కృష్ణుని పంపించెను. ధర్మరాజు తన తమ్ములను ధృష్టద్యుమ్నుని, శిఖండి, సాత్యకులను, తక్కిన బంధు జనులను పరివారకులను వారివారి నివాసములకు పంపించెను. ధర్మరాజు గుచ్చుకొనిన చీలను ఊడదీసిన వెనుకవలె తన పాన్పుమీదకుపోయి పండుకొనెను. పాండవ బలమంతయు మిక్కిలి సంతోషమును పొంది నిద్రించి శ్రమతీర్చుకొనెను.

ధృతరాష్ట్రమహారాజా! ఆ రాత్రికాలమున నేను నీదగ్గరకు వచ్చి కర్ణుని వృత్తాంతమును చెప్పి నీవు పంపగా మరల తెల్లవారుసమయమునకు కౌరవసేనయుండు స్థలమునకుపోతిని. ఆ సమయమున దుర్యోధనుడు దూతలను అశ్వత్థామాది రథికుల దగ్గరకు పంపించి బలములను యుద్ధమునకు తయారుచేయించెను. కౌరవరథికులందరును

మిక్కిలి సంతోషోత్సాహములతో తమతమ చతురంగబలములను యుద్ధమునకు సవరణ చేయుచుండిరి. కౌరవసైన్యములలో వాద్యములు మ్రోగుచుండెను వాద్యధ్వనులు మిక్కుటముగా నుండెను. సైనికులు అరచుచు ఒకరి నొకరు పిలుచుచుండిరి. ఆ ధ్వనులు అధికముగా నుండెను. రథముల కదలిక ధ్వనులు ఏనుగులపాదములఒత్తుడ్లు గుఱ్ఱముల గొరిసెల తాకిడ్లు, భటుల పాదములచప్పుళ్ళు అత్యధికమై యుండెను ఇట్లుచతురంగ బలములచేత భూమి మిగుల అదిరిపోవు చుండెను. ఈకౌరవసైన్యమందు కలిగిన ధ్వనులు చంద్రోదయకాలమందు సముద్రమందుగల ధ్వనివలె నుండెను. రథికులు తమతమచతురంగ బలములను తయారుచేసికొని శల్య. శకుని, కృతవర్మ. అశ్వత్థామాది తక్కిన యోధులును, తమ్మునితో కూడికొనియున్న దుర్యోధనునివద్దకు వచ్చిరి. వారందరును దుర్యోధనుడును వినుచుండగా తమలో నిట్లనివర్ణాటుచేసికొనిరి. శల్యాది రథికులారా! మన కౌరవ రథికులలో ఒక్కడొక్కడు ప్రత్యేకముగా పాండవులతో యుద్ధము చేయరాదు. మనమందరము మన బలములను చేర్చుకొని ఒకటైపోయి పాండవులను ఎదిరించవలెను. అట్లు ఎదిరించి యుద్ధము చేసితిమేని మనము పాండవులను సులభముగా గెలువవచ్చును. మనము ఒకరొకరికి సహాయమగుచు యుద్ధముచేసిన వారికి సులభముగా గెలిచివిజయమును బొందవచ్చును. ఇట్లు మనమందరము ఏకమై యుండిననునిశ్చయము! ఇట్లుకాక శక్తియుండియు యుద్ధముచేయుచుండుము. యుద్ధముచేయుచున్న వానికి సహాయముచేయనివాడును పంచమహాపాతకములను బొందును. అని యిట్లు శల్యాది కౌరవరథికులందరును ఒకరికొకరు చెప్పుకొనిరి. అంతట వారు తమతమ చతురంగబలములను నడిపించుకొని బయలు వెడలిరి. శల్యుడు మిక్కిలి సామర్థ్యముచేత ప్రకాశించుచు ముందు నడచుచుండెను. అతని వెంట కౌరవరథికులందరును నడుచుచుండిరి.

కౌరవసైన్యము యుద్ధసన్నద్ధంబై వెడలుట

ఏనుగులు నడచుచు చెవులను విదలించుచుండగా ఆ ధ్వనులు తుమ్మెదల ఝంకారధ్వనులవలె ఝుళఝుళమనుచుండెను. ఏనుగుల తొండములనుండి జారు తుంపర నీటిధారలు భూమినంటుటచే దుమ్మును క్రుంగుచుండెను. ఏనుగుల ఘీంకార ధ్వనులు పిడుగుల ధ్వనులవలె నుండెను. ఏనుగుల గొప్ప దేహములు ఆకాశము నవ్యాపించుటచే ఆకాశము స్వల్పమయ్యెను. ఏనుగుల భయంకరములగు సొగసైన గురుతులుగలిగి గొప్పవైన మదధారలచేత మనోహరములైన ముఖములచేత ప్రకాశించుచుండెను ఏనుగులకు యుద్ధవిమానములకైన కల్పనలమర్చబడియుండెను. ఇట్లా ఏనుగులు కదలి నడుచుచున్నప్పుడు భూభాగము కదలుచుండెను. కౌరవసైన్యములోని గుర్రములు విచిత్రగతులచేత నడచుచు గొరిసెలచేత కొట్టును కాంతిచేత ప్రకాశించుచు సకిలించుచు యుద్ధమునకు నడచెను.

ధృతరాష్ట్రమహారాజా! కౌరవసైన్యములలోని రథములు కదలి వచ్చినపుడా రథములకు పూన్చిన గుర్రములు మిక్కిలి ఉత్సాహముచేత తమకాళ్ళను ఆకాశమునకు ఎత్తుచుండెను. రథముల నొగలమీదనుండు సారథులు విలాసముగా కొండి బారువలె ప్రకాశించుచు రథములను యుద్ధభూమికి తోలుచుండిరి. రథములమీదనుండు రథికులు మంచి యుద్ధప్రయత్నములచేతను మనోహరమును, భయంకరమును అగు అవయవ కాంతిచేతను అనేకవిధములగు బిరుదుల దేశను ప్రకాశించుచుండెను. రథికులు అమ్ముల పొదులనుగలిగి బిరుసత్త్వాలతో హారముల కంఠములతో కూర్చియుండిరి ఇట్లతి భయంకరముగా రథములు బయలు వెడలెను. కాల్బలము అతిభయంకరముగా నడచి వెళ్ళుచుండెను జనుల యొక్క దేహములకు ఉత్సాహ బలశక్తులు చేర్చుచున్నట్లుగా

నిర్మించి నట్లుండెను. వారి మనస్సులయందు పరాక్రమ శాంతగుణ ములు కలిగియుండెను. ఈ విధముగనున్న కౌరవుల శాల్యబలము యుద్ధ భూమికి నడిచి వెళ్ళుచుండెను.

ధృతరాష్ట్ర మహారాజా! కౌరవబలములు యుద్ధభూమికి చేరెను. పాండవబలముల తయారుగనే యుద్ధమునకు వచ్చెను. అని సంజయుడు చెప్పగా ధృతరాష్ట్రు డిట్లనెను. సంజయా! భీష్ముని చావు, ద్రోణుని చావు, కర్ణుని చావు నా చెవులకు వినిపించితివి. ఇక శల్య, దుర్యోధనుల చావులనుగూడ చెప్పి నా మనశ్శాంతిని కలిగింపుము. ఆ శల్యుని ధర్మరాజు ఏ విధముగా చంపెను? దుర్యోధనుని ఏ ప్రకారముగా భీముడు చంపెను? యుద్ధమే ప్రకారముగా జరిగెనో చెప్పుము. అని ధృతరాష్ట్రుడు అడుగగా సంజయు డిట్లనెను. ధృతరాష్ట్ర మహారాజా! దుఃఖమునకు కారణము అతిక్రమించిపోయెను. కనుక నీవిక దుఃఖపడక నేను చెప్పుమాటలను వినుచుండుము. పాండవులు భీష్మ, ద్రోణ, కర్ణులను యుద్ధమందు చంపుట నీ పుత్రులగు దుర్యోధనాదులు గుర్తించిరి. అట్లు చూచియు పాండవులను యుద్ధమందు శల్యుడు చంపునని ఆశపడిరి. దుర్యోధనుడు దిక్కులేనివాడై యుండియు దురాశచేత తానధికునిగా తలంచుచుండెను. దుర్యోధను డతని తమ్ములతో గూడ ప్రీతి పూర్వకముగా శల్యుని వద్దకుపోయెను. ముందు దినమున అర్జునుని బాణములచేత కర్ణుడు చచ్చినదినమున భీముడుత్సాహముచేత సింహనాదము చేసెను. ఆ సింహనాదధ్వని విని దుర్యోధనాదులగు నీ పుత్రులందరును తల్లడిల్లిరి. అట్లు తల్లడిల్లిన దుర్యోధనాదులకు శల్యుడు మాటలచేత సౌఖ్యమును కలిగించెను. ఇట్లు శల్యుడు సమగ్రముగా యుద్ధోత్సాహము గలవాడై కౌరవసేనలకు సర్వతోభద్రమను వ్యూహమును కల్పించి ఆ వ్యూహమునకు ముందు కర్ణుని పుత్రులు మొదలగు వారిని

చేర్చుకొని శల్యుడుండెను. ఆవ్యూహమునకు కుడిప్రక్క నగ, గురువన రాజులతో కూడుకొని కృపాచార్యుండుండెను ఎడమప్రక్కన తన పరిజనులను చేర్చుకొని కృతవర్మ యుండెను. వ్యూహమునకు వెనుకప్రక్క కాంభోజదేశపు సైనికులును, రాజపుత్రులను వెంటను ముంచుకొని అశ్వత్థామ నిలిచియుండెను. వ్యూహమునకు నడిమి ప్రదేశ మందు కురువీరుల నడుమునొని దుర్యోధనుడుండెను. దుర్యోధనుని ఎదుట శకుని యుండెను శకుని దగ్గర ఏనుగుల గుంపులు చతురంగ బలములు నిలిచియుండెను. ఇట్లు శల్యుడాజ్ఞాపించెను, ఇట్లు కౌరవ బలములకు సర్వతోభద్ర వ్యూహమును ఏర్పరచగానె పాండవులు తమ బలములను మూడు మొగములుగా వ్యూహములు పన్నిరి. ధర్మరాజునకు ముందు వైపు భీమార్జునులుండిరి భీమార్జునులకు కుడివైపు ధృష్టద్యుమ్న, శిఖండి, సాత్యకులు నిలిచియుండిరి. ఇట్లు పాండవులు తమ బలములను మూడు మొగములుగా నిలుపుకొని, తెల్లని, ఎఱ్ఱని కాంతిచేత ప్రకాశించుచు శల్యుని ఎదుర్కొనుటకు కూడి పాండవులు సైన్యమును నడుపుకొని వెడలిరని సంజయుడు చెప్పగా ధృతరాష్ట్రుడిట్లనెను

సంజయా! అప్పటికి మన కౌరవసైన్యములో చతురంగ బలములయొక్క పరిమితిని చెప్పుము. పాండవుల బలములలో ఏ బలమెంతయుండెనో చెప్పుము. అని ధృతరాష్ట్రు డడుగగా సంజయుడిట్లనెను. ధృతరాష్ట్ర మహారాజా! ఆయుద్ధ సమయమునకు మన కౌరవ సైన్యములలో పదునొకండు వేల రథములుండెను పదివేల ఏడు వందల ఏనుగులుండెను. రెండు లక్షల గుఱ్ఱము లుండెను మూడు కోట్ల పదాతి జనులుండిరి. ఇక పాండవుల సైన్యములోని చతురంగ బలముల పరిమితిని చెప్పెదను వినుము. పాండవ సైన్యములో ఆరువేల రథము లుండెను మూడువేల ఏనుగులుండెను. లక్ష గుఱ్ఱము లుండెను. ఒకకోటి పదాతి జనులుండిరి. ధృతరాష్ట్ర మహారాజా! అట్లేర్పరచబడిన వ్యూహములు ఒకటి నొకటి గెలువవలెనని అతి

చేత గడచెను. ఇట్లు పాండవ కౌరవులు యుద్ధమునకు తలపడు సమయమున వారి యుద్ధమును చూచుటకు ఆశగలవాడై కొండమీదికి ఎక్కినట్లు సూర్యుడు ఉదయ పర్వతము మీదికి వచ్చెను. అనగా సూర్యోదయ మయ్యెనని తెలియవలెను. సూర్యోదయమునకు పద్మములు వికసించినట్లుగా పాండవులు సంతోషించిరి. సూర్యోదయమైన ఆ కౌరవులు కనస్సులు తెల్లకలువల వలె హీనస్థితి బొంది దుఃఖమును కలిగియుండెను.

సూర్యోదయ కాలమందు సూర్యుని ఎఱ్ఱని కిరణములు సైన్యముల యందుండు ఏనుగుల కుంభస్థలముల యందుండు ఎఱ్ఱని సిందూర కాంతితో చేరి సహవాసము చేయుచుండెను. సూర్యకాంతి ఒక్కముల ముందు చెక్కబడిన ఎఱ్ఱని కాంతులతో చేరి విహరింపుచుండెను. సైనికుల వక్షస్థలములయందు పూసుకొనిన కస్తూరి గంధము కాంతులతో సూర్యకాంతి అలంకరించుచుండెను. వీర రథములకల సేనానాయకులయొక్క ఎఱ్ఱని నేత్రములతో సూర్యకాంతి కలిసి సరసమాడినట్లుండెను. అట్లా కాలసూర్యుని కాంతి రెండు సైన్యముల యందుండు ఆయుధ కాంతులతో కలిసి తూర్పుదిక్కును లక్ష్మీదేవిని ప్రకాశింప చేయుచుండెను. అట్టి తీక్ష్ణ యుక్తమైన ఎఱ్ఱని కాంతులచేత బాలసూర్యుడు ప్రకాశించుచుండెను

కురుపాండవుల పదునెనిమిదవనాటి యుద్ధప్రారంభము

ధృతరాష్ట్ర మహారాజా! సూర్యోదయ కాలమువరకు రెండుపక్షముల సైన్యములును యుద్ధమునకు కదిలెను. రెండు సైన్యములయందును భేరీ మొదలగు నానావిధ వాద్యములు మ్రోగుచుండెను. అట్లావారిరుపక్షముల వారును ఘోరయుద్ధము చేయునప్పుడు, ఆయుధముల రాపిడిచేత మంటలు కలిగెను. ఆయుధములు చూర్ణములై రాసులుగా క్రింద రాలియుండెను. రథికులు రథికుల నెదిరించిపోరుచుండిరి ఏనుగులు ఏనుగులను తాకిపోరుచుండెను. గుఱ్ఱములు గుఱ్ఱములతో, డీకొనుచుం

డెను. కాల్బలములోనొకనితోనొకడు పోరుచుండెను. అభయంకరమైన యుద్ధమును చూచి ఆకాశమున నుండు దేవతలు మెచ్చుకొనిరి. ఏనుగుల మీదనుండు భటులమీద బాణవర్షములు కురిపించుచు సింహనాదములను చేయుచుండిరి. ఆ సింహనాదము ఉరుములవలె, బాణములు వర్షమువలె యుండెను. బాణములు పైనపడగా ఏనుగుల యుద్ధమువలన రక్తప్రవాహములు కలిగెను. అందు రథములు కదలక నిలిచి యుండెను. గుఱ్ఱపుదండులు మరలి పోవుచుండెను. బిరుదుగల మొనగాండ్ర గుంపులను ఏనుగుల గుంపులు పిండిపిండిగా చేయుచుండెను. ఆ యేనుగుల యుద్ధమును చూచి దేవతలాశ్చర్యము చెందిరి. అనేకులగు రౌతులు ఒక్కొక్క గుఱ్ఱముమీద నెక్కి అతివేగముగా ఒక్కొక్కరుగా రథసమూహములను చుట్టుకొని తృణీకరించిరి. ఇట్లు విహరించు గుఱ్ఱపు రౌతులను చూచి దేవతలాశ్చర్యము చెందిరి. కాంభోజములలోని జనులనేకులు గలసి ఒక్కని చంపుచుండిరి. కాల్బలములు పోరుచుండగా గుఱ్ఱములు తునక తునకలగుచుండెను. గుఱ్ఱములు తెల్లని యలంకరణములచేత ప్రకాశించుచు విచిత్రగతుల చేత సంచరించుచుండగా రెక్కలచేత ప్రకాశించు హంస పక్షుల వలె నుండెను. ఇట్లు రెండు పక్షముల సైన్యములును ఘోరముగా యుద్ధము చేయుచుండెను. ధనస్సుల ధ్వనులు, రథముల యిరుసుల ధ్వనులు, గుఱ్ఱముల గొరిసెల ధ్వనులు ఏనుగుల మెడల యందలి గంటల ధ్వనులు పన్నియు చేరి భేరీలు మొదలగు వాద్యధ్వనులకంటె మించిన ధ్వని కలిగియుండెను.

ధృతరాష్ట్ర మహారాజా! ఆ సమయమున వీరులగు భటులు తమ దేహములు రక్తసిక్తములైనను పోరుచుండిరి. వారి దేహములు చిగురించిన మోదుగవృక్షములవలె నుండెను. తెగిపడిన వెంటనే భటుల చేతులు మహాసర్పములవలె కదలుచుండెను. విరిగి పడియున్న శిరస్సులు రక్తమయములై ఎఱ్ఱతామరవలె నుండెను. మరు

గులు తెగిపడినందున వాని కళేబరములు వజ్రాయుధముచేత తెగి పడిన పర్వతములవలె నుండెను. యుద్ధమందు విరిగి పడిన భటుల తొడలు ఏనుగు తొండములవలె నుండెను. తెగిపడిన ఏనుగులతొండములు భటుల తొడలవలె నుండెను. ఇట్లు వింతలు వింతలుగా కన బడుచుండెను. యుద్ధభూమి చూచువారలకు మనోహరముగాను భయంకరముగాను తోచుచుండెను.

ధృతరాష్ట్రమహారాజా! నీకు నే నేమని చెప్పుదును? యుద్ధ భూమియందు రక్తనదులు ప్రవహించి రౌద్రరసము తాండవమాడు చుండెను రక్తనదులయందు మాంసపుకండలు బురదవలె నుండెను. విండివిడిగా పలిగిన ఎముకలరాసులు నదులయందుగల యిసుక తిన్నలవలెనుండెను, రక్తనదులయందు రథములను ఓడలవలె నడి పించుచు తమ దేహములచేత వీరయోధులు ఆశ్చర్యముగా విహరిం చిరి. ఇట్లు రెండుపక్షముల సైన్యములందును ఘోరయుద్ధము జరుగు చుండెను. అప్పుడు భీమార్జునులు తమ పరాక్రమ శౌర్యములచేత చెలరేగి కౌరవసైన్యముమీద అనేకవిధములైన క్రూరబాణము లను గుప్పిరి. బాణసమూహములచేత కౌరవసైన్యములు తునక తునకలుగా విరిగి కుప్పలు కుప్పలుగా పడుచుండెను. కౌరవసేన భయపడి చెదరిపోయెను. భీమార్జునులు పొంగి తమ శంఖములగు పౌండ్ర, దేవదత్తములను పూరించిరి. ధృష్టద్యుమ్న, శిఖండులు ధర్మరాజును ముందుంచుకొని కౌరవబలములను చంపుచు తిరిగిరి. నకుల సహదేవులును, ధృష్టద్యుమ్న శిఖండులకు సహాయులై కౌరవ బలములను చంపుచు సాగిపోయిరి. ఇట్లు గర్వముచేత పాండవులు ప్రకాశించుచు కౌరవబలములను చంపుచుండిరి. అంత కౌరవబల ములు పాండవుల ఎదుట నిలువజాలక ఓడి హాహాకారములతో అర చుచు దుఃఖించుచు పలుదిక్కులకు పారిపోవుటకు ప్రారంభించెను.

అట్లు దైన్యస్థితిని వహించిన కౌరవబలములను శల్యుడు చూచి తన సారథి కిట్లనెను.

సారథీ! అదిగో ధర్మరాజు రథమును జూడుము. ధర్మరాజు యొక్క రథమునకు తెల్లని గుర్రములు అమర్చబడియున్నవి. ఆరథమునకు తెల్లని గొడుగు కట్టబడి మిక్కిలి ప్రకాశించుచుండెను. నేడు మా ధర్మరాజు క్రూరముగా ఎదిరించి అతని గర్వము నణచవలయును. కావున మనరథమును ధర్మరాజుమీదికి తోలుము. నా బల పరాక్రమములు అందరికి తెలియునట్లు యీ దినమందు చూపెదను. సారథీ! నేను యుద్ధము నందు దేవతలనైనను గెలువగలను. పాండవులు నాకు తృణప్రాయులు. ఈ దినమందు నా నేర్పును బలమును చూపి నిన్ను మెప్పించెదను. నా భుజబలమును చూచుచుండుము. అని శల్యుడు సారథితో చెప్పెను. సారథి పాండవ బలముల కెదురుగా శల్యుని రథమును తోలెను. అంతకుముందు పాండవసైన్యము ఉప్పొంగి వచ్చు సముద్రమువలె మిక్కిలిగా చెలరేగెను. శల్యుడు చెలియలికట్టవలె పాండవబలముల ఉద్రేకము నణచి నిలిచెను. ఇందుకు అందరు ఆశ్చర్యపడిరి. శౌర్య ధైర్యములచేత ప్రకాశించు శల్యునిజూచి కౌరవబలములు మరలవచ్చి పాండవబలముతో యుద్ధము చేసిరి. ఆ రెండు పక్షముల సైన్యములకు మరల ఘోర యుద్ధము జరిగెను. అప్పుడు కర్ణుని కుమారుడగు చిత్రసేనుడును నకులుడును యుద్ధము చేయుచు తమతమ ధనుర్విద్యా సమర్థతల నొకరొకరికి జూపుచు ఘోరయుద్ధము చేయుచుండిరి.

కర్ణుని కొడుకులగు చిత్రసేన, సుశర్మలు నకులునిచేత చచ్చుట

ఆ సమయమున కర్ణుని కుమారుడగు చిత్రసేనుడు ఒక బాణము చేత ధనస్సును విరిచి మూడు బాణములతో నకులుని నొసటయందు

గ్రుచ్చెను. వెంటనే చిత్రసేనుఁడు నకులుని గుఱ్ఱములను చంపి టెక్కెమును కూల్చి సారథిని నరికి వేసెను. నకులుడు కత్తిని, డాలునుతీసికొని రథము దిగి వచ్చుచుండగా చిత్రసేనుడు నకులునిమీఁదక్రూరమైన భల్లాయుధములను గుచ్చెను. ఆ భల్లాయుధములు తనమీఁదికిరాకుండునట్లు నకులుఁడు డాలు చేత దరగొట్టుచు శీఘ్రముగా చిత్రసేనుని రథముమీఁదికిపోయెను. ఆ చిత్రసేనుని రథముమీఁదకెగిరి, నకులుడుచిత్రసేనుని శిరస్సును నరికివేసెను. దానిశిరస్సు క్రిందపడి నానావిధమణుల చేత ప్రకాశింపుచున్న కిరీట సహితముగ ప్రకాశించుచుండెను. కర్ణుని కొడుకగు చిత్రసేనుఁడు చచ్చినవెంటనే పాండవసైనికులు సింహనాదము చేసిరి.

చిత్రసేనుని తమ్ములగు సత్యసేనుఁడును, సుశర్ముఁడును విచారమును రోషమును గలవారై నకులుని ఎదిరించి బాణములను గుచ్చిరి. నకులుఁడు సారథియొక్క రథముమీఁద యెక్కి గొప్పధనస్సును తీసికొని యమధర్మరాజువలె కర్ణుని కొడుకులమీఁదికి వచ్చెను. అంతటసత్యసేన సుశర్ములిద్దరును క్రూర భల్లాయుధములచేత నకులుని యొక్క రథమును నుగుల గొట్టుటకు ప్రారంభించిరి. నకులుఁడు చిరునవ్వు నవ్వుచు సత్యసేనుని గుఱ్ఱములను చంపి ధనస్సును విరిచెను. సత్యసేనుఁడు మరియొక్క రథముమీఁదికిపోయి మరియొక ధనస్సుచేత నకులునిమీఁద బాణములు వేయుచుండెను. నకులుఁడు రెండు వాడిబాణములచేతసత్యసేనుని బాధించి మరి రెండుబాణములచేత సుశర్మను బాధించెను. అంతట సుశర్ముఁడు నకులుని ధనస్సును విరిచెను. నకులుఁడు మరియొక ధనస్సుచేత గొప్ప వాడిబాణములను సుశర్మదేహమందు గ్రుచ్చివాని టెక్కెమును నరికెను, నకులుఁడు సత్యసేనుని ధనస్సునువిరిచెను. సత్యసేనుఁడు కోపించుకొని మరియొక్క ధనస్సుచేత నకులునిమీఁద అనేక బాణసమూహములను గుచ్చెను. ఆ బాణసమూహములన్నింటిని నకులుఁడు నరికివేసి మిక్కిలి క్రూరమైన బాణములను మూఁడింటిని సత్య

సేనుని రొమ్మునందు గ్రుచ్చెను. వెంటనే నకులుడు సుశర్మదేహమందు రెండు క్రూరబాణములను కఠినముగా గ్రుచ్చెను. కర్ణుని కొడుకులగు సత్యసేన సుశర్మ లిద్దరును అనేక క్రూరబాణములను గుప్పి నకులుని దేహమును రక్తమయముగునట్లు కొట్టి రథమును విరుగగొట్టిరి. ఇట్లు నకులుడు విరథుడై ధనస్సు లేనివాడై బాణములచేత బాధనొంది క్రోధమహము వంటి శక్తి ఆయుధమును శీఘ్రముగా ప్రయోగించెను. ఆ క్రూరమగు శక్త్యాయుధముచేత సత్యసేనుడు చచ్చెను.

అందరును నకులు' బాగడి'. తన అన్నయగు సత్యసేనుడు చనిపోయినప్పుటి సుశర్ముడు విచారమును కోపమును గలవాడై నకులునిమీద బాణవర్షమును కురిపించెను. శ్రుతసోముడు చూచి తన రథమును నకులుని దగ్గరకు తోలించెను. నకులుడు శ్రుతసోముని రథము మీద నెక్కెను. నకుల శ్రుతసోము లిద్దరును సుశర్మమీద అనేక బాణపరంపరలను గుప్పిరి. అందులకు సుశర్మ భయపడక మూడు తీక్ష్ణ బాణములను నకులుని దేహమునగు గ్రుచ్చి యిరువది బాణములచేత శ్రుతసోముని రొమ్మును నొప్పించెను. నకులుడు ఒక అర్ధచంద్రాకార బాణముచేత సుశర్మ శిరస్సును నరికెను. ధృతరాష్ట్ర మహారాజా! ఈ రీతిగా నకులుని చేత కర్ణుని పుత్రులు ముగ్గురును చచ్చిరి అందుకు కౌరవసైన్యము భయపడి పారిపోవు చుండెను. శల్యుడు సింహనాదము చేయుచు ధనుస్సును ధ్వనింప జేయుచు రౌద్రరసమును చూపుచు మిక్కిలి సంతోషముతో చేయి యెత్తి నిలునిలుమని కౌరవ సైన్యములు పిలిచెను. అంతట కౌరవ బలములు పారిపోయి మరలివచ్చి పాండవబలమును నెదిరించెను. పాండవ బలములు భయంకరముగా వచ్చి మన కౌరవులతో యుద్ధము చేసెను. ఆ సమయమున రెండు పక్షముల సైన్యములకును గొప్ప యుద్ధము జరిగెను. ఆసమయమున పాండవరథికులగు అర్జునుడు మొదలగు వారందరును గమ పరాక్రమ శౌర్యముచేత యుద్ధము చేయుచు మన కౌరవబలములను చంపుచుండిరి. మనవారగు దుర్యోధన,కృపా

చార్య శల్యాదులందరును పాండవబలములను, రథికులను, చంపుచు యుద్ధము చేసిరి. రెండు పక్షముల సైన్యములును అధికభయమును బొందెను. అంతట కలిగిన కల్లోలస్వభావమును నేను చెప్పజాలను. ఈ ప్రకారము రెండు సైన్యములును మధింపబడినను మిక్కిలి పౌరుషముతో ఉత్సాహవేగములను విడువక, భయపడక ఘోరయుద్ధము చేసిరి. ఏనుగుల ఘీంకారధ్వనులును, గంటల శబ్దములును, రథముల యిరుసుల ధ్వనులును, చిఱుగంటల కింకిణీధ్వనులును, ధనస్సుల టంకారధ్వనులును, గుఱ్ఱముల సకిలింతల ధ్వనులును, శూరుల భుజములను, నోళ్లను అప్పళించు ధ్వనులును, సింహనాద ధ్వనులును మిక్కిలి అధికమైయుండెను. ఆ ధ్వనులచేత దిక్కులు బ్రద్దలైనట్లు తోచుచుండెను. ఇట్లు శబ్దములు మ్రోగుచుండగా రెండుపక్షముల సైన్యములు యుద్ధక్రీడలు జరుపుచుండెను. ఆ శబ్దములను, ఆ ఉత్సాహమును దేవతలు కన్నుల పండువుగా చూచుచుండిరి.

కృష్ణునిచేత రక్షింపబడు పాండవులు మిక్కిలి బలశౌర్యములు కలిగి ప్రకాశించుచుండిరి. ఆ పాండవుల సహాయమువలన దృష్టద్యుమ్న శిఖండి, సాత్యకులు మొదలగు పాండవరథికులు కూడుకొని తమ బలపరాక్రమములను క్రూరముగా చూపిరి. కార్చిచ్చు దహించుటచేత మృగములు పరుగెత్తునట్లు కౌరవబలములు దైన్యమును పొంది పారిపోవుటకు ప్రారంభించెను. బురదలో చిక్కుపడిన గోవుల రక్షించునట్లు శల్యుఁడతని భుజబల శౌర్య గర్వమువలన పాండవ రథికులను కొట్టి కౌరవసైన్యముల భయమును పోగొట్టెను. ఇట్లు శల్యుఁడతని బలపరాక్రమములను చూచి సింహనాదము చేసెను. ఆ సమయమున మన కౌరవ సైన్యమందు నిప్పులు బొగ్గులు పడుట మొదలగు అనేక దుర్నిమిత్తములు కలిగెను. వాటిని లక్ష్యపెట్టక దుర్యోధనాదులను కూడుకొని యుద్ధము చేయగల సైనికులను చేర్చుకొని స్థిరముగా నిలిచి పాండవ సైనికులతో యుద్ధము చేసిరి.

శల్యుడు దుర్యోధనాదులకు ముందుండి బాణవర్షమును కురిపించుచు ధర్మరాజు ముందరనున్న రథికులందరకు పోయెను. ధర్మరాజు ముందర భీమ, సాత్యకి, దృష్టద్యుమ్న, శిఖండి, ద్రౌపదీపుత్రులు, నకుల సహదేవులు ఉండిరి. అపుడు ముందు శల్యుడు పదేసి బాణములను వేసి భీమాది రథికులను నొప్పించెను. ధర్మరాజుమీదకుపోయి పది బాణములచేత ధర్మరాజును నొప్పించి విహరించెను. పాంచాల ప్రభద్రక, పాండవబలములు శల్యుని చుట్టుముట్టుకొనెను. అంతట శల్యుడు తన భుజబలశౌర్య పరాక్రమముచేత అనేక క్రూర బాణములను పాండవ బలముమీద ప్రయోగించెను. ఆ బాణముల దెబ్బచేత పాండవ సైన్యములోని వీరులు కూలుచుండెను. గుర్రపు గుంపులు చచ్చిపడుచుండెను. రథములు విరిగి పడుచుండెను. ఏనుగుల గుంపుల కీళ్ళు ఊడగొట్టినట్లుగా క్రిందపడుచుండెను. కాల్బలముల గుంపులు నుగ్గునూచగా నలిగి పడుచుండెను. శల్యుని బాణములచేత పాండవబలములో రక్తపుటేరులు ప్రవహించుచుండెను. అంతట రణరంగమందు ప్రేగులకుప్పలు ఏర్పడియుండెను. ధృతరాష్ట్రమహారాజా! శల్యుని క్రూరబాణ సమూహములు ఘోరములైన పిడుగుల సమూహములవలె పాండవులమీద పడుచు పాండవుల చతురంగ బలములను రూపుమాపుచుండెను.

ఆసమయమున కౌరవులు సంతోషముతో నుండిరి. అట్లు పిడుగులవలె పైనపడుచున్న శల్యుని క్రూరబాణముల యెదుట పాండవ బలములు నిలువజాలక భయపడి ధర్మరాజుయొక్క వెనుకకు పోయి ఒదిగియుండెను. ధర్మరాజు ఆ బలములను కాపాడుటకై శల్యుని ఎదిరించి తీక్ష్ణ బాణములను నాటెను. శల్యుడు ధర్మరాజుయొక్క దేహమందు దూరిపోవునట్లు ఒక క్రూర బాణమును వేసెను. భీముడు ధర్మరాజునకు ముందుండి శల్యునిమీద ఏడు బాణములను వేసెను. సహదేవుడైదు బాణములను వేసెను. నకులుడు తొమ్మిది బాణములను వేసెను. ద్రౌపదీ పుత్రులు అనేక బాణములను గుప్పిరి. ఇట్లు పాండవ రథికులందరును

శల్యుని చుట్టుకొని ఆ శల్యునిమీద బాణములను గుప్పిరి. ఆ సమయమున కృపాచార్య, కృతవర్మ, శకునులు శకునికుమారుడగు ఉలూకుడును భీమాది రథికుల మీదికి పోయిరి. అశ్వత్థామ చిరునవ్వు నవ్వుచు శీఘ్రముగావచ్చి కృపాచార్యాది రథికులతో కలిసికొనెను. అప్పుడు పాండవ పక్షపు రథికులును, వేగముగావచ్చి కృపాచార్యాదులను ఎదిరించిరి.

కృపాచార్య! ధృష్టద్యుమ్నులును పోల్చుటకవీలులేని ఘోరమైన యుద్ధమును చేసిరి. తమభుజబలముల శక్తినంతయు చూపెను. పిమ్మట అశ్వత్థామ చిరునవ్వునవ్వుచు ఒక్కొక్కరిమీద పదేసి బాణములనువేసి పాండవులైదుగురిని బాధించెను. అప్పుడు శల్యుడు చిత్రవర్ణములుగల భీముని గుర్రములను చంపివేసెను. భీముడు తన గదాయుధమును తీసికొని కౌరవబలములను చంపుచు తనగదయొక్క కృతాంతభావమును చూపుచు రథముదిగి యుద్ధక్రీడను జరుపుచుండెను. ఆసమయమందు నకులుడు శల్యుని ఎదిరించి వానిమీద బాణవర్షమును కురిపించెను. అందుచే కౌరవసైన్యము భయపడెను. శల్యుడు నకులునియొక్క గుర్రములను చంపెను. పాండవబలము నకులునకు ముందుండి శల్యుని ఎదిరించెను. శల్యునికొడుకు తన రథమును సహదేవునిపైకి తోలించెను. సహదేవుడు కోపించుకొని ఎర్రనికండ్లు గలవాడై కత్తితీసికొని రథముదిగిపోయి వాని బాణములను నరుకుచు వాని రథముయొక్క శల్యుని కుమారునియొక్క శిరస్సును నరికెను. అంతట సహదేవుడు వేగముగా తనయొక్క రథముమీదికి పోయెను. ఇట్లు శల్యుని కొడుకు సహదేవునిచేత చచ్చెను. శల్యుడందులకు కోపించుకొని అనేకమైన వాడిబాణ పరంపరలను ప్రయోగించి పాండవ సైనికుల సంహరించెను. శల్యుడు పాండవ రథికుల నందరిని చెదరగొట్టి తనరథముమీద ప్రకాశింప చేయుచు తీక్ష్ణ బాణములను విడుచుచు భయంకరముగా ధర్మరాజు మీదికిపోయెను.

శల్య భీముల గదాయుద్ధము

అట్లు ధర్మరాజు మీదకుపోవు శల్యునిజూచి భీముడు కోపించి కొని చింతనిప్పులవంటి ఎఱ్ఱనికండ్లు గలవాడై తన గదాయుధమును తీసుకొనెను. ఆగద ఏనుగులను చంపి ఏనుగుల రక్తముచేత ప్రకాశించుచుండెను. ఆ గద శత్రుసైన్యములకు భయమును కలిగించెను. తమ సైన్యములకు సంతోషమును కలిగింపుచుండెను. ఆగద వజ్రాయుధమువలె మహాసర్పమువలె పర్వతశృంగమువలె ప్రకాశించుచు క్రూరస్వభావముగలిగి గొప్పదైయుండెను. ఆ గద ఎనిమిది అంచులు గలిగి స్వర్ణకాంతులు గలిగి ప్రకాశించుచుండెను. ఆగదను భీముడు భయంకరముగా త్రిప్పి క్రోధాకారుడై శల్యుని రథము ఎదుటకు పోయెను. అట్లు పోయి భీముడు తన గదాయుధముచేత శల్యుని యొక్క గుఱ్ఱములను చంపివేసెను. అప్పుడు శల్యుడు తోమరాయుధముచేత భీమునియొక్క రొమ్మును భేదించెను. అతని రొమ్మునకు గ్రుచ్చుకొనియున్న తోమరాయుధమును భీము డెడమచేతితో పెరికి దానిచేతనే శల్యుని సారథిని చంపెను.

శల్యుడు విరథుడయ్యు వెనకతీయక ఘోరమైన గదను తీసుకొని రథము దిగెను. శల్యుడు వజ్రాయుధమును ధరించిన దేవేంద్రునివలె, దండాయుధమును ధరించిన యమధర్మరాజువలె, శూలాయుధమును ధరించిన రుద్రునివలె ప్రకాశించుచుండెను. భీముడు దవస్తంభముచేత విజృంభించి అతివేగముగా శల్యునికెదురుగా వెళ్ళెను. అనేక విధములైన వాద్యములు మ్రోగుచుండెను. అప్పుడు రెండు పక్షముల సైనికులును గదాయుద్ధమును చూడవలెనను వేడుకచేత చూచుచు తమలో తాము యిట్లని చెప్పుకొన సాగిరి

సైనికులారా! గదాయుద్ధమందు శల్యుడు తప్ప మరియొకడు భీముని ఎదిరింపజాలడు. అట్లనే భీముడు తప్ప మరియొకడు మొనగాడు శల్యుని ఎదిరింపజాలడు అని సైనికులందరును చెప్పుకొనుచు చూచు

చుండిరి. అంత శల్య భీము లిద్దరును గుండ్రముగా తిరుగుటచేత గొప్ప ఆకార విశేషములచేతను, గర్జనలచేతను ఎదిరించి రంకెలు వేయుచు రెండు గొప్ప యెద్దులవలె యుద్ధము చేయుటకు ప్రారంభించిరి. ఇట్లు శల్య భీములు సుదరుచేత గదలు త్రిప్పుచున్నప్పు డా గదల మెరుగులు ఆకాశమందు వ్యాపించుచుండెను. ఆగదను త్రిప్పి భయంకరముగా వేయునప్పు డాగద లొకటొకటి తగిలి నిప్పు మంటలు కలుగుచుండెను ఆ గదలు రెండును తగులునప్పు డధికమైన ఆశ్చర్యము కలుగుచుండెను. శల్య భీములు లొకరినొకరు ధిక్కారములచేతను, పాదములు భూమిమీద వేయుటచేత కలిగిన ధిక్కారములచేతను, ప్రకాశించుచు గిరి బల పరాక్రమ ఉత్సాహములచేత యుద్ధపు నేర్పరితనముచేతను. ఘోరయుద్ధము చేసిరి పౌరుషముచేత యుద్ధము చేయునపుడు తమ నేర్పుచేత గదవ్రేటును తప్పించుకొనుచుండెను. వారిద్దరును భయంకర రూపములచేత పర్వతములవలె కనపడుచు యుద్ధము చేయుచుండిరి. వారి శౌర్య బల పరాక్రమ సమర్థత్వములను చూడగా త్రాసునబెట్టి తూచినట్లు సమానముగా నుండెను. ఒకొక్కసారి వారిద్దరును ఎనిమిది అడుగుల పర్యంతము వెనుకకుపోయి తిరిగి నిక్కి చలింపక వేగముతో ఒకరిమీదకు ఒకరు వచ్చునపుడు గొప్పపోతులవలెను కొండలవలెను తోచుచుండెను.

ఇట్లు శల్య భీములు యుద్ధము చేయుచుండగా గదదెబ్బలచేత వారిద్దరి దేహములను రక్తముతో పుష్పించి మోదుగవృక్షము వలె మెరయుచుండెను. వారిద్దరును బాధచే పౌరుష గర్వములచేత వెనుక తీయక మిక్కిలి కోపముచేత ఒకరిమీద ఒకరు భయంకరముగా గదలు విసిరి ఆ గదలు వారిద్దరి మెడలమీద తగిలి పెద్ద నరములు తాకెను. గదదెబ్బలు మెడలమీద తగులుటచే శల్య భీము లిద్దరును మూర్ఛను పొంది క్రిందపడిరి.

గదాయుద్ధమున మూర్ఛితుడైన శల్యుని కృపుడు తొలగించి గొనిపోవుట

ధృతరాష్ట్ర మహారాజా! ఇట్లు మహావీరుడైన శల్యుడు భీముని దెబ్బ తిని మూర్ఛిల్లి పడిపోవుడు రెండు పక్షముల సైన్యములును హాహాకారములచేత అరచుచుండెను. అంతట కృపాచార్యుడతని రథమును వేగముగా శల్యుని దగ్గరకు నడిపించి శల్యుని పట్టియెత్తి తన రథము మీద నుంచుకొని రథమును తోలించుకొని అటనుండి తొలగి పోయెను. భీముడంతట మూర్ఛ తెలిసి లేచెను. వెంటనే భీముడు గదను ధరించి ప్రకాశింపుచు మూర్ఛ తెలియని శల్యుని పిలిచెను. భీముని అధికత్వతను సహింపజాలక సింహనాదము చేయుచు దుర్యోధనుని ముందు సైనికులు దుర్యోధనునితో కూడుకొని భీముని ఎదిరించిరి. ధర్మరాజు మొదలగువారందరును రథికులు చేకితానుని ముందుంచుకొని సింహనాదములు చేయుచు భీమునకు తోడుగా మిగిలి కౌరవ సైనికులతో యుద్ధము చేయుచుండిరి.

అంతట దుర్యోధనుడు వజ్రాయుధమువంటి ఒక ఆయుధమును చేకితానునిమీద వేసెను. ఆ ఆయుధము ఆకాశమునందు తన కాంతులను విడుచుచు వచ్చి ఆ చేకితానుని చంపివేసెను. ఇట్లు చేకితానుడు చచ్చినతోడనే పాండవులు కోపముచేత తమ బలములను తీసికొని కౌరవసైన్యముమీద గొప్ప బాణవర్షము కురిపించెను. అంతట శల్యుడు ధర్మరాజు నదిరించి యుద్ధము చేయుచుండెను. దుర్యోధనుడు ధృష్టద్యుమ్నుని ఎదిరించి యుద్ధము చేయుచుండెను. దుర్యోధనుని ఆజ్ఞప్రకారము అశ్వత్థామ వెళ్ళి మూడువేల సంశప్తక రథికులతో చేరుకొని అర్జునుని ఎదిరించి యుద్ధము చేయుచుండెను. తక్కిన కౌరవరథిశ్రేష్ఠులందరును, కౌరవసేనయు యావా పాండవసైన్యమును అంతయు చుట్టుకొనగా అద్భుతమైయుండెను. అంతట యుద్ధధూళి మొగసి ధూళిచేత కండ్లు తెరచుటకు వీలులేకుండెను అట్లున్న మ

రెండుపక్షముల సైనికులును సింహనాదములను చేయుచు తమ తమ బిరుదులను తెలుపుచు శత్రువులను తెలిసికొని యుద్ధము చేయుచుండిరి. ఆ యుద్ధమున రక్త ప్రవాహములు కలిగెను. ఆ రక్తముచేత ఎగసిన పెద్దదుమ్ము అణగెను. అది చూచి సంతోషించి రెండుపక్షములసైనికులు ప్రేయుడనుచు, పొడవుడనుచు పెద్దగా అరచుచు యుద్ధము చేయుచుండిరి. యుద్ధముజరుగు సమయమందు శల్యుడు ధర్మరాజుమీద తీక్ష్ణ బాణసమూహములను గుప్పెను. ధర్మరాజు శల్యుని దేహమందుపదునాలుగు బాణములను గ్రుచ్చి చిరునవ్వుగలిగియుండెను. శల్యుడుగొప్ప కాంతిగల బాణమును ధర్మరాజుయొక్క రొమ్మునందు గ్రుచ్చెను.

ధర్మరాజంతట కోపించి శల్యునియొక్క రథ చక్రరక్షకుడగు చందసేనుని చంపి తొమ్మిది క్రూరబాణములను శల్యునిసారథి దేహమందు నాటెను. సాత్యకియు, భీము చేదిదేశపు సేనయు భయంకరముగా శల్యుని చుట్టుకొని శల్యునిమీద బాణములను గుప్పిరి. ఆ సమయమున శల్యుడమితో గొప్పబాణములచేత భీముని నొప్పించెను. మరి యిరువదియైదు బాణములచేత సాత్యకి గర్వమును మాన్పెను. శల్యుడు చేదిదేశపు రథికులను యిరువదియైదు మందిని చంపివేసెను. అంతట నకుల సహదేవులు వచ్చి శల్యుని ఎదిరించిరి. శల్యుడు తన ధనుస్సును ధ్వనింప చేయుచు అనేక వాడి బాణములను నకులసహదేవుల దేహమందు గ్రుచ్చెను. గొప్పయుద్ధము చేసెడి శల్యుని జూచి ధర్మరాజు శల్యుని మీద భయంకరముగా అనేక క్రూరబాణములను వేసి టెక్కెములను నరికెను. శల్యు డతని బాణముల వేడిమిని ధర్మరాజునకు చూపి పదేసి బాణములచేత భీమ, నకుల, సహదేవ, సాత్యకులను బాధించెను. ఇట్లు వానిని శల్యుడు నొప్పించి దేవతలచేత స్తుతింపబడుచు వేగముగా ధర్మరాజును స్రుక్కించి గొప్ప క్రూరబాణములను ధర్మరాజు దేహమందు నాటెను. అందుకు కోపించి భీమ, నకుల, సహదేవ, సాత్యకులు నలుగురును శల్యుని దేహమందు అనేక వాడి బాణములను గుప్పిరి. ఆ బాణ

ములను నన్నిటిని శల్యుడు నరికివేసి వారందరి దేహములను బాణమయమగునట్లు కొట్టెను. శల్యుడు మరియొక్క టెక్కెమును కల్పించుకొని ప్రకాశింపుచుండెను.

భీముడు ఒక గొప్ప పిడుగువంటి బాణమును శల్యుని దేహమందు గ్రుచ్చి మరియటువంటి ఏడు బాణములను మరల వేసెను. ఆ సమయమందు సాత్యకి నూరు బాణములను శల్యుని మీద క్రూరముగా గుప్పెను. నకులుడు ఐదు క్రూర బాణములను వేసెను సహదేవుడు పదునాల్గు వాడి బాణములను వేసెను. ఇట్లా భీమాదులు నలుగురును శల్యుని మీద బాణములను గుప్పిరి. శల్యుడు భీముని మీద డెబ్బది మూడు బాణములను వేసెను. సాత్యకి మీద ఇరువదిఅయిదు వాడి బాణములను వేసెను. నకులుని మీద ఐదుగు బాణములను వేసెను. సహదేవుని మీద మూడు బాణములను వేసెను. శల్యుని బాణముల దెబ్బలకు ఆ భీమాదులు నలుగురు నొచ్చిరి. వెంటనే శల్యుడు ఒక భల్లముచేత సహదేవుని ధనస్సును నరికివేసెను. సహదేవుడు మరియొక్క ధనస్సుతీసికొని మామా! యెక్కడికి పోయెదవని చెప్పుచు ఘోరముగు అనేక బాణములను శల్యుని మీద గుప్పెను. వెంటనే భీమ సాత్యకులు అనేకముగు వాడి బాణసమూహములను గుప్పిరి. అప్పుడు ధర్మరాజు అనేక బాణములను శల్యుని మీద వేసెను. ఇట్లు సహదేవ భీమ, సాత్యకి, ధర్మరాజులు వేసిన బాణముల దెబ్బలకు శల్యుని దేహము రక్తమయమై గైరికాది ధాతువులచే ఎర్రగానుండు పర్వతములవలె ప్రకాశింపుచుండెను. శల్యుడు ప్రళయకాల రుద్రుడువలె ప్రకాశింపుచు విడేసి బాణములచేత భీమ, సాత్యకి సహదేవ, ధర్మరాజులను నొప్పించి వెంటనే ధర్మరాజుయొక్క ధనుస్సును విరిచెను. అప్పుడా శల్యుని బలశౌర్యములను చూచి దేవతలు మెచ్చుకొనిరి.

ధర్మరాజు మరియొక్క ధనస్సును తీసికొనియింతటితో పగతీరునట్లుచేసెదనని అనేక తీక్ష్ణ బాణసమూహములను గుప్పెను. ఆ బాణము

ములలో కొన్ని శల్యుని సారథి దేహమందు గ్రుచ్చుకొని దూరిపో యెను. మరికొన్ని శల్యుని గుర్రముల దేహములకు దూట్లు కలిగించెను. మరి కొన్ని బాణములు శల్యుని ఎముకలయందు గ్రుచ్చికొనెను. మరి కొన్ని బాణములు శల్యుని ఱొమ్మును కదలించెను. ఇట్లు ధర్మరాజు విజృంభించి తన పరాక్రమమును చూపెను. అందుకు శల్యుడు కోపించుకొని అధికమైన దర్పాటోపముచేత పది గొప్ప యెర్ర బాణములను ధర్మరాజు దేహమున గ్రుచ్చెను. ఆ దెబ్బలకు ధర్మరాజు మూర్ఛిల్లెను

ధర్మరాజు శల్యుని బాణములచేత మూర్ఛితుడగుట

సాత్యకి నానావిధమైన వాడిబాణములను శల్యుని మీద గుప్పెను. అందుకు శల్యుడు కోపించుకొని మిక్కిలి గర్వముతో ఒక భల్లమును ప్రయోగించి సాత్యకియొక్క ధనస్సును విరిచెను. వెంటనే శల్యుడు సాత్యకి, నకుల, సహదేవ, భీములను, మూడేసి బాణముల చేత నొప్పించెను. ధర్మరాజు మూర్ఛ తెలుసుకొని ముద్గరమును శల్యుని మీద వేసెను. సాత్యకి ఒక తోమరమును వేసెను. భీముడు ఒక భల్లమును వేసెను. నకులుడొక శక్త్యాయుధమును వేసెను. సహదేవుడొక గదాయుధమును వేసెను. ఇట్లు ధర్మరాజాదు లైదుగురును శల్యునిమీద నానావిధ ఆయుధములను ప్రయోగించిరి. శల్యుడు మిక్కిలి తేజోరూపములైన గొప్ప నొగుగుల బాణములను ప్రయోగించి ధర్మరాజాదులు వేసిన ఆయుధముల నన్నిటిని నరికివేసెను. శల్యుడు సింహనాదము చేసెను అందుకు సాత్యకి మిక్కిలి కోపముగలవాడై రెండు బాణములచేత శల్యుని కొట్టి, పదమూడు బాణములచేత శల్యుని సారథిని కొట్టెను. శల్యుడు మిక్కిలి కోపము గలవాడై మిక్కిలి వాడిబాణములచేత ధర్మరాజాదు లైదుగురిని గ్రుక్కించెను. అప్పుడు దుర్యోధనుడు శల్యునిచేత పాండవులు చత్తురని తలచెను. ఇట్లు కౌరవ సేనాపతియగు శల్యుడు మిక్కిలి పరాక్రమ శౌర్యములచేత ప్రకాశింపుచుండెను. ఆ శల్యుని భీముడుమొదలి

సహింపక తెంపుచేసి శల్యుని మీదకు పోయెను. భీముని వెంటనే సాత్యకి నకుల సహదేవులును శల్యుని మీదకుపోయి బాణములను గుప్పిరి. శల్యుడా నలుగురి బలపరాక్రమములను లెక్కపెట్టక భీమాదులతో గొప్ప యుద్ధము చేసెను. ఇట్లు శల్యుడు యుద్ధము చేయుచుండగా ధర్మరాజు శల్యుని చక్రరక్షకుడగు ద్యుమత్సేనుడను వానిని చంపెను. ఇట్లు శల్యుడు చక్రరక్షకులు లేనివాడై అస్లైతినని వెనుక తీయక కోపముచేత కోరలుపెరికిన సింహమువలె రౌద్రాకారుడై యుండెను. శల్యుడది కోపించుకొని ధర్మరాజు, సాత్యకి, నకుల, సహదేవుల రథములమీద అనేక క్రూర బాణ పరంపరలను గుప్పెను. ఆ బాణములచేత ధర్మరాజాదుల దేహములు, వారి సారథుల దేహములు వారి గుర్రముల దేహములు రక్తమయములై యుండెను. అట్లు నొవ్వగా ధర్మరాజు మనస్సులో యిట్లని తలంచెను

దైవమా! నాచేత శల్యుడు చచ్చునని శల్యుని గెలువుమని నన్ను కృష్ణుడు పంపించెను. కృష్ణుని వాక్యములు అసత్యములగునేమో తెలియదు. శల్యుని భుజబలమునకు భీమాది రథికులు నిలువజాలక నొచ్చియున్నారు. ఎట్లగునో తెలియదు. అని ధర్మరాజు తన మనస్సులో తలచెను. తన బలమునకు చేయివిసరెను. అలలచేత చెలరేగు సముద్రమువలె పాండవుల చతురంగబలములువచ్చి, శల్యుని చుట్టుముట్టుకొనెను. శల్యుడు మందరపర్వతమువలె సముద్రమువంటి పాండవ బలమును చెదరగొట్టి అనేక బాణసమూహ పరంపరలను దట్టముగా ప్రయోగించి సింహనాదము చేసెను ఆ బాణసమూహముల చేత పాంచాలురు, మొదలగు పాండవ రథికులు ధర్మరాజుతో సహా కప్పబడి, గాఢాంధకారమునందు మునిగినట్లుండిరి. శల్యుని బలశౌర్య యుద్ధ క్రీడలనుచూచి, ఆకాశమందు దేవ గరుడ గంధర్వాదులు నానావిధ వాక్యములను శల్యుని స్తుతించిరి.

ధృతరాష్ట్రమహారాజా! యిట్లు శల్యుడు ధర్మరాజాదులతో యుద్ధము చేయునప్పుడు సంశప్తకులు అశ్వత్థామను పెద్దఅండగా చేసి

కొని, అర్జునునిమీద నానావిధ బాణసమూహములను గుప్పిరి. అంతట అర్జునుడు తన భుజబలమువలన సంశప్తకుల దేహములనన్నిటిని అనేకమైన తీక్ష్ణబాణసమూహముచేత చీల్చెను. సంశప్తకులందరును చెదరిపోక ఒక్కపెట్టున అందరును అర్జునునిమీద అనేక విధములైన బాణవర్షమును కురిపించి, సంశప్తకుల బాణములచేత అర్జునుడును, అతని గుఱ్ఱములును, కృష్ణుడును, అతని కపిధ్వజమును నొచ్చియుండెను. అంతట కౌరవబలము పరమసంతోషమును పొందెను. సంశప్తకులు అర్జునునిమీదనై చూపిన క్రూర కఠిన స్వభావము యిదివరకెక్కడను చూడలేదు. ఇట్లు సంశప్తకులు పరాక్రమింపగా అర్జునుడు మిక్కిలి అధికమైన కోపావేశముగలవాడై విజృంభించి అనేకమైన భల్లములను అర్ధచంద్రాకార బాణములను, మంగలికత్తులవంటి వాళ్ళుగల బాణసమూహములను, నారాచములు మొదలయిన బాణసమూహములను పరంపరాకారముగా గుప్పెను. అవి తగులుటచేత సంశప్తకుల గుఱ్ఱములు చచ్చెను. టెక్కెములు విరిగిపడెను. బాణములు నరుకబడెను. ధనుస్సులు విరుగబడెను. సారథులు చంపబడిరి. రథములు పగులగొట్టబడెను. కవచములు పొడిపొడిగా చీల్చివేయబడెను చామరములు చీల్చబడెను గొడుగులు రూపుమాపబడెను అర్జునుని బాణములచేత సంశప్తకుల దేహములు నరుకబడుటచేత రక్తములు ప్రవహింపుచుండెను. కండలు కుప్పలుకుప్పలుగా పడుచుండెను. ఎముకలను పొడిచేయుచుండెను. కాళ్ళను త్రుంచుచుండెను. చేతులను నరుకుచుండెను. రొమ్ములను బ్రద్దలగునట్లు చీల్చుచుండెను గొంతుకలను విరుచుచుండెను. కిరీటములను నరుకుచుండెను శిరస్సులను రాల్చుచుండెను. ప్రాణములను పీల్చుచుండెను. ఇట్లర్జునుని క్రూర బాణములచేత సంశప్తకులు నశించిరి అర్జునుడు ప్రళయకాల రుద్రుని వలె యుద్ధక్రీడను జరిపి, సంశప్తకులను చంపి. రౌద్రరసమును ప్రదీపింపజేసెను. అప్పుడర్జునుని బాణములచేత రెండువేల సంశప్తక రథికులు చచ్చిరి. అర్జునుడు పెద్ద అడవిని దహించిన కార్చిచ్చువలె

ప్రకాశించెను. అర్జునుని తేజోమహిమను సహింపలేక అశ్వత్థామ అతి భయంకరాకారముగ దాల్చివచ్చి అర్జునుని ఎదిరించి యుద్ధము చేసెను.

ధృతరాష్ట్రమహారాజా! ఆ యుద్ధమునందు అశ్వత్థామ పన్నెండు బాణములను అర్జునుని దేహమునందు గ్రుచ్చి, కృష్ణుని దేహమందు పది వాడిబాణములను గ్రుచ్చెను. అర్జునుడు తన మనస్సులో అశ్వత్థామను పొగడి గొప్పగా నవ్వుచు అశ్వత్థామ యొక్క గుర్రములను చంపి, సారథినికూల్చి అతని దేహమునందు మూడు బాణములను గ్రుచ్చెను. అంతట అశ్వత్థామ ఒక ముసలాయుధమును, ఒక పరిఘాయుధమును అర్జునునిమీద వేసెను. ఆ రెండింటిని వెంటనే అయిదారు వాడిబాణములచేత అర్జునుడు ఖండించెను. వెంటనే అర్జునుడు అశ్వత్థామ దేహమందు మూడు బాణములను నాటెను. చావగా మిగిలిన సంశప్తకుల గుంపులువచ్చి, అర్జునుని ముట్టడించిరి. సంశప్తకులతో అర్జునుడు పోరుచుండెను

సురథుడను పాంచాల కుమారుడు అశ్వత్థామచే జచ్చుట

ధృతరాష్ట్రమహారాజా! సురథుడను పాంచాలకుమారుడు తన రథమును అశ్వత్థామమీదికి తోలించి అతనిమీద బాణములను గుప్పెను. అశ్వత్థామ కోపించుచు ఒక క్రూరబాణముచేత ఆ సురథుని చంపివేసెను. ఇట్లు అశ్వత్థామ సురథుని చంపి, అర్జునుని మీద క్రూరబాణములను గుప్పెను. అందుచే సంశప్తకులు పొంగిరి. ధృతరాష్ట్రమహారాజా! ఆ సమయమునందు దుర్యోధనుడు ధృష్టద్యుమ్నునితో యుద్ధము చేయుచు ధృష్టద్యుమ్నుని బాణవేగమును గన గదాయుధముచేత నిలిపెను. దుర్యోధనుడు ఏను బాణములచేత ధృష్టద్యుమ్నుని నొప్పించి, తొంబది బాణములను ధృష్టద్యుమ్నుని దేహమందు నాటెను. ధృష్టద్యుమ్నుడు డెబ్బది బాణములచేత దుర్యోధనుని బాధించెను. ఆ దెబ్బలకు దుర్యోధనుడు మిక్కిలి నొచ్చి యుద్ధము చేయజాలకుండెను దుర్యోధనుని తమ్ములందరును తమ చతురంగ బలసమేతముగావచ్చి నానావిధములైన శస్త్రా

స్త్రములను ధృష్టద్యుమ్నుని మీద గుప్పించ ధృష్టద్యుమ్నుడు కోపించి, క్రూర బాణములచేత దుర్యోధనుని తాకెను. వారి బలములను చెదరగొట్టెను. శిఖండియు, ప్రభద్రక సైనికులును కృపాచార్య కృతవర్మలను భయంకరముగా ఎదిరించి తమ భుజబలమును చూపిరి. అందుకు కృపాచార్య, కృతవర్మలు కోపించి, శిఖండి ప్రభద్రక సైనికులతో గొప్ప యుద్ధముచేసిరి. రెండుపక్షముల వారికిని పరాక్రమ బలశౌర్య యుద్ధ పాండిత్య సామర్థ్య ఉత్సాహములు సమానములై యుండి చూచెడివారికి ఆశ్చర్యము కలిగించుచుండెను.

ధృతరాష్ట్రమహారాజా! అంతట శల్యుడు ధర్మరాజు, భీమ, సాత్యకి, నకుల సహదేవులమీద గొప్ప బాణములను గుప్పించి నొప్పించెను. నకులుడతివేగముచేత పది బాణములను శల్యుని రొమ్మునందు గ్రుచ్చెను శల్యుడు కోపముకొని ఘనముగా మూసిచి మూడు వాడి బాణములచేత నకులుని బాధించెను. అంతట ధర్మరాజు, భీమ సహదేవ సాత్యకులు నలుగురును శల్యుని ఎనుబది బాణములను వేసిరి. శల్యుడప్పుడు నకులుని మీద అనేక క్రూర బాణములను వడిగా వేసి బాణసహితమైన నకులుని ధనుస్సును విరచెను. ఇట్లు శల్యుడు విజృంభించెను. అందుకు ధర్మరాజాదులు కోపోద్రిక్తులైరి. నకులుడు మరియొక ధనుస్సును తీసుకొని గొప్ప బాణసమూహములను శల్యుని దేహమందు గుప్పెను. భీము డరువది బాణములను వేసెను. సాత్యకి తొమ్మిది బాణములను వేసెను. ధర్మరాజు యిరువదియైదు బాణములను నాటెను. సహదేవు డిరువదిఅయిదు బాణములను గుప్పెను. ఇట్లు ధర్మరాజు భీమ నకుల, సహదేవ, సాత్యకు లైదుగురును శల్యుని దేహమందు నాటిరి. అంతట శల్యుడును డెబ్బదితొమ్మిది వాడి బాణములచేత సాత్యకిని బాధించెను. వెంటనే శల్యుడొక బాణముచేత సాత్యకియొక్క ధనుస్సును విరచి గుర్రములను చంపి, మూడు బాణములను ఆ సాత్యకి దేహమందు నాటెను. ఇట్లా శల్యుడు సాత్యకియొక్క మదమణచి ధర్మరాజ భీమ, నకుల సహదేవుల బాణ

ములను నరకుచు నలుగురుని అద్భుతముగా బాధించెను. శల్యుని బాణములకు ధర్మరాజాదులునొచ్చి చెదురుటచూచి సాత్యకి మరియొక రథముమీదనెక్కి అనేక క్రూరబాణ పరంపరలను శల్యుని మీద ప్రయోగించెను ధర్మరాజ భీమ, నకుల సహదేవులు సాత్యకితో కలసి అద్భుతమునట్లు తమ భుజాబలగర్వములను చూపి, యుద్ధముచేసిరి. శల్యు డధికమైన పరాక్రమ శౌర్యములచేత ఏనుగురుతో యుద్ధముచేసెను.

ఆనేకులతో శల్యుడొక్కడే పోరుటచూచి కౌరవరథికులలో అనేకులువచ్చి తమ బాణవర్షముచేత గాఢమైన పీడను కలిగించిరి. ఇట్లు కౌరవ సైనికులు పరాక్రమింపగా ధర్మరాజాదు లైదుగురును ధైర్య శౌర్య బలపరాక్రమములను విడిచి వెనుకకు తగ్గిరి. అంతట ఆ కౌరవ రథికులు తమ సేనను ఒక్కటైన పాండవ సైన్యముమీదికి తరిమిరి కృష్ణార్జునులది చూచి తమ సైన్యమును ఒక్కముఖముగా చేసిరి. అట్లు చేయుటవలన కౌరవసైన్యముతో పాండవ సైన్యము యెదిరించి యుద్ధము చేయుటకు సమర్థత్వము గలదాయెను ఆ సంకులయుద్ధమందు కృపాచార్య కృతవర్మలతో అర్జునుడు యుద్ధముచేయుచుండెను. సహదేవుడు శకునితో యుద్ధముచేయుచుండెను. ద్రౌపదీ పుత్రులు కౌరవ పక్షమందుగల కొందరిరాజులతో యుద్ధము చేయుచుండిరి. శిఖండి అశ్వత్థామతో యుద్ధము చేయుచుండెను. ధర్మరాజు నకులుని సహాయముగా తీసికొని శల్యుని నిలిపి యుద్ధము చేయుచుండెను. తక్కిన పాండవ యోధులు తక్కిన కౌరవ యోధులతో యుద్ధము చేయుచుండిరి. రెండుపక్షముల యందుండు బలములన్నియు కలిసి గొప్పయుద్ధము చేయుచుండిరి. ఇట్లు కలిసి యుద్ధముచేయగా సమర్థమువలన అంత కంటెను మిక్కిలి ఘోరమైన యుద్ధముజరిగెను.

ధృతరాష్ట్ర మహారాజా! శల్యుని రౌద్రరసముతో ప్రకాశించుచు పొంగి యేపక్క చూచినను తానెయున్నట్లు బాణసమూహములను గుప్పెను. పాంచాల యాదవ రథికులు శల్యుని అపుటను సమర్థత లేక

యుండిరి. శల్యుడు రథచిత్రగతులచేత యెక్కడ చూచినను తానే యగుచు, నానావిధ బాణసమూహ పరంపరలచేత ఆకాశమును కప్పెను. సూర్యుడు మధ్యాహ్న గతుడైనను, శల్యుని బాణ సమూహములచేత కనబడలేదు. శల్యుడు పాండవ బలములోని యేనుగులను చంపుచు పర్వతములను నరుకుచు దేవేంద్రుడో యన్న ట్లుండెను. శల్యుడు పాండవ బలములోని రథములను పడ గొట్టుచు, మేఘములను నశింపజేసెడి పెద్దగాలియో యన్నట్లుండెను. శల్యుడు పాండవబలములోని గుఱ్ఱములను చంపుచు లేళ్ళ గుంపులను చంపు పెద్దపులివలె తోచుచుండెను. శల్యుడు భటులను చంపునపుడు యెండకాలమందు అడవిని దహించు కార్చిచ్చువలె తోచుచుండెను. శల్యుడు శత్రువులను చంపునపుడు యమధర్మరాజువలె తోచుచుం డెను. దర్పమును జూపునపుడు ప్రళయకాల రుద్రునివలె తోచుచుం డెను. శల్యుని బాణములు మృత్యువుయొక్క నోరువలెతోచెను. శల్యుడు శత్రుబలములను వీరరథికులను చంపునపుడు ఉగ్రస్వభావము చేత భయంకరముగా ప్రకాశించుచుండెను. ఇట్లు శల్యుడు విజృం భించి అద్భుతమైన పరాక్రమముచేత ప్రకాశించుచుండెను. రెండు పక్షములవారును, శల్యుని స్తుతించిరి. మరియు శల్యుడు యీ ప్రకా రము పాండవబలములను చంపుచు అంతకంతకు అధికమైన శౌర్యము చేత చెలరేగి భల్లములు మొదలగు క్రూరబాణసమూహ పరంపర లను అతివేగముగా గుప్పించుచుండెను. శల్యుని బాణ వేగమునకు యెదుట నిలువజాలక పాండవబలములు చెదరిపోవుచుండెను. ధర్మరాజు, అద లించి చేయెత్తి నిలు నిలుమని చెప్పినను పాండవసైన్యము నిలువ జాలక పారిపోవుచుండెను. ధర్మరాజు మిక్కిలి పౌరుషముచేత తెంపు చేసి మామాయని పేరుచేత శల్యుని పిలుచుచు యెదిరించెను. ధర్మ రాజు శల్యుని యెదిరించి యుద్ధముచేయుచు తన దర్పమును చూపెను. అట్లు పోరుటచూచి పాండవబలములు మరలవచ్చి యుద్ధము చేయుటకు సిద్ధపడెను. ఆ సమయమున ధర్మరాజు తన తమ్ములగు భీమార్జున

నకులసహదేవులను సాత్యకి ధృష్టద్యుమ్నుడు మొదలగు రథికులను తన దగ్గరకు పిలిపించి వారలతో నిట్లనెను.

భీమార్జునాదులారా! మీరందరును కౌరవపక్షపు రథికులగు భీష్మ ద్రోణ కర్ణాది రథిక శ్రేష్ఠులను చంపిరి. అందువలన మీ భుజబలములు ప్రసిద్ధములాయెను. నేను శల్యుని చంపెదను. ఈ పనిని నేను అవశ్యముగా చేయవలయును. నా ప్రయత్నము ఫలించు విధమును జెప్పెదను వినుడు. నకుల సాత్యకులిద్దరును నా రథమునకు కుడిప్రక్కనుండవలయును. సహదేవ ధృష్టద్యుమ్నులిద్దరును రథమునకు ఎడమప్రక్క కావలిగా నుండవలయును నా రథమునకు వెనుక ప్రక్క అర్జునుడుండి నా రథమునకు వెనుకనే వచ్చుచుండవలయును. ఇట్లు చేయవలసిన పనియేమని చెప్పవద్దు. శల్యుడు నన్నయినను చంపవలయును శల్యుని నేనైనను చంపవలయును. ఇట్లు నేను నిశ్చయించితిని. గనుక నేను తెగించి శల్యుని యెదిరించి యుద్ధము చేయునపుడు గొప్ప ప్రయత్నము చేయవలయును. కృపాచార్య కృతవర్మ అశ్వత్థామ శకుని దుర్యోధనులు శల్యుని రక్షించుటకు వత్తురు. వారి పరాక్రమములను మీరు సహించి వారితో యుద్ధము చేయుచున్నయెడల నా భుజబలమువలన ఆ శల్యుని చంపివేసెదను. అని ధర్మరాజు చెప్పగా పాండవ రథికులందరును ధర్మరాజుయొక్క పూనికను పొగడిరి. అంతట పాండవ రథికులు ధర్మరాజుయొక్క రథమునకు సమగ్రములైన యుద్ధకల్పములను యేర్పరచి అతను చెప్పిన ప్రకారము అతని రథముచుట్టును నిలిచి ప్రకాశించుచుండిరి. ధర్మరాజుయొక్క సైన్యము ఉత్సాహము గలదై యుద్ధమునకు నడచుచుండెను. పాండవ సేనయందు యేనుగుల మెడల కట్టిన గంటలధ్వనులు మ్రోగుచుండెను. గుఱ్ఱపు గుంపులు సకిలించుట చేత మిక్కిలిగా ధ్వనులు కలిగియుండెను. వీరభటులు సింహనాదములు చేయుచుండిరి. అనేకములగు వాద్యములు మ్రోగుచుండెను. ఈ ధ్వనులన్నియు చేరి ఆకాశము పిక్కటిల్లుచుండెను. ఇట్లు ధర్మరాజు శల్యుని మీదకు వచ్చెను.

శల్య ధర్మరాజుల ద్వంద్వ యుద్ధము

ధృతరాష్ట్ర మహారాజా! అప్పుడు దుర్యోధనుడు తనసైన్యములకు ఉత్సాహము కలుగునట్లుగా శల్యుడు తాను మిగిలిమిక్కిలి శౌర్యముచేత పాండవబలమును ఎదిరించెను. ఆ సమయమున రెండు పులులు యుద్ధమునకు పూనినట్లు శల్య ధర్మరాజు లిద్దరును ఒకరినొకరి మీద గొప్ప క్రూరమైన బాణములను వేయుచుండిరి. వారిద్దరి యుద్ధమును చూచి రెండుపక్షముల సైన్యములును మిక్కిలి ఉత్సాహవేగములచేత విజృంభించి కలసి యుద్ధముచేయుచుగా గొప్పయుద్ధము జరిగెను.

అప్పుడు దుర్యోధనుడు అర్ధచంద్రాకార బాణముచేత భీముని సింహధ్వజమును నరికివేసెను. మంగళ శంఖభేరీధ్వనులు ధ్వనించుచుండగా భీముని సింహధ్వజము క్రిందపడెను. దుర్యోధనుడు భీముని సింహధ్వజము విరిగి వెంటనే అతని ధనస్సునువిరిచెను. భీముడుమిక్కిలి కోపముగలవాడై గొప్పక్రూరమైన శక్త్యాయుధమును దుర్యోధనశిరస్సు మీద వేసెను. ఆదెబ్బలకు దుర్యోధనుడు మూర్ఛిల్లిరథముమీదపడెను. వెంటనే మరియొక ధనస్సును తీసికొని దుర్యోధనునియొక్క సారథిని చంపెను. గుర్రములు దుర్యోధనునిరథమును తొలగించి యీడ్చుకొని పోయెను. కౌరవసైన్యము భయపడెను. దుర్యోధనుడు మూర్ఛిల్లుట చూచి కృపాచార్య కృతవర్మ అశ్వత్థాములు ముగ్గురును కౌరవసైన్యముల యందుండి భీమునిమీదకి వచ్చుచుండిరి. అర్జునుడు భీమునకు ముందుండి కృపాచార్యాదులను ముగ్గురిని ఎదిరించెను. అర్జునునకు కృపాచార్య కృతవర్మ అశ్వత్థామలతో రౌద్రరసమును తెలుపు ఘోరయుద్ధము జరిగెను.

కౌరవబలములు శల్యునకుముందుండి ధర్మరాజుమీదనానావిధ శస్త్రాస్త్రములను గుప్పెను. ఆ సమయమున ధర్మరాజు తనరథమును విచిత్రగతులచేత సంచరింపచేయుచు అనేక విధములైన బాణములను ప్రయోగించి అనేకవిధములుగా కౌరవబలములతో యుద్ధముచేసెను.

ధర్మరాజుయొక్క క్రూరబాణసమూహములచేత కౌరవబలములలోని రథములు కూలుచుండెను యేనుగులు చచ్చి పడుచుండెను గుఱ్ఱపు గుంపులు పీనుగు పెంటలాయెను. కాల్బలము కుప్పలు కుప్పలుగా చచ్చిపడెను. ఇట్లు ధర్మరాజు బాణములచేత కౌరవుల చతురంగబలములు చచ్చి, యుద్ధభూమియందు కుప్పలుగా పడియుండెను. ఆ చతురంగబలములయొక్క కళేబరముల గాసులు రక్తప్రవాహములయందు తేలుచుండెను.

ధృతరాష్ట్రమహారాజా! పరులందరును ధర్మరాజును అతిశాంతచిత్తుడని చెప్పుచుందురు. అట్టిధర్మరాజు శత్రువులకు యమధర్మరాజువలె భయంకరుడై యుండెను. ద్రోణుని శిక్షణవలన ధర్మరాజు యింతయుద్ధసమర్థుడాయెనని దేవతలందరును ధర్మరాజుయొక్క పరాక్రమమున కాశ్చర్యపడిరి. అంతట నెదుట బయలైయుండగా ధర్మరాజు చెలరేగి కౌరవరథికులమీదికి పోవుచుండెను శల్యుడునాతనిమీద వాడిబాణములను గుప్పుచు భయంకరముగా ఎదిరించి యాతని గర్వమణచెను ధర్మరాజును నవ్వుచు వాడి బాణములచేతను శల్యుని పొగరణచి క్రూరముగా ఎదిరించెను. ఈ ప్రకారము ధర్మజ శల్యులిద్దరును ఘోర యుద్ధముచేయుచు తమతమ శంఖములను పూరించిరి. అప్పుడు రెండు పక్షముల యందును, భేరీ మొదలగు నానావిధ వాద్యములును మ్రోగుచుండెను. ఆ సమయమున శల్య ధర్మరాజు లిద్దరును ఒకరొకరిమీద ఘోరబాణములను ప్రయోగించుచుండిరి. ఆ బాణముల దెబ్బలచేత వారి దేహములు రెండును రక్తమయములై పూచిన బూరుగు వృక్షమువలె నుండెను. అప్పుడు శల్యధర్మరాజుల యుద్ధమును చూచు జనులందరును తమలో తామిట్లని చెప్పుకొనుచుండిరి. జనులారా! బలపరాక్రమ శౌర్యయుద్ధ సమర్థత్వములయందు ధర్మరాజు శల్యులిద్దరును సమానులగుదురు. ఈదినమున ధర్మరాజు తన భుజబలాతిశయమున శల్యునిచంపి సకలరాజ్యమును తీసుకొనునో లేకున్న శల్యుడే ధర్మరాజునుచంపి సకలరాజ్యమునకుదుర్యో

ధనుని ప్రభువుగా జేయునేమో తెలియరాదు. అని యీ విధముగా అక్కడుండు రెండుపక్షముల జనులును తమలో తా మనుకొనుచు సందేహముచేత డోలాయమాన మానసులై చూచుచుండిరి.

విరధుడైన శల్యుని అశ్వత్థామ తన రథముపై నిడుకొని పోవుట

ఓ ధృతరాష్ట్రమహారాజా! శల్యుడు ధర్మరాజుయొక్క ధనస్సును విరిచి, రౌద్రాకారుడై నూరు బాణములను ధర్మరాజుపై గుప్పెను. ధర్మరాజు మరియొక ధనుస్సును తీసికొని శల్యునియొక్క ధనస్సును విరిచి ఆ శల్యునిమీద మున్నాగు బాణములను గుప్పెను. వెంటనే ధర్మరాజు శల్యునియొక్క గుర్రములనుకూల్చి సారథిని చంపి టెక్కెములను నరికెను. అప్పుడు శల్యుని దగ్గరనుండు కౌరవ బలము చెదరిపోయెను.

ధర్మరాజుయొక్క బాణవేగమునకు శల్యుడు చేతని కదల్ప జాలక ఊరకుండెను. శల్యుడు మరియొక అపాయమును బొందకుండు నట్లుగా అశ్వత్థామవచ్చి శల్యుని రథముమీద కూర్చుండబెట్టుకొని రథమును తొలగించి తోలుకొనిపోయెను. ఇట్లు శల్యుడుయుద్ధమందు సాధనహీనుడై తొలగిపోయిన పిమ్మట ధర్మరాజు గొప్ప సింహ నాదముచేసి, శల్యుని బలములను తరిమెను. శల్యుడు మరియొక రథమును తయారుచేయించుకొనివచ్చి, ధర్మరాజుమీద బాణములు వేయుచుండెను. అప్పుడు పాండవ రథికులువచ్చి శల్యుని ఎదిరించి బాణములుగుప్పిరి. శల్యుడు పదిబాణములచేత సాత్యకిని మూర్ఛిల్లంప జేసెను భీము నకుల సహదేవులను మూడేసి బాణములచేత మూర్ఛిల్లంచెను. ఇట్లు శల్యుడు పాండవ రథికులను నొప్పించి మిక్కిలి మదముచేత చెలరేగి బలపరాక్రమములను

ధృతరాష్ట్రమహారాజా! ఆ సమయమందున శల్యుడు [illegible]మర కొలను నశింపచేయు మదపుటేనుగువలె పరాక్రమముచే ప్రకా శించుచుండెను. మృగసమూహములను [illegible] చంపెడి సింహమువంటి

శౌర్యము గలిగియుండెను. ఎండ అరణ్యము దహించు కార్చిచ్చు వంటి క్రూరస్వభావము గలిగియుండెను. త్రిపురములను సంహరించు సమయమున రుద్రుని కోపమువంటి కోపము గలిగియుండెను. ఇట్లు శల్యుడు భుజశౌర్య ప్రతాప కోపములు గలవాడై చాల రేగి శత్రుసైన్యమును చంపుచు యుద్ధక్రీడను జరుపుచుండెను. శల్యుడు ధర్మరాజునకు ముందు నిలిచి అతని చతురంగబలములను చంపి ధర్మరాజుమీదకి బోయెను. ధర్మరాజు శల్యుని నెదిరించి అతి శీఘ్రముగా అతనిమీద లనేక బాణములను గుప్పెను. ధర్మరాజు వెంబడి నకుల, సహదేవ, సాత్యకి, భీములు వచ్చిరి. ఆసమయమున దుర్యోధనుడు పంపగా మన కౌరవసైనికులు వెళ్ళి శల్యునకు ముందుండి అతనికి సహాయముగా భీమాదులతో యుద్ధము చేయుచుండిరి. శల్యుడు ధర్మరాజు దేహమందు ఏడు క్రూరబాణములను గ్రుచ్చెను. ధర్మరాజు తొమ్మిది వాడిబాణములను శల్యుని దేహమందు నాటెను. అట్లు ధర్మరాజు శల్యులు క్రూరములైన సిద్ధపులులవలె, ఏనుగులవలె, సింహములవలె ఘోరయుద్ధమును చేసి జగతిశోకరు నొప్పించిరి. శల్యుడు ఒక గొప్ప క్రూరబాణమును ధర్మరాజు యొక్క రొమ్మునందు నాటెను.

మిక్కిలి క్రూరమైన ప్రకాశమైన ఘోరబాణములను ధర్మరాజు శల్యునిమీద వేసెను. ఆ దెబ్బలకు శల్యుడు మూర్ఛిల్లెను. అందుకు ధర్మరాజు సంతోషించెను. శల్యుడు మూర్ఛ తెలుసుకొని కోపముచేత ఎర్రని కండ్లుగలవాడై ఒక క్రూరబాణముచేత ధర్మరాజును బాధించెను. అప్పుడు ధర్మరాజు ఆరుబాణములచేత శల్యుని యొక్క బంగారుమయమైన కవచమును విరిచి చీల్చివేసెను. వెంటనే ధర్మరాజు తొమ్మిది వాడిబాణములను శల్యునియొక్క రొమ్మునందు నాటెను. శల్యుడు రెండు క్రూరబాణములచేత ధర్మరాజుయొక్క ధనస్సును విరిచెను. ధర్మరాజు మరియొక ధనస్సును తీసుకొని శల్యుని దేహమును చీల్చి రక్తమయముగా నట్లు చేసెను. ఆ సమయమందు భీముడు ధర్మరాజునకు సహాయుడై

శల్యునిమీద అధికముగా బాణములను గుప్పెను. కృపాచార్యుని సహాయముగా చేసికొని శల్యుడు ధర్మరాజు భీములతో యుద్ధము చేయుచుండెను. శల్యుడు మరియొక కవచమును తొడుగుకొని ధర్మరాజు భీముల కవచములను చీల్చి వారికి తీక్ష్ణమగు బాణములచేత ధర్మరాజు దేహమును తూట్లుపడునట్లు కొట్టెను. వెంటనే శల్యుడు మరిరెండు బాణముల చేత భీముని దేహము తూట్లుపడునట్లుగా కొట్టెను. ఇంతలో కృపాచార్యుడు ధర్మరాజుయొక్క సారథిని చంపెను. వెంటనే ధర్మరాజుయొక్క నాలుగు గుఱ్ఱములను శల్యుడు చంపి వేసెను, ఇట్లు ధర్మరాజు శల్యునిచేత విరథుడై తనలో తానిట్లని తలచెను.

అయ్యో! దైవమా! కృష్ణుడు శల్యుని గెలువుమని నన్ను పంపించెను. దైవఘటనా బలమువలన కృష్ణునిమాటలయినను అసత్యము కలుగునట్లు తోచుచున్నది. అని ధర్మరాజు తనమనస్సులో తలచుకొని సందేహించియు భయపడక కృష్ణునివాక్యమునకు అసత్యము కలుగదని కృష్ణదేవుని తలంచి అతనిమాట సత్యముగానుండవలయునని ధర్మరాజు యీరీతిగా ప్రార్థించెను. మూడు నేత్రములు కల్గినట్టియు, త్రిశూలాయుధముచేత ప్రకాశించునట్టియు, నిర్గుణుడైనట్టియు, గుణములను బొందినట్టియు, మూడులోకములను సృష్టించి, రక్షించి, సంహరించునట్టి శివునాశ్రయించెదను. రాక్షసులను సంహరించునట్టి పరమపురుషుడైనట్టి నాలుగుచేతులు గలిగినట్టి విష్ణుదేవుడైన కృష్ణునాశ్రయించెదను. అర్జునుడు యుద్ధముచేయునప్పుడు అతనిముందు రుద్రుడు శూలాయుధము చేతబూని శత్రువులను చంపుచుండును. అట్లు జరుగుటనే అనేక పర్యాయములు చూచితిని. నాకు జయము కలుగుటకై ఆరుద్రదేవుని భక్తిచేత స్తుతించెదను. అని ధర్మరాజు శివ, విష్ణుదేవులను గురించి పలికి ప్రార్థించుచు తన చిత్తమందు కృష్ణుని నిలుపుకొనెను.

ధర్మరాజు తన గొప్పదేహము చేత తిన్నగా బాణములను శల్యునిపట్టు వేసెను. అట్లువేయుటచూచి ధర్మరాజు బలహీనుడాయె

వని తలచి శల్యుడు ధర్మరాజుమీద ? శీఘ్రముగా బాణసమూహము లను గుప్పుచు తరిమెను అప్పుడు భీముడు రెండు బాణములచేత శల్యుని నొప్పించి ఆ శల్యునియొక్క ధనస్సునువిరచి, గుఱ్ఱములను చంపి, సారథిని గూల్చి, కవచమును చీల్చివేసెను. ఇట్లుభీముడనేక భల్లాయుధములచేత శల్యుని విరథుని చేసెను. శల్యుడు రథములేక ధనస్సులేక, కవచములేక కత్తిని డాలును తీసికొని రథముదిగి కోపముచేత ఎఱ్ఱనినేత్రములు గలవాడై వచ్చుచుండెను. యమధర్మ రాజువలె శల్యుడు ధర్మరాజుమీదికి వచ్చుచుండగా అతని ఖడ్గఫలకములు భీముడు నరికివేసెను. అప్పుడు పాండవబలములయందు సింహనాద ములును వాద్యధ్వనులును ప్రమోగుచుండెను. శల్యునియొక్క పరి చారకులు కవచమును గదాయుధములు శీఘ్రముగా తెచ్చియిచ్చిరి.

శల్యుడు ఆ కవచమును తొడుగుకొని గదనుధరించి ధర్మరాజు రథమువైపు వచ్చుచుండెను. అప్పుడు సాత్యకి, ధృష్టద్యుమ్న, శిఖండి ద్రౌపదీపుత్ర నకులసహదేవులు ధర్మరాజునకు సహాయులై శల్యుని మీద బాణసమూహములను గుప్పుచుండిరి. ఆ బాణములను గదచేత విచిత్రముగా చెదరగొట్టుచు వారిని లక్ష్యపెట్టక భీముని పరాక్రమము నకు చిక్కుపడక ధర్మరాజుమీదకు శల్యుడు వచ్చుచుండెను. ధర్మ రాజు గుఱ్ఱములు సారథియు లేని తన రథముమీదనే యుండెను. తన మీదకు సింహమువలె వచ్చు శల్యునిజూచి. ధర్మరాజు కోపముచేత అవష్టంభ విజృంభితుడై ప్రకాశించుచుండెను. ధర్మరాజు నా వైపు నకు శల్యుడు వచ్చెననియు ఈ శల్యుని చంపుమనియు చెప్పి కృష్ణుడు నన్ను పంపించెను. అని ధర్మరాజు తలచుచు భయంకరమైన ముఖము కలవాడై తన శక్త్యాయుధమును చక్కగాచూచెను. అట్లు చూచిన ధర్మరాజు కృష్ణుని ఉద్దేశించి తన మనస్సులో యిట్లని తలంచెను.

కృష్ణా! నాచిత్తము నీయందు భక్తియుక్తముగా నుండును నీభక్తులను నీవు కాపాడుట ఆశ్చర్యముకాదు నీభక్తులను యిష్టముగ

నవి నీవు యిచ్చుచుందువు. నాకు విజయమును కలిగింపుము. నిన్నాశ్రయించినవారి శత్రువులను నీవువ్రతముపట్టి చంపుచుందువు. ఇప్పుడు నీ చిత్తమును నాయందు నిలుపుము. అని ధర్మరాజు తనమనస్సులో కృష్ణుని ప్రార్థించి తనశక్త్యాయుధమునకు నమస్కరించెను. ధృతరాష్ట్ర మహారాజా! ధర్మరాజునకు శివునియందుగల భక్తికిశివుడు మెచ్చుకొని పూర్వము ధర్మరాజునకాశక్త్యాయుధమునిచ్చెను. ఆ శక్త్యాయుధమును ధర్మరాజుప్రతినిత్యము మిక్కిలి భక్తిపూర్వకముగా గంధపుష్పముల చేత పూజించుచుండెను. అట్టి దివ్యశక్త్యాయుధమునకు ధర్మరాజు నమస్కరించి దానినితీసెను. ఆ శక్త్యాయుధము మణులదండలచేత అలంకరింపబడి మిక్కిలిగా ప్రకాశించుచుండెను. దానిని ధర్మరాజు తీసికొని కోపముతో శల్యుని చూచుచు మనోహరముగా భయంకరముగా ప్రకాశించుచుండెను. ధృతరాష్ట్ర మహారాజా! ధర్మరాజు చింతనిప్పులవంటి నేత్రములచేత శల్యునిచూడగా అతని చూపులకు శల్యుడు భస్మముగాకుండనిలిచి యుండుట మేమందరముచూచిఆశ్చర్య పడితిమి. ఇట్లు ధర్మరాజు రౌద్రాకారుడై త్రిపుర సంహారకుడగు రుద్రునివలె కోపముచేత మండిపడుచు తేరిచూచుటకైనను సాధ్యుడు కాకయుండెను.

ధర్మరాజు శక్తిని ప్రయోగించి శల్యుని చంపుట

ధృతరాష్ట్రమహారాజా! ఆశక్త్యాయుధమును భయంకరముగా ధర్మరాజు చేతియందుధరించి శల్యుని రొమ్మునుచూచెను. అట్లుచూచి వజ్రాయుధపు కాంతులవంటి కాంతులచేత ప్రకాశించెడి శక్త్యాయుధమును శల్యునిమీద వేసెను. ఆశక్త్యాయుధము శల్యునియొక్క కవచమందుదూరి, రొమ్మును భేదించి వీపుగుండాదూరి భూమిమీదపడెను. ఈప్రకారము శక్త్యాయుధము శల్యుని రొమ్మునందుదూరగా శల్యుడు రక్తమును గ్రక్కుచు కొరిగిలపడెను. శక్త్యాయుధపు దెబ్బకుశల్యుని

ముక్కునుండియు, నోటినుండియు చెవులలోనుండియు, కన్నులలో నుండియు రక్తము కారుచుండ నాతని దేహము సంతయు రక్తమయ మయ్యెను. శల్యుడు రక్తముచేత నెర్రనగు గోంగిలపువ్వువలె చేతులు చాచియుండెను. ధర్మరాజు వేసిన దెబ్బకు శల్యుని శిరస్సునుండి క్రిందపడెను, శల్యుని దేహము క్రిందపడి వజ్రాయుధముచేత బ్రద్దలైన శిఖరము నేలగూలిపడి నట్లు ప్రకాశించుచుండెను. భూమిమీదపడిపోయిన శల్యుని తనప్రియుని స్త్రీయొక్క రొమ్మువలె! లాలిస ప్రియునకు ఆలింగనము చేసెను.

ధృతరాష్ట్ర మహారాజా! ఈ ప్రకారము ధర్మయుద్ధమునందు ధర్మరాజుచేత క్రిందపడియున్న శల్యుడు పవిత్రముగా వేదికనుండి చల్లారిన అగ్నిహోత్రమువలె ప్రకాశించుచుండెను అంతట వెంటనే ప్రాణములను విడిచెను. చచ్చిపడియున్న శల్యునిగాంచి ఆగ్రహించి తమ్ముడు కోపించుకొనివచ్చి యతిభయంకరముగా ధర్మరాజునెదిరించెను. ధర్మ రాజు ధనస్సునుతీసికొని శల్యుని తమ్మునియొక్క ధనస్సును విరిచి టెక్కెమును నరికెను. వెంటనే ధర్మరాజు ఒక భల్లాయుధముచేత శల్యుని తమ్మునియొక్క శిరస్సును నరికివేసెను. అట్లువరుసగా కుండ లాభరణములతో ప్రకాశించుచుండిన వాని శిరస్సు క్రిందపడెను. ఈప్రకార ముగా శల్యుడు సహోదర సహితముగ ధర్మరాజుచేత చచ్చెను.

అంతట వృత్రాసురునిజంపిన దేవేంద్రుని దేవతలు స్తుతించినట్లు పాండవ బలములు ధర్మరాజును పొగడుచుండెను. పాండవబలముల యందు నానావిధములైన వాద్యధ్వనులును, సింహనాదములు నధిక ముగా మ్రోగుచుండెను. ఆ ధ్వనులు విని కౌరవబలములు చెదరిపారి పోవుచుండెను. సాత్యకి వారినిపోనియక పట్టుకొనుదని చెప్పుచు కౌరవ బలముల వెనుక తరుముచుండెను అట్లు తరిమెడి సాత్యకినిజూచి కృత వర్మ్మదువచ్చి యెదిరించెను. సాత్యకి కృతవర్మలకు ఘోరయుద్ధము జరి గెను. ఆయుద్ధమునందు కృతవర్మ పదివాడి బాణములచేత సాత్యకినొప్పించి గుఱ్ఱములు గర్వమణచి ధనస్సును విరిచెను. అంతట సాత్యకి మరియొక ధనస్సుచేత కృతవర్మని దేహమందు కాంతిగల పది బాణములను

గుచ్చి కృతవర్మయొక్క గుఱ్ఱములను గాసి సారథిని నరికెను. పిమ్మట రథమును చీల్చి వైచెను. కృపాచార్యుడువచ్చి కృతవర్మను తన రథముమీద కూర్చుండబెట్టుకొని తీసికొనిపోయెను. అంతట సాత్యకికి భయపడి కౌరవసైన్యము పారిపోయెను. పాండవరథికులు వెనుక చేరి మన కౌరవబలములను తరిమికొట్టుచుండిరి. అంతట దుర్యోధను డొక్కడే పాండవరథికులను ఎదిరించి కొంత బలమును నిలిపెను, పిమ్మట కృతవర్మ మరియొక రథముమీద నెక్కివచ్చి పాండవ రథిక లను భయంకరముగా నెదిరించెను, కృతవర్మ పాండవ రథికులమీద విశేషముగా బాణములను గుప్పెను. ఆ సమయమందు ధర్మరాజు కృతవర్మని యొక్క గుఱ్ఱములను చంపెను. అప్పుడశ్వత్థామ కృత వర్మను తన రథముమీద కూర్చుండబెట్టుకొని మరియొక స్థలమునకు తీసికొనిపోయెను. కృపాచార్యుడు ధర్మరాజు నెదిరించగా అతని దేహ మందు ధర్మరాజు ఆరు బాణములను గుచ్చెను. కృపాచార్యుడు పది యారు బాణముల చేత ధర్మరాజును, అతని గుఱ్ఱములను కొట్టెను. ధృతరాష్ట్ర మహారాజా! అంతట దుర్యోధనుడు పట్టపు యేనుగు మీద నెక్కి చామరముల సమూహముల చేతను, వింజామరల చేతను, తెల్లని గొడుగుల చేతను మిక్కిలి ప్రకాశించుచుండెను. దుర్యోధనుని చూచి కౌరవసైన్యము పరమ సంతోషమును గలిగియుండెను.

శల్యుని చుట్టములు ఒక్కపెట్టున ధర్మరాజును చుట్టుముట్టుట

అంతట శల్యుని బంధువులందరును సింహనాదములను చేయుచు దుర్యోధనుని ముందరకువచ్చి పాండవులమీదికి పోవు చుండిరి. శల్యుని బంధువుల వెంబడి అనేక వీరయోధులును అనేక రథికులును, గుర్రపు రౌతులును వెళ్ళుచుండెను. అట్లు వెళ్ళు చున్న శల్యుని బంధువులను చూచి పెద్ద కంఠముతో దుర్యోధను డిట్లు అనెను.

శల్యబంధు జనులారా! మీరందరు మాయందు [illegible]మీదికి పోరాడుడు. నాదగ్గర నే కలిసియుండవలెను [illegible] చెప్పుచున్నను, ఆ మాటలను వారు వినక పాండవులవైపునకు [illegible]. [illegible] బంధు జనులందరును ధర్మరాజును [illegible] [illegible]ల చేత ధర్మరాజును నొప్పించిరి. [illegible] పుత్ర సాత్యకి ధృష్టద్యుమ్న [illegible] బలములను నడపించుకొని [illegible] చిరి. భీమార్జునాదులు వచ్చి శల్యుని [illegible]. శల్యుని బంధువు లధిక శౌర్యము [illegible] సముద్రము వలె భయంకరముగా విహరించి [illegible]. వారి [illegible]మును చూచి పాండవ బలములు [illegible]. అట్లు [illegible]మును చేసెడి శల్యుని బంధువులను శకుని జూచి దుర్యోధనునితో నిట్లనెను.

దుర్యోధనా! అదిగో చూడుము. శల్యుని బంధువుల నివారించి పాండవ రథికులు యుద్ధము చేయుచున్నారు. మన మిప్పుడు పాండవుల నదిగించకయుండుట తగదు. అని శకుని చెప్పగా దుర్యోధనుడిట్లనెను. ఓమామా! శకునీ! నామాటను వినక శల్యుని బంధువులు పాండవులమీదికి వెళ్ళిరి. అందుచేత మీరు [illegible] తగిన పద్ధతిని దెలుపుము. నన్నును నా పరివారమును రక్షించుటకును, నాకు తగిన ఉపాయమును దెలుపుటకును నీవే సమర్థుడవు. అని దుర్యోధనుడు శకునితో జెప్పెను. ఆ మాటలను శకుని సంతోషించి కౌరవబలమును బరిపాలించుటయు ఉపాయమును చెప్పుటయు తనపనిగా పూనుకొనెను. సైన్యరక్షణోపాయమును దనకు తోచినట్లు శకుని దుర్యోధనునితో చెప్పెను. దుర్యోధనునకు సంతోషమును కలిగించెను. అట్లు శకుని దుర్యోధనునకు ప్రియమైనమాటలను కొన్ని చెప్పి మరల యిట్లనెను.

దుర్యోధనా! తనసైనికులు పరాక్రమముచేత శత్రువులతో పోరునప్పుడు రాజగువాడు ఆసైనికులకు సహాయపడి కాపాడవలయును.

అట్లు కాపాడనియెడల రాజును ఆశ్రయించిన జనులు నొచ్చురని శకుని దుర్యోధనునితో చెప్పెను. ఆ మాటలను దుర్యోధనుడు విని, నా సైనికులను, శల్యుని సొత్తములను రక్షించెదనని శకునితో చెప్పెను. దుర్యోధనుడు తన సైన్యమును తీసికొని శీఘ్రముగా శల్యుని బంధువుల దగ్గరకు వెళ్ళెను. దుర్యోధనుడు వెళ్ళినప్పుడు కౌరవ సైన్యమందు అనేకవిధములగు వాద్యధ్వనులును సింహనాద ధ్వనులును మ్రోగుచుండెను. భీమార్జునులు మొదలగు పాండవ రథికులయొక్క బాణములచేత శల్యుని బంధువు లందరును చచ్చిరి.

ధృతరాష్ట్రమహారాజా! ఇట్లు పాండవ సైన్యము కౌరవ బలములను చంపి సంతోషించుచు మన కౌరవ సేనమీదకు వచ్చెను. రెండుపక్షముల సైన్యములకును యుద్ధము జరిగెను. ఆ యుద్ధమందు మనసేనలో కొంతమంది చచ్చి క్రిందపడిరి. మరికొంత సైన్యము నొచ్చెను. మరికొంత సైన్యము వెనుకకు మరలి పారిపోవుచుండెను. ఇట్లు కౌరవ బలములు పలు దిక్కులకు చెదరిపోవుచుండెను. అప్పుడు దుర్యోధనుడు వెలవెల పోవుచు దిగులుపడి యుండెను. అప్పుడు మన కౌరవులకు భీష్మ, ద్రోణ కర్ణుల చావులు జ్ఞాపకమై మిక్కిలి దుఃఖించుచుండిరి. ఆ సమయమున పాండవ బలములోని సైనికులందరు నిట్లనిరి. కౌరవ సైనికులారా! ఇక యీ దినమందు సకలభూమికిని ధర్మరాజు ప్రభువగును, దుర్యోధను డవశ్యముగా నీ దినమందు చచ్చును. సకలదుఃఖములును ధృతరాష్ట్రునియందు స్థిరముగా నుండగలవు. పాండవుల బలశౌర్యములువిని, ధృతరాష్ట్రుడు అధికముగా దుఃఖింపగలడు. ధర్మపరులును, విష్ణుభక్తులునగు పాండవులకు విజయము కలుగుట వింతగాదు. పాండవులు విష్ణుభక్తులు గనుక పాండవులకు రాజ్యసంపదలు అవశ్యము కలుగును. అని యిట్లు పాండవ సైనికులందరును చెప్పిరి. అప్పుడు దుర్యోధనుడు తన సారథితో యిట్లనెను.

సారథీ! మనబలము యుద్ధమందు భయపడి పారిపోవుచున్నది. ఇప్పుడు నేను పరాక్రమింపనియెడల మన సైన్యము నిలువక పారిపోవును. నేను పరాక్రమించుటకు దగినట్లు రథమును తయారు చేసికొని తెమ్మని, దుర్యోధనుడు తన సారథితో చెప్పెను. సారథియు రథమును తయారుచేసి తెచ్చెను. దుర్యోధనుడు యేనుగు మీదనుండి క్రిందదిగి రథముమీదకు యెక్కెను, దుర్యోధనుడు అధికమైన ధైర్యోత్సాహములు గలవాడై తన సైనికుల కష్టపడి వారితో యిట్లనెను. సైనికులారా! మీరు యెక్కడికి వెళ్ళెదరో తెలియలేదు. మీరందరును పారిపోయి పర్వతముల మీదనెక్కినను, అడవులలో ప్రవేశించినను, పాండవులు వెదకికొనుచువచ్చి మిమ్ములను చంపివేయుదురు. అట్లు పారిపోయి శత్రువులచేత చచ్చినయెడల నరకము సంభవించును. పారిపోక మిక్కిలి ధైర్యముచేత నిలిచి యుద్ధముచేసి గెలిచినను, చచ్చినను పుణ్యగతిని పొందవచ్చును. అదిగాక పాండవ బలము స్వల్పముగానున్నది కృష్ణార్జునులు బలహీనులై శ్రమజెందియున్నారు. ఇదియంతయు జూచి మనము యుద్ధము చేయక పారిపోరాదు మన మిప్పుడు పాండవులతో యుద్ధముచేసిన యెడల గెలుపు పొందవచ్చును. అని దుర్యోధనుడు కౌరవ సైనికులతో చెప్పి, చేయెత్తి నిలు నిలుమని అదలించెను. ఆ కౌరవ బలము దుర్యోధనుని పొగడుచు మరల యుద్ధము చేయుటకు వచ్చుచుండెను. కౌరవ సైన్యములకు ముందర దుర్యోధనుడు నిలిచియుండెను. అప్పుడు పొంగివచ్చు పాండవసేనా సముద్రమునకు చెలియలికట్టవలె, దుర్యోధనుడు ఆగియుండెను. అప్పుడు భీముడు పాండవ సైన్యమునకుముందు నిలిచి కౌరవసేనను నడివడిగా తరుముచుండెను. అంతట మన కౌరవ భటులు సింహనాదములు చేయుచు భీముని చుట్టుకొని నానావిధ శస్త్రాస్త్రములను భీమునిమీద గుప్పిరి.

భీముడు అధికకోపము గలవాడై తనగదను తీసికొని యమధర్మరాజువలె రథముదిగెను, భీముడు తనగదచేత పెద్ద అడవిని పడగొట్టు

సుడిగాలివలె యిరువదియొక్క వేల భటులను చంపివేసెను. కౌరవ భటులలో నుండు ఏనుగుల గుంపులును, గుర్రపుదండులును, రథ సమూహములును ఒక్కసారే పాండవబలముల మీదికి పోయెను. అప్పుడర్జునుడు తన క్రూరబాణముల చేత కౌరవబలములను చంపుచుండెను. అప్పుడు నకుల సహదేవ సాత్యకులు అతి శీఘ్రముగా వాడిబాణములను గుప్పించుచు శకునిని యెదిరించిరి శకునియు. ధైర్యము చేతస్థిరముగా నిలిచి యుద్ధము చేసెను.

ధృష్టద్యుమ్న సాత్యకులచేత సాల్వుడేనుగుతోకూడ పీనుగై పడుట

ధృతరాష్ట్రమహారాజా! అప్పుడు సాల్వుడు మదపు టేనుగు మీదయెక్కి పాండవసేనలో ప్రవేశించి గుర్రములను చంపుచు చెదరగొట్టుచుండెను. ఏనుగుల గుంపులను పారదోలుచుండెను. కాల్బలములను విచిత్రముగా చంపుచుండెను. రథముల గుంపులను పడగొట్టుచుండెను. ఇట్లు సాల్వుడు అతి భయంకరముగా పాండవ బలములను చంపుచు చెదరగొట్టుచుండెను సాల్వునిజూచి ధృష్టద్యుమ్నుడు యెదిరించెను. సాల్వుడు తానుయెక్కిన యేనుగుచేత ధృష్టద్యుమ్నుని త్రొక్కింపదలచి. వాని రథముమీదకు డీకొల్పెను. దృష్టద్యుమ్నుడు. గొప్ప క్రూరబాణములను యేనుగుయొక్క కుంభ స్థలమందు నాటెను. ఆ బాణము దెబ్బలకు సాల్వుని యేనుగు చెదరిపోయెను.

సాల్వుడు కోపముచేత యేనుగును మరల ధృష్టద్యుమ్నుని మీదకు మరలించెను. జనులందరును సాల్వుని మెచ్చుకొనిరి. ఏనుగు యెక్కిలి కోపముచేత భయంకరముగా ధృష్టద్యుమ్నుని రథమును పట్టుకొనెను. ధృష్టద్యుమ్నుడు భయపడి గదను తీసుకొని క్రిందికి దూకెను. ఏనుగు గుర్రములను పూన్చిన సారథి సహితముగా ఆరథమును పైకెత్తెను. అట్లు పైకెత్తి త్రిప్పి ఆడించి, క్రిందపడవేసి పాదములచేత త్రొక్కెను. అప్పుడు భీమ శిఖండి సాత్యకులు ముగ్గురును

క్రూరబాణములు [illegible] [illegible] చేసి తన అస్త్రవిద్యా పాండిత్యమును చూపెను. [illegible] అగ్నులను పొంది ఆ సాల్వుని పొగడుకొనిరి [illegible] [illegible] సమయము కనిపెట్టి ఉపాయముచేసి [illegible] [illegible] [illegible] ఏనుగుయొక్క కుంభస్థలమును [illegible] [illegible] [illegible] ఆ యేనుగు క్రిందపడి చచ్చెను. [illegible] [illegible] బాణముచేత సాల్వునియొక్క శిరస్సును [illegible] నఱికివేసెను. [illegible] సాల్వుడు చావగా మరికొంత సైన్యము చెదరిపోయెను.

కృతవర్మ వచ్చి [illegible] కౌరవసైన్యమును నిలిపి మిక్కిలి పరాక్రమముచేసి [illegible] [illegible]. సాత్యకి కృతవర్మలకు ఘోరమైన యుద్ధము జరిగెను. వారి బలపరాక్రమములను చూచి రెండుపక్షముల సేనలును నిలిసి యుద్ధము చేసెను. యుద్ధమును చేయుచు పదిమంది బాణములచేత కృతవర్ముడు సాత్యకియొక్క ధనుస్సును విరిచెను. సాత్యకి మరియొక ధనుస్సును తీసికొని కృతవర్మునియొక్క గుఱ్ఱములనుకూల్చి సారథిని చంపెను. కృతవర్ముడు విరథుడై వాడియైన శూలాయుధమును సాత్యకిమీద వేసెను. సాత్యకి భల్లాయుధముచేత ఆ శూలాయుధమును ముక్కలు ముక్కలుగా నఱికివేసెను.

కృపాచార్యుడు చూచివచ్చి విచారమైన మనస్సుగలవాడై కృతవర్మకు చావుతప్పించి అతనిని రథముమీద కూర్చుండబెట్టుకొని వెళ్ళెను. అంతట కౌరవసేన చెదరిపోయెను. అప్పుడు దుర్యోధనుడొక్కడుమాత్రము అధికమైన బాణసమూహములచేత పాండవులను, వారిపక్షపు రథికులను కప్పివేసెను. దుర్యోధనుని బాణముల దెబ్బలు తగలని రథికులను చతురంగబలములలో ఒకటి కూడ లేదు. దుర్యోధనుని పరాక్రమమునకు దేవతలందరు స్తుతించిరి. ధృతరాష్ట్రమహారాజా! దుర్యోధనుని పరాక్రమమును చూడగా అతనితో సమానుడైన రథికుడు రెండుపక్షముల సైన్యములయందును లేడని నాకుతోచెను.

పాండవపుత్రులను, వారిరథికులను, అనేకబాణములను గుప్పుచు దుర్యోధనుని చుట్టుముట్టుకొనిరి అప్పుడు దుర్యోధనుడు అదరికిని అగ్నిరూపులుగానుండియుద్ధము చేసెను.

ఆయుద్ధమున దుర్యోధనుడు నూరుబాణముల చేత ధర్మరాజును బాధించెను. డెబ్బదిబాణములచేత భీముని బాధించెను. ఐదుబాణముల చేత సహదేవుని బాధించెను. అరువదినాలుగు బాణములచేత నకులుని బాధించెను. ఏడుబాణములచేత ధృష్టద్యుమ్నుని బాధించెను. ఐదేసి బాణములచేత ద్రౌపదీపుత్రులను బాధించెను. మూడు బాణములచేత సాత్యకిని బాధించెను ఇట్లు దుర్యోధనుడు పాండవరథికులను బాధించి సహదేవునియొక్క ధనుస్సును విరిచెను. అంతట సహదేవుడు వేరొక ధనుస్సును తీసుకొని దుర్యోధనునిమీద బాణములను గుప్పుచు నేయించెను. ధర్మరాజు మొదలగు రథికులందరును గూడుకొని ఒక్కొక్క అనేక బాణముల వంతున దుర్యోధనునిమీద గుప్పిరి దుర్యోధనుడు చాటులాడు విధముగ బాణముల నన్నింటిని చెదరగొట్టుచు వారందరి దేహములు రక్తమయముగునట్లు కొట్టుచు భయంకరముగ యుద్ధముచేసెను. మనకౌరవయోధులందరును కూడుకొని ధర్మరాజాదుల నెదిరించి యుద్ధము చేసిరి. మనకౌరవబలములు దైత్యబలమువలె పాండవ బలము నెదిరించి యుద్ధముచేసెను. ఆసమయమందు భీముడు, అశ్వత్థామయును తమ భుజబలశౌర్య పరాక్రమముచేత మహా యుద్ధముచేసిరి. అంతట శకుని మిక్కిలి పరాక్రమముచేత ధర్మరాజుతో యుద్ధముచేయుచు, ధర్మరాజుయొక్క గుఱ్ఱములను నాలుగు బాణములచేత చంపెను. అంతట సహదేవుడు వెంటనేవచ్చి తన రథముమీద ధర్మరాజును కూర్చుండబెట్టుకొని తీసుకొనిపోయెను. ధర్మరాజు మరియొక్క రథముమీద నెక్కివచ్చి శకునితో మరల యుద్ధము చేయుచుండెను. అంతట ధర్మరాజు శకునులకు జరిగిన ఘోరయుద్ధమును జూచి ఆకాశమందుండు దేవ, గరుడ, గంధర్వాదు లందరు నాశ్చర్యమును బొందిరి.

ధృతరాష్ట్రమహారాజా! [illegible], సకుని[illegible] ఘోర యుద్ధము చేయుచు, [illegible] చేసిరి. సాత్యకి కృతవర్మ లిద్దరును, మిక్కిలి [illegible] ఘోర యుద్ధము చేసిరి. దుర్యోధనుడు ధృష్టద్యుమ్నుని [illegible] మీద అధికముగా బాణములు నాటెను. ధృష్టద్యుమ్నుడు [illegible] యొక్క ధనస్సును తీసికొని దుర్యోధనుని [illegible]. దుర్యోధన ధృష్టద్యుమ్నులకు అద్భుతమైన యుద్ధము జరిగెను. ద్రౌపదీపుత్రులు దుర్యోధను నెదిరించి యింద్రియములు [illegible] చిక్కుపరచినట్లు దుర్యోధనుని చిక్కుపరచిరి. దుర్యోధనుడు [illegible] అనేక బాణములను గుప్పి ద్రౌపదీపుత్రులను చెదరగొట్టెను. ద్రౌపదీపుత్రులకును దుర్యోధనునకును గొప్ప యుద్ధము జరిగెను.

ధృతరాష్ట్రమహారాజా! రెండు పక్షములలోనుండు యువ గాండ్రు నొండొరులతో యుద్ధము చేయుచుండిరి. ఇట్లు రెండుపక్షముల రథికులును అత్యంతము గొప్పయుద్ధము చేయుచుండగా నెగసినదుమ్ము సూర్యబింబమును కప్పెను. రెండుపక్షములలో నుండి ఏనుగులును, గుఱ్ఱములును, భటులును చచ్చుటచేత రక్తప్రవాహము కలిగెను. ఆ రక్తప్రవాహమువలన ఎగసినదుమ్ము నశించెను. ఆ యుద్ధమున పాండవుల బలపరాక్రమములయెదుట నిలువబాలని కౌరవయోధులు, రథికులు సేన [illegible] పోవుచుండెను. దుర్యోధనాదులు పారిపోవుసైనికులను పోనీయక పాండవసేనను తరిమిరి. ధర్మరాజు కోపించుకొని మూడు క్రూరబాణములచేత కృపాచార్యుని గర్వమణచి, పదునాలుగు క్రూరబాణముల కృతవర్మయొక్క నాలుగు గుఱ్ఱములను చంపివేసెను. అశ్వత్థామ కృతవర్మను తన రథముమీద నుంచుకొని తొలగిపోయెను. అంతట దుర్యోధనుడు కోపించుకొని ఏడునూర్ల రథములను ఒక్కపెట్టున ధర్మరాజుమీదికి పంపెను. అప్పుడు [illegible] రథములును, మేఘములు సూర్యబింబమును కప్పినట్లు ధర్మరాజు[illegible] [illegible] శస్త్రాస్త్రములతో గుప్పిరి. అప్పుడు శిఖండి మొదలగు పాండవరథికుల సేనలువచ్చిమిక్కిలి

వాడిబాణములచేత ఆ పదునూర్గ రథములను, రథికులను చీల్చి పడ గొట్టెగి ఆ సైన్యమందు రాగ్గపనావ్రతిల్లుచుండెను. ధృతరాష్ట్ర మహారాజా! అసమయమున నున కౌరవసైన్యములమీద ఆకాశ మునుండి నిప్పులను బొగ్గులను రాళ్ళవర్షములుకురిసి అనేకము లైన దుర్నిమిత్తములు కలిగెను. ఆ దుర్నిమిత్తములకు శంకింపక శకుని కౌరవయోధులతో నిట్లనెను.

యోధులారా! మీరు పాండవరథికులతో యుద్ధము చేయు చుండుడు. నేను వెనుకనుండివచ్చి వంచనచేత ధర్మరాజాదులను చంపెదను అని చెప్పి, భయంకరముగా యుద్ధమునకు బయలుదేరెను. శల్యుని సైన్యము మున్దుకొని శకునిసైన్యము పాండవబలము లను తరిమివేసెను. పాండవబలములు మిక్కిలి ఉత్సాహముచేత చెలరేగి, కౌరవ సైన్యమును కొట్టెను. పాండవబలముల యెదుట నిలువజాలక కౌరవ బలములు చెదరిపోయెను. శకుని గొప్పబలవేగ ములుగల పదివేలగుర్రములను అతివేగముగా నడిపి చుకొనిపోయి, పాండవసైన్యమునకు వెనుక ప్రక్కచేరి కౌరవసైనికులతో నిట్లనెను. కౌరవసైనికులారా! నేనుండగా మీరు భయపడవలసిన పని లేదు. అని యాకౌరవసైన్యములను పేర్లచేతపిలిచి అదలించి సింహనాదము చేసెను. శకునిపటాటోపమునకు పాండవసైన్యము భయపడి చెద రెను. అప్పుడు ధర్మరాజు సహదేవుని చూచి సహదేవా! నీవు ఐదు వేలగుర్రములను తీసికొని, ప్రతాపగి ఘ్నలను సహాయముగా చేసి కొనివెళ్ళి, శకుని గర్వమును మాన్పుము అని చెప్పెను.

శకుని సహదేవులాశ్వికసహాయులై ఘోరముగా పోరుట

సహదేవుడు ఐదువేలగుర్రములను నడిపించుకొనిపోయి శకు నితో ఘోరయుద్ధము చేసెను. అప్పుడు రెండు పక్షముల గుర్రపు రౌతులు వాడిరైన కత్తులతో కొట్టుకొని చంపివేయుచుండిరి. మరికొందరు రౌతులు వాడికెనపోటులచేత చంపుచుండిరి. మరికొందరు

రౌతులు శకునిపై రాకను క్రీడమాత్రముగ చేసి [illegible] గండ
లుగా నఱకుచుండిరి. మరికొందరు ఏనుగులచేత పొడిపించి చంపుచుండిరి.
కొందరు గుఱ్ఱములను త్రొక్కించి చంపుచుండిరి. కొందరు పట్టుకొని
మరల యుద్ధముచేసి క్రిందపడిన వారిని త్రొక్కి చంపుచుండిరి.
కొందరు మరికొందరిని [illegible] చంపుచుండిరి.
కొందరు దెబ్బలకు ఓర్చుకొని సాహసముతో యుద్ధముచేసి చంపు
చుండిరి. ఇట్లనేక ప్రకారములుగా యుద్ధముచేసి [illegible]
ప్రకాశించుచు చరించుచుండిరి. అంతట సహదేవునితో యుద్ధము
చేయజాలక ఆరువేల గుఱ్ఱపుదండులతో శకుని వెనుకకు మరలి
పోయెను. మూడువేల గుఱ్ఱపుదండులతో సహదేవుడు ధర్మరాజు
వద్దకు పోయెను. ఆయుద్ధమున శకునిసేనలో నాలుగువేల గుఱ్ఱపు
రౌతులను సహదేవుని సేనలో రెండువేల గుఱ్ఱపురౌతులను చచ్చి
రని తెలుసుకొనుము. అంతట శకుని వచ్చి ధృష్టద్యుమ్నుని సేనమీద
పడెను. ధృష్టద్యుమ్నుడు తనసేనతో ఎదుర్కొని యుద్ధముచేసెను.
అతని పరాక్రమముచేత శకునిసేనలో ఐదు వేలమున్నూర్గురు గుఱ్ఱములు
చచ్చెను. ఆ సమయమున ధృష్టద్యుమ్నుడు రౌద్రరసము మూర్తీ
భవించినట్లు ఒప్పుచుండెను. ఆ యుద్ధమున ఆయుధములు తగులు
శబ్దములు, ఎముకలను నరుకు శబ్దములు మిక్కిలిగానుండెను. అవి
వినుటచేత రక్తమాంసములతో మస్తిష్కములతో గూడిన యుద్ధ
భూమిని చూచుటచేతను, చెడువాసన నాఘ్రాణించుటచేతను
పాండవయోధులు చిత్తభ్రమను కలిగియుండిరి. ఇట్లు శకుని ధృష్ట
ద్యుమ్నునితో యుద్ధముచేసి తనసైన్యమును చంపించుకొని చావగా
మిగిలిన నూరుగుఱ్ఱములతో తొలిగిపోయి ప్రాణములను దక్కించు
కొనెను. మరియు అక్కడనున్న కౌరవపక్షపు వారిని దుర్యోధను
డెక్కడున్నాడని యడిగెను. అట్లడుగగా కౌరవ పక్షపు జనులిట్లనిరి.

శకునీ! అదిగో, దుర్యోధనుని రథమును చూడుము. పరిపూర్ణ
చంద్రునివలె ప్రకాశించుచున్నది. దుర్యోధనుడు విశేషముగా యుద్ధ

క్రీడనుజరుపుచున్నాడు. దుర్యోధనుడు తన భుజబల శౌర్యముచేత భయంకరముగా యుద్ధము చేయుచున్నాడు. అక్కడికినీవు వేగముగా వెళ్ళుము. అని కౌరవజనులు చెప్పగా, శకుని తెలిసికొని దుర్యోధనుని రథమును చూచెను. అంతట శకుని దుర్యోధను దగ్గరకుబోయి అతనితో యిట్లనెను దుర్యోధనా! నేను పాండవ సైన్యములోని రథములను, గుఱ్ఱములను పడగొట్టితిని. ఇక నీవు వేగముగా పాండవ బలములను, పాండవులను చంపివేయవలయును. ప్రాణములను దాచిన యెడల పాండవులను గెలుచుట శక్యముకాదు. పాండవ బలములలోని రథములను ఏనుగులను చంపిన పిమ్మట, కాల్బలములను చంపవలయును అట్లే చేయువలయునుగాని వేరొక విధముగా చేయుట పనికిరాదు. అని శకుని చెప్పిన మాటలకు కౌరవ సైనికులు సంతోషించి యుద్ధమునకు ఉత్సాహులై యుండిరి దుర్యోధనుడు మిక్కిలి ఉత్సాహముకలవాడై తన సేనను మరల యుద్ధమునకు తరిమెను. కౌరవ బలము మిక్కిలి ఉత్సాహముకలదై, మదగర్వముచేత పాండవ బలముమీదికి వచ్చుచుండెను. అర్జునుడట్లు వచ్చుచున్న కౌరవ బలమునుచూచి కృష్ణునితో యిట్లనెను కృష్ణా! దుర్యోధనుని సైన్యము మిక్కిలి ఉత్సాహముకలదై యుద్ధము చేయుటకు వచ్చుచున్నది. ఆ కౌరవ సైన్యములు చెదరగొట్టుటకు మనము యుద్ధము చేయవలయును. మన రథమును తోలుము. నా వాడిబాణములచేత ఈ కౌరవ సైన్యమును చంపివేసెదను. అని అర్జునుడు కృష్ణునితో చెప్పి కౌరవసేనను చూచి తన బుద్ధికి తోచినట్లు నిశ్చయించి మరల కృష్ణునితో యిట్లనెను

దుర్యోధనుని మౌర్ఖ్యపటను ఉద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట

కృష్ణా నేను యుద్ధము చేయునప్పుడు శ్రమయని తలపక నేటికి పదునెనిమిది దినములనుండి నీవును యుద్ధము చేసితివి. మొదట కౌరవ సైన్యము మహాసముద్రమువలె నుండెను. నేను యుద్ధము

చేయుటచే ఆ సైన్యమిప్పుడు గోవుపాదమంత యున్నట్లు తోచుచున్నది. దైవము దుర్యోధనాదుల బుద్ధికి అతి మూర్ఖత్వమును కలుగజేసెను. ధృతరాష్ట్రుడును, దుర్యోధనుడును తమ మూర్ఖత్వముచే యిట్టి ఘోర యుద్ధము కలుగజేసిరి. దీనికి వారి గర్వమదములే కారణము. కృష్ణా! భీష్ముడు పడినప్పుడే దుర్యోధనాదులకు సంధిచేయవలెను బుద్ధి కలుగునని తలంచితిని, భీష్ముడును యుద్ధమందు పడి సంధి చేయవలెనని దుర్యోధనునకు తగురీతిని చెప్పెను. చిత్తమందలి దోషమహిమవలన దుర్యోధనుడు ఏవిధముచేతను సంధికి సమ్మతింపలేక అతని మనస్సు శాంతిని బొందలేదు. కృష్ణా! భీష్ముడు చెప్పినప్పుడు దుర్యోధనాదులు యుద్ధము చేయరాదు. అట్లు చేసినందున వీరు మూర్ఖులని తలంచితిని. అద్భుత పరాక్రమశక్తిగల భగదత్తుండు తన ఏనుగుతో కూడ యుద్ధమందు చచ్చెను. సైంధవుని చావు దుర్యోధనుడు స్పష్టముగా చూచెను. సైంధవుని కాపాడుటకు పూనుకొనిన అనేకమంది రాజులచావును దుర్యోధనుడు చూచెను. ద్రోణాచార్యుని చావుకూడ దుర్యోధనుడు గమనించెను. ఇట్లు మంచి మొనగాండ్రనేకుల చావును చూచియు దుర్యోధనునకు ఆవగింజంత వివేకమైనను కలుగలేదు. ఇతడెంత మూర్ఖుడో తెలియుచున్నది.

అయ్యో! కృష్ణా! దుర్యోధనుని మూర్ఖమును నిశ్చయించుటకు వలనుగాదు. తనతమ్ములగు దుశ్శాసనాదులనుమనము చంపిన విధమంతయు చూచెను. బంధుపుత్రమిత్రసహితముగ కర్ణుడుచచ్చిన విధమంతయు గూడ గాంచెను. అప్పుడైనను దుర్యోధనునకు కొంచెమైన వివేకము కలుగలేదు. శల్యుని చావును దుర్యోధనుడు కనుగొనెను. అట్లుచూచియు ధర్మరాజు బలవంతుడని తెలిసుకొనలేదు. గాన దుర్యోధనుని మూర్ఖతను గానమును విచారింప పనిలేదు దుర్యోధనుడు తన ప్రాణములుండు పర్యంతము ధర్మరాజునకు సగము రాజ్యము పంచి యివ్వడు. గనుక దుర్యోధనునిచంపి ఈ కొరత తీర్చవలసి యున్నది.

అని అర్జునుడు కృష్ణునితో చెప్పగా కృష్ణు డర్జునుని జూచి యిట్లనెను. అర్జునా! నేను పూర్వము సంధి నిమిత్తము హస్తినాపురమునకు వెళ్ళి నపుడు విదురుడు నాతో నిట్లనెను. కృష్ణా! నీవు యిక్కడికి ఎందుకు వచ్చితివి! దుర్యోధనుడు మూర్ఖుడు. కొంచెమైనను వివేకము లేని వాడు. దురహంకార మదగర్వములు గలవాడు. యుద్ధము చేయక మానడు. గనుక యుద్ధము చేయుటయే తగు కార్యము. ఊపిరి ఉన్నంత కాలము దుర్యోధనుడు ధర్మరాజునకు భూమిని పంచిపెట్టడు అని విదురుడు నాకు చెప్పి బోధించెను. అదిగాక దుర్యోధనుడు ఈ పాపాత్ముడు సకలరాజ వంశములను నాశన కారుండగునని మునులు చెప్పిరి. అని కృష్ణుడు చెప్పగా అర్జును డిట్లనెను.

కృష్ణా! ఆ మహాత్ములగు మునులు చెప్పిన ప్రకారము ఈ దుర్యోధనునివలన సకల రాజవంశములకు నాశనము కలిగెను. ఇక ముందు బ్రతికియుండువారిని కూడ చంపించి పిమ్మట తానును చచ్చి ఆ పిమ్మట గాని భూమిని విడువడు ఇది నిశ్చయము. దుర్బలమైన కౌరవసేనను నా భుజబలము వలన యిప్పుడే చంపివేసెదను దుర్యోధనుని మద గర్వ బలములను యిప్పుడే అణచివేసెదను. వేగముగా రథమును తోలుము. అని అర్జునుడు కృష్ణునితో చెప్పెను. కృష్ణుడు అర్జునుని రథమును కౌరవసైన్యములోనికి తోలెను, కౌరవసైన్యము పెద్ద అడవివలె నుండెను. ఆ సైన్యములోనుండు ఏనుగులు అడవిలో నుండెడి వృక్షములవలె నుండెను. భటులు గుంపులు తీగలవలె నుండెను. దట్టముగానుండు రథసమూహములు పొదలవలె నుండెను. గుఱ్ఱముల గుంపులు ఎండిన వృక్షములవలె నుండెను. ఆ సైన్యమును అడవిని దహింప జేయుటకు కృష్ణుడు పెద్దగాలివలె నుండెను అర్జును డగ్నిహోత్రమువలె నుండెను, కృష్ణుడు అర్జునుని రథమును తోలుకొనివచ్చి కౌరవసైన్యము దగ్గర నిలిపెను. అర్జునుడు నిప్పు మంటలవంటి అనేక బాణసమూహములను కౌరవసైన్యముమీద ప్రయోగించెను. అతని బాణముల వేడికి సకల భూతములును

వ్యాకులమును బొందెను. సేనలన్నియు అర్జునుని చుట్టుకొనిరి. అతని బాణములకు కౌరవసైన్యము చిన్నాభిన్నమై సీనుగుపెంటలాయెను. ఇట్లర్జునుడు భయంకరముగా యుద్ధము చేసెను. అర్జునుని శరాగ్నిచే చచ్చిపోగా మిగిలిన కౌరవసైన్యము భయపడి చెదరి పారిపోయిరి. అప్పుడు దుర్యోధను డొంటిగా మిగిలెను. చెదరిపోక నిలిచి బలముని యరచుచు పోరు సాగెను. ఆ పిలుపు విని దుర్యోధనుని కౌరవసైన్యము మరలి యుద్ధమునకు వచ్చెను.

కౌరవ బలములో రథముల ధ్వనులును, వాద్య ధ్వనులును గంటల ధ్వనులును, గుర్రముల సకిలింతలును అధికముగా నుండెను. అప్పుడు కౌరవసేన పాండవసేన నెదిరించెను. ధృష్టద్యుమ్న శిఖండులును, నకులుని కొడుకగు శతానీకుడును, యుయుత్సుడు కౌరవయోధులమీద అనేక బాణ వర్షములను గుప్పిరి. అసమానుడగు ధృష్టద్యుమ్నుని రథమును చుట్టుకొని దుర్యోధనుడు వచ్చి నిలిచి వాడి బాణములచే ధృష్టద్యుమ్నుని గొంతు, రొమ్మును బాధించెను. ధృష్టద్యుమ్నుడు కోపముతో దుర్యోధనుని గుర్రములను చంపి సారథిని కూల్చెను. దుర్యోధనుడు రథము దిగి గుర్రము మీద నెక్కెను. దుర్యోధను డట్లు కొంతదూరము పోయి ఏనుగుల గుంపులచే వచ్చి అర్జునుని చుట్టుకొనెను.

అప్పు డర్జునుడు పిడుగులవంటి క్రూరబాణ సమూహములను ఆ యేనుగులమీద వర్షింపుచుండెను. భీము డది చూచి తన గదను తీసికొని రథము దిగి యేనుగులమీదకు పోయి చంపుచుండెను. భీముని గదదెబ్బలచేత ఆ యేనుగులలో కొన్నిటికి పండ్లు విరుగుచుండెను. కొన్నిటికి కుంభస్థలములు పగులుచుండెను. కొన్నిటికి ప్రక్కలు పగులుచుండెను. మరికొన్నిటికి వెన్నులు విరుగుచుండెను. కొన్ని యేనుగులు క్రిందపడి [illegible]చుండెను. కొన్ని యేనుగులు రక్తము క్రక్కుచుండెను. కొన్ని యేనుగులు భీముని గదదెబ్బలకు గిరగిర తిరుగుచుండెను.

ఇట్లు భీముడు తనగదచేత ఆయేనుగుల గుంపులను చంపుచుండగా కొన్ని ఏనుగుల గుంపులు భీముని మీఁదగా పైపైన వచ్చుచుండెను. వానిని జూచి ధర్మరాజు నకులసహదేవ ధృష్టద్యుమ్నాది రథికులందరును భీమునకు సహాయులై ఆ యేనుగుల గుంపులను చంపుచు నలుదిక్కులకు తరిమిరి. అప్పు డశ్వత్థామ కృపాచార్య కృతవర్మలు ముగ్గురును రథములతో వచ్చి దుర్యోధనుని యీనాఁటి యుద్ధమందు దుర్యోధనుఁడు చచ్చెనేమో యని యనుకొనుచుండిరి. అట్లు అనుమానించుచు దుర్యోధనుఁ డెక్కడనున్నాఁడని అక్కడనున్న రాజులందరిని అడిగెను. అందులో కొందరు దుర్యోధనుఁడు శకునిదగ్గరకు తొలఁగి పోయెనని చెప్పిరి. కొందరు రాజులు దుర్యోధనుని వెదకవలసిన పని యేమి? అతఁడు బ్రతికియున్న యెడల మాకేమి లాభము. ఇప్పుడు పాండవులను సాధించిన చాలుఁగదా. అని యిట్లు కౌరవపక్షపురాజులకు చెప్పిరి. ఆ మాటలు విని అశ్వత్థామ కృపాచార్య కృతవర్మలు నిలువక కౌరవసేనలో ప్రవేశించి శకుని దగ్గరకు చక్కఁగా వెళ్ళిరి.

దుర్విషహాదులు మొదలగు కురుకుమారులు భీమునిచే చచ్చుట

అప్పుడు కౌరవసేన దిక్కులేకయుండెను. అంతట పాంచాల కుమారులగు ధృష్టద్యుమ్న శిఖండి మొదలగు తమ చతురంగబలములు తీసికొనివచ్చి నానావిధ శస్త్రాస్త్రములచేత కౌరవసేనను కొట్టిరి. ధృతరాష్ట్ర మహారాజా! అంతట నేను ధృష్టద్యుమ్నుని చేతఁ బడితిని. కాని ఒకవిధముగా తొలఁగి తప్పించుకొనిపోతిని. అంతట నాలుగువందల రథములను నడిపించుకొని సాత్యకి వచ్చుచుండెను. సాత్యకి నన్ను పట్టుకొనెను. నేను అతనిచేత పట్టుబడి చిక్కుపడితిని. అంతట భీముఁడు కౌరవుల యేనుగులను పునః చంపి సింహనాదము చేసెను. అట్లు విజృంభించిన భీముని జూచి, దుర్యోధనుని తమ్ములగు దుర్విషహుఁడు, శ్రుతర్వుఁడు మొదలగువారు వాఁడిబాణములను వేయుచు, భీమునిమీఁదకుఁ బోయిరి భీముఁడు మిగుల తన రథమెక్కి భల్లములు నారాచములు మొదలగు క్రూర

బాణములను ప్రయోగించెను. ఆ బాణములచేత దుస్సహాదులగు దుర్యోధనుని తమ్ములిరువురును చచ్చిరి.

అట్లు చావగా మిగిలిన కౌరవసైన్యము కోపము, విచారము గలదై భీముని చుట్టుకొనెను. భీముడనేకములగు క్రూరబాణముల చేత కౌరవ సేనలోని ఏనుగుదళము నంతటిని చంపెను. ఏడువందల రథికులను చంపెను. పదివేల భటులను చంపెను. ఎనిమిదివందల గుఱ్ఱములను చంపెను. కౌరవసైనికులు భీముని సమీపించజాలక అక్కడక్కడ దూరముగా నిలిచియుండిరి. అంతట భీముడు తనలో తా నిట్లని తలచెను. దుర్యోధనుని తమ్ముల నందరిని యుద్ధమున జంపితి. ఇప్పుడు నా మనస్సు సమాధానమును పొందెను. ఇక దుర్యోధనుడు చచ్చినచో తీరును. తాను కృతార్థుడనైతిని, అని భీముడు తన మనస్సులో నెంచుచు తన భుజబలమును తలచుకొనుచు తన్ను తాను పొగడుకొనుచుండ చావగా మిగిలిన కౌరవసైన్యము భయపడి ఊరకుండెను. అంతట దుర్యోధనుడు గుఱ్ఱపు రౌతులతో నుండి తన తమ్ముడగు సుదర్శనుని దగ్గరనుంచుకొని యుండెను. దుర్యోధనుని కృష్ణుడు చూచి అర్జునునితో నిట్లనెను

అర్జునా! నీపరాక్రమమువలన శత్రువులందరును చచ్చిరి. నీ సహోదరులగు ధర్మరాజాదులందరును ప్రకాశించుచున్నారు. సాత్యకి సంజయుని పట్టుకొనివచ్చి పొగడబడుచున్నాడు. ధృష్టద్యుమ్నుడు శత్రుసైన్యములను చంపి మిక్కిలిగా ప్రకాశించుచున్నాడు. కావున నీవు యిప్పుడే ధృష్టద్యుమ్నునితో చేరుకొని కౌరవసేనను తిరిగి చంపివేయుము. గుఱ్ఱపుదండులు గట్టిగా నిలిచియున్నవి. ఆ గుఱ్ఱపుదండులను చంపవలయును. నన గుఱ్ఱపుదండునందు పూర్ణకామముగా నిర్భయముగ కొని ఆ గుఱ్ఱపుదండులో దుర్యోధనుడున్నాడు చూడుము. దుర్యోధనుడు పలుదిక్కులు చూచుచున్నాడు. చూడుము దుర్యోధనుని గొడుగు తెల్లగా నున్నది చూడుము. దుర్యోధనుడు మసికప్పిన నిప్పువలె గర్వము లేక

ప్రకాశింపుచున్నాడు. అర్జునా! నీ క్రూర బాణములచేత యీ దుర్యోధనుని చంపివేయుము. ఈ దుర్యోధనుని చంపితివేని నీవు కృతార్థుడవు కాగలవు లోకమంతయు నిన్ను స్తుతింపగలదు. ధృతరాష్ట్రుని పుత్రులగు దుశ్శాసనాదులందరును భీముని చేత చచ్చిరి. దుర్యోధనుడును అతని తమ్ముడగు సుదర్శనుడను వాడును, యీ యిద్దరును నిలిచియున్నారు. వారును కూడ యెటులయినను చచ్చెదరు. అని కృష్ణుడు అర్జునునితో చెప్పెను. ఆ మాటలకు అర్జునుడు సంతోషించి వినయపూర్వకముగా కృష్ణునితో యిట్లనెను.

కృష్ణా! నీ దివ్యమహిమయు అనుగ్రహము భీష్ముని చంపెను. ద్రోణ కర్ణులను చంపెను. శల్యుని చంపెను. మహాయుద్ధమందు అనేక కౌరవబలములను చంపెను. బలవంతులైన అనేక రాజులను చంపెను. మా యందు నీకుగల అనుగ్రహమును దివ్యమహిమ చేత కౌరవ రథికులును సైన్యములును చచ్చిపోయెను. ఇతను స్వల్పమైన కౌరవ బలము బ్రతికియున్నది. నీ దివ్యమహిమను యీ సేన అడ్డుపడజాలదు. ఇక నిప్పుడు కౌరవసేనలో రెండువందలు రథములున్నవి. నూరు యేనుగులున్నవి. రెండువేల భటులున్నారు శకునిదగ్గర యేనూరు గుర్రములున్నవి. ఇంతమాత్రమే కౌరవసేన యున్నదిగాని అధికము లేదు. కృపాచార్య కృతవర్మ అశ్వత్థామలు ముగ్గురును కలిసి నిలిచినందున స్వల్పమైన కౌరవసేన నిలిచియున్నది నేనిప్పుడు తరిమి చంపితినేని మిగిలిన కౌరవసేనయంతయు చచ్చును. కౌరవసేన చచ్చినను పారిపోయినను, దుర్యోధనుడు యెక్కడనో దాగుచుండును. దుర్యోధనుడు నన్నెదిరించిన యెడల నా బాణాగ్నికి దుర్యోధనుని ఆహారముగునట్లు చేసెదను. కపట జూదమందు దుర్యోధను డపహరించిన ధనములను, వానిని వడ్డితో గూడ ధర్మరాజునకు లభించునట్లు చేసెదను. అందువలన ధర్మరాజుయొక్క మనోదుఃఖ మంతయు నివర్తింపగలదు. నీ యాజ్ఞవలన సకల కార్యములును చక్కబడగలవు హస్తినాపురమందుండు కౌరవస్త్రీలందరును, తమ భర్తలును పుత్రులును చచ్చిరని

విని పాండవులు [illegible] మొ[illegible]. [illegible] కృష్ణుని తో చెప్పెను. అనగా [illegible] కౌరవ [illegible] ధనుడు దుర్యోధనుడు [illegible] చూచెను. [illegible] నను ఉత్సాహ[illegible] భీమ, సహదేవులిద్దరు [illegible] రెండు ప్రక్కల యందును [illegible] వచ్చుచుండిరి

ఆ సమయమున [illegible] కౌరవాధిపతియైన [illegible] సహదేవుని [illegible] అతివేగ మగా చెప్పెదను [illegible] త్రిగర్త [illegible] సుశర్మ [illegible] అర్జునుని [illegible] భీముని [illegible]. దుర్యోధనుడు సహదేవుని [illegible]. ఆ సమయమున సహదేవుడు భీముని [illegible] దుర్యో[illegible] గొప్పదైన క్రూర బాణములను [illegible] మూర్ఛపొందెను. దుర్యోధనుడా ఆయుధమును సహదేవుని [illegible]. ఆ దెబ్బకు సహదేవుడు మూర్ఛిలి వెంటనే తెలిసి [illegible] బాణముల చేత దుర్యోధనుని కొట్టెను. ఆ సమయమున గుర్రపు రౌతులు శక్తులను తోమరములను గుప్పించుచు, అర్జునుని చుట్టుముట్టిరి.

గాంధార దేశపు గుర్రపు రౌతులు అర్జునుని ఎదిరించిరి. అర్జునుడు కోపించి క్రూరమైన భల్లములచేత రౌతుల శిరస్సులను నరికివేసెను. ఇట్లు అర్జునుడు శకుని యొక్క గుర్రపు రౌతులను చంపివేసిన త్రిగర్త దేశపు రాజగు సుశర్మయు, అతని దేశపు రథికులును కృష్ణార్జునుల మీద గొప్ప బాణపరంపరలను కురిసిరి. ఇట్లు త్రిగర్త రథికులు విజృంభింపగా అర్జునుడు కోపించి క్రూరభల్లాయుధము చేత సత్యకర్మ యొక్క శిరస్సును నరికివేసెను. వాని శిరస్సు కుండలాభరణముల చేత ప్రకాశించుచు క్రింద పడెను. అర్జునుడు సత్యేషుని చంపివేసెను. అర్జునుడు బహుదినముల నుండియున్న కోపాగ్ని చేత ఎఱ్ఱని నేత్రములు గలవాడై సుశర్మను మీద అతని దేహమందు మూడు బాణములను గ్రుచ్చెను. త్రిగర్త

దేశపు రాజగు సుశర్మయొక్క రథికులందరు ఒక్కపెట్టున అర్జునుని మీదకి వచ్చిరి. అర్జునుడు రథికులందరిని చంపివేసెను. వెంటనే అర్జునుడు సుశర్మయొక్క గుర్రములను చంపి ఘోరములగు బాణములచేత సుశర్మను కొమ్మును చీల్చివేసెను. ఇట్లర్జునుడు సంశప్తకులలోని వారగు త్రిగర్త దేశపు రాజగు సుశర్మను, అతని రథికులను చంపి వేసెను.

ధృతరాష్ట్రమహారాజా! మీ సైనికులు సుశర్ముని చావును చూచి దుఃఖించిరి. పాండవ సైన్యము ఉత్సాహమును పొందెను. సుశర్ముని కొడుకులు నలుబదిమందియు అర్జునుని ఎదిరించిరి. అర్జునుడు మరొకమారు బాణములను కురిపించి వారందరి శిరస్సులను నరికివేసెను. ఇట్లర్జునుడు సంశప్తక రథికులను నాశనము చేసి సంశప్తక సైన్యమును నిర్మూలించెను. ధృతరాష్ట్రమహారాజా! సుదర్శనుడను నీకొడుకు భీముని ఎదిరించి భీముని బాణ సమూహములచేత కప్పబడి తుదకు భీముని బాణములచేత శిరస్సు నరకబడెను. ఇటు దుర్యోధనుని తమ్ముడగు సుదర్శనుడు భీమునిచేత చచ్చెను. సుయోధనునియొక్క బలము మిక్కిలి కోపదుఃఖములు కలదగుచు భీముని చుట్టుముట్టుకొనెను. భీముడు భయంకరముగా బాణములను ప్రయోగించి ఆ సేనను రూపుమాపెను. అంతట సహోదరులతో దుర్యోధనుడు అందరమందు బలము కోపసాహసములచేత భీముని మీదకు వచ్చెను. భీముని సైన్యము వెంటనే వెళ్ళి కౌరవ సైన్యమును ఎదిరించెను. శకుని సహదేవుని ఎదిరించి యుద్ధము చేసెను. ఆ యుద్ధమునందు ఉలూకుడు శకునికి సహాయముగా నుండెను, భీముడు సహదేవునికి సహాయముగా నుండెను. శకుని మూడు భల్లములచేత సహదేవుని నొప్పించి పదికొండు బాణములను సహదేవుని దేహమందు గ్రుచ్చెను. అందుకు భీమ సహదేవులిద్దరును కోపగించుకొని అనేక బాణసమూహములను శకునిమీద గుప్పిరి. అతని సైన్యముమీదను గుప్పిరి. భీమ సహదేవుల బాణముల

చేత శకునియొక్క సేనలోని కవచములు చీలుచుండెను. కత్తులు విరుగుచుండెను. అస్త్ర శస్త్రములు తెగుచుండెను. ముఖములు తునకలగుచుండెను. కంఠములు తెగుచుండెను. కాళ్ళు విరుగుచుండెను. చేతులు తెగిపడుచుండెను. శిరస్సులు తునకలగుచుండెను. ఇట్లు భీమ సహదేవుల బాణములచేత శకునియొక్క సేన నశించి విచిత్రాకారముగా భూమిమీద పడి యుండెను. అట్లు తన గుఱ్ఱపు దండు చచ్చినను శకుని ధైర్యము విడువక సహదేవుని [illegible]యందు ఒక గొప్ప బాణమును వేసెను. ఆ దెబ్బకు సహదేవుడు మూర్ఛను పొంది రథముమీదనే పడెను. భీముడు కోపించుకొని దుర్యోధనుని సేనమీద బాణములు గుప్పెను. భీముని క్రూర బాణములకు దుర్యోధనుని సైన్యము [illegible]పడెను. కొంత పారిపోయెను. దుర్యోధనుడది చూచి సేనను [illegible] భయంకరముగా అరచెను. అతని ఆర్భాటమును విని సేన మరలివచ్చెను. ఇట్లు దుర్యోధనుడు సేనకు ఉత్సాహము గల్గునట్లు వడిగల గుఱ్ఱములను పూన్చిన రథమెక్కెను. శకుని మంచి రథముమీద ఎక్కి కౌరవ సేనతో కూడుకొని పాండవ సేనమీదకు వచ్చెను. పాండవసేన అతిభయంకరముగా వెళ్ళి కౌరవసేన నెదిరించెను. అంతలో సహదేవుడు మూర్ఛ తెలుసుకొని వెళ్ళి శకుని దేహమందు పది బాణములను గ్రుచ్చి అతని ధనుస్సును విరిచెను.

ఉలూకుడు సహదేవునిచేత మృతుడగుట

ధృతరాష్ట్ర మహారాజా! శకుని మరియొక ధనుస్సును తీసికొనెను. నకుల భీములిద్దరును శకునిమీద బాణములను గుప్పిరి. శకుని అనేక బాణములచేత భీమ నకులులను నొప్పించెను. భీమ సహదేవులను మునుగునట్లు ఉలూకుడు అనేక బాణములను వేసెను. భీముడు అనేక బాణములచేత ఉలూకుని బాధించి శకుని దేహమందు అరువది బాణములను గ్రుచ్చి అతని యోధులను కొట్టెను. అప్పుడు ఉలూకుడు సహదేవునిమీద భయంకరమైన బాణవర్షమును కురిపించెను. సహదేవుడు కోపించి ఒక గొప్ప భల్లాయుధముచేత ఉలూకునియొక్క శిరస్సును నరికివేసెను. అందుకు

ధర్మరాజాదు లందఱును శంకించిరి. ఇట్లు తనకొడుకగు ఉలూకుడు చావగా శకునిమిక్కిలి దుఃఖముగలవాడై కన్నీరు గార్చుచుపూర్వము జూదమాడునపుడు విదురుడు చెప్పిన మాటలను యిప్పుడు తలచుకొనెను ఇట్లు శకునితలచుచు కన్నీరు కార్చుచుండ సహదేవుడు మీదికిపోయెను శకుని సహదేవుని దేహమందు మూడు బాణములను నాటెను. ఆ బాణములను సహదేవుడు ఛేదించి శకుని యొక్క ధనస్సును విరిచెను. శకుని మహాపరాక్రమముగలవాడై ఒక కత్తి ఒక యినుపకఱ్ఱ, గొప్ప ముద్గరాయుధము, శక్త్యాయుధము సహదేవుని మీద ప్రయోగించెను. ఆ ఆయుధములను నఱికి అనేకబాణములచేత సహదేవుడు క్రమముగా నఱికివేసెను. సహదేవుడు తన శక్తిని మరల శకునియు అతని యోధులను పారిపోయిరి. అందు పాండవులు సంతోషించిరి. పాండవసైనికులు సింహనాదముచేసిరి. దుర్యోధనుడు దుఃఖించెను. అప్పుడు సహదేవుడు తన రథమును శీఘ్రముగా తోలించి శకునిని పోనివ్వక అనేక బాణములను గుప్పెను. శకుని అతని యోధులను మరల చేరకొని సహదేవుని మీదకివచ్చిరి శకుని తన గుఱ్ఱపుదండును తీసికొని తెగించి దృఢ నిశ్చయముతో సహదేవుని నెదిరించెను.

సహదేవుడు ధనుస్సు సవరించుకొని బాణవర్షము కురియుచు శకునిని చూచి యిట్లనెను. మామా! శకునీ! రాజధర్మమును అనుసరించి యుద్ధముచేయుము పారిపోరాదు. ఇట్లు నిలిచి యుద్ధము చేయవలయును. పూర్వము నీవు జూదమును నేరము జేసికొను. మహాత్ములైన ధర్మరాజాదులను మాటలచేత అవమానించితివి. ఆఫలమును యిప్పుడు నీవుపొందగలవు మాబలశౌర్యములు యిప్పుడు నీకు స్పష్టముగా తెలిసెను. మీ అవివేకులందరును మాచేత చచ్చిరి. మమ్మవమానించిరి. వారిలో నీకులపాంసుడగు యుండిన దుర్యోధనుడొక్కడుమిగిలి యున్నాడు నాటిపంతమును నేడవరిచేత పడగొట్టినట్లు దుర్యోధనుడు చూచుచుండగా గొప్ప భల్లాయుధముచేత నీశిరస్సును నరికివేసెదను

పారిపోక నిలిచియుండుము. అని సహదేవుడు అనేకవిధములుగా శకునితో చెప్పెను.

అప్పుడు శకుని [illegible] బాణములను శకునియొక్క [illegible] సహదేవుడు శకుని యొక్క [illegible] గొడుగును చీల్చి ధనస్సును [illegible] సహదేవుడు [illegible] తీవ్రమైన [illegible] ప్రయోగించెను. సహదేవుడు [illegible] శకునియొక్క రెండు [illegible] సహదేవుడు [illegible] వంతమైన భల్లాయుధము [illegible] శకుని యొక్క శిరస్సు [illegible]

ధృతరాష్ట్ర [illegible] సహదేవుడు దుర్యోధన [illegible] చెడు స్వభావము కల [illegible] డగు శకుని [illegible] దము చేసెను. సహదేవుడు ధర్మరాజు, భీమ [illegible] మొదలగు [illegible] పొంది తమతమ శంఖములను పూరించిరి, ఆశబ్దముచేత భూమ్యాకాశములను నిండింపజేసెను. దుర్యోధనుని దగ్గరనుండు బలము చెదిరిపోయిన శకుని బలము [illegible] సహదేవునిమీదికి వచ్చి నానావిధశస్త్రాస్త్రములను వేసెను. [illegible] భీమ [illegible] లు శకుని బలములను చంపి భూమిమీద పడగొట్టిరి [illegible] శకుని బలములను చంపివేసి అధిక ఉల్లాసముచే ప్రకాశించుచుండిరి. పాండవులను చూచి దుర్యోధనుడు విచారముతో చావగా మిగిలిన సైనికులను యుద్ధమునకు పాండవుల మీదికి పంపెను. ఆసైనికులు తమరథములు లేకయుండియు [illegible] అర్జునుని చుట్టుకొని శస్త్రాస్త్రములను గుప్పిరి. అర్జునుడు అగ్నిజ్వాలలవంటి బాణములచేత కొంద సైనికులను చంపివేసెను. అప్పుడు దుర్యోధనుని దగ్గర ఒక్క సైనికుడైనను లేక అందరును అర్జునునిచేత చచ్చిరి. దుర్యోధనునిచుట్టును

బయల్దేరెను నేను. దుర్యోధనుని దర్శింపగా తన ఎదుట నిలదీసి
యుండగా పాండవులు శత్రువులు పారిపోవుటకు నిశ్చయించెను. అని
సంజయుడు చెప్పగా సందర్భము వైపు ముఖముంచి ధృతరాష్ట్రుం
డిట్లనెను.

సంజయా! మన కౌరవసైన్యము లన్నియు చచ్చునప్పుడు
పాండవుల బలములు ఎంత యుండెనో చెప్పుము. అయ్యో! పిమ్మట
నా పుత్రుడగు దుర్యోధను డెట్లుండెనో అదియును చెప్పుము. అని
ధృతరాష్ట్రు డడుగగా సంజయు డిట్లనెను. ధృతరాష్ట్ర మహారాజా!
ఆ సమయమున పాండవుల వైపు శేషించిన సైన్యములను చెప్పె
దను వినుము. ఆ పాండవుల పక్షమున రెండువేల గజములును, ఏడు
వందల రథములును, అయిదువేల గుర్రములును, పదివేల కాల్బలము
లును మిగిలియుండెను. ఈ చతురంగములు కలిగి పాండవ సేనాధి
పతియగు ధృష్టద్యుమ్నుడు యుద్ధభూమి యందు ప్రకాశించుచుండెను.
కౌరవసేన యంతయు నశించిన పిమ్మట ఒక్కడ కాలు నిలువక
దుర్యోధనుడు గుర్రము దిగి గదాయుధమును తీసుకొని పారిపోయెను.
నే నదియే చెప్పుచున్నాను. అని సంజయుడు దుర్యోధనుడు పారిపోయెనని
చెప్పినట్లు వైశంపాయనుడు జనమేజయునకు చెప్పగా జనమేజయ
మహారాజు ఇట్లనెను. వైశంపాయన మునీంద్రా! పిమ్మట జరిగిన
వృత్తాంతమును చెప్పుమని జనమేజయు డడిగెను.

ఇది మహాభారతము వచనము శల్యపర్వమునందు
ప్రథమాశ్వాసము.



ద్వితీయాశ్వాసము

దేవా! హరిహరనాథా! వైశంపాయన ముని జనమే జయుని చూచి యిట్లనెను. జనమేజయ మహారాజా! ఇట్లు తన కుమారుడైన దుర్యోధనుడు పరాజయమును పొంది పారిపోయెనని ధృతరాష్ట్రుడు విని సంజయునితో యిట్లనెను. సంజయా! దుర్యోధనుడట్లు గర్వమును విడి గంతులువేయుచు గాభరచేత పరుగున వెళ్ళెనని చెప్పితివి. ఆ దుర్యోధనుడెచ్చటికి వెళ్ళవలె పోయెనో చెప్పుము. అయ్యో! రాజులకిటువంటి ఆపద లెక్కడను లేవుగదా! పిమ్మట జరిగిన సమాచారమును చెప్పుము. అని ధృతరాష్ట్రుడు అనగా సంజయుడిట్లనెను. ధృతరాష్ట్ర మహారాజా! ఆ దుర్యోధన మహారాజు అదివరకు పదునొకండు అక్షౌహిణుల సైన్యముచేత ప్రకాశించుచు మహాధైర్యవంతుడై యుండెను. అట్టి దుర్యోధనుడు తన సైన్యమంతయు చావగా నొంటిగా ఒక్కడే పోజాలక పోయెను. అక్కడికి క్రోసెడు దూరములో ఈశాన్యదిక్కున నున్న నదీమధ్యమందుండు సరస్సులో నీటను దాగియుండ దలచెను. దుర్యోధనుడట్లు తలంచి, ఆ సరస్సుదగ్గరకు పోయి, తన మనస్సులో అయ్యో! దైవమా! విదురుడు మహా బుద్ధిమంతుడు. అతడు నా తండ్రియగు ధృతరాష్ట్ర మహారాజునకు హితముగా, అతడు జూదమాడ రాదనియు, యుద్ధము చేయరాదనియు, జూదమువలన యుద్ధము కలుగుననియు అనేకవిధములుగా చెప్పెను. ఆ విదురుని మాటలను వినకపోతిని. అని తలచుచు దుఃఖించెను. ధృతరాష్ట్ర మహారాజా! దైవమెంతటి గొప్పవారికైనను కష్టకాలమువలన చెరుపు కలిగించును. దైవము యొక్క చమత్కారము నే నేమని చెప్పుదు! ఆ సమయమున కొందరు జనులు దుర్యోధనుని అపజయమును సహింపలేక ధైర్యముచేత అర్జునుని ఎదిరించిరి. అంతట అర్జునుడా జనులను విశేషముగా చంపివేసెను. ఈ ప్రకారముగా అర్జునుడు విజయమును పొంది కృష్ణ సారథ్యముచేతను, తెల్లగుఱ్ఱ

మూల చేతను, కపిధ్వజము చేతను దేదీప్యమానముగా ప్రకాశించెడి దివ్య రథమందుండెను.

బాహుబలముతో జనుల [illegible] షించి అర్జునుని పొగడుచుండిరి పిడుగుపాటు [illegible] ఒరిగిన పెద్దమ్రానువలె కౌరవసైన్యమంతయు యుద్ధమునందు చచ్చిపడియుండెను. ఆ యుద్ధమునందు నా కౌరవసైన్యమునందు కృపాచార్యుడు, కృతవర్మ, అశ్వత్థామలు మువ్వురును మాత్రము బ్రతికిరి. అని సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పెను. ధృతరాష్ట్ర మహారాజా! అప్పుడు నేను సాత్యకిచేత పట్టుబడి యుంటిని. పిమ్మట నన్ను ధృష్టద్యుమ్నుడు చూచి, సాత్యకితో యిట్లనెను సాత్యకీ! యీ సంజయుని పట్టుకొని యున్నావు. ఇతనిని పట్టుకొని చంపుటవలన ప్రయోజనము కనబడదు. ఈ సంజయుడు బ్రతికియుండి ఎక్కడ ప్రవర్తించినను మనకు ఏ అపకారము చేయజాలడు. కనుక యీ సంజయుని చంపినచో ప్రయోజనములేదు. గాన సంజయుని విడువుము, అనుటయు, సాత్యకి సంజయుడు ద్రోహి యనియు, సంజయుని విడువననియు ధృష్టద్యుమ్నునితో చెప్పెను. వొరలోనుండి కత్తిని పెరికి తీసెను. సాత్యకి యీ కత్తినెత్తి నా శిరస్సును నరుకుటకు ప్రయత్నించెను. అప్పుడు వేదవ్యాస మునీంద్రుడు అక్కడకువచ్చి చంపవద్దని సాత్యకితో యిటనెను సాత్యకీ! సంజయుని చంపుట అన్యాయము. నా ప్రియ సంజయుని విడువుము. అని వేదవ్యాసమునీంద్రుడు ఆజ్ఞాపించెను. ఆ వేదవ్యాసమునీంద్రునకు సాత్యకి నమస్కరించి మీ యాజ్ఞ ప్రకారము వర్తించెదనని వ్యాసునితో చెప్పి, నన్ను విడిచెను.

వేదవ్యాసమునీంద్రుడప్పుడు నా ముఖముచూచి నాతోడ ఓరీ సంజయా! చావుతప్పి బ్రతికితివి. ఇక నీవు డేరాకు వెళ్ళుము. అని చెప్పెను, ఆ వ్యాసుని అనుజ్ఞను పొంది వెళ్ళితిని. ఆ వేదవ్యాస మునీంద్రుడు అంతర్ధానుడై వెళ్ళెను. ధృతరాష్ట్ర మహారాజా! నీ నా ప్రదేశమునకు [illegible] సుయోధనుడు వెళ్ళిన సరస్సుదగ్గరకు పోయితిని.

అక్కడ [illegible] వెళ్ళగా [illegible] [illegible]నను
ప్రసిద్ధమగు [illegible] కలదు. [illegible] [illegible]యుండు
దుర్యోధనుని చూచితిని. దుర్యోధనుడు కన్నీరు గార్చుచు
నా ముఖమును చూచుచుండెను. [illegible] [illegible]మును
దుఃఖ[illegible]. దుర్యోధను[illegible] [illegible] నా [illegible]
అధికదుఃఖము కలిగెను. [illegible] కొంత [illegible]
మాటలాడజాల[illegible]. నేను వేదవ్యాసుని [illegible]
చేతిలో బ్రతికి[illegible] దుర్యోధనునకు తెల్పితిని. నా
మాటలకు దుర్యోధనుడు [illegible] [illegible]యుండి
పిమ్మట నా వైపు చూచి నాతో నిట్లనెను.

సంజయా! [illegible] నెవ్వరైనను బ్రతికి యున్నయెడల
చెప్పుము అని దుర్యోధనుం డడుగగా నే నతనితో నిట్లు చెప్పితిని.
దుర్యోధన మహారాజా! కృపాచార్యుడు, కృతవర్మయు అశ్వత్థా
మయు మువ్వురును బ్రతికి వెళ్ళుచున్నారు. వీరు మువ్వురు తప్ప మరి
యొక్కడైనను బ్రతికిలేడు. అని దుర్యోధనునితో చెప్పితిని. నా మాట
లను విని దుర్యోధనుడు నిట్టూర్పు విడుచుచు నాభుజము మీద తన
చేతినుంచెను. దుర్యోధనుడు నన్ను నీవద్దకు పంపదలచి నాతో
నిట్లనెను. సంజయా! [illegible] మా పక్షమునందు
గలవారందరును చచ్చిరి, పాండవులే వారి బంధుమిత్రసహిత
ముగా బ్రతికియున్నారు. నేను దెబ్బతిని బ్రతికివచ్చితిని. పాండవుల
యెదుట కనిపించకుండ వచ్చి బ్రతికియున్నాను వారి [illegible] చావక
తప్పించుకొని వచ్చుటయే చాలు. [illegible] [illegible]
సామ్రాజ్య ప్రాప్తియని తోచుచున్నది. సమస్తమైన రాజ్యమును
పాండవులు ఆక్రమించి [illegible]. పాండవులు నాకు కొంత రాజ్య
మిచ్చినను అట్టి కూడు నాకు రుచింపదు. పాండవులు యుద్ధములో
నాబంధుమిత్ర సహోదరుల నందరిని చంపి [illegible] ఉల్లాసముతో

ప్రకాశింపుచున్నారు. ... పాండవుల మేలునుచూచి సీనుఓర్చి యుండను. ఈమాటల నన్నిటిని నాతండ్రియగు ధృతరాష్ట్రునితో చెప్పుము.

దుర్యోధనుడు ద్వైపాయనమడుగున దాగియుండుట

సంజయా! ఈసరస్సులో దాగియుండెదను. పిమ్మట యెచ్చట కైనను వెళ్ళెదను. ఇట్టి వాడు తొలగిపోయిన పిమ్మట యెట్లయినను పాండవులు నాపై గెలిచిరి. ఇంక నాతండ్రియగు ధృతరాష్ట్రునితో చెప్పుము అని దుర్యోధనుడు నాతో చెప్పి ఆ సరస్సున ప్రవేశించెను. ... జలము ... దుర్యోధనుడు ... చేసి దాగియుండెను. ధృతరాష్ట్రమహారాజా! ... కృపాచార్య కృతవర్మ అశ్వత్థామ ... ముగ్గురు ... గరు వచ్చిరి వారి రథములు ... దెబ్బలచేతను ... శ్రమచేతను ... దప్పియున్నవి ... దెబ్బ ... తగిలి యుండెను. ... ముగ్గురును ... దుర్యోధనుని ... విచారించుచు ... వచ్చిరి. అక్కడ వారు ముగ్గురును అకస్మాత్తుగా నన్ను జూచిరి. ... చూచి వారు ముగ్గురును నాతో యిట్లనిరి.

సంజయా! బ్రతికియుంటివిగదా! దుర్యోధనుడు ప్రాణములు గలిగియుండెనో లేదో చెప్పుము. అనిరి. అంతట నేను వారితో యిట్లంటిని కృపాచార్యాదులారా! దుర్యోధనుడు ... పారివచ్చి యీసరస్సున దాగియున్నాడు. అని చెప్పి ఆ సరస్సును ... జూపితిని నేనును దుర్యోధనుడు ... మాటలన్నిటిని కృపాచార్యాదులకు తెలిపితిని. వారు ముగ్గురు నామాటలను విని అత్యంతదుఃఖమును పొందిరి. వారు ముగ్గురును నాతో యిట్లనిరి. సంజయా! మేము ముగ్గురము యుద్ధమందు చావక బ్రతికి యుండుట దుర్యోధనుడు యెరుగునో యెరుగడో తెలియదు. ఎరిగి యున్న

యొక్క [illegible] వలన నెమ్మోగి యుండదని శోచించుచున్నది. [illegible] యుద్ధమునకు పోవుట [illegible] యుద్ధభూమికి [illegible] దుర్యో ధను డింతవరకు [illegible] మహారాజా! [illegible] దాగిన [illegible] మాకు గొప్ప [illegible] యుద్ధ [illegible] చేసి [illegible] నాతో [illegible] వచ్చిరి. కృపాచార్యులు [illegible] తెచ్చి [illegible] కృపాచార్యుల [illegible] కౌరవ శిబిరములకు వెళ్ళిరి. ఆ కౌరవ శిబిరములో స్త్రీజనులందరును యుద్ధమందు చచ్చిన తమ భర్తలను, [illegible] పుత్రులను, తండ్రులను పేరు పేరున పిలిచి యేడ్చుచు ఆ యుద్ధభూమికి వచ్చుచుండిరి. స్త్రీలు కంఠధ్వనులు [illegible] బిగ్గరగా [illegible] పడుచుండగా పెద్దగా నేడ్చుచుండిరి. మరియు వారు తమ చేతులచేత ముఖములమీదను, తలలమీదను కొట్టుకొనుచుండిరి.

యుద్ధము ను చూడగా మిగిలిన వారు భగ్నకాములై [illegible] వస్త్రము లను ధరించి కౌరవ శిబిరములకు వచ్చిరి. వారివలన సకల జనులును యుద్ధమందు చచ్చినవారి స్త్రీలందరును వినిరి. వారందరును క్రిందపడి దొర్లుచు తీవ్రముగా దుఃఖించుచు మిక్కిలి ఏడ్చుచుండిరి. ఆ పద్ధతిని చూచిన వారికి మిక్కిలి కరుణ కలిగెను. ధృతరాష్ట్ర మహారాజా! గొప్ప మానవతులగు కౌరవ స్త్రీలను కావలియుండు జనులను తగు వాహనముల మీద ఆ స్త్రీజనులను హస్తినాపురమునకు తీసికొని వచ్చిరి. గక్కున స్త్రీజనులందరును ఏడ్చుచు సర్వ దిక్కుల [illegible] తిరుగుచుండిరి. వారి నందరిని [illegible] యుండుట చూచి విచారముతో తన మనస్సులో యిట్లని తలచెను, భీష్ముడు మొదలగు కౌరవులందరు యుద్ధమందు

వచ్చినపిదప. పాండవుల పరాక్రమమును సహింపలేక దుర్యోధను
డొక్కడే పారిపోయెను. దైవము నా దేహమునకు ప్రాణములుం
చెను. కనుక యీ స్త్రీలను తీసుకొనిపోయి హస్తినాపట్టణమునకు
చేర్చుట మంచిది. పరమోత్కృష్టమైన [illegible] ప్రభువైన
దుర్యోధనుడు సహాయము చేయు స్త్రీలకు రక్షకుడు గాదు. అనియు
యుయుత్సుడు తన మనస్సులో నాలోచించి రథమునుదిగిపోయి తనయభి
ప్రాయమును శ్రీకృష్ణునకును ధర్మరాజునకును దెలిపెను. ధర్మరాజు పరమకృప
గలవాడై యుయుత్సుని వంక సంతోషముతో చూచి శ్రీకృష్ణుని చూచి
యుయుత్సుడు చెప్పిన ప్రకారము చేయుట మంచిదని చెప్పి కృష్ణుని
యొక్క అనుమతిని పొంది యుయుత్సుని భుజము తట్టుకొని యిట్లనెను.

యుయుత్సుడా! నీవు మంచి బుద్ధిని కలిగియుంటివి.
నీవు వెంటనే వెళ్ళి ఆ స్త్రీలను తీసుకొనిపోయి హస్తినాపురమునకు
చేర్చుము అని ధర్మరాజు చెప్పి యుయుత్సుని పంపెను. యుయు
త్సుడు అతిశీఘ్రముగా తన రథమునందు నెక్కి గుర్రములను వేగ
ముగా తోలించెను. దుర్యోధనుని యొక్క స్త్రీలదగ్గర కొందరు
ముసలివాండ్రు కావలియుండి వారిని కాపాడుచుండిరి. వారితో
యుయుత్సుడు చేరి ఆ ముసలివాండ్రును, తానును కలిసి ఆ స్త్రీల
దుఃఖములను మాన్పిరి. పిమ్మట తిరిగి ఆ స్త్రీలను హస్తినా
పట్టణమునకు తీసుకొని వెళ్ళుచుండెను. ఆ హస్తినాపట్టణము దగ్గర
విదురుడు ఎదురు పడెను. ఆ విదురుడు ఆ దినమందు జరిగిన యుద్ధ
సమాచారమును యుయుత్సుని యడిగెను. అప్పుడు యుయుత్సుడు
విదురునితో యిట్లనెను. విదురుడా! శల్యుడును, శకునియు, శకుని
కొడుకులును యీనాటి యుద్ధమునందు చచ్చిరి. కౌరవసేన యంతయు
నిశ్శేషముగా నశించెను. దుర్యోధనుడొక్కడే రథముదిగి పారి
పోయెను. ధర్మరాజు ప్రీతిపూర్వకముగా నన్ననుగ్రహించెను. ఆ ధర్మ
రాజుయొక్క ఆజ్ఞానుప్రకారము యీ స్త్రీలను హస్తినాపురమునకు
చేర్చుటకై యిక్కడకు వచ్చినాను. అని ఆ దినమందు జరిగిన

సమాచారమంతయు స్పష్టముగా యుయుత్సునకు విదురుడు తెలియ జెప్పెను. ఆ మాటలన్నియు విదురుడు చెప్పిన విచారముచేత వ్యాకులమైన మనస్సుగలవాడై యున్నను పొగిలి, ఏడువక, కార్యము మంచివిధముగా చేసికొనవలెనని యిట్లనెను.

యుయుత్సుడా! యుద్ధసమాచారమునంతను సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పుచున్నాడు. ఈ రోజున జరిగిన యుద్ధసమాచారములనుకూడ సంజయుడు చెప్పును. కనుక నాయనా! ఇప్పుడు యీ దినమందు జరిగిన యుద్ధసమాచారమును ధృతరాష్ట్రునికి చెప్పవద్దు. మరియు కౌరవ శిబిరము నాశనమైనను, ధృతరాష్ట్రునకు తెలియకుండునట్లు ప్రయత్నము చేయవలయును. దుర్యోధనునియొక్క స్త్రీజనులను వారి రక్షక జనులను తీసుకొని పోయి గృహములో ప్రవేశింపజేయుము. రక్షకుల స్త్రీలకు దాసీజనులకు నివసించు గృహములందు నివసించునట్లు చేయవలయును. అని విదురుడు యుయుత్సునితో చెప్పెను.

విదుర యుయుత్సు లిద్దరును సాయంకాలమగునప్పటికి ప్రయత్నించి ఆ స్త్రీజనులనందరిని తగిన గృహములయందు ప్రవేశపెట్టిరి అని సంజయుడు ధృతరాష్ట్రునితో నిట్లు చెప్పెను. ధృతరాష్ట్రమహారాజా! విదురుడు పెద్ద మొగసాల కడను సమస్తులగు జనులను కావలియుంచి తాను నగరిలోనికి ప్రవేశించెను. ఇక్కడి సమాచారమును చెప్పెదను వినుము. కౌరవ శిబిరముల జనులు లేక శూన్యప్రదేశమువలె నుండెను. అక్కడ ఏనుగుల ఘీంకారధ్వనులును, భటుల సంభాషణములును ఆ కౌరవ శిబిరమునందు చెలరేగుచుండెడివి. ఇప్పుడు అంతయు నిశ్శబ్దముగా యుండెను. అని సంజయుడు చెప్పగా ఆ మాటలు విని ధృతరాష్ట్రుడు ఇట్లనెను సంజయా! పాండవులచేత యీ విధముగా మన కౌరవ సైన్యములు రాజశ్రేష్ఠులు, బంధుసమూహములు చచ్చిరిగదా! కనుక దుర్యోధనుడు వీరుడు ఏ ప్రకారము ప్రవర్తించెనో చెప్పుము. అని ధృతరాష్ట్రుడడుగగా సంజయుడు యిట్లనెను.

ధృతరాష్ట్ర మహారాజా! పాండవులు తమ సేనాసమేతముగా వచ్చుచు దుర్యోధనుని వెదకుచు కౌరవ శిబిరముదగ్గరకు వచ్చిరి. ఆ కంఠముల ధ్వనివిని కృపాచార్య కృతవర్మ, అశ్వత్థామలు ముగ్గురునన్ను వెంట బెట్టుకొని కౌరవశిబిరమునుండి వెళ్ళిరి. ఇట్లు వారు ముగ్గురును నేనును నానాముఖ్యస్థలములవరకు వెళ్ళితిమి. అ తట పాండవులు అతిశీఘ్రముగావచ్చి కౌరవశిబిరములో ప్రవేశించి అన్నిదిక్కులయందును దుర్యోధనుని వెదకిరి. దుర్యోధనుడు కనబడనందుకు పాండవులు దుఃఖించిరి. పాండవులు కౌరవశిబిరమునుండి మరలి వెళ్ళిరి. అప్పుడు దుర్యోధనుడు నగరిలోనుండు జనులకు ధర్మరాజు భయపడవలదని దయచూపి చెప్పి వెళ్ళెను. పాండవులు దుర్యోధనుడు కనబడనందుకు దుఃఖముతో తమ శిబిరమునకు వెళ్ళిరి. కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు నేనును దుఃఖభయములు గలవారమై దుర్యోధనుడున్న సరస్సుదగ్గరకు పోయితిమి. కృపాచార్య, కృతవర్మ అశ్వత్థామలు ముగ్గురును సరోవరమున దుర్యోధనునకు తెలిపి అతనితో యిట్లనిరి.

కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు దుర్యోధనుని చూచి సంభాషించుట

దుర్యోధన మహారాజా! లేచిరమ్ము. మేము ముగ్గురము సహాయము తీసికొని వెళ్ళి పాండవులను కొట్టుదుము. దానివలన పాండవ సైన్యము నశించును. అందుకు నీవు సంశయింపకుము. యుద్ధముచేసి పాండవులను గెలిచినయెడల రాజ్యము నేలవచ్చును. యుద్ధమందు చచ్చినయెడల స్వర్గలోక సౌఖ్యములను అనుభవింపవచ్చును. గనుక యుద్ధము చేయుటవలన గెలిచినను, చచ్చినను కూడ ప్రయోజనము కలదు. నీవంటి వాడు యిట్లు భయపడి దాగియుండరాదు. అని కృపాచార్యాదులు ముగ్గురును దుర్యోధనుని ఉద్దేశించి చెప్పిరి. ఆమాటలను దుర్యోధనుడు విని యిట్లనెను. కృపాచార్యాదులారా! గొప్పశస్త్రాస్త్ర

ముల దెబ్బలచేత నా దేహమునొచ్చి మిక్కిలి బాధనొందియున్నది. ఇప్పుడు నా యశస్సు నాశనము తప్పియున్నది. ఈ మాటలను వినగా మీరు శ్రమజెందియున్నను [illegible] ఉత్సాహముగా యుద్ధము చేయు బలము కలవారలేగా, రేపు మా [illegible] లగియుండుడు. రేపటిదినమున నేను కృపాచార్యుడు [illegible] యుద్ధముచేసి శత్రువులను గెలుతుము. అని దుర్యోధనుడు కృపాచార్యాదులతో చెప్పెను అశ్వత్థామ దుర్యోధనునితో యిట్లనెను. దుర్యోధనమహారాజా! నీవు సందేహింపవద్దు నా పరాక్రమము [illegible] గందరిని చంపి నీతో వైరము [illegible]. [illegible] పాంచాలుర వంశీకుని చంపి నీతో పాండవులను [illegible] నా మాటలను నిశ్చయముగ నమ్ముము. నేను [illegible] పాండవుల చంపివేసి నీ దైన్యమును పోగొట్టెదను. [illegible] కృతవర్మ లకును సంతోషము కలిగించెదను. అని అశ్వత్థామ దుర్యోధనునితో చెప్పెను. ఇట్లు దుర్యోధనుడును కృపాచార్యుడు, కృతవర్మ, అశ్వత్థామలును ఏమో రహస్యముగ మాటలాడుచుండిరి. ఆ సమయమున భీమునకు మాంసమును సంపాదించుచు వేటకాండ్రు మాంసములను మోసుకొని వచ్చుచుండిరి. అట్టివారిప్పుడు మిక్కిలిగా మాంసమును మోయుటచేత శ్రమజెందినవారై జలము త్రాగుటకు ఆ సరస్సు కు వచ్చిరి. అంతకు మునుపు ధర్మరాజు ఒక బోయవాని చూచి వానితో నిట్లనెను.

బోయవాడా! దుర్యోధనుడు యుద్ధమునందు తొలగిపోయెను. చెట్లు చేమలయందు ఎక్కడ దాగెనో తెలియదు [illegible] గుబురుగుల్మములయందు దుర్యోధనుని వెదకి చూడవలయును. అని ధర్మరాజు బోయవానితో చెప్పెను. ఆ బోయవాడును తన వారికి ఎరుకపోయి తనతో ధర్మరాజు చెప్పిన మాటను భీమునకు మాంసమును తెచ్చు బోయగాండ్రకు చెప్పెను అంతట భీమునికి వేటకాండ్రు ఆ మాటలను మనస్సునయందుంచుకొని దుర్యోధనుని వెదకుచు వచ్చు

చుండిరి. అట్లు వచ్చుచు ఆ దుర్యోధను డున్న సరస్సునకు జలము త్రాగుటకు వచ్చిరి. అప్పుడు ఏమరుపాటు కలిగి ఆ సమయమున దుర్యోధనుడును, కృపాచార్యుడును మాటలాడుచుండిరి. దుర్యోధనుడు జలస్తంభన విద్యచేత నీటిలోనుండియే పూర్వాభ్యాసమువలన కృపాచార్యాదులతో మాటలాడుచుండెను. వారి మాటలయొక్క యుక్తి ప్రత్యుక్తులను బోయవాండ్రు చక్కగా విని దుర్యోధనుడు యీ సరస్సుయొక్క నీటిలోనుండియే అతడే చక్కగా మాటలాడుచున్నాడని నిశ్చయించి వారు తమలో తాము యిట్లని చెప్పుకొనసాగిరి.

బోయలారా! దుర్యోధనుడు సరస్సుయొక్క నీటిలోదాగి యున్నాడు. కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు మున్గుడునుయుద్ధమునకు పోదము రమ్మని దుర్యోధనుని పిలుచుచున్నారు. దుర్యోధనుడు యుద్ధమునకు పోవుటకు సమ్మతిపడక యీ నీటిలో దాగియున్నాడు. ఇతడు దాగియున్న పద్ధతిని మనమిప్పుడు శీఘ్రముగా వెళ్ళి ధర్మరాజునకు చెప్పవలయును ధర్మరాజునకు చెప్పినయెడల అతడు మనకు బహుమానముగా పెక్కు ధనమిచ్చును. మనమిప్పుడు ముందుగా వెళ్ళి యీ వృత్తాంతమును భీమునకు తెలిపి వాని వలన మెప్పును పొందవలయును. భీముడు మనను ధర్మరాజు దగ్గరకు తీసుకొని పోవును. గనుక మనము శీఘ్రముగా పోవలయును. మాంసములను విడిచి వేగముగా రండు అని బోయవాండ్రు తమలో తాము చెప్పుకొని మాంసపు మోపులను అక్కడ విడిచి వెంటనే పరుగెత్తిరి. అప్పుడు పాండవులు దుర్యోధనుని వెదకుటకు అనేకమంది చారులను యుద్ధభూమికి పంపించి ఆ యుద్ధభూమియొక్క పరిసరములయందు వెదకించిరి. దుర్యోధను డెక్కడను కనబడనందుకు పాండవులు చింతాక్రాంతులై యుండిరి ఆ సమయమున భీముని బోయవాండ్రు భీముని గృహమునకు వెళ్ళి మాంసపు కులను త్రోచుకొని గృహములోపలికి పోయి భీమునితో యిట్లనిరి.

స్వామీ! దుర్యోధనుడు ద్వైపాయన మను సరస్సునందు దాగి యున్నాడు. కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు మున్గుడును సరస్సు

దగ్గరకు వచ్చి దుర్యోధనునితో మాటలాడుచున్నారు. అనిబోయలు భీమునితో చెప్పి తామూ సరస్సుదగ్గర వినిన దుర్యోధనుని మాటలను చెప్పిరి. అందుకు భీముడు సంతోషించి బోయవాండ్రకు అధికముగా ధనమిచ్చెను. భీముడు వారిని ధర్మరాజుదగ్గరకు తీసికొనిపోయి ధర్మరాజుతో యిట్లనెను.

అన్నా! ధర్మరాజా! దుర్యోధనుడు ద్వైపాయన సరస్సు యొక్క నీటిలో దాగియున్నాడు. ఒకవిధమైన నీచవిద్యచేత జలస్థంభనము గావించి అందలి జలములు తనశరీరమునందు తాకకుండునట్లుగా చేసికొని ఆ సరస్సునయందు దాగియున్నాడు. ఈవృత్తాంతమును యీ బోయవాండ్రు తెలిసికొని వచ్చిరి. అని భీముడు ధర్మరాజుతో చెప్పి దుర్యోధనునకును కృపాచార్యునకును జరిగిన సంభాషణలను తెలిపెను. ఆమాటను ధర్మరాజువిని పరమసంతోషమునొంది ఆబోయిలకు తానుకూడమిక్కిలి ధనమునిచ్చి అనేకమైనభూషణములచేత అలంకరించెను. ధర్మరాజు దుర్యోధనుని వృత్తాంతమును అర్జున, నకుల, సహదేవులకును. కృష్ణునకును తెలియ జెప్పెను.

పాండవులు కృష్ణుని తీసికొని అతివేగముగా ద్వైపాయన సరస్సుదగ్గరకు వచ్చుచుండిరి: వారివెంటనే వారి బంధుజనులు, వారి మిత్రులును పోవుచుండిరి. వారివెంట పాండవుల చతురంగ బలములు బయలుదేరి వెడలుచుండెను అంతట గుఱ్ఱములగొరిసెలచేతను రథముల యిరుసుల ధ్వనులచేతను, ఏనుగుల అడుగులచేతను, భటుల పాదములచేతను వారి నడక వేగమునకు భూమి కదలుచుండెను. పాండవుల శంఖధ్వనులచేతను. నానావిధవాద్య విశేషములచేతను దిక్కులు పిక్కటిల్లుచుండెను. ఇట్లు చతురంగబలములతో పాండవులు దుర్యోధనుడున్న దిక్కునకు వచ్చుచుండిరి. అట్లు ధర్మరాజు వచ్చు కలకలధ్వని కృపాచార్య, కృతవర్మ అశ్వత్థామలు వినిరి.

అంతకు ముందే వీరిముగ్గురును ఉత్సాహముచేత యుద్ధమునకు తమ్మని దుర్యోధనుని నిర్బంధించుచుండిరి. వారుముగ్గురును పాండవుల

రాక్షసంబంధమైన ధ్వనులను గూర్చి దుర్యోధనునితో ఇట్లని చెప్పిరి. ఓ దుర్యోధనా! పాండవులు అతిభయంకరముగా వచ్చుచున్నారు. ఇప్పుడు వీరిని ఎదిరించి నీవు మాతో యుద్ధము చేయుటయో, లేక నీకు ఉత్సాహము గలిగినప్పుడు వేరొక సమయమున యుద్ధము చేయుటయో చెప్పుము. నీవిట్లు దాగియుండి యుద్ధమునకు సమ్మతింపని పక్షమున తొలగి పొమ్మనినను వెళ్ళెదము. అని కృపాచార్యాదులు ముగ్గురును అడుగగా వారితో దుర్యోధను డిట్లనెను.

కృపాచార్యాదులారా! ఇప్పుడు పాండవులతో యుద్ధముచేయుటకు మీరు ప్రయత్నింపవద్దు ఎక్కడికైనను తొలగిపొండు. ఈ రాత్రి కాలమందు మరల యుద్ధమునకు రండు. పాండవులు హస్తినాపురమునకు యిప్పుడు వెళ్లుచున్నట్లు తోచుచున్నది. పాండవులు సరస్సునొక్క సమీపమున నిలిచియున్నను యీ సరస్సులో నేనున్నట్లు ఎరుగజాలరు. ఆలోచించినను వారు నాదగ్గరకు రాజాలరు. నా విద్యా విశేషమువలన జలస్తంభనము గావించి సరస్సునొక్క నీటిలో నిర్భయుడనై దాగియున్నాను. మీరు వెడలిపొండు అని దుర్యోధనుడు కృపాచార్యాదులతో చెప్పెను. అంతట కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థాములు మిక్కిలి దుఃఖాక్రాంత మనస్సులతో వెళ్ళిరి. దుర్యోధనుడు సరస్సులోనుండి జలములను శిలలవలె స్తంభనముచేసి యుండెను. అంతకుముందు పంపించిన చారులు దుర్యోధనుని వెదకుచు అన్ని దిక్కుల యందును తిరుగుచుండిరి. అందువలన దుర్యోధను నా సరస్సునుండి మరియొక చోటికి పంపించుటకు నేను ప్రయత్నము చేయలేదు. అతని జలస్తంభనమునకు నేను సంతోషించి దుర్యోధనుని పాండవుల వలన భయము కలుగదని తలచి ఊరకుంటిని. ఈ కారణములచేతనే నేను అంతకు ముందువలెనే కృపాచార్యాదులతో వెళ్ళితిని. అని సంజయుడు ధృతరాష్ట్రునితో యిట్లనెను.

ధృతరాష్ట్రమహారాజా! నేనట్లు కృపాచార్యాదులతో వెళ్ళి కలతచెందిన చిత్తముగలవాడనై అక్కడనుండి వెళ్ళజాలక

రథము దిగితిని. పిమ్మట ద్వైపాయన సరస్సుదగ్గర ఒకచోట దాగి యుంటినని కృపాచార్యాదులతో చెప్పితిని. అసరస్సునందు యిమిూపు మందు నీటిలోనుండు ఒక పొదలో దూరి పోంచియు, కృపాచార్యా దులు ముగ్గురును బహుదూరము పోయి వెళ్ళి, యొక పెద్ద మర్రిచెట్టు క్రింద విశ్రమించుచు దుర్యోధనుని తలచుకొనుచు వారి కార్యభార మును తనమిూద నుంచుకొని వారియందుగల స్నేహ సంభాషణము లను చేయుచుండిరి, ధృతరాష్ట్రమహారాజా! యిక పాండవుల సమా చారమును చెప్పెదను వినుము పాండవులు తమ చతురంగ బలమును తీసుకొని పరమసంతోషముతో ద్వైపాయన హ్రదమునకు వచ్చు చుండిరి. వారి రెండు ప్రక్కలయందు ధృష్టద్యుమ్న, శిఖండులు మొదలగు పాంచాల కుమారులు కలకల నవ్వుచు బిగ్గరగా అర చుచు వచ్చుచుండిరి. పాండవులు యిట్లు ద్వైపాయన సరస్సునకు వచ్చి, ప్రవేశించిరి. ధర్మరాజు దుర్యోధనుని తనని మాయచేత స్థంభించియున్న ఆ సరస్సునిచూచి. దాని పద్ధతినంతయు శ్రీకృష్ణునకు చెప్పి వారితో ఇట్లనెను. మహాత్మా! కృష్ణా! యీ సరస్సులో ప్రవే శించుటకు ఎవరికి శక్యముగాదు. దుర్యోధనుడు తన మాయచేత స్థంభించి యీ సరస్సులో దాగియున్నాడు. దేవేంద్రుడు సహాయుడై వచ్చినను దుర్యోధనుడు నాచేత బ్రతికి పోజాలడు. ఎందులో ప్రవే శించియున్నను నాచేత యీ దుర్యోధనునికి చావుతప్పదు.

ధర్మరాజు మడుగున దాగియున్న దుర్యోధనుని తూలనాడుట

ధర్మరాజు కృష్ణునితో యిట్లుచెప్పగా కృష్ణుడు ధర్మరాజుతో యిట్లనెను. ధర్మరాజా! మాయలుగల దుర్మార్గునకు మాయాపద్ధతు లే మందు. వీరివిషయమై న్యాయము సత్యముఅవలంభింప రాదు. పూర్వము రాక్షసులు మాయచేత మిక్కిలి బలవంతులై యుండిరి. ఇట్టిరాక్షసు లనుమా రోపాయములచేత నవిష్ణుమూర్తియు దేవేంద్రుడు మున్నగువారు. హిరణ్యాకశిపుని నృశింహామూర్తి చంపుటయు, వృత్రాసురుని, దేవేం

్రుడు చంపుటయు మనము పెద్దల వలన వినియుంటిమి. హోమాది విఘ్నములను చేయుటవలన రావణాసురుడు దశరథ రాముని చేత చచ్చెను. నేను ఉగ్రాసురుని చంపిన విషయమును ఎరుగుదువుకదా! గనుక మాయలు గలవారిని మాయోపాయముల చేత సంహరింపవలెను. ఇప్పుడు ఈ దుర్యోధనుడు మనకు గర్వభంగ ఉపాయమును చూచుచున్నాడు. అని శ్రీకృష్ణుడు ధర్మరాజుతో చెప్పెను. ఆ మాటలను ధర్మరాజు విని నీటిలోనుండు దుర్యోధనునితో నిట్లనెను.

దుర్యోధనా! నీవిట్లుచేయుట కూడదు. ఈ సంగతి చెప్పుటకు యిట్టి హీనస్థితి గలుగవలసిన దేమి? లెక్కకు మించిన రాజులందరును నీ నిమిత్తమై యుద్ధమునకు వచ్చిరి. నీ బంధుమిత్రులును, నా బంధు మిత్రులును, సకల రాజులును యుద్ధమునకు వచ్చిరి. భీష్మ, ద్రోణాది పుణ్యాత్ములందరును నీ నిమిత్తము యుద్ధమునకు వచ్చిరి. వారి చావులన్నియు, నీవు చూచితివి. నీవు ఏ దుర్గమున యీ నీటి యందు దాగియుంటివో తెలియదు. దాగుటచేత నీకు చావు తప్పదు. దుర్యోధనా! నిన్ను శూరుడని జనులు చెప్పుకొనుచున్నారు. అట్టి నీవు యీ సరస్సులో ప్రవేశించి దాగియుండగా, ఇది శౌర్యలక్షణము కాదు. నీ పగ నేమూలకి పోయెను? రాజులకు వారు యిట్లు భయపడి దాగియుండరు. నీవు శ్రేష్ఠమైన కౌరవ వంశమందు పుట్టిన గొప్పరాజువు. అట్లు గొప్పవంశమందు పుట్టిన నీవు చావును తప్పించుకొంటివి. నీవిట్లు దాగుకొని, శత్రువులును నవ్వునట్లు యిట్లు దాగియుండరాదు. రాజధర్మమును విడువని యెడల ఇహపరలోక సౌఖ్యములు కలుగును. పూర్వము నీవు సభయందు నీవాడిన మాటలు యిప్పుడు మరచితివేమో తెలియదు.

దుర్యోధనా! నీ కొడుకులును, తమ్ములును అందరును యుద్ధమందు చచ్చిరి. అటువంటి ఘోరమైన చావులన్నియు, నీవు చూచితివి. దాగి బ్రతికియుండుటకు నీబుద్ధి ఎట్లు సమ్మతించెనో, తెలియదు, నీవు రాజరాజవను కీర్తిని పొందియుంటివి. అంత గొప్పవాడవైన నిన్ను దైవము యీ సరస్సునకు తీసుకొని వచ్చెను. ప్రాణ

ములకంటె మానము మిక్కిలి యధికము అని పగలు చెప్పగా నైనను వినియున్నట్లు కనబడలేదు. అయ్యో! యిట్లు దాగియుండుట మిక్కిలి నీచము. ఇట్లు దాగుటవలన జనులు నిందించి చెప్పుకొను చున్నారు, ఆ విధమును చెప్పుకొనుచున్నారు, దుర్యోధనుడు పాండవుల భుజబలము ఎదుట నిలువజాలక ఓడి పారిపోయి నీటియందు దాగియుండెను, దుర్యోధనుడు రాజరాజు. ఛీఛీ! యిటువంటి బ్రదుకు బ్రతకరాదు. చావుసిద్ధము. దుర్యోధనునకు గాంభీర్య ధైర్యములు లేక భుజబలము నశించెను, దుర్యోధనుని పరువంతయు నశించెను. అని చెప్పుకొనుచు మాయి జనులు నిన్ను నిందింతురు, అని ధర్మరాజు దుర్యోధనునితో నిట్లు చెప్పెను.

దుర్యోధనా! కర్ణ, శకుని, దుశ్శాసనులు ముగ్గురును మహా బల పరాక్రమవంతులని నీవు నమ్మితివి. వారి ముగ్గురిని తీసుకొనివచ్చి మమ్ములను గెలువవలెనని తలంచితివి. మనస్సున కొంచమైనను సంశయింపక మాకు అనేక కష్టములను కలిగించితివి. నీవు నమ్మిన కర్ణ, శకుని, దుశ్శాసనులు ముగ్గురును చచ్చినందున నీ పూనిక తప్పి పోయెను. ఇప్పుడు కష్టములను పొందితివి. నీ భుజబలశక్తి యంతయు మేము తెలుసుకొంటిమి, నీవును కనబడితివి. ఇక నీవు మరియొక చోటికి పోజాలవు. దుర్యోధనా! నీవు భయమును విడువుము. వీరగుణము కలవాడవై, యుద్ధము చేయుటకు సిద్ధమగు బుద్ధి కలవాడవగుము. యుద్ధముచేసి చచ్చినయెడల స్వర్గము కలుగును. గెలిచినయెడల రాజ్యభోగములు కలుగును. ధైర్యమునే నీకు సహాయముగా నిశ్చయించుకొనుము. శౌర్య ధైర్యములచేత మాతో యుద్ధము చేయుము. అట్లు చేసితివేని మీకు కీర్తి కలుగును. యుద్ధమునకు రమ్ము. నీటిలోనుండి లెమ్ము. నీటిలో దాగియున్నయెడల నీకు నీచ భావము కలుగును, యుద్ధమునందు నీవు మమ్ములను జంపిన యెడల నీవు సకల రాజ్యమును ఏలవచ్చును. నీవు యుద్ధమునందు చచ్చినయెడల నీకు స్వర్గలోక సౌఖ్యము కలుగును, ఈ రెండు విధ ములలో ఏ విధమైనను మేలే యగును. దాగియుండుటచేత నగుబాటు

కలుగుటయే గాక ప్రాణహాని కలుగగలదు. నేను చెప్పు మాటలను వినుము. నీవు ధైర్యము వహించి మమ్ము ఎదిరించి యుద్ధము చేయు వలయును. ఇట్లు చేయుట మంచిదని వేయివిధములుగా సాటించి నట్లుగా చెప్పుచున్నాను. ఇట్లు చేయుట పరమ ధర్మమని బ్రహ్మ దేవుడు విధించియున్నాడు. నీవు పురుషుడవైనందున నీ రాజధర్మ మును నీ వనుష్ఠింపుము. అని ధర్మరాజు చెప్పగా ఆ మాటలను దుర్యోధనుడు విని ధర్మరాజుతో నిట్లనెను.

దుర్యోధనుడు నీటిలోనుంచి ధర్మరాజునకు ఉత్తరమిచ్చుట

ధర్మరాజా! మనుష్యుడు ప్రాణభయమును పొందుట ఆశ్చర్యము కాదు. నేను స్పష్టముగా చెప్పెద వినుము. నాకు రథము లేదు. వాహనము లేదు. సారథి లేడు. బాణములు మొదలగు యుద్ధసాధనములు నాకు లేవు. నాకు పరిచారకులును, సైనికులును లేరు. నా బంధుమిత్రులందరును సహాయులగుచును, యుద్ధమందు చచ్చిరి. నేను యుద్ధమందు నొచ్చి శ్రమజెందియున్నాను. ఇప్పుడు నాకు యుద్ధమందు ఉత్సాహము లేదు. ఈ హేతువు వలన నేను తొలగివచ్చి యీనీటిలో నుండియున్నాను. నేను శ్రమదీర్చుకొని మిక్కిలి ఉత్సాహముతో మరల యుద్ధమునకు వచ్చెదను. అంతవరకు నీవును, మీ వారును విశ్రమింపుడు. నేను వచ్చినప్పుడు మీరును యుద్ధమునకు రండని దుర్యోధనుడు నీటిలోనుండియే ధర్మరాజుతో చెప్పెను. అప్పుడు ధర్మరాజు మరల దుర్యోధనుని ఉద్దేశించి, యిట్లనెను.

దుర్యోధనా! మేము యింతవరకు విశ్రమించి శ్రమదీర్చుకొంటిమి. నిన్ను వెదకి యిక్కడ చూచితిమి. నీకును యిక్కడ శ్రమదీరెను. ఇక యుద్ధసన్నద్ధుడవై యుద్ధమునకు రమ్ము. అని ధర్మరాజు చెప్పగా, దుర్యోధను డిట్లనెను. ధర్మరాజా! నా కుమారులకొరకును, నా తమ్ములకొరకును యిదివరకు రాజ్యభోగములనుకోరి యుద్ధము చేసితిని. నా కుమారులును, తమ్ములును, అందరును యుద్ధమందు

చచ్చిరి. ఈ భూమియందుగల సకల రథములును, గుర్రములును, ఏనుగులును భటులును నిశ్శేషముగా చచ్చిపోయిరి. ఇట్టి భూమి కొరకై యుద్ధము చేయుటవలన ప్రయోజనము లేదు. బంధుమిత్రసహితముగా మిమ్ములనందరిని నేను చంపి, సకలభూమిని పొందినను, ప్రయోజనము లేదు. భీష్మ, ద్రోణ, కర్ణులు లేనందున రాజ్యసంపదలు నాకు రుచింపవు. వ్యర్థమైన యుద్ధమువలన నాకు ప్రయోజనము లేదు. రాజగువాడు తన బంధుమిత్రులతో, సకల సంపదలను అనుభవింపవలయును. అట్లుగాని యెడల ఇది రాజ్యము కాదు. నా బంధుమిత్ర జనులందరును చనిపోయిరి. నీవును, నీ తమ్ములందరును, నీ పరిజనులు బ్రతికియున్నారు. కనుక సకలభూమిని నీవే పరిపాలింపుము. నేనిక యుద్ధము చేయను. మీకు సకల రాజ్యమును యిచ్చితిని. నేనిక శాంతచిత్తుడనై నారచీరలను ధరించి, అడవికి వెళ్ళి మునుల దగ్గర తపస్సు చేయుచు ఉండెదను. ధర్మరాజా! నేను యుద్ధమందు ఓడివచ్చితిని. ఇక నేను యుద్ధమునకు ప్రయత్నింపను. నీవు నిర్భయముగా సకల భూమిని ఏలుము. ఏనుగులును, గుర్రములును, లేని బలములుగానున్న యీ భూమిని నీతలయందే కట్టుకొనుము. అని దుర్యోధనుడు ధర్మరాజుతో చెప్పెను. ఆ మాటలకు ధర్మరాజు నవ్వుచు దుర్యోధనునితో మరల నిట్లనెను.

దుర్యోధనా! నీవు బంధుమిత్రు పుత్ర సహోదరులు అందరును చచ్చిన పిమ్మట శల్యుని తీసుకొని మమ్ములను గెలుచుటకు వచ్చితివి. సకల రాజ్యమును తీసుకొనుటకు ఉత్సహించితివి, గాన యీ దొంగ మాటలవలన ప్రయోజనము లేదు. నేను చెప్పిన మాటలు ధర్మముగాని తలచి యుద్ధమునకు రమ్ము. రాజులగువారు దానమును పొందరాదు. ...న నేను రాజనగుటవలన నీవు ఇచ్చిన భూమిని నేను తీసుకొనను. నిన్ను యుద్ధమందు చంపి భూమిని పరిపాలించెదను. నీవు నన్ను గెలిచిన యెడల సకల రాజ్యమును నీవేలవచ్చును. నీవు భూమినిచ్చితినని చెప్పితివి. నీవు ఎట్టివాడవై నాకు భూమి నిచ్చితివో చెప్పుము. నీవు భూమిని

నాకిచ్చువాడవైన యెడల కౌరవకులమునకు నాశముకలుగదు నీకును నాకును సంధికలిగింపవలచి కృష్ణుడు హస్తినాపురమునకు వచ్చెను. కృష్ణుడు ధర్మయుక్తమైన హితమైనమాటలను అనియూ వినుచుండగా, నీవు చెప్పెను. ఆకృష్ణుని మాటను నీవు వినక సూదిమొనమోపునంత భూమి నైనను పాండవులకు యివ్వనని చెప్పితివి. కనుక, ఆ మాటలను విడువుము దుర్యోధనా! రాజ్యమునకు నీవు వలెనే నీ అనేకవిధములైన ప్రయత్నములు చేసితివి. ఎన్నిప్రయత్నములు చేసినను నీకుభూమి దక్కుట లేదు ఇట్లు హీనస్థితిని పొందితివి. ఏవిధముగ నాకు భూమినిచ్చెదవో చెప్పుము, శత్రువులకు భూమినిచ్చు పనికిమాలిన వాడు ఎక్కడను కనబడలేదు. నీవు నాకు భూమినిచ్చినను నిన్ను నేను చంపక మానను కనుక లేచివచ్చి యుద్ధము చేయుము. నా చేతిలో నీప్రాణములైనను నీచేతిలో నాప్రాణములైనను పోవుట నిశ్చయముగా గలవు. ఇట్లు దాగియుండుట నీచకార్యము. రాజకులజునకు కార్యమగు యుద్ధమును చేయుము. అని ధర్మరాజు నీటిలోనుండు దుర్యోధనునితో చెప్పెను.

దుర్యోధనా! మమ్మును లక్కయిండ్లలో కాపురముంచి లక్కయిండ్లను కాల్చితివి. మాదేహములను పాములచేత కఱపించితివి. మమ్ములను నీటిలో పడవేయించితివి. విషాన్నమును మాకు పెట్టించితివి. మమ్ములను చంపుటకొరకు అనేక కపటోపాయములను చేసితివి నీచేత మేము చాలకష్టబాధలవలన బ్రతికితిమి, ఇదియంతయు నీవెరుగుదువుకదా! యింకిట్లు మాటలాడుటవలన ప్రయోజనము లేదు కావున లేచి మొనగాడవై యుద్ధమునకు రమ్ము. యుద్ధముచేసిన కాని జయము ఎవరికగునది నీవును ఎరుగుదువు. యుద్ధము చేసి జయించినను, కనుక నీకు మిక్కిలి మేలుకలుగును. ఇక నీవు దాగియుండియు కష్టపడవలసిన పనిలేదు యని ధర్మరాజు దుర్యోధనునితో చెప్పగా అటువిమ్మట ధర్మరాజు చెప్పిన ప్రకారమే భీమార్జునాదులు

దుర్యోధనునితో చెప్పిరి. అని సంజయుడు చెప్పగా ధృతరాష్ట్రు డిట్లనెను.

సంజయా! నా పుత్రుడగు దుర్యోధనుడు [illegible] పబడి పిమ్మట ఏమి చేసెనో చెప్పుము. దుర్యోధను డిదివర కెప్పుడును భయ పడువాడు కాదు. అనఘా! దుర్యోధనుడు సకల భూమిని [illegible] మండలం [illegible] బ్రతికెను. అట్టి దుర్యోధనుడు [illegible] ఒంటరిగా పారిపోయెను. అటుదీనుడై యున్నప్పుడు [illegible] కొనిరి. [illegible] యాత్ర కారణముగా [illegible] నాడి కాధించిరి. [illegible] దుర్యోధనుడు [illegible] తెలియకున్నది. అని ధృతరాష్ట్రు డడుగగా సంజయు డిట్లనెను.

ధృతరాష్ట్ర మహారాజా! ధర్మరాజాది పాండవులు, వారి పుత్రు లగు ద్రౌపదీపుత్రులును, ధృష్టద్యుమ్నుడు మొదలగు వారును ఆ సరస్సును చుట్టుముట్టుకొని యిట్లు మాటలాడిరి. ఆ మాటలు దుర్యోధనుని చిత్తము దుఃఖము చేత కరిగింపబడు చుండెను. అందు వలన అతడు దుఃఖము కళాహీనమై డీలుపడియుండెను. దుర్యోధనుడు చేతులు విదిల్చి యుద్ధము చేయుదునని ధర్మరాజుతో నిట్లనెను. ధర్మ రాజా! మీరు అన్నదమ్ములైదుగురును బంధుమిత్ర పరివార సహితులై యున్నారు. సకల శస్త్రాస్త్రములను గలిగియున్నారు. చతురంగ బల సమేతులై యున్నారు. నేను ఒంటరినై యున్నాను. పరిజనులు లేక యున్నాను. ఆయుధములు లేక యున్నాను, వాహనము లేక యున్నాను ఇట్టి నేను యేవిధముగా యుద్ధము చేయవచ్చునో చెప్పుము. అదిగాక ఇదివరకు దెబ్బలచేత దస్సియున్నాను. మీరు అలసియు నలేదు. గనుక మీరు వరుసగా ఒక్కొక్కరు వచ్చి నాతో యుద్ధము చేయుడు. నే నిప్పుడే యీసరస్సులోనుండి వచ్చి మిమ్మును మీ బంధుమిత్ర పుత్రు లను అందరిని చంపివేసెదను. అనేకులు ఒక్కనిని చుట్టుముట్టుకొని యుద్ధము చేయుట ధర్మము కాదుగదా! అట్లు చేయుటకు మీరు సమ ర్థులు కాని యెడల యిదిగో నేనొక్కడనే వచ్చి మిమ్మును మీ తమ్ము లను కృష్ణ సాత్యకులను ధృష్టద్యుమ్నాదుల నందరిని చంపివేసెదను.

సూర్యుడొక్కడే అనేక అంధకారములను నశింపజేసినట్లు నేనొక్క డనే మిమ్ములనందరిని చంపివేసెదను. ఒక్కడనే యుద్ధమునకు నిలిచి యుందును.

ధర్మరాజా! మీరు ఒక్కొక్కరుగ నాతో యుద్ధము చేయుదని యిదివరకే చెప్పితిని. నీకును న్యాయమెరుగని ధర్మము చెప్పిన వాడను కాను. యుద్ధధర్మము అందరికి న్యాయముగా తెలియుటకై అట్లు చెప్పితిని. అనేకమంది మిమ్ములందరు కలిసి భీష్మ ద్రోణ కర్ణ భగదత్త బాహ్లీక సైంధవ శకుని శల్యాదులను యుద్ధమున తీర్చెదను, ఆ భీష్మాదులందరును నాకు బంధుమిత్ర సహాయకులై యుండిరి. వారందరిని మీరు చంపితిరి. మిమ్ము జయించి ఆ భీష్మాదుల ఋణమును తీర్చెదను. అని పలుకు దుర్యోధనునితో ధర్మరాజు యిట్లనెను.

దుర్యోధనా! నీవు యుద్ధధర్మమును తెలిసికొని క్షత్రియులను జయింపదలచుట మంచిది. నీవు ఒక్కడవే నాతో ఒక్కొక్కరితో యుద్ధము చేసెదననియు చంపెదననియు చెప్పితివి. అది యెంత గొప్పధర్మ మహిమగలది నీవొక్కడవే సచ్చినాయున్నా మాతో యుద్ధము చేయుము. నీకు కావలసిన శస్త్రాస్త్రములను, వాహనములను యిచ్చెదను తీసికొనుము. ఇట్లు నీవు గదాయుధమును తీసికొని మా అయిదుగురిలో ఒక్కని కోరుకొనుము. నీవు కోరుకొనిన వాడు నీతో యుద్ధము చేయును. తక్కిన మా బంధుమిత్రులందరును చూచుచుందురు. నీవు కోరుకొనిన వానిని నీవు చంపినయెడల సకల రాజ్యమును నీవే అనుభవింపుము, అని ధర్మరాజు చెప్పగా దుర్యోధనుడిట్లనెను ధర్మరాజా! ఇట్లు రథముతో అనేక విధములైన క్రూరబాణములచేత యుద్ధము చేసితిని. ఇప్పుడు క్రొత్తగా వారి దోర్దండ బలముచే యుద్ధము చేయుదను. క్షాత్రయుద్ధము నా మనస్సునకు ప్రీతి కలిగించును.

అందుకు క్రూరమైన గదలను ధరించి పాదచారులమై శౌర్య ధైర్యములచే యుద్ధము చేయుదము. ఇట్లు నేను నిశ్చయించి

తిని. క్రొత్త క్రొత్తకూరగాయ కలిగినయెడల అన్నము రుచించినట్లు యుద్ధమందున క్రొత్త సిద్ధతులు మనస్సునకు సంతోషము కలిగించును. గనుక నేను గదాయుధమును ధరించివచ్చి నిన్నును నీసహోదరులను నీసంధీగులను అందరిని జయించెదను అని దుర్యోధనుడు చెప్పగా ఆ మాటలకు ధర్మరాజు పొంగి దుర్యోధనునితో యిట్లనెను దుర్యోధనా! నేను ఒక్కడనే గదాయుధమును తీసికొని నీతో యుద్ధముచేసి నీప్రాణములను తీసికొనెదను. అని ధర్మరాజు చెప్పగా ఆ మాటలకు దుర్యోధనుడు కోపించి పుట్టలోనుండు ఘోరసర్పము వలె రోజుచుండెను.

దుర్యోధనుడు గదామండితుడై హ్రదము వెడలి వచ్చుట

ధృతరాష్ట్ర మహారాజా! అట్లు దుర్యోధనుడు నిట్టూర్పులు విడుచుచు ఉప్పొంగిన దేహముగలవాడై చురుకుకల కొరడాచేత కొట్టబడిన గుర్రమువలె కోపముచేత పైకియెగసి జలస్తంభమును విడిచి సరస్సులో నుండి బయటకు వచ్చెను. అందువలన ఆ సరస్సు కలతచెందెను. దుష్టుడగు దుర్యోధనుడు గదను తన భుజముమీద పెట్టుకొని వచ్చెను. ఆగదాయుధము పర్వతమువలె దృఢముగానుండెను. ఆ గదకు బంగారుగంటలు కట్టి అలంకరింపబడి యుండెను. ఇట్లు దుర్యోధనుడు ఆ సరస్సులోనుండి వచ్చి గొప్పగదను ధరించి విజృంభించి యుండెను. దుర్యోధనుడు ఒక పర్వతమువలెను, అతని గదాయుధము ఆ పర్వతమందుగల శిఖరమువలెను ప్రకాశించుచుండెను.

అప్పుడు జనులందరును దుర్యోధనుని జూచి, కాలదండమును ధరించివచ్చిన యమధర్మరాజు అనునట్లు తలచుచుండిరి. ఆ సమయమున ధృష్టద్యుమ్న శిఖండి మొదలగు పాంచాలురు ధర్మరాజాదిపాండవులు దుర్యోధనునిజూచి చిరునవ్వునవ్వుచు ఒకరొకరు చేతులను అప్పలించుచుండిరి. వారందరును అట్లుపరమసంతోషముతోనుండిరి. దుర్యోధనుడు తన్ను శత్రువులుచేయు యెగతాళి తెలుసుకొని కోపించు

కొనెను. ఆ కోపముచేత దుర్యోధనుని కనుబొమలు ముడివేసినట్లును, నేత్రములు కెంపువలె నెర్రగానుండెను. దుర్యోధనుడు కోపావేశము పొంది గ్రుడ్లు త్రిప్పుచు శత్రువులను చూచి యిట్లనెను

ధర్మరాజాదులారా! నా భుజబలమునకు సింహము చంపినట్లు మిమ్ము నందరను చంపెదను. [illegible] గదచే మిమ్ము నందరిని చంపి పడవేయు పరిస్థితి నవ్వుచు [illegible] ఉండు. అని దుర్యోధనుడు ధర్మరాజాదులతో చెప్పెను. ఆ దుర్యోధనుని దేహము అనేకవిధ బాణముల దెబ్బల చేత గాయములు కలిగి రక్తము కారుచుండెను. ఆ రక్తముయుక్తమైన దేహము సెలయేరులుగ ప్రవహింపుచుండగా కొండపగిలినట్లు వలె ప్రకాశించుచుండెను. ధృతరాష్ట్ర మహారాజా! ఆ దుర్యోధనుడు భయంకరాకారుడై నిలిచియుండి తన చేతులు బలముగా [illegible] తన మీదకు ఎత్తి [illegible] దుర్యోధనుని [illegible] సంకోచించింది ధర్మరాజాదులు యిట్లనిరి. ధర్మరాజా! [illegible] ఒక్కొక్కడు నాతో యుద్ధము చేయుటకు రండు. మీరు అనేకులున్నారు. నేను ఒక్కడను, నానావిధ బాణముల దెబ్బలచేత శ్రమజెంది దప్పియున్నాను. అని దుర్యోధనుడు చెప్పగా ధర్మరాజు యిట్లనెను.

దుర్యోధనా! మీరు అనేక రథికులు ఒక్క బాలుడైన అభిమన్యుని అధర్మముగా యెట్లు చంపితిరో ఆటువలెనే యిప్పుడు యుద్ధము అని గ్రహింపుము. అని ధర్మరాజు చెప్పగా ఆమాటకు దుర్యోధనుడు బదులు మాట చెప్పక ఊరకుండెను అట్టి దుర్యోధనునితో ధర్మరాజు మరల యిట్లనెను. దుర్యోధనా! నీవు అభిమన్యుని విషయమై చేసిన అక్రమమునకు ఇప్పుడు [illegible] ఒకరిమీదకు అనేకులు వచ్చి చంపుట న్యాయము యుద్ధము కాదని యెరుగుదును. నా సైనికులను నీ మీదకు రానివ్వను. ప్రథమముగ యుద్ధమునకు సిద్ధపడి యుండుము. నీవు కావలసిన [illegible], కవచములు మొదలగునవన్నియు ఇచ్చెదను. నీ మనస్సునకు ఐశ్వర్యము కలుగునట్లు ఒక పద్ధతిని చెప్పెదను వినుము.

దుర్యోధనా! అన్నదమ్ములగు మాయయిదుగురిలో ఒక్కని కోరుకొనుము. నీవుకోరినవాడు గదచేత నీతో యుద్ధము చేయును. అట్టివానిని నీవు చంపినయెడల సకలభూమిని నీవే యేలుకొనుము. వానిచేత నీవు చచ్చినయెడల స్వర్గసౌఖ్యముకు పొందుము. ఇట్లు నేను యేర్పాటుచేసితిని. అనియిట్లు ధర్మరాజు దుర్యోధనునితో చెప్పి దేదీప్యమానముగా ప్రకాశించెడి నానావిధ ఆయుధములను, కవచములను దుర్యోధనుని ముందర పెట్టించెను. అంతట ధర్మరాజు దుర్యోధనునితో నిట్లనెను. దుర్యోధనా నన్ను ప్రాణముతో బ్రతికిపోనిచ్చుటతప్ప యుద్ధమందు కావలసిన వస్తువులన్నియు నీకు నేనిచ్చెదను. అయ్యో! నీవును, మేమును అన్నదమ్ములము. ఇంతమాత్రముచేత అన్నదమ్ముల స్నేహములు చెడిపోవు అని ధర్మరాజు దుర్యోధనునితో చెప్పెను. ఆమాటలను దుర్యోధనుడు విని యిట్లనెను

ధర్మరాజా! నీవు చెప్పినమాటలు మంచివి. నీ మాటలకన్నిటికిని నేను సమ్మతించితిని. నీవు నామీద కోపముబూనవలదు. ఇదిసత్యము అని దుర్యోధనుడు ధర్మరాజుతో చెప్పిబంగారముచేత విచిత్రముగా చేయబడిన తలగుడ్డయు, కవచమునుతీసికొని ధరియించెను. అట్లుధరించగా, దుర్యోధనుడు బంగారుకొండవలె నుండెను. దుర్యోధనుడు తన గదాయుధము తీసుకొని ధర్మరాజునుజూచి. యిట్లనెను. ధర్మరాజా! నకులసహదేవులలో ఒకడైనను. అర్జునుడైనను, భీముడైనను,నీవైనను గదా యుద్ధమునకురండు. అట్లువచ్చి పారిపోక నిలిచినయెడల యీ క్షణమందేమిమ్ములనుచంపివేసెదను.క్రమముగామీలో నొక్కొక్కడు వచ్చినయెడల నాభుజబలమువలన క్రమముగా మిమ్ములనందరిని చంపెదను. మీవారిలోయెవ్వరైనను కోపించుకొనినామీదకవచ్చినయెడల అట్టివారిని నాగదకు ఆహారముగా జేతును. నాతో గదాయుద్ధము చేయుటకు ఆ ఇంద్రుడైనను సమర్థుడు కాజాలడు. కనుక మీరు యీ దివసమందు బ్రతికిపోజాలరు. ఇట్లుదుర్యోధను డధికోత్సాహము గల

వాడై పాండవులను యుద్ధమునకు పిలుచుచు ధర్మరాజుతో చెప్పెను. అంతట మరల దుర్యోధనుడు బిగ్గరగా అరచుచు పాండవులను గదా యుద్ధమునకు పిలుచుచుండెను. అప్పుడు కృష్ణుడు దుర్యోధనుడు విన కుండునట్లు ధర్మరాజుతో నిట్లనెను.

ధర్మరాజా! నేడు దుర్యోధనుడు యిట్లు గదాయుద్ధమునకు నిన్ను పిలిచినను, అర్జునుని పిలిచినను, నకుల సహదేవులలో ఒకని పిలిచినను కాని, యుద్ధమునందు మాలో ఒకరిని కోరు కొమ్మని చెప్పితివి ఇది తగదు. సాహసము చేయుటకు యిదిసమ యము కాదు. నీవు కృష్ణవేణి నివేదనము విడచి ఆ పకారము దుర్యో ధనుతో చేసితివి. అయ్యో! మాలో ఒకనిని చంపి సకల భూమిని ఏలుకొమ్మని దుర్యోధనునితో చెప్పితివి. కురువృద్ధులైన వారి మాట వినక నీవు జూదమాడి నీ రాజ్యము పోగొట్టుకొని పదమూడు సంవత్స రములవరకు కష్టములు పడవలసినదాయెను. ఆ జూదమువలెనే యిప్పుడు కూడ యుద్ధమాయెను. శత్రువులందరిని యుద్ధ మందు చంపి యిప్పుడు మరల సందేహము తెచ్చితివి. ధర్మరాజా! ఇట్టి దుర్యోధనునితో గదాయుద్ధము చేయుటకు భీముడైనను పంపరాదు. దుర్యోధనుడు గదాయుద్ధమునందు భీమునికంటె మిక్కిలి అభ్యాసము కలిగియున్నాడు. దుర్యోధనునికంటె భీమునకు బలము అధికముగా నున్నది. అభ్యాసముయొక్క సామర్థ్యమువలన భుజబలము చెడి పోవును. కనుక ఇట్లు అనేక యుద్ధములందు చూచుచున్నాము గనుక అభ్యాస ఉపాయములచేత భుజబలము అగిపోగలదు. అయ్యో! నీవు కరుణచే బుద్ధిమాంద్యము కలవాడవై దుర్యోధనునితో పందె మాడితివి. అని కృష్ణుడు ధర్మరాజుతో చెప్పగా, ఆ మాటలను భీముడు విని కృష్ణునకు యిట్లనెను.

శ్రీ కృష్ణుడు భీమునడ్డగించి దుర్యోధనునితోడి గదా యుద్ధమునకు పనుచుట

కృష్ణా! నా చేతిని, గదాయుద్ధము వచ్చినప్పుడు రౌద్రాకారు డనై పదునాలుగు లోకములను చంపివేయగలను. దురహంకారుడగు

దుర్యోధనుడు నాయెదుటపడి ప్రాణములతో పోజాలడు, ఇంత మాత్రమునకు ధర్మరాజును వత్తిడిమాట లాడకుము. దుర్యోధనుని గద దెబ్బలను సహించి నాగద దెబ్బలచేత ఆదుర్యోధనుని చంపి పడగొట్టెదను, నీకు సంతోషము కలిగించి నిన్ను మెప్పించెదను, అని భీముడు చెప్పగా ఆమాటలకు కృష్ణుడు సంతోషించి భీమునితో నిట్లనెను.

భీమా! నీవు బకాసురుని చంపితివి. హిడంబుడను రాక్షసుని ప్రాణములను తీసికొంటివి. కీచకుడను రాక్షసుని చంపితివి. జరాసంధుని రూపుమాపితివి. ఈ కార్యములను మహావ్యక్తులగువారు చేయజాలరు. ఒకడైన దుర్యోధనుడు నిన్ను యెదిరించి బ్రతుకజాలడు. నీవు చేసిన గొప్ప కార్యములను నేను మనస్సులో వూహింపనేయిట్లంటిని. నీవు భారతయుద్ధమునందు కళింగదేశపురాజులను చంపితివి, ఆ కళింగదేశపు మదపు ఏనుగుల గుంపులను క్రిందపడవేసి కాళ్ళచేత చమిరి చంపితివి, దుర్యోధనుని తమ్ములగు అనేకులు నిన్ను యెదిరించగా వారినందరిని నవలీలగా చంపివేసితివి. అని కృష్ణుడు భీమునితో చెప్పి దుర్యోధనునివైపు చూచి మరల భీమునితో యిట్లనెను,

భీమా! నీవు యుద్ధభూమియందు అందరు చూచుచుండగా దుశ్శాసనునిమీద వ్రాలితివి. ఆదుశ్శాసనుని రొమ్మునుచీల్చి రక్తమును త్రాగితివి. అప్పుడు దుర్యోధనుడు నిన్ను చూచుచు భయపడి వూరకుండెనేగాని నీపైకి రాలేదు, భీమా! దుర్యోధనుడు కలబడి యిపుడు బింకపు మాటలను మాటలాడెను, ఇప్పుడు సునాయాసముగ దుర్యోధనుని జంపివేయవచ్చును. దుర్యోధనుని చంపకుండునట్లు ధర్మరాజు ఒక ఏర్పాటుచేసెను. ఆ యేర్పాటు చేయుటవలన మన మందరము దుర్యోధనుని చంపుటకు వీలు లేకపోయెను, ఇది మేలు కాదని నేనుధర్మరాజునకు వొత్తి చెప్పితిని ఇంతమాత్రము నీ వెరుగవు గాని తనములను తలంచి యిప్పుడు సంతోషించితివి. ఈ దుర్మార్గుడైన దుర్యోధనుడు తులువతనముచేత పూర్వము ద్రౌపదిని యిందరతలపట్టిసభకుయీడ్చి

కొప్పించెదను. అద్రౌపదిని అవమానించెను. అంగట నీవు కోపించుకొని దుశ్శాసనుని రక్తము త్రాగెదననియు దుర్యోధనుని తొడలు విరుగ గొట్టి వానిశిరస్సు మొదను కాలిచేత గెంటెదనని ప్రతిజ్ఞలను చేసియుంటివి. ఆ రెండింటిలో దుశ్శాసనుని రక్తము త్రాగుటవలన ఒక ప్రతిజ్ఞ సఫలమాయెను. ఇక నిప్పుడు రెండవ ప్రతిజ్ఞకూడ సఫలము చేసికొమ్ము. ఓ భీమా! ఈ దుర్యోధనుని చంపి ధర్మరాజునకు పట్టము కట్టుము. నీవు పుణ్యలోకములకు అరిగిన పెద్దలవంటి వాడవగుదువు. నీవును నీగిమ్మాన్యులను సుఖముగా రాజ్యసంపదలను అనుభవింపుచుం డుము. అని కృష్ణుడు భీమునితో చెప్పెను.

భీమా! నీవు ధర్మము చేత నీకు పండుగను కలిగించెదవని దుర్యోధనుని మొదటిరించి గదాయుద్ధము చేయుము నీచేత దుర్యోధనుడు వధ్యుడుగా చచ్చును. నీచేత దుర్యోధనుడు చచ్చుటకు నేను జామీనుగా నుంటిని. నీమొదటి బలము నిల్పుడు జూపుము దుర్యోధనుని మీదకు పొమ్ము అని కృష్ణుడు భీమునితో చెప్పెను. భీముడు పోవింగిన మాట చెప్పినట్లు ధర్మరాజు వినుచుండగా కృష్ణుడు భీమునకు బలము నిచ్చిన సర్వరాజ్యము మహారాజా! ఇట్లు కృష్ణుడు భీమునకు మరియు చెప్పిన మాటలను చెప్పెను. భీమా! దుర్యోధనుడు గొప్ప పరాక్రమశాలి రథికుడు. గదాయుద్ధమును చక్కగా అభ్యసించినవాడు. నీవు మిక్కిలి ప్రయత్నము చేత దుర్యోధనునితో గదాయుద్ధమును చేయవలయును సుమా! అని యిట్లు కృష్ణుడు భీముని తో చెప్పెను. సాత్యకి అభిమునిని పొగడెను పాంచాలుడగు ధృష్ట ద్యుమ్నుడు మొదలగువారు భీముని స్తుతించిరి. భీముడు ధర్మ రాజునకు మొఱపెట్టి యిట్లనెను.

ధర్మరాజా! నా బలపరాక్రమములను అందరు పొగడునట్లు యుద్ధమునందు దుర్యోధనుని చంపివేసెదను. దుర్యోధనునియందు

నాకు మిక్కిలి కోపము గలదు. అర్జునుడు పూర్వము ఖాండవదహనమును
దహించుచున్నట్లు నా గదాయుధము చేత యీ దుర్యోధనుని ప్రాణము
లను తీసికొనెదను. సకల రాజ్యమును నిరాటంకముగా నీవు పాలిం
పుము. ఈ దినమందు నీకు పుష్పమాలికను వేసెదను. నేను దుర్యో
ధనుని చంపి అధిక కీర్తిని పొందెదను. దుర్యోధనుని చావును విని
ధృతరాష్ట్రుడు దుఃఖపడగలడు. శకుని యొక్క దురాలోచనము
వలన నింతకీడు కలిగెనని ధృతరాష్ట్రుడు దుఃఖించునట్లు చేసెదను.
అని భీముడు ధర్మరాజుతో చెప్పెను. భీముడు యుద్ధ సన్నాహము
చేత ప్రకాశించుచు గదాయుధమును దీసికొనెను. వృత్రాసురునకు
నెదురుగా వెళ్ళు దేవేంద్రునివలె భీముడు దుర్యోధనుడున్న వైపు
నకు పోయెను. భీముడు యుద్ధ ఉత్సాహముచేత ప్రకాశించు
చుండెను. అట్టి భీముని చూచి ధర్మరాజు అర్జున నకుల సహదేవులు
సంతోషించిరి. ఆ సమయమున దుర్యోధనుడు మదపుటేనుగువలె
ప్రకాశించు చుండెను. అట్టి దుర్యోధనుని జూచి భీముడిట్లనెను.

దుర్మార్గుడా! దుర్యోధనా! ఇది పాపకర్మమని తలచక మమ్ము
లను లక్క యిండ్లలో కాపురము పెట్టించి ఆ లక్క యిండ్లను కాల్చితివి
మాయారూపమగు జూదమందు ధర్మరాజు యొక్క రాజ్యసంపదలను
అపహరించితివి. చుట్టములును, పెద్దలును, స్నేహితులును, అందరును
చూచుచుండగా ద్రౌపదిని సభకు యీడ్చుకొనివచ్చి మానభంగము
చేసితివి ఇక నిట్లు మాటలాడక నా యెదుటకు వచ్చి నీవు చేసిన పాప
కార్యముల ఫలములన్నిటి ననుభవింపుము నీ బంధుమిత్రులగు భీష్మ
ద్రోణ కర్ణ శల్యాదులందరును నీ నిమిత్తమై యుద్ధమందు చచ్చిరి, అనేక
రాజులను నీకు సహాయముగా తెచ్చుకొంటివి. ఆ రాజులందరును
యుద్ధమందు చచ్చిరి. నీ సహోదరులందరును యుద్ధమందు చచ్చిరి.
సకల సైన్యములును చచ్చెను. ఇట్టి చావుల కన్నిటికిని కారణుడైన శకుని
చచ్చెను. ఇక నీవొక్కడవు బ్రతికియున్నావు. ఈ దినమందు నా గదా
యుధమునకు నిన్ను ఆహారముగా చేసెదను. నిన్ను చంపి లోకమునకు

కలిగిన పాపములను పోగొట్టెదను. ఇక నీ గిరి శృంగాటలను విడిచి నాయెదుటకు వచ్చి నిలువుము. కౌరవ వంశమున పుట్టి నా భుజముల యెదుట నిలిచి పారిపోకుండుము. అని భీముడు చెప్పగా దుర్యోధనుం డిట్లనెను.

భీమా! వ్యర్థముగా నోటి వెంట మాటలాడిన ప్రయోజనము లేదు. నేను భయమంది జలస్తంభనమును ధరించి యున్నానని యెరుగుదువు కదా! నీవిప్పుడు గమనింపుము. నీవంటి పరాక్రమవంతులను యుద్ధ మందు చూచితిని. నాపై పరాక్రమము యుద్ధము చేయవలసి యుండి వ్యర్థముగా మాటలాడుట వలన ప్రయోజనము లేదు. గదా యుద్ధమందు నేను ప్రసిద్ధుడను నన్ను గెలువజాలరు. నీవు గదా యుద్ధమందు న్యాయముగనే మాత్రము నాతో యుద్ధము చేయుము. అట్లు యుద్ధము చేసిననే నీవు పాపమును విడువగలవు. అని దుర్యో ధనుడు భీమునితో చెప్పెను. ఆ మాటలను పాండవులును అక్క డుండు రాజులును దుర్యోధనుని పొగడి మనస్సులో కోపగించుచు కొట్టబడ్డ వారి వలె యుండునట్లు చేయుచు కోపముగా దుర్యోధనునిపై గంభీరమనము కలిగించిరి. ఏనుగుల ఘీంకార ధ్వనులు, శంఖముల కిలికిలా ధ్వనులును అధి కముగా ప్రకాశించెను. ఆయుధములు అధికముగా ప్రకాశించుచుండెను, విస్మాట అంతకుముందుగా కాన్పించెను. భీమ దుర్యోధనులు యుద్ధము చేయుటకు ప్రారంభించి పరులకు అధికమైన శౌర్యముచేత అవష్టంభ విజృంభితులై యుండిరి కూడిరి.

భీమదుర్యోధనుల గదాయుద్ధమునకు బలరాముడు వచ్చుట

ధృతరాష్ట్ర మహారాజా! అనుమానము తీర్థయాత్రకు వెళ్ళియుండు బల రాముడు భీమదుర్యోధనులకు గదాయుద్ధము జరుగుచున్నదని ఆ యుద్ధ మును చూచుటకు వచ్చెను. వచ్చెను ఆ భీమదుర్యోధను లిద్దరును బలరామునకు ప్రియశిష్యులు, గనుక వారి గదాయుద్ధమును చూచుట

కొరకై అతిశీఘ్రముగా నక్కడికివచ్చుచు దూరమున కనబడెను. అందరును ఆబలరామునకు యెదురుగావెళ్ళి అతనికి నమస్కరించిరి. బలరాముడు వారందరికిని ప్రతినమస్కారములు చేసెను. ధర్మరాజా బలరాముని కౌగలించుకొనెను. అర్జునుడును నకుల సహదేవులును బలరామునకు నమస్కరించిరి. ద్రౌపదీపుత్రులును బలరామునకు నమస్కరించిరి. ఆ బలరాముడు వారినందరిని తగురీతి నాదరించెను.

ధృతరాష్ట్రమహారాజా! కృష్ణసాత్యకు లిద్దరును వినయపూర్వకముగా బలరామునకు నమస్కరించిరి. కృష్ణుని సాత్యకిని లేవనెత్తి ప్రీతిపూర్వకముగా బలరాముని కౌగలించుకొనెను. ఇట్లు ధర్మరాజాదులందరును బలరామునిజూచి క్షేమసమాచారములను అడిగిరి. బలరాముడు వారందరికి తగురీతిని బదులు చెప్పెను. బలరాముడు ధర్మరాజాదులతో నిట్లనెను. ధర్మరాజాదులారా! నేను తీర్థయాత్రకుపోయి బహుదినములయెను. మిమ్ముల నందరను జూచుటకు నాశిష్యులగు దుర్యోధన భీముల గదాయుద్ధమును జూచుటకు నిక్కడకు వచ్చితిని. అని బలరాముడు చెప్పగా భీమదుర్యోధనులిద్దరును తమ గదాయుధములను ధరించియే బలరాముని దగ్గరకుపోయి భక్తిపూర్వకముగా నమస్కరించిరి. బలరాముడు ఆ భీమదుర్యోధనుల నిద్దరిని ఆదరించెను. ధర్మరాజు భీమదుర్యోధనుల గదాయుద్ధమును జూడుమని బలరామునితో చెప్పి వారు గదాయుద్ధమునకు పూనిన వివరమంతయు జెప్పెను. ఆమాటలను విని బలరాముడు యీ భీమదుర్యోధను లిద్దరును గదాయుద్ధమును చేయుట మంచిదేనని చెప్పి అనుజ్ఞను ఇచ్చెను. బలరాముడు వచ్చిన వృత్తాంతమును సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పెనని వైశంపాయనుడు జనమేజయ మహారాజుతో చెప్పెను. జనమేజయుడు వైశంపాయన మునీంద్రునిజూచి యిట్లనెను.

వైశంపాయన మునీంద్రా! పూర్వము పాండవ కౌరవుల యుద్ధప్రయత్నరూపమగు ఉద్యోగ సమయమున పాండవుల దగ్గరకు బల

రాముడు వచ్చి అందరకు వినుచుండగా [illegible] ఓ రాజులారా! కృష్ణుడు పాండవులయందు పక్షపాతి. కృష్ణుని మొగము [illegible] న్యాయ పురుషార్థములు నేను మొగము [illegible] ధర్మ [illegible] గుదురు. వీరి యుద్ధమును నేను చూచుటకై [illegible] సహించజాలను. నే నేపక్షమువాడను [illegible] హస్తినాపురము [illegible] చేయుచున్న సరస్వతీ నదీతీరమునకు వెళ్ళదలంచి మిమ్ము కలిసి వెళ్ళుటకు వచ్చినాను. వెళ్ళి వచ్చెదను అని చెప్పి [illegible] కృష్ణ ధర్మరాజాదులు సమ్మతించి బలరాముని ప్రీతితో [illegible] పంపించిరి. అంతట బలరాముడు వెళ్ళెనని విని యున్నాను. [illegible] వెళ్ళి తీర్థయాత్ర చేసిన విధమంతయు చెప్పుము. భీమ దుర్యోధనులకు గదాయుద్ధము జరిగిన విధమంతయు చక్కగా చెప్పుము. అప్పుడు బలరాముడు వచ్చుటకు అనువైన [illegible] చెప్పుము. ఈ విషయములన్నియు నాకు తెలియునట్లుగా చక్కగా వివరించి చెప్పుము అని జనమేజయ మహారాజు అడుగగా వైశంపాయనుడు చెప్పెను.

జనమేజయ మహారాజా నీవడిగిన విషయముల నన్నిటిని చక్కగా చెప్పెదను వినుము. ఇట్లు ధర్మరాజు కృష్ణుల అనుమతిని పొంది బలరాముడు తీర్థయాత్ర వెళ్ళెను. బలరాముడు తాను తీర్థయాత్రయందు దానము లిచ్చుటకై గోవులను బంగారము మొదలగు పదార్థములను [illegible] అగ్నిహోత్రములను తెచ్చుటకొరకు తగిన జనులను పంపించెను. బలరాముడు తనతో తీర్థయాత్రకు వచ్చు [illegible] ఋత్విజుల అనేక బ్రాహ్మణులను స్నేహితులను, పుత్రులను [illegible] రథములను, ఏనుగులను, గుఱ్ఱములను రప్పించెను. [illegible] మొదలగు భోజనపదార్థములను సమగ్రముగా తెప్పించెను. ఇట్లు బలరాముడు తీర్థయాత్రకు తగు ఏర్పాటులను జరిపించి సరస్వతీనది సముద్రములో కలియు సంగమ తీర్థస్థానమునకు పోయెను. ఆ సరస్వతీనది సంగమస్థానము ప్రభాసమను పేరుచేత ప్రసిద్ధమై యున్నది. ఆ పుణ్యస్థలమునకు బలరాముడు వెళ్ళి, అక్కడ పుణ్యా

తీర్థస్నానములుచేసెను. అక్కడనుండి కొన్ని ప్రయాణములచేత సరస్వతీ నదిగట్టున నడిచి, ఆనదియొక్క పుణ్యస్థలములయందన్నిటి యందును స్నానమును చేయుచు వచ్చెను.

అన్నపానములచేతను. ఆసన, శయన, యానములచేతను, గోసువర్ణాదులను దానము చేయుటచేతను, రత్నవస్త్రాభరణములను దానము చేయుటచేతను, బ్రాహ్మణులను మిక్కిలి సంతోషపరచెను. బాలురను, ముసలి వాండ్రను, స్త్రీలను, కంటి గ్రుడ్డివాండ్రను, బలహీనులను శ్రమజెందిన జనులను తీసుకొని వచ్చుటకును, పోషించుటకును తగిన జనులను బలరాముడు నియమించెను. ఇట్లు బలరాముడు అనేకకార్యములను జేయుచు, యుద్ధభూమియగు కురుక్షేత్రమునకు వచ్చెను. అని వైశంపాయన మునీంద్రుడు జనమేజయునితో చెప్పెను. అప్పుడు జనమేజయుడు వైశంపాయనమునీంద్రుని యిట్లనెను.

వైశంపాయన మునీంద్రా! బలరాముడు సేవించిన పుణ్యతీర్థవిశేషములను చక్కగా చెప్పుము. అని జనమేజయుడడుగగా, వైశంపాయన మునీంద్రుడు యిట్లనెను. ఓ జనమేజయమహారాజా! ఆ బలరాముడు మొట్టమొదట ప్రభాసమను పుణ్యతీర్థమునకు వెళ్ళెనని చెప్పితిని. ఆప్రభాసతీర్థము మిక్కిలి గొప్ప పుణ్యస్థలము. పూర్వము చంద్రునకు క్షయరోగము కలిగెను. ఆ చంద్రుడు ప్రభాసతీర్థమును సేవించి తన క్షయరోగమును పోగొట్టుకొని ఆరోగ్యవంతుడాయెను.

ప్రభాసతీర్థ ప్రభావము.

జనమేజయమహారాజా! ఆ విధమంతయు చెప్పెదనువినుము. అశ్విని మొదలగు నిరువదియేడు నక్షత్రములు పేర్లుగల యిరువదియేడుగురు కన్యకాస్త్రీలును దక్షప్రజాపతియొక్క కుమార్తెలగుదురు. ఆ యిరువదియేడుగురు కన్యలను దక్షుడు చంద్రునకిచ్చి వివాహముచేసెను. ఆ యిరువదియేడుగురలో రోహిణియను కన్యక అధికరూపవతియై యుండెను. చంద్రుడు రోహిణియందు ఆసక్తిగలిగి

క్కిన యిరువదియాఱుగురి యందును ఆసక్తి లేక యుండెను. తక్కిన యిరువదియాఱుగురును దుఃఖించి తన తండ్రియగు దక్షునితో చెప్పుకొనిరి. అప్పుడు దక్షుడు చంద్రునితో నిట్లనెను.

చంద్రుడా! నీవు రోహిణి యందు ఆసక్తుడవై తక్కిన యిరువది యారుమంది యందును ఆసక్తి లేకయున్నట్లు తెలియుచున్నది. ఇట్టి అధర్మమును ఇక నిట్లు చేసితివేని శపించెదను సుమీ, అందరి యందును సమదృష్టితో వర్తింపుము. అని యిట్లు దక్షప్రజాపతి చంద్రునితో చెప్పెను. చంద్రుడు దక్షుని మాటలను లక్ష్యపెట్టక పూర్వము వలెనే మరల రోహిణి యందు మిక్కిలి ఆసక్తుడై తక్కిన వారిని ఆదరింపకుండెను. అప్పుడా మాటను దక్షుడు విని మిక్కిలి కోపించి క్షయవ్యాధిని పొందుమని చంద్రునకు శాపమిచ్చెను. ఆ శాపమువలన చంద్రుడు నాటికి క్షీణించి పోవుచుండెను. ఇట్లు క్షయవ్యాధి చేత చంద్రుడు క్షయించుచుండగా భూమియందు సకల ఓషధులును చెడిపోయెను. సకల ఓషధులకు చంద్రుడు ప్రభువగుటవలన చంద్రుడు చెడినందున ఓషధులు చెడెనని తెలియవలెను. ఓషధులు చెడుటవలన జనులు క్షీణించుచుండిరి. ప్రజలు క్షీణించుటకు చంద్రుని క్షయత్వము కారణమగునని దేవతలు తెలిసికొని ఆ చంద్రునితో యిట్లనిరి. ఓ చంద్రుడా! నీవు క్షీణించుటకు కారణమేమో నిశ్చయముగా చెప్పుము అని దేవతలు చంద్రునడుగగా చంద్రుడు తనను దక్షప్రజాపతి శపించిన విధమంతయు తెలియజెప్పెను. ఆ వృత్తాంతమంతయు దేవతలు విని చంద్రుని వెంటబెట్టుకొని దక్షునిదగ్గరకుపోయి ప్రార్థించిరి. అప్పుడు దక్షుడు కృపగలవాడై దేవతలతో యిట్లనెను.

దేవతలారా! చంద్రుడు తన భార్యలగు సందరియందును సమబుద్ధి కలిగి ప్రవర్తించవలయును. అట్లు ప్రవర్తించుచు సరస్వతీ నదీ సముద్ర సంగమస్థానములో కూడిన తీర్థజలములయందు స్నానము చేయవలయును. అట్లు చేసిన మొదలు వరుసగా పదిహేను దినములవరకు వృద్ధి

పొందును, దేవతలారా! ప్రతి అమావాస్యయందును చంద్రుడు సరస్వతీ నదీ సముద్ర సంగమ స్థానమందు స్నానము చేయుచుండిన అభివృద్ధిగల దేహము గలవాడగును. అని ఇట్లు దక్షుడు దేవతలతో చెప్పి దేవతలను పంపించి ఆచంద్రునితో ఇట్లనెను. చంద్రుడా! నీవు స్త్రీలను, బ్రాహ్మణులకును, అవమానము లిగించకుము. అని చంద్రునితో దక్షుడు చెప్పి ఆచంద్రుని పంపించెను. జనమేజయ మహారాజా! చంద్రుడు శాపమునశించు విధమునెరిగి సరస్వతీనదీ సంగమ తీర్థమునకు పోయి ఆ జలములందు స్నానముచేసి పరిశుద్ధ దేహుడై లోకములను ప్రకాశింపచేయుచు లోకప్రభాసుడాయెను. ఆ కారణమువలన ఆసరస్వతీ సంగమస్థాన పుణ్యతీర్థము ప్రభాసమను పేరుచేత ప్రసిద్ధి కెంకెను. ప్రభాసతీర్థమును బలరాముడు సేవించి స్నానాది విధులు జరిపి అక్కడనుంచి తమసోద్భేదమను తీర్థమునకు వెళ్ళెను. ఆ పుణ్యతీర్థమందు నారాత్రికాలమంతయు నివశించి మరునాడు వుదపానమను పుణ్యతీర్థమునకు వెళ్ళెను. ఆ వుదపాన పుణ్యతీర్థము యొక్క విశేషమును చెప్పెదవినుము.

త్రితుడనియు, ద్వితుడనియు, ఏకతుడనియు యీపేర్లుగల ముగ్గురు మునికుమారులు గలరు. ఆ ముగ్గురును రాజులకు యజ్ఞదీక్షజరిపి అనేక గోవులను సంపాదించిరి ఇట్లు గోవులను సంపాదించి వారు ముగ్గురును కలిసి వచ్చుచుండిరి. వారుముగ్గురును అన్నదమ్ములు వారిలో త్రితుడు పెద్దవాడు. ఆ ముగ్గురును మార్గమందు వచ్చుచుండిరి అప్పుడు ఏకతద్వితులను యిద్దరును తమఅన్నయగు త్రితుని వంచించి తాము ఆగోవులను తొలగించి తోలుకొని పోవలెనని నిశ్చయించిరి ఆఏకత ద్వితులిద్దరును పాపము చేయుటకు ఉత్సహించిరి. వారు వెళ్ళుమార్గమందు తోడేలు వున్నదను భయముచేత వారు ముగ్గురును గోవులను తోలుకొని తొలగిపోయిరి. ఆ మార్గమందు త్రితుడనువాడు ఒక బావిలో పడెను. ఆయేకత ద్వితులిద్దరును బావిలో పడిన అన్నను ఉపేక్షించి

గోవులను తోలుకొని పోయిరి. త్రితుడను మునికుమారుడు పాడు బావిలో పడియుండెను. అప్పుడు తనలో తా నిట్లనుకొనెను.

అయ్యయ్యో? నేను యిట్లా పాడుబావిలో పడియున్నందున పుణ్యకర్మహీనుడ నైతిని. సోమపానము చేసిన యెడల నా పాపము నాకు నశింపగలదు. కనుక యిప్పుడు యజ్ఞమును చేసెదనని తలచి, యజ్ఞసాధన పదార్థము లన్నిటిని సంకల్పముచేత సంపాదించుకొని యజ్ఞము చేసెను. అప్పుడక్కడికి దేవతలువచ్చి హవిర్భాగములను తీసికొనిరి. అప్పుడు సరస్వతి నదీజలములు పాడుబావిలోనుంచి పైకి యెగసి ఆ త్రితుని వెలుపలికి తెచ్చి విడిచెను. ఆ సమయమందు దేవతలందరును వరముడుగుడని ఆ త్రితునితో చెప్పిరి. త్రితుడను ముని కుమారుడు దేవతలతో నిట్లనెను. దేవతలారా! బావిలోనుండు జలమును త్రాగిన జనుడు సోమపాన ఫలమును పొందునట్లుగా నొక వరమును నాకు యివ్వవలయును. అని ఆ త్రితుడు వరమడుగగా అవరమును ప్రీతిపూర్వకముగా దేవతలిచ్చి స్వర్గమునకు పోయిరి. అట్టి ఉదపానమను పుణ్యతీర్థమును బలరాముడు సేవించి వినశనమను పుణ్యతీర్థమునకు వెళ్ళెను.

జనమేజయమహారాజా! ఆ పుణ్యతీర్థము హీనజాతివారికి కనబడక నశించును. అందుచేత ఆ తీర్థము వినశనమనబడును. ఆ తీర్థమును బలరాముడు సేవించి భూమిక అను పేరుగల పుణ్యతీర్థమునకు వెళ్ళెను. అక్కడ అప్సర స్త్రీలు సంగీతములు పాడుచు నృత్యములు చేయుచు, విహరించుచుందురు. అందుచేత ఆ పుణ్యతీర్థము భూమిక యని చెప్పబడుచు ప్రసిద్ధి పొందెను. ఆ పుణ్యతీర్థమును బలరాముడు సేవించిన పిమ్మట గంధర్వమను పేరుగల పుణ్యతీర్థమునకు పోయెను. పుణ్యస్థము విశ్వావసువు మొదలగు గంధర్వులు తపస్సు చేయుచున్నట్టిది యగును. ఆ పుణ్యతీర్థము గంధర్వమని చెప్పబడును. ఆ పుణ్యతీర్థమును బలరాముడు సేవించి అక్కడనుంచి గర్గస్రోత మను పుణ్యతీర్థమునకు పోయెను. అచ్చట గర్గమహాముని సకలములచేత సేవింప

బడుచు బహుకాలమువరకు నివసించెను. ఆ పుణ్యతీర్థము గర్గస్రోత మను పేరుచేత ప్రసిద్ధమాయెను. ఆ పుణ్యతీర్థమును బలరాముడు సేవించి అక్కడనుండి లేచి శంఖతీర్థమునకును, నైసర్గికతీర్థమునకును, నాగధన్వమను తీర్థమునకును క్రమముగా వెళ్ళెను. ఆ మూడు తీర్థములలో నాగధన్వమను పుణ్యతీర్థము వాసుకి యను దేవసర్పరాజు యొక్క స్థానము. పూర్వము దేవగణములన్నియు ఆస్థానమునను నాగేంద్రత్వమునకు వాసుకిని అభిషేకించిరి. ఆ పుణ్యతీర్థములను మూడింటిని బలరాముడు సేవించి, అక్కడనుండి నైమిశమను పుణ్యతీర్థమునకు వెళ్లెను ఆ నైమిశమను పుణ్యస్థలమునకు పూర్వమున సరస్వతీనది దూరముగా నుండెను. నైమిశారణ్య నివాసులగు మునులు యజ్ఞము చేయుటకు ప్రారంభించిరి.

ఆ సమయమున సరస్వతీనది మునులకు సంతోషము కలిగింప దలచి ఆ నైమిశ పుణ్యస్థలమునకు ప్రవహించెను. అట్లు ప్రవహించుట చేత ఆనదియొక్క గట్టు నైమిశస్థలమునకు సమీపమాయెను. ఆ విశేషములను బలరాముడు విని ఆశ్చర్యపడుచు నైమిశ తీర్థమును కొనియాడెను. అక్కడనుండి బలరాముడు సప్తసారస్వతమను పుణ్యతీర్థమునకు వెళ్ళెను. ఆ పుణ్యస్థలమందు మంకణ మహాముని నివసించియుండెను. పూర్వము బ్రహ్మదేవుడు హిమవత్పర్వతమందు యజ్ఞము చేయునప్పుడు సరస్వతీనది సుప్రభ యను పేరుచేత ఆకారమును పొంది, అక్కడకు వెళ్ళి యజమాన సేవ మునులచేత గౌరవింపబడెను. నైమిశారణ్యమునులు యజ్ఞము చేయునప్పుడు ఆ సరస్వతీనది కనకాక్షియను పేరుచేత ఆకారమునుపొంది అక్కడకు పోయి గౌరవింపబడెను పూర్వము గయుడు యజ్ఞము చేయునప్పుడు ఆ సరస్వతీనది విశాలయను పేరుచేత రూపమునుపొంది అక్కడకు పోయి గౌరవింపబడెను. పూర్వము వుద్ధాలకుడు యజ్ఞము చేయునప్పుడు ఆ సరస్వతీనది సురతన్వ యను కెరుగల రూపమును పొంది అక్కడకుపోయి గౌరవింపబడెను.

పూర్వము వశిష్ఠుడు యజ్ఞముచేయునప్పుడు ఆ సరస్వతీనది ఓఘ మాలగను పేరుగల రూపమును పొంది అక్కడకు వచ్చి గౌరవింప బడెను. పూర్వము బృహస్పతి యజ్ఞము చేయునప్పుడు సరస్వతీనది సువేణియను పేరుగల రూపముపొంది, అక్కడకువచ్చి గౌరవింప బడెను. పూర్వము మరియొకసారి బ్రహ్మదేవుడు యజ్ఞముచేయునప్పుడు ఆ సరస్వతీనది విమలోదకయను పేరుగల రూపముపొంది ఆ స్థలమునకువచ్చి గౌరవింపబడెను. ఆ సరస్వతీనది ఏడు పర్యాయములు ఏడు విధములైన శ్రీ రూపములను పొంది ఆయా యజ్ఞ భూములకుపోయి; ఆయా యజమాన దేవతలచేత గౌరవింపబడెను.

మంకణముని చరితములు అనేకములు గలవు. ఆ చరిత్రముల వినవలెను మిక్కిలి ఆశ్చర్యము కలుగును. ఆ మహాత్మ్యమునకు కొన్ని చరిత్రములను చెప్పెదను వినుము.

మంకణమహాముని మహాత్మ్యము.

జనమేజయమహారాజా! పూర్వము ఒకానొకప్పుడు మంకణ మహాముని సరస్వతీనదిలో స్నానము చేయుచుండెను. అక్కడ నొక శ్రీ ఆలస్యముతో నగ్నముగా స్నానమాడెను. స్నానమాడునప్పుడు శ్రీని మంకణ మహాముని జూచెను. అట్లు చూచుటచేత మంకణ మునికి కామము కలిగి యింద్రియస్ఖలనమాయెను. అట్లు స్ఖలనమైన తన శుక్లమును ఒక కుండయందు దాచెను. ఆ శుక్లమును చక్కగా రక్షించెను. ఆశుక్లము ఏడు విధములైన భేదములను పొంది ఏడుగురు మహాపురుషులైరి. ఆ ఏడుగురు మహాపురుషులే మరుద్దేవగణములగుటకు కారణములని తెలుసుకొనుము.

జనమేజయమహారాజా! మరియొక విశేషమును చెప్పెదను వినుము. ఒకానొక దినమందు ఆ మంకణమహాముని వ్రేల్నాటి దర్భ కూరను, గ్రుచ్చెను. ఆ గాయమందు ఆ మంకణమహాముని తపోమహాత్మ్యమువలన పసరుగారెను. అందుకు మంకణముని సంతోషించి తన తపస్సిద్ధిని పొంగి నృత్యము చేసెను. ఆ నృత్యమునకు లోకము

లన్నియు సంక్షోభించెను. దేవతలు భయపడి శివుని దగ్గరకు పోయిరి. దేవతలందరును మంకణముని యొక్క నృత్యమువలన సకలలోకములు సంక్షోభించుచున్నవని శివునకు దెలిపిరి.

శివుడు మంకణమహాముని దగ్గరకుపోయి యిట్లనెను. మంకణ మునీంద్రా! నీ నృత్యము వలన లోకములు సంక్షోభింపబడుచున్నవి ఇదియొక విశేషమగు కార్యముగాదు ఇట్టి కార్యములు తపస్సుకావు. ఇక నృత్యముచేయుట మానుము. అని శివుడు మంకణమునితో చెప్పి, తన బొటనవ్రేలును గీరెను. ఆ గీరినందువలన శివుని బొటనవ్రేలిలో నుండి భస్మము కారెను. ఆ మహాత్మ్యమునుచూచి మంకణముని సిగ్గుపడెను. శివునకు సాష్టాంగ నమస్కారమును చేసి యిట్లనెను.

మహాత్మా! పరమేశ్వరా! సకల విధములచేత నీవే దైవమవు. సకలలోకములకును నీవేదిక్కు, నీవే సకలప్రాణులకును. సకలకర్మములకును ఫలము నిచ్చువాడవు. సకలప్రాణులకును, సకల కర్మములను కలిగించువాడవునీవే. నీవు పరమేశ్వరుడవు. నన్ను కృపచేత రక్షింపుము. అని అనేక విధములుగా ఆ మంకణమహాముని శివుని స్తుతించెను. శివుడు మంకణునియందు అందు అనుగ్రహముగలవాడై తపః ప్రభావము తగ్గకుండునట్లు మంకణునకు వరమిచ్చి వెళ్ళెను. అంతట మంకణమహాముని నృత్యమును చాలించగా లోకముల సంక్షోభము శాంతమాయెను. అట్టి మహాత్ముడగు మంకణమహాముని ఆసప్తసారస్వతమను పుణ్యస్థలమందు నివసించి యుండును. ఆసప్తసారస్వతమును బలరాముడు సేవించి అక్కడనుండి ఔశనమను పుణ్యతీర్థమునకు పోయెను. ఆ తీర్థముయొక్క మహిమను చెప్పెదను వినుము. పూర్వము శ్రీరామునిచేత మహోదరుడను రాక్షసుడు చచ్చెను. ఆ మహోదరునియొక్క తల పుర్రె ఒకముని పాదమునకు తగిలెను. అందువల్ల ఆ తల పుర్రె ఆ ముని పాదమును బట్టుకొని యెంత ప్రయత్నము చేసినను వూడలేదు.

అందువలన ఆముని అధికముగా బాధనొందుచు దుఃఖించుచుండెను. పెద్దలగు మునులాతనితో ఇట్లనిరి.

మునీంద్రా! ఔశనసము పుణ్యతీర్థమందు పూర్వము శుక్రుడు తపస్సు చేసెను. అక్కడకు వెళ్ళినయెడల నీ దుఃఖపాపములు నశింప గలవు. అని ఆ పెద్దలగు మునులు చెప్పిరి. ఆ ముని ఔశనసమను పుణ్యతీర్థమునకు వెళ్ళగా అతని కాలికంటుకొనియున్న రాక్షసుని తలపుర్రె ఊడిపోయెను. అందువలన ఔశనసమను పుణ్యతీర్థము కపాలమోచనమను పేరుచేరి ప్రసిద్ధిపొందెను. ఆ పుణ్యతీర్థమును బలరాముడు సేవించి అక్కడనుండి పృథూదకమను పుణ్యతీర్థమునకు వెళ్ళెను. ఆ పుణ్యతీర్థముయొక్క విశేషమును చెప్పెదను వినుము. జనమేజయ మహారాజా! పూర్వము గాధియను మహారాజునకు విశ్వామిత్రుడను కుమారుడు కలడు. ఆ విశ్వామిత్రుడు తన తండ్రియగు గాధిరాజు పాలించిన భూమిని పరిపాలించుచుండగా తాను సైన్యమును తీసుకొని రాక్షసులను చంపుటకు వెళ్ళెను. విశ్వామిత్రుడు, ఓనాడు మృగయాగా రాక్షసులను చంపుటకు వెళ్ళుచు మార్గమధ్యమున వసిష్ఠమహాముని యొక్క ఆశ్రమము దగ్గర దిగెను. విశ్వామిత్రుడును, అతని పరివారమును వినయములేక వసిష్ఠునకు కీడు కలుగ జేసిరి. వసిష్ఠునియొక్క హోమధేనువును అపహరింప దలచిరి. అందుచేత వసిష్ఠుడు కోపించి తన హోమగోవునుజూచి దానితో యిట్లనెను.

హోమగోవా! నీ సేనను, విశ్వామిత్రుని సేనమీదకు పంపుము. అని వసిష్ఠుడు తన హోమగోవుతో చెప్పెను. అంతట హోమగోవుయొక్క మహాగ్రత్వమువలన అనేక ఘోరాకారులగు అనేక వీరులు కలిగిరి. ఆవీరులను విశ్వామిత్రుని సేనమీదకు ఆహోమ ధేనువు యుద్ధమునకు పంపెను. అట్లు పుట్టిన వీరులు విశ్వామిత్రుని సేనను చంపిరి. బాధగా మిగిలిన విశ్వామిత్రుని సైనికులు నలుదిక్కులకు పారిపోయిరి. ఇట్లు వసిష్ఠుని హోమధేనువుయొక్క మహాగ్రత్వమువలన కలిగిన వీరులచేత విశ్వామిత్రుని సైన్యము దురవస్థనుపొందెను.

విశ్వామిత్రుడు సకల బలములకంటె తపోబలము అధికమైనదని తలంచి అప్పృథూదక మను పుణ్యస్థలమందు తపస్సు చేయుచుండెను. విశ్వామిత్రుని తపస్సునకు దేవేంద్రుడు విఘ్నము చేయుచుండెను. విశ్వామిత్రుడు అధిక నియమనిష్ఠలచేత గొప్పతపస్సు చేసి బ్రహ్మదేవునిచేత తనకు బ్రాహ్మణత్వమును కలిగించుకొనెను. అట్టి పుణ్యతీర్థమగు పృథూదకమును బలరాముడు సేవించి అక్కడనుండి లేచి బకాశ్రమమునకు పోయెను.

జనమేజయ మహారాజా! పూర్వము బకుడను మునీశ్వరుడు ధృతరాష్ట్రుడను ఒకరాజు దగ్గరకుపోయి ఒకగోవు నిమ్మని యడిగెను. ధృతరాష్ట్రుడు గోవును ఆమునికి యివ్వక అనేక దుర్భాషలాడెను. అందులకు బకమునీంద్రుడు కోపించి బకాశ్రమమునకు వెళ్ళి నేతిచేతను మనుష్యమాంసముచేతను హోమముచేసి ధృతరాష్ట్రరాజునకు కీడు కలుగజేసెను. ఆ హోమమువలన కలిగిన కీడు చేత అడవిపడగొట్టినట్లు ధృతరాష్ట్రరాజు దుఃఖించి బకమునీంద్రుని దగ్గరకుపోయి ఆయనకు సాష్టాంగ నమస్కారముచేసి అనేకవిధములుగా స్తుతించి యిట్లనెను. మహాత్మా! బకమునీంద్రా! మీరు నన్ను గోవును అడిగితిరి. నేను దురహంకారముచేత మీకు గోవునివ్వక ధిక్కరించితిని. నా తప్పిదమును మీరు క్షమించవలయును. అని ధృతరాష్ట్రరాజు ప్రార్థించి బకమునీంద్రునకు అనేక గోవులనిచ్చి తనకీడు తొలగునట్లు మిత్రమై శాంతిని చేసెను. అట్టి బకాశ్రమమునకు బలరాముడు వెళ్ళి పుణ్యతీర్థమును సేవించెను అక్కడనుండి బలరాముడు యయాతి యను పుణ్యతీర్థమునకు వెళ్ళెను.

జనమేజయమహారాజా! పూర్వము యయాతిరాజు యయాతి యను పుణ్యతీర్థమందు యజ్ఞముచేసెను. యజ్ఞమందు భోజనకాలములో బ్రాహ్మణుడు యేయే భోజనపదార్థము కోరునో ఆ పదార్థమును సరస్వతీనది సంపూర్ణ మనోహరముగ తెచ్చి యిచ్చుచుండెను.

అటువంటి ఉదయాంత పుణ్యతీర్థమును బలరాముడు సేవించి అక్కడ నుండి వసిష్ఠాపవాహమను పుణ్యతీర్థమునకు పోయెను. వసిష్ఠాపవాహమను పుణ్యస్థలము, పూర్వము విశ్వామిత్రుని ఆశ్రమము. పూర్వము విశ్వామిత్రుడు వశిష్ఠుని వంటి తపోనిమగ్నుడైన మాహాత్మ్యము గలవాడై కోపించుకొనెను. విశ్వామిత్రుడు అట్లు కోపమును వహించి వసిష్ఠుని చంపదలచి సరస్వతీనదిని మనస్సులో తలచెను. అతని ముందే సరస్వతీనది శాంతవేషమును ధరించి స్త్రీరూపముతో ప్రత్యక్షమై వినయపూర్వకముగా యిట్లనెను

విశ్వామిత్ర మహామునీంద్రా! నీవు నన్ను తలచిన పని యేమో చెప్పుము అని సరస్వతీనది స్త్రీరూపముతో విశ్వామిత్రుని నడిగెను. వసిష్ఠముని దగ్గరకు తీసుకొని రమ్మని విశ్వామిత్రుడు సరస్వతీనదితో చెప్పెను. ఆ సరస్వతీనది విశ్వామిత్ర వసిష్ఠుల తపోవేషములకు భయపడుచు వెళ్ళి యీవృత్తాంతమును వసిష్ఠునకు తెలియజెప్పెను. మహాత్ముడగు వసిష్ఠమహర్షి సరస్వతీనదితో యిట్లనెను. సరస్వతీ! నన్ను నీవు విశ్వామిత్రునివద్దకు తీసుకొని పోకయున్న విశ్వామిత్రుడు నిన్ను శపించును. కనుక విశ్వామిత్రుని యిష్టప్రకారము నీవు నన్ను తీసుకొని వెళ్ళి అతని దగ్గర విడుము. అందుకొరకు నావలన కొంచమైనను భయపడకుము అని వసిష్ఠుడు ఆ సరస్వతికి అనుజ్ఞ యిచ్చెను. అంతట ఒకానొక సమయమందు వసిష్ఠుడు సరస్వతీనది గట్టునందు జపము చేయుచుండెను. ఆ సరస్వతి ఉప్పొంగి వసిష్ఠుడుండు ఒడ్డును పడగొట్టి, వరదవేగమున ఆ వసిష్ఠుని తీసుకొనిపోయి విశ్వామిత్రునకు అప్పగించెను. అందుకు విశ్వామిత్రుడు సంతోషించి సరస్వతిని పొగడెను. సరస్వతి, సంతోషముచేత విశ్వామిత్రుని అనుజ్ఞను పొంది వెళ్ళెను, వెంటనే విశ్వామిత్రుడు వసిష్ఠుని చంపుటకు సాధన సామగ్రిని వెదకుచుండెను. వెంటనే సరస్వతీనది ప్రవాహముగ విశ్వామిత్రుని వంచించి వసిష్ఠుని వరదచేత తొలగించి తీసికొనిపోయెను. విశ్వా

మిత్రుడు కోపముతో రక్తనది వగునని సరస్వతీనదిని శపించెను. ఆ శాపమువలన పుణ్యతీర్థము ఒక సంవత్సర పర్యంతము రాక్షసుల చేత సేవింపబడు చుండెను. ఇటు సరస్వతీనదీ సంబంధమగు వసిష్ఠాపవాహమను పుణ్యతీర్థము ఒక సంవత్సర పర్యంతము విశ్వామిత్రుని శాపమువలన రాక్షస జలములచేత సేవింపబడు చుండెను.

అంతట ఆ పుణ్యతీర్థమునకు కొందరు మునులువచ్చి ఆ పుణ్యతీర్థమునకు కలిగిన దురవస్థను జూచి అట్టి దురవస్థ కలుగుటకు కారణ మేమని సరస్వతీనదిని అడిగిరి. ఆ సరస్వతీనది తనకు విశ్వామిత్రుని వలన కలిగిన శాపమును ఆమునులతో చెప్పెను. ఆ మును లందరును తమ తపోబలమువలన విశ్వామిత్రుని శాపమును మాన్పిరి. ఆమునులు సంతోషచిత్తములచేత ఆ వసిష్ఠాపవాహమను పుణ్యతీర్థమందు ఆశ్రయించియుండు కొందరు బ్రాహ్మరాక్షసులు మునులను నమస్కరించి యిట్లనిరి. మహాత్ములగు మునులారా! మేము బ్రాహ్మణులయందు ద్వేషము గలిగియున్నాము. గురుజనులకు అవమానమును కలిగించినాము. దురన్నములను భక్షించినాము. ఈ పాపములలో నేదో యొకటి గావించినందున బ్రహ్మరాక్షసులమై యీ తీర్థస్థలమందు నివసించియున్నాము. మాకు యీ బ్రహ్మరాక్షసి స్వరూపములు వదలించి పుణ్యగతి కలుగునట్లుగ అనుగ్రహింపవలయును. అని బ్రహ్మరాక్షసులు మునులతో చెప్పుకొని ప్రార్థించిరి. బ్రహ్మరాక్షసులకు పుణ్యగతి కలుగు నిమిత్తమై మునులు ప్రార్థించిరి. ఆపనిని నీకు అరుణానదివలన యగునని సరస్వతీనది యెరిగియుండెను. అందువలన సరస్వతీనది అరుణానదిని గూఢముగా తనలోనికి దెచ్చుకొని ఆ బ్రహ్మరాక్షసులతో యిట్లనెను.

బ్రహ్మరాక్షసులారా! ఈనీటియందు మీరుస్నానముచేయుడు అట్లు చేసితిరేని మీకు పుణ్యగతులు కలుగగలవు. అని ఆ సరస్వతీనది బ్రహ్మరాక్షసులకు చెప్పి అనుగ్రహించెను. అప్పుడే ఆ బ్రహ్మరాక్షసులందరును ఆ జలమందు స్నానముచేసి, అక్కడనే తమ దేహము

లను విడచి ధర్మాత్ములు పొందు పుణ్యగతులను పోయిరి. ఆ సమయమున సరస్వతీ నదిలో అరుణానది గూఢముగా యున్నదని దేవేంద్రుడు తెలిసికొనెను గాన, ఆ సరస్వతీనదిలో నిట్లనెను. సరస్వతీ నేను పూర్వము నాకు మిత్రుడగు నముచి యను రాక్షసునితో స్నేహమును చేసితిని. దానిని స్నేహము చేత నమ్మించి ఆ నముచి రాక్షసుని చంపితిని. అందువలన నాకు పాపము సంభవించియున్నది. ఇప్పుడు నేను నీ సంబంధములైన యీ జలములందు స్నానము చేసి, నా పాపమును పోగొట్టుకొనెదను. అని దేవేంద్రుడు సరస్వతీ జలములయందు స్నానము చేసెను. అతనికి సంభవించిన పాపమును పోగొట్టుకొనెను. అట్టి పుణ్యస్థానమైన వసిష్ఠాపవాహమను తీర్థమును బలరాముడు సేవించి అక్కడనుండి సోమతీర్థమునకు పోయెను. ఆ సోమతీర్థమందు పూర్వము దేవతలు కుమారస్వామికి దేవసేనాధిపత్యము నిచ్చి అభిషేకము చేసిరి. అంతట కుమారస్వామి తారకుడు మొదలగు అనేక రాక్షసశ్రేష్ఠులను చంపెను. జనమేజయ మహారాజా! నీవు కౌరవవంశమందు పుట్టినవాడవు. గనుక కుమారస్వామియొక్క జననాదివృత్తాంతమును వినదగుదువు. ఆ ప్రభావమును చక్కగా చెప్పెదను వినుము.

కుమారస్వామి ప్రభావము

జనమేజయ మహారాజా! పూర్వము శివుడు తన శుక్లమును అగ్నిదేవునియందుంచెను. అగ్నిదేవుడు ఆ రుద్రుని యింద్రియమును వహింపజాలక ఆ వృత్తాంతమును బ్రహ్మదేవునకు తెలియజేసెను. బ్రహ్మదేవుని ఆజ్ఞాప్రకారము ఆ వీర్యమును అగ్నిదేవుడు గంగానదీ గర్భమందుంచెను. గంగాదేవి తేజోమయమైన రుద్రవీర్యమును హిమవత్పర్వతముమీద విడిచెను. రుద్రవీర్యము బంగారుమయమైన రెల్లుగడ్డియందు అగ్నితో సమానమైన కుమారుడై యుండెను. అప్పుడు సమీపములో కృత్తికలను స్త్రీలు అనుగుణముగ సంచరించుచు ఆకుమారుని జూచి పుత్రునియందపేక్షగలవారై వీడు మాకు కుమారుడని

పలుకుచు అందరును ఒక్కమారుగా తమ అరచేతులతో పట్టుకొని యెత్తిరి. అప్పుడా ఆరుగుండి కృత్తికా స్త్రీలకును చన్నులు చేపు నకు వచ్చెను. ఆ బాలుడు పూర్ణచంద్రునితో సమానముతైన ఆరు ముఖములు కలవాడై స్తమాతృకల చన్నులయందలి పాలను త్రాగెను. స్త్రీలందరును ఆశ్చర్యమును, పరమానందమును కలవారై ఆ బాలుని ఎప్పటి కెల్లగట్టి యుందుంచిరి. ఆ బాలుడు అగ్నిభవు డనియు, గాంగేయుడనియు. శరజన్ముడనియు, కార్తికేయుడనియు చెప్పబడును. ఆ బాలుడు అగ్నియందు పుట్టినందున అగ్నిభవుడనిరి, గంగాగర్భమందున్నందున గాంగేయుడనిరి, రెల్లుగడ్డియం దున్నం దున శరజన్ముడనిరి. కృత్తికాస్త్రీల చన్నుపాలను త్రాగి వారికి పుత్రుడైనందున కార్తికేయుడనిరి అప్పుడు బృహస్పతి యచ్చటకు వచ్చి ఆ బాలునకు జాతకర్మాది అనుష్ఠానములను జరిపి పోయెను. ఆ ప్రదేశము ఆ బాలుని మహాత్మ్యమున జాతరూపమయమై యుండెను. ఆ కుమారుడు తనకు ఉత్తముడైన తపస్విచిహ్నముగా వెలసెను, సకల వేదములును, ధనుర్వేదము మొదలగు విద్యలను, క్రమముగా ఆ కుమారుని కొలుచుచుండెను

ఆ కుమారుడట్లు పెరుగుచుండగా వాసిని చూడవలెనని వేడుక చేత శివుడును పార్వతిదేవియు, అక్కడకువచ్చిరి. వారికెంటనే వారిని సేవించుచు మహాబల పరాక్రమములుగల ప్రమథ గణములు నానావిధ ముఖశరీరములచేత ప్రకాశించుచు అక్కడికివచ్చిరి. అప్పుడు బ్రహ్మదేవ విష్ణుదేవులును, దేవేంద్రాదు మొదలగు అష్టదిక్పాలకులును, రుద్రదేవత లును, ఆదిత్యదేవతలును మరుత్తువసువులు మొదలగు సకలదేవతలు అచ టకువచ్చిరి. అప్పుడు గరుడ, గంధర్వ కిన్నర, కింపురుష, సిద్ధవిద్యాధర యక్షాదుల్లలందరును, మునులును, పితృదేవతలును, నిమతము అను చరులతో అందరును ఆకుమారుని దగ్గరకువచ్చిరి. ఓషధులును, నదు లును, సముద్రములును, పర్వతములును రూపములను ధరించి ఆ

కుమారుని జూచుటకు హిమవత్పర్వతమునకు వచ్చిరి. ఇట్లు తనను చూచుటకు వచ్చిన ఆ దేవాదిసమూహములకు ఆ కుమారుడు ఎదురుగా వెళ్ళెను. యోగబలవంతుడగు కుమారుడు ఎదురుగా వచ్చినప్పుడు ఆ కుమారునిచూచి శివుడు తన మనస్సులో ఇట్లని తలంచెను.

ఇతడు పుట్టుటకు కారకులగు పార్వతియు, అగ్నిదేవుడును, గంగాదేవియు వీరు నలుగురును ఇక్కడకు వచ్చియున్నారు ఆ కుమారుడు నాయందుగల స్నేహాధిక్యముచేత మొదట నాదగ్గరకు వచ్చునో రాడో, చూడవలయును. అని శివుడు తనమనస్సులో తలంచుచుండెను. ఇట్లే పార్వతీదేవియు, అగ్నిదేవుడును, గంగాదేవియు వీరు మువ్వురును ఆ శివునివలెనే తమ మనస్సులో తలచుచుండిరి. వారి మనస్సులయందుగల అభిప్రాయములను ఆకుమారుడు తన దివ్యజ్ఞానమువలన తెలిసికొని యోగమహిమవలన నాలుగు రూపములు గలవాడై, వారందరి దగ్గరకు ఏకకాలమందు వెళ్ళెను. ఆ కుమారుని మహిమను వారందరుచూచి పరమానందము పొందిరి. పిమ్మట కుమారుడు ఎప్పటివలె ఏకరూపముదాల్చి నిలిచియుండెను. అప్పుడు శివుడును, గంగాదేవియు, అగ్నిదేవుడు పార్వతియు యీ నలుగురు బ్రహ్మదేవునికి నమస్కరించి యిట్లనిరి మహాత్మా! బ్రహ్మదేవా! ఈకుమారుడు సుందరరూపుడు మిక్కిలి గొప్ప గుణవంతుడు. వీని యోగ్యతకు తగిన గొప్పస్థానము వీనికిమ్ము. అని శివుడు మొదలగువారు బ్రహ్మదేవుని ప్రార్థించిరి వారి ప్రార్థనకు బ్రహ్మదేవుడు సంతోషించి యిట్లనెను.

శివాదులారా! ఈ కుమారుడు దేవతలకు మేలు చేయుట కొరకు పుట్టినవాడు. ఇతడు దేవతలకు సేనాపతి కాగలడు. అని బ్రహ్మదేవుడు శివుడు మొదలగువారితో చెప్పెను. దేవేంద్రుడు వరుణదేవుడు మొదలగు దేవశ్రేష్ఠులను ఆకుమారునకు బ్రహ్మదేవుడు చూపి, వీరిని నీవు రక్షించుచుండవలెనని చెప్పి, అప్ప జెప్పెను, అంతట ఆ దేవేంద్రాది దేవతలు ఆ కుమారుని కథ

షేకము చేయుదమని చెప్పి, బ్రహ్మదేవుని ముందుంచుకొని సరస్వతీ నదీతీరమునకు వచ్చిరి. వారి వెంటనే సకల దేవతా సమూహములును వచ్చెను. హిమవంతుడు సకలరత్నమయమైన దివ్యపీఠమును తెచ్చి అక్కడ పెట్టెను. బృహస్పతి ఆ దివ్యపీఠమున కుమారస్వామిని కూర్చుండ నియమించి హోమకార్యమును జరిపించెను. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మొదలగు దేవముఖ్యులందరును అభిషేకమునకు వలయు ద్రవ్యములను సరస్వతీనదీజలములతో పూర్ణమైన నవరత్నమయకలశము లందుంచిరి. బ్రహ్మ విష్ణు మహేశ్వరాది దేవముఖ్యు లాదరమున అప్పుడు కుమారస్వామికి అభిషేకము చేసిరి. గంధర్వ అప్సరోగణములు ఆ సమయమున సంగీత మంగళములు పాడుచుండిరి. మహర్షుల సమూహములు పుణ్యాహవాచన మంత్రధ్వనులను చేయుచుండిరి. పార్వతి, లక్ష్మి, సరస్వతి, శచీదేవులు మొదలైన మాతృదేవతలు దీవనలతో అక్షతలు చల్లుచుండిరి. ఇట్లు పరమమహోత్సవముగా బ్రహ్మ విష్ణు మహేశ్వరాది దేవముఖ్యు లందరును కుమారస్వామికి దేవ సేనాధిపత్యమిచ్చి అభిషేకము చేసిరి. అప్పుడు దేవసేనాధిపత్యము పట్టముకూడ కట్టిరి.

ఓ జనమేజయ మహారాజా! పూర్వము దేవతలు ఆ ప్రదేశమందే జలాధిపత్యమునకు వరుణదేవునికి అభిషేకము చేసిరి. ఆ వరుణాభిషేకముకంటె కుమారస్వామియొక్క అభిషేకము మిక్కిలిగా ప్రకాశించెను. శివుడును బ్రహ్మ విష్ణు దేవేంద్రాది సకలప్రభువులును, తమ తమ అనుచరులయందు రూప, గుణ బల పరాక్రమాధికులైన వారిని ఏరి అనేక యుద్ధవీరులను కుమారస్వామికిచ్చిరి. ఆ యుద్ధవీరులతో కలసి వర్తించుటకు తగిన సేనాంగసమూహములను బ్రహ్మ విష్ణ్వాది దేవులు కుమారస్వామికి మహాబలముగా నిచ్చిరి. ఆ బలములయందుగల సైనికులు వివిధములైన ఆభరణములు చేతను, కవచముల చేతను, ఆయుధముల చేతను ప్రకాశించుచు గజకర్ణ, నికుంభ, కుముదాదులను పేర్లతో నానావిధ ఆకారములు గలవారగుచు వెలయుచుండిరి. ఆ యుద్ధ

వీరులలో ముఖ్యమైన పేరులు భీముడనియు ఘంటాకర్ణుడనియు, సుగ్రీ ముడనియు, దండధరుడనియు, పేర్లుగలవారుండిరి. వారితో అనేక వీరులు కలిసియుండిరి. అ మాతృగణము [illegible]. ఈ సేనను ఆరుమూరు నకు బ్రహ్మ విష్ణ్వాదులు యిచ్చిరి. ఆ గణములలో మాతృగణములు చేరి శత్రువులకు భయము కలిగించుచు ప్రభావశక్తి [illegible] పాలిత లను మాతృకలను ముందుగా చేసి కలిసియుండెను.

అప్పుడు శివుడు సూర్యప్రకాశమువంటి ధ్వజమును కుమార స్వామికిచ్చెను. దేవేంద్రుడు రాక్షసులను చంపుటకై ప్రసిద్ధమైన శక్త్యాయుధము నిచ్చెను. విష్ణుదేవుడు వైజయంతి యను పుష్పహారము నిచ్చెను. పార్వతీదేవి సూర్యునివంటి [illegible] వస్త్రముల నిచ్చెను. గంగాదేవి గొప్ప కాంతిగల [illegible] కమండలము నిచ్చెను. బృహస్పతి ప్రకాశమానమైన గొప్ప దండము నిచ్చెను. గరుత్మం తుడు గొప్ప నెమలిని వాహనముగా నిచ్చెను. అగ్నిదేవుడు ఒక గొప్ప [illegible]భూషణములను నిచ్చెను. కుబేరుడు ఒక [illegible] మేక పోతు నిచ్చెను. బ్రహ్మదేవుడు [illegible] కృష్ణాజినము నిచ్చెను, మరియు యుద్ధమందు సంపూర్ణ విజయమును ప్రసాదించెను. ఇట్లు దేవతలం దరును ప్రీతిపూర్వకముగా కుమారస్వామికి వస్తువులను యిచ్చిరి. ఇట్లు కుమారస్వామి సిద్ధస్వరూపముతో ప్రకాశించుచుండెను. ఆ కుమా రుని శివుడు చూచి మిక్కిలి సంతోషించెను. ఈ కుమారుడు మిక్కిలి ధైర్యము గలిగియున్నాడు, [illegible] సునాయాస ముగా రాక్షసులను సంహరించువాడని [illegible] శివుడు [illegible] భూత మయమైన మహాసేనను కుమారస్వామికిచ్చెను. అప్పుడు దేవేంద్రాది దేవతలు తమ దేవబలసమూహములతో కుమారస్వామిని సేవించు చుండిరి. ఆ సమయమునందు దేవసేనలో శంఖములు భేరులు మొదలగు అనేక విధములగు వాద్యములు [illegible] మ్రోగెను. గొప్పదైన దేవ సైన్యమునకు కుమారస్వామి అధిపతియై దేవేం ద్రాది దేవతలను కాపాడుచుండెను.

దేవేంద్రాదులారా! మీకు గల శత్రువులను చంపవలసియున్నను నాశనము చేయవలసి యున్నను, అట్టి బలవంతులగు శత్రువులను నాకు జూపిన యెడల మీ శత్రువులను జంపెదను. అని కుమారస్వామి దేవేంద్రాదులకు వరమిచ్చెను, అందులకా దేవేంద్రాదులు పరమానందము పొందిరి. ఆ సమయమున దేవసేన సింహనాదము చేసెను. ఆ సింహనాదమునకు మూడులోకములు శబ్దపూరితములై యుండెను ఇట్లు కుమారస్వామి గొప్ప వ్యూహమును గల్పించి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురును తమ యుద్ధవిన్యాసములను జరిపిరి. పిమ్మట కుమారస్వామి తారకాసురుని బలములు గొప్పగాను భయంకరముగా యున్నారని యెఱింగి తన దేవసేనను తీసికొని తారకాసురుని మీదకి పోయెను.

కుమారస్వామి తారకాసురుని జంపి దేవతలకు సంతోషము కలుగజేయుట

తారకాసురుడు తన రాక్షస బలములను నడిపించుకొని కుమారస్వామి మీదికి యుద్ధమునకు వచ్చెను అప్పుడు దేవసైన్యమునకును రాక్షససైన్యమునకును ఘోరమైన యుద్ధము జరిగెను. తారకాసురుడును, అతనిరథికులును. కుమారస్వామిని యెదిరించి అతనిమీద అనేక అస్త్రములను ప్రయోగించెను అప్పుడు కుమారస్వామి తనశస్త్రాయుధమును ప్రయోగించెను ఆ మహాశస్త్రాయుధమువలన అనేక కోట్ల శస్త్రాయుధములు పుట్టి వానిని ప్రయోగించినప్పుడు అనేక వేల యుల్కలు పడినట్లుగను, పిడుగులు పడినట్లుగను. మహాశబ్దము కలిగెను. ఆ మహాశక్తివలన అనేక కోట్ల శక్తులు పుట్టి అనేకములగు రాక్షసుల గుంపులను జంపివేసెను, కుమారస్వామి తనమహాశస్త్రాయుధమువలన రాక్షస సేనాపతులను సంహరించి, త్రిపాదుని ధ్వజోదరుని చంపివేసెను. అందులకు దేవసైన్యములు సంతోషించి రాక్షస బలములను జంపెను, కుమారస్వామి ప్రయోగించిన శస్త్రాయుధము

[illegible] కుమారస్వామిచేతిలో [illegible] వచ్చుచుం
[illegible] తారకాసురుడు కోపముతో
కుమారస్వామిని [illegible].

కుమారస్వామియు [illegible] దివ్యాస్త్రముల చేత
తారకాసురుని [illegible] కుమారస్వామి తార
కాసురుని [illegible]. [illegible] పరమానందము
నొందెను. [illegible] బాణాసురుడు
క్రౌంచ [illegible] బలవంతుడై దేవత
లను [illegible] కుమారస్వామి విని బాణాసు
రుని [illegible] శక్త్యాయుధము చేత
క్రౌంచ [illegible]. అచటనుండి బాణా
సురుడు [illegible] కుమారస్వామిని మొదిరిం
చెను. కుమారస్వామి [illegible] సైన్యముల
[illegible]. [illegible] మునులంద
రును కుమారస్వామి [illegible] వాద్యములు [illegible]
అధికముగా [illegible] స్వామి [illegible] పుష్పవర్షము
కురిసెను. ఓ జనమేజయ మహారాజా! [illegible]
[illegible] కుమారస్వామి ప్రకాశించెను.
[illegible] స్వామి [illegible]
[illegible] స్వామి [illegible] అని
[illegible] చెప్పిరి.

ఓ జనమేజయ మహారాజా! [illegible] బలరాముని వృత్తాంత విశే
షములను చెప్పెదను [illegible] బలరాముడు [illegible] సేవించి,
[illegible] కుమారస్వామి ప్రదక్షిణముగా
[illegible]. [illegible] కుమారస్వామియొక్క
[illegible] వృత్తాంతమును బలరామునకు చెప్పిరి కుమారస్వామి
యొక్క అధిక వృత్తాంతమును బలరాముడు చెప్పుమనగా [illegible]

పరమానందమునుపొంది పిమ్మట అగ్నితీర్థమునకు బోయెను. జనమే జయమహారాజా! పూర్వము భృగుమహాముని సర్వభక్షకుడగు నట్లుగా శపించెను. అట్లు సర్వభక్షకత్వమునకు సహింపక అగ్నిదేవుడు తొలగిపోయి అగ్నితీర్థములో జమ్మిచెట్టుకోపల దాగియుండెను. దాగియున్న అగ్నిదేవుని దేవతలు వెదకుచువచ్చి ఆతీర్థమునందణగి యున్న అగ్నిదేవుని జూచిరి. అప్పుడు బ్రహ్మాది దేవతలిట్లని వర మిచ్చిరి. అగ్నిదేవా! నీవు సర్వమును భక్షించువాడవైనను మూడులోకములను పరిశుద్ధి చేయువాడవగుదువు ఇట్లు మేమందర మును వరమిచ్చితిమి. అని బ్రహ్మాది దేవతలు అగ్నిదేవునకు వరమిచ్చి తమతమ స్థానములకు బోయిరి వారు వెడలినపుడు ఆ యగ్నితీర్థము మిక్కిలి పవిత్రస్థానమని బ్రహ్మాదిదేవతలందరును, అగ్నితీర్థములో స్నానము చేసిరి. అట్టి అగ్నితీర్థమును బలరాముడు సేవించి, అక్కడనుండి కౌబేరతీర్థమునకు బోయెను. ఆతీర్థమునందు పూర్వము కుబేరుడు తపస్సుచేసి ధనాధిపత్యము మొదలగు వరములను బొందెను అట్టి కుబేర తీర్థమును బలరాముడు సేవించి అక్కడనుండి బదరిపాచనమను పుణ్యతీర్థమునకు బోయెను.

ప్రభావతి యను మునికన్యక మహిమము

ఓ జనమేజయమహారాజా! పూర్వము భరద్వాజ మహాముని యొక్క కూతురగు ప్రభావతియనుపేరుగల మునికన్యక తనకు దేవేంద్రుడు భర్తకావలయుననికోరి, బదరిపాచనమను తీర్థమందు తపస్సు చేసెను. దేవేంద్రుడు వసిష్ఠమునివంటి రూపముధరించి ప్రభావతివద్దకు వచ్చెను. అప్పుడు ప్రభావతి వసిష్ఠునివలె వచ్చిన దేవేంద్రునికి అర్ఘ్యపాద్యములిచ్చి భక్తిపూర్వకముగా దగ్గరకుబోయి యిట్లనెను. మహాత్మా వసిష్ఠ మునీంద్రా! నాచేతిని దేవేంద్రుని కివ్వదలచి యున్నాను అనగా నాకు దేవేంద్రుడు భర్తకావలయునని కోరియున్నాను. ఆ పూనికను

మీరనను, మీకు సేయు సపర్యలు చేయుటకు ననాజ్ఞాపింపుడు. అని ప్రభావతి వసిష్ఠరూపమున నున్న దేవేంద్రునితో జెప్పెను. ఆ మాటలకు ముని వసిష్ఠ ప్రభావతితో నిట్లనెను. ప్రభావతీ! నీకోరిక ఫలించగలదు. గాని నేను చెప్పుమాటను వినుము. ఈ రేగుపండ్లను పక్వములగునట్లు చేసి నాకిమ్ము. అని ప్రచ్ఛన్న వేషధారియగు దేవేంద్రుడు ప్రభావతితో జెప్పి రేగుపండ్లు నామెకిచ్చి తాను దూరముగా నుండెను. అంతట ప్రభావతి స్నానము చేసి, తెల్లని మడివస్త్రము గట్టుకొని, పొయ్యియందు నిప్పు రాజబెట్టెను. అంతట ఆ రేగుపండ్లను నీటిలో వేసి ఒక పాత్రయందుంచి పొయ్యిమీద బెట్టెను. పొయ్యి మండుచుండగా రేగుపండ్లుడకలేదు. ప్రభావతి పొయ్యిలోని కట్టెలను సవరించి, క్రమముగా నత్యుగ్రముగ నధికముగా మండునట్లు చేసెను. అట్లు చేయుగా కట్టెలు చల్లారెను కాని రేగుపండ్లుడకలేదు. అంత ప్రభావతి తన మనస్సులో నిట్లు తలచెను. అహో! కట్టెలు గాలి చల్లారెను. రేగుపండ్లుడకలేదు. మునివరుడు వచ్చి యిప్పుడు కట్టెలను సంపాదించి తెచ్చుసరికి ఈ అగ్ని పూర్తిగా చల్లారును. చల్లారినపిమ్మట మరల రేగుపండ్లను వండినమొదల అది చెడువంటకమగును. అని ప్రభావతి చింతించి తన కాలిని పొయ్యిలో పెట్టి వంటచేయుచుండెను. ఆ సమాచారమును వసిష్ఠుని వేషములోనున్న దేవేంద్రుడు చూచి యాశ్చర్యమునొంది మునిరూపమును విడచి, నిజరూపమున ప్రత్యక్షమాయెను: అప్పుడు దేవేంద్రుడు ప్రభావతితో నిట్లనెను,

ప్రభావతీ నీ నిష్ఠానిశ్చయమునకు నేను మెచ్చితిని. నీయిష్టము ననుగ్రహించితిని. నేను నీకు భర్తనగుటకు సమ్మతించితిని. గాన నీవీ దేహమును విడిచి స్వర్గమునకురమ్ము. ఈ బదరి పాచనము పుణ్యతీర్థము సకల పాపములను నశింపజేయునదని లోకప్రసిద్ధిని బొందును. అని దేవేంద్రుడు ప్రభావతితో జెప్పెను. ప్రభావతి ఆ దేహమును విడిచి స్వర్గమునకు వెళ్ళి దేవేంద్రునకు భార్యయాయెను. అట్టి పుణ్య

తీర్థమగు బదరీ పాచనమును ఈ బలరాముడు సేవించి, అక్కడ
నుండి యింద్రతీర్థమునకు బోయెను. ఆ యింద్రతీర్థమందు పూర్వము
దేవేంద్రుడు నూరుయజ్ఞములు జేసి శతక్రతువను పేరుగాంచి గొప్ప
పదమును బొందెను. అట్టి యింద్రతీర్థమును బలరాముడు సేవించి,
అచ్చటినుండి రామతీర్థమునకు బోయెను. జనమేజయ మహారాజా!
పూర్వము పరశురాముడు అనేక పర్యాయములు వెదకి వెదకి రాజుల
నందరిని జంపి, తృప్తిబొందెను. అట్లు రాజులను చంపిన పాపము బోవు
టకై ప్రాయశ్చిత్తముగా రామతీర్థమున యజ్ఞమును చేసెను.
అప్పుడు కశ్యపమహాముని ఉపాధ్యాయుడై పరశురామునిచేత యజ్ఞము
లను జేయించెను. రాజసూయము, అశ్వమేధ, వాజపేయాది అనేక
యజ్ఞములను పరశురాముడు రామతీర్థమందు చేసెను. అట్లు చేసిన
సమస్త క్రతువులకు దక్షిణముగా పరశురాముడు సకల భూములను
కశ్యపమునికి దానము చేసెను. అటువంటి ప్రభావముగల రామతీర్థ
మును బలరాముడు సేవించి, అక్కడనుండి యామునమను పుణ్యతీర్థము
నకు బోయెను యామునమను తీర్థమందు పూర్వము వరుణదేవుడు
అనేక రాజసూయ యజ్ఞములను జేసెను. ఆ క్రతువుల అనంతర
మందు దేవదానవులకు గొప్ప యుద్ధము జరిగెను. ఆ యుద్ధమందు
సకల భూతములకు నాశనము కలిగెను. అట్టి యామునమను తీర్థమును
బలరాముడు సేవించి అక్కడనుండి లేచి ఆదిత్యతీర్థమునకు బోయెను.
ఆదిత్యతీర్థమందు పూర్వము సూర్యుడు యజ్ఞము చేసి. జ్యోతిషాధి
పత్యము బొందెను.

ద్వైపాయనుడును, శుకుడును, కృష్ణుడును, జైమినియు అనేక
దేవయోగులును లోనగు పలువురు ఆదిత్యతీర్థమందు యోగసిద్ధిని
బొందిరి. అట్టి ఆదిత్యతీర్థమును బలరాముడు సేవించి అక్కడనుండి లేచి,
సారస్వతమను వసిష్ఠ తీర్థమునకు బోయెను. పూర్వము దధీచియను ముని ఇం
ద్రుడు వసిష్ఠతీర్థమందు మిక్కిలి నిష్ఠచేత అనేక నియమములను జరిపెను
ఆ నియమములకు దేవేంద్రుడు తనపదవికి భంగము కలుగునని సంశ

యించి విఘ్నము చేయ నలంబుస యను అప్సరస్త్రీని పంపెను. ఆ యప్సరస్త్రీని దధీచి చూడగానే వానికి యింద్రియ స్ఖలనమాయెను. ఆ యింద్రియమును సరస్వతీనది గర్భమున ధరించి, పుత్రుని గనెను. ఒకనాడామె ఆ బాలుని దధీచియొద్దకు తోడ్కొనిపోవ దలంచెను. అప్పుడీ పుత్రుని సరస్వతీనది తీసుకొనివచ్చి ఆ దధీచి మును డగా స్త్రీరూపము ధరించినది సరస్వతీనది దధీచితో యిట్లనెను. ఓ దధీచిమునీంద్రా! ఈ బాలుడు నీపుత్రుడు. నీ యొక్క రూపమైన తేజస్సు వ్యర్థముగాకుండునట్లు నేను ధరించి యీ బాలుని గంటిని. కనుక వీడు నీ పుత్రుడు. వీనిని తీసుకొనుము. అని స్త్రీ రూపమున నున్న సరస్వతీనది చెప్పగా, ఆమాటలను దధీచి విని ఆ బాలుని ప్రీతి కౌగలించుకొని శిరస్సు మూర్కొనెను. అప్పుడు దధీచి సరస్వతీనదిని జూచి యిట్లనెను సరస్వతీ! నీవు బ్రహ్మ సరస్సు నందు బుట్టి ప్రవహించుచున్నావు గదా. నీవు పుణ్యనదులలో శ్రేష్ఠమైనదానవు. నీ జలములయందు తర్పణము చేసినయెడల విశ్వదేవతలును, పితృదేవతలును, గంధర్వులును తృప్తిపొందుదురు. ఈ కుమారుడు నీ పేరుకలవాడై సారస్వతుడని బరగును. ఇట్లుండగా కొంతకాలము నకు పండ్రెండు సంవత్సరములవరకు వర్షము కురియక కఱవు వచ్చెను. అప్పుడు ఆకరవు వలన బాధ లేకుండునట్లు ఈ బాలుడు అనేకము లను రక్షించును. ఇతడు సమగ్రముగా వేదములను చదువును. అని యిట్లు దధీచి ఆ నది సరస్వతీనదితో చెప్పి ఆ బాలుని ఆమెకు అప్పగించెను. దధీచి చెప్పినమాటలను సరస్వతి మిక్కిలి సంతోషించి కొడుకును తీసికొని పోయెను. ఆ కాలమున దేవతలకును, రాక్షసులకును గొప్పయుద్ధము జరిగెను. ఆ యుద్ధమునందు రాక్షసులను దేవతలు గెలుచుటకు తగిన సాధనములను విష్ణు దేవుడు వెదుకుచుండెను. అట్లు వెదకినను సర్వలోకములలోను దానికి తగిన సాధనము కనబడలేదు. అప్పుడు విష్ణుదేవుడు దేవేంద్రాది దేవతలతో యిట్లనెను.

దేవతలారా! దధీచిమునియొక్క దేహమందుగల యెముకలు మీకు గొప్ప ఆయుధములగును. గనుక మీరందరును వెళ్ళి దధీచిని ప్రార్థించినయెడల అతడు తన యెముకలను మీకిచ్చును దధీచి గొప్పదైన కీర్తియుందాసక్తిగలవాడు గాన మీ కోర్కె వలను తీర్చగలడు. మీరతని దగ్గరకు వెళ్ళుడు అని విష్ణుదేవుడు దేవేంద్రాది దేవతలతో జెప్పెను. దేవతలందరు వెళ్ళి దధీచిని ప్రార్థించిరి దధీచి ప్రీతిపూర్వకముగా తన దేహమందలి యెముకలనన్నిటిని దేవతలకిచ్చెను. పిమ్మట దధీచి నాశనములేని శాశ్వతమైన పుణ్యగతికి బోయెను. దేవేంద్రుడా దధీచి యెముకలవలన వజ్రాయుధమును జేసికొని దానిచేత రాక్షసులను జంపెను. దధీచి కుమారుడైన సారస్వతుడు గొప్ప విద్యావంతుడయ్యెను. అట్లుండ పండ్రెండు సంవత్సరముల పర్యంతము వర్షము కురియక కరువు వచ్చెను. సారస్వతుడు చిన్నవాడైనను మిక్కిలి విద్యావంతుడగుటవలన అరువది వేలమంది మునులు సారస్వతునకు శిష్యులైరి. ఆసారస్వతుడు తన్నాశ్రయించిన అరువదివేలమంది మునులచేత వేదమును చదివించుచు సరస్వతీ ప్రభావమువలన కలిగిన అన్నములచేత అరువదివేలమంది మునులను రక్షించుచుండెను ఇట్లు ప్రసిద్ధి చెందిన సరస్వతీ తీర్థమును బలరాముడు సేవించి అక్కడనుండి వృద్ధకన్యాశ్రమమునకు బోయెను. ఆ యాశ్రమమందు పూర్వము గర్గవంశమందు పుట్టిన ఋషియగు మునీశ్వరుడు మహాతపస్సువలన ఒక కన్యను పొంది స్వర్గమునకు బోయెను. ఆ కన్యక స్థిరమైన తపస్సు చేయుచు భర్తను కోరిక బ్రహ్మచర్య వ్రతమును జరుపుచు ప్రకాశింపుచుండెను. ఇట్లా కన్యక గొప్పదై నిష్ఠతో వృద్ధకన్యాశ్రమమందు నివసింపుచుండెను. పిమ్మట కొంతకాలమున నాకన్యక ముసలిదై పరలోకమునకు వెళ్ళుటకు నిశ్చయించెను. అప్పుడు అప్రియత్నముగా నారదుడచ్చటకు వచ్చి ఆకన్యకతో యిట్లనెను.

కన్యకా! నేను జెప్పుమాటను వినుము. పెండ్లిగాని స్త్రీలకు పుణ్యలోకప్రాప్తి కలుగజాలదు. గనుక నీ తపస్సును వీతనైన

తగిన పురుషుని వరించి వివాహము చేసికొనుము అని నారదమహా ముని కన్యకతో చెప్పెను. ఆ కన్యక తన తపస్సులో సగము భాగము లంచమిచ్చి గాలవాత్మజుడను మునిని భర్తగా వరించెను. ఆ గాలవాత్మజుడు ఆ ముసలికన్యకతో యిట్లనెను కన్యకా! నీతప స్సులో సగము భాగమును నాకు లంచముగా నీ సంకల్పించితివి. గనుక నీ యిష్టప్రకారము నిన్ను నేను వివాహము చేసికొనెదను. కాని మన మిద్దము ఒక రాత్రియందే సుఖముగా భోగించెదము. పిమ్మట నీకును నాకును సంబంధము కలుగదు ఇందుకు నీవు సమ్మతింప వలయును. అని గాలవాత్మజముని ఆముసలి కన్యకతో చెప్పి ఏర్పాటు చేసెను. ఆ ఏర్పాటునకు ముసలి కన్యక సమ్మతించెను. ఆ ముసలి కన్యక గాలవాత్మజుని వివాహము చేసికొనెను. ఆ రాత్రి గాలమాదు దైవాదీనముగ ఆ ముసలికన్యక యౌవనవతియై గనబడెను. ఆ కన్యక మంచి మనోహరమైన సుగంధమును పూసికొని సుందర మైన పుష్పమాలికలచేత అలంకరింపబడి దుకూల వస్త్రములను ధరించి రత్నమయ భూషణముల చేత ప్రకాశింపుచు దేవతాస్త్రీవలె యుండెను. గాలవాత్మజముని ఆ కన్యకనుజూచి సంతోషించి ఆరాత్రి కాలమంతయు ఆకన్యకతో భోగించుచు గడిపెను. మరునాటి ఉదయ మున ఆ కన్యక తన భర్తయగు గాలవాత్మజునితో యిట్లనెను. మహాత్మా! గాలవాత్మజ మునీంద్రా! ఒకనాటి రాత్రియందు మాత్రము నీదగ్గర నేను ఉండునట్లు మనమిద్దరము ఒడంబడితిమి. అది గడచినది. ఇక నేను వెళ్ళవచ్చునని ఆకన్యక గాలవాత్మజు నితో చెప్పెను. పిమ్మట ఆ కన్య స్వర్గమునకు వెళ్ళుటకు ప్రయ త్నించెను. ఆ మాటలను గాలవాత్మజుడు చింతాక్రాంతుడై యుం డెను. ఆకన్యక స్వర్గమునకు వెళ్ళువలది గాలవాత్మజునితో యిట్లనెను.

మహాత్మా! గాలవాత్మజ మునీంద్రా! ఈ తీర్థము వృద్ధకన్యా తీర్థమని చెప్పబడును. ఈ తీర్థ మందు దేవతలైనను దేవఋషి, పితృ దేవ తర్పణమును చేసి ఒక్కనాడుపవాసము చేసినయెడల అట్టి

వాడు పదివేలను సంవత్సరములు బ్రహ్మసత్రవ్రతమును జరిపిన
పరిపూర్ణఫలమును బొందెను. ఆతనక్కడనే దేహమునువిడిచి
స్వర్గమునకు బోయెను. అట్టి సారస్వతమను పుణ్యతీర్థమును బల
రాముడు సేవించెను. బలరాముడు తీర్థమందున్నప్పుడు శల్యుడు
పాండవులచేత చచ్చెనని విని దుఃఖించెను. శల్యుని చావునకు బల
రాముడు విచారించుచు అక్కడికి దగ్గరగానున్న శమంతపంచకము
నకు వెళ్ళెను. అప్పుడు బలరాముడు అక్కడి మునులతో యిట్లనెను.
మునులారా! ఈశమంతపంచకమునందుగల విశేషములనుజెప్పుడు.
అని బలరాముడడుగగా మునులిట్లనిరి. బలరామా! ఈ శమంత
పంచకము బ్రహ్మదేవునకు ఉత్తరవేది. సకలదేవతలును ఈశమంత
పంచకమున గొప్ప యజ్ఞములను జేసిరి ఈపుణ్యభూమిని కురుడను
రాజు దున్నినందున ఈ భూమి కురుక్షేత్రమని చెప్పబడును అని
మునులు బలరామునితో జెప్పిరి. ఆమాటలను బలరాముడు విని
మునులతో యిట్లనెను. మునులారా! కురుడనురాజు ఎందుకొరకు
ఈ భూమిని దున్నెనో చెప్పుడు. అని బలరాముడు అడుగగా మును
లిట్లనిరి.

కురుక్షేత్ర ప్రభావము

బలరామా! ఈ కురుక్షేత్రమందు పుట్టిన జనులందరును
తుదకు స్వర్గమునకు వెళ్ళగలరని మనస్సునందు తలచి ఆకురు
రాజు ఈకురుక్షేత్రమును దున్నుటకు ప్రారంభించెను. అప్పుడు
దేవేంద్రుడక్కడికి వచ్చి ఈభూమిని దున్నుటకు కారణ మేమని
యడిగెను. అప్పుడు కురురాజు తన కోరికను దేవేంద్రునితో జెప్పెను.
ఆ మాటలను దేవేంద్రుడువిని కురురాజును ఎగతాళి చేయుచు
వెళ్ళెను. దేవేంద్రుడు అప్పుడప్పుడు ఆకురురాజు వద్దకువచ్చి అతని
కోరికను తిరస్కరించుచు ఎగతాళి చేయుచు వచ్చెను. ఎంత ఎగతాళి
చేసినను కురురాజు తన నిష్ఠను విడువక ఈభూమిని సర్వదా దున్ను
చుండెను. అతని నిష్ఠకు దేవేంద్రుడు మెచ్చుకొని కురురాజునకు వర

ఇవ్వదలచి సకల దేవతలతో తన నిశ్చయమును జెప్పెను. అంతట ఆ కురురాజు దగ్గరకు దేవేంద్రుడు వచ్చియిట్లనెను.

కురురాజా! ఎవరైనను ఈ పుణ్యభూమియందు నిరాహారులై దేహమును విడిచిన యెడల వారికి స్వర్గలోకము కలుగును. ఈ కురుక్షేత్రమందు యుద్ధము చేసి ఆ యుద్ధమునందు తగులబడిన చచ్చిన సకల జంతువులకును దేవలోక ప్రాప్తి కలుగును. అని దేవేంద్రుడు కురురాజుతో జెప్పి తన నివాసభూమికి వెళ్ళెను. దేవేంద్రుడు అట్లు వెళ్లుచు మిక్కిలి ప్రీతికరముగా మరల కురురాజుతో యిట్లనెను. కురురాజా! గాలి వేగమున లేచి శరీరమునందు సోకిన యెడల ఆ మనుష్యుని యొక్క పాపము లన్నియు నశింపగా వారు మరియు పుణ్యలోకమును బొందగలరు. అని దేవేంద్రుడు కురురాజుతో జెప్పి వెళ్ళెను. కురురాజు కృతార్థుడై మిక్కిలి సంతోషించెను. అని మునులందరును బలరామునితో జెప్పిరి. ఆవృత్తాంతము సంతసము బలరాముడు విని పరమానందమును బొంది అక్కడే తిరుగుచు విష్ణుదేవుని యాశ్రమమును జూచెను, ఆ యాశ్రమమునందు రావిచెట్లు, మామిడిచెట్లు, విప్పచెట్లు, మారేడుచెట్లు మొదలగు పలువిధములగు వృక్షము లుండెను. అవృక్షములచేత ఆయాశ్రమము మిక్కిలి మనోహరమై ప్రకాశించుచుండెను. ఆ యాశ్రమమును బలరాముడుచూచి, ఇది యెవ్వరిదని ఆ మునుల నడిగెను. అప్పుడా మును లిట్లనిరి.

బలరామా! ఈ యాశ్రమమందు పూర్వము విష్ణుదేవుడు తపస్సు చేసెను. శాండిల్యుడు మొదలగు యోగులనేకు లీయాశ్రమమందు యోగసిద్ధిని బొందిరి. అని మునులు చెప్పగా బలరాముడా యాశ్రమమును కొనియాడెను. పిమ్మట తనదగ్గరనున్న పరిజనుల నందరిని బంపి, తానొక పర్వతమెక్కి దాని శిఖరముక్రింద ఒక సమస్థలమందు మునిజన సహితముగా కూర్చొనెను. అప్పుడక్కడికి నారదమహాముని వచ్చెను. ఆ నారదుడు జటలచేత ప్రకాశింపుచు బంగారు మయమైన కరకమును పట్టుకొని యుండెను. మరియు మహ

మయమైన కమండలమును బట్టుకొని, వీణను ధరించి యుండెను. ఆ నారదుడు కలహమును కలిగింపవలెనని, కోరికతో నుండెను. అక్కడగల మునులను, బలరాముడును నారదున కెదురుగా వెళ్ళి నమస్కారములు చేసిరి. మరియు నారదుని సుఖముగా కూర్చుండబెట్టి చుట్టును తాము కూర్చుండి సేవింపుచుండిరి. అప్పుడు బలరాముడు పాండవ కౌరవులయుద్ధ వృత్తాంతమును నారదమునిని నడిగెను. నారదుడు బలరామునితో నిట్లనెను.

బలరామా! భీష్మ, ద్రోణ, కర్ణ, శల్యులను కౌరవసేనాధిపతులై వరుసగా పాండవులచే చచ్చిరి. ధృతరాష్ట్రుని కొడుకులందరును చచ్చిరి. దుర్యోధను డొకడుమాత్ర మిప్పుడు బ్రతికియున్నాడు. అని చెప్పి పదునెనిమిది దినములనుండి జరిగిన భారతయుద్ధమును నారదుడు సంక్షేపముగా జెప్పెను. కౌరవ పాండవ పక్షములయందుగల రాజులను సైన్యములను చచ్చెనని రెండుపక్షములవారు వృత్తాంతములనుస్పష్టముగా నారదుడు బలరామునితో జెప్పెను. బలరామా! దుర్యోధనుని సైన్యమంతయు చచ్చెను, కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు ముగ్గురును మాత్రము బ్రతికిపోయిరి. దుర్యోధనుడు యుద్ధమందోడి పారిపోయి ద్వైపాయన సరస్సునందు జలస్తంభనము చేసి, దాగియుండెను. అది పాండవులెరిగి తమ పరివారముతో వచ్చి సరస్సును చుట్టుకొనిరి ఆ పాండవులు దుర్యోధనుని దూషణమాటల చేత నొప్పించిరి. ఆ మాటలకు దుర్యోధనుడు కోపించుకొని జలస్తంభనమును విడిచి, సరస్సులోనుండి వెలుపలికి వచ్చెను. అనేకమంది శత్రువులు తనను చుట్టుకొన్నను దుర్యోధనుడు భయపడక ధైర్యముతో నుండెను. దుర్యోధనుని దండితనము నీవు చూచిన మొదల మెచ్చుకొందువు.

బలరామా! దుర్యోధనుడును, భీముడును నీకు ప్రియశిష్యులు. వారిద్దరు తమబల పరాక్రమ ధైర్య శౌర్య సమర్థత్వముల చేత ఒకరొకరు గదాయుద్ధము చేయుటకు ప్రారంభించియున్నారు. వారిగదాయుద్ధమును జూచుటకు నీకిష్టమున్న మొదల శీఘ్రముగా వెళ్లుము అని

నారదమహాముని బలరామునితో చెప్పెను. ఆ మాటలను బలరాముడు విని నారదుని అక్కడుండు మునులను విసర్జించి వారి యనుమతి బొంది పర్వతమును దిగి తన వెంటబడివచ్చు జనులను ద్వారకకు బంపించి తన రథము దగ్గరకు బోయెను. అంతట బలరాముడు సరస్వతీనదినిజూచి, యిట్లనెను. ఓ సరస్వతీనదీ ! సర్వపుణ్యనదులలో నీవు శ్రేష్ఠమవు. నిన్ను సేవించిన వారికి సౌఖ్యసంపదలు కలుగును. దేవేంద్రాది దేవతలందరును నిన్ను సేవింపుచుందురు. నిన్ను ఒకనాడు సేవించినను సంసారబంధము పూర్తిగా నివర్తింపగలదు. అని బలరాముడు సరస్వతీనదిని జూచి చెప్పుచు మాటిమాటికి ఆ నదిని జూచి మిక్కిలి భక్తిచేత శిరస్సునందు చేతులుంచుకొని నమస్కరించెను. ఇట్లు బలరాముడు సరస్వతీనదికి నమస్కరించి, తన రథము మీదనెక్కి అతివేగముగా ద్వైపాయన సరస్సు వద్దకు వచ్చెను. ఓ జనమేజయమహారాజా! అట్లువచ్చిన బలరాముని దుర్యోధనుడును, ధర్మరాజాదులుజూచి, గౌరవించిన విధమును సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పినది యిదివరకు నీకు చెప్పియుంటిని. అక్కడనుండి జరిగిన వృత్తాంతమును యిక చెప్పెదనువినుము. అట్లు బలరాముడు వచ్చిన వృత్తాంతమును ధృతరాష్ట్రుడువిని సంజయునితో యిట్లనెను. సంజయా! ఇదివరకు నాకొడుకగు దుర్యోధనుడొక్కడే గదాయుద్ధముచేయుటకు ప్రయత్నించి శత్రువుల గుంపులోనుండెను. బలరాముడు వచ్చిన పిమ్మట దుర్యోధనునకు బలశౌర్యధైర్యములు అధికములై యుండును గదా! పిమ్మట భీమ దుర్యోధనులకు నేప్రకారముగా గదాయుద్ధము జరిగెనో, చెప్పుము. అని ధృతరాష్ట్రుడడుగగా సంజయుడిట్లనెను.

పాండవ దుర్యోధనులు ద్వైపాయన హ్రదము విడిచి యుద్ధభూమికి పోవుట

ధృతరాష్ట్రమహారాజా! బలరాము డచ్చటకు వచ్చినవెంటనే దుర్యోధనునకు ధైర్యముపోయి, తెలివి కలిగెను. అతని చేతుల

బలముగలవాడై యుండెను. ముఖమునందు కాంతి కలిగెను. ఇట్లు దుర్యోధనుడు బలరాముని జూచి, సంతోషించి ధర్మరాజుతో యిట్లనెను. ధర్మరాజా శమంతకపంచకము పుణ్యభూమి బ్రహ్మదేవుని యొక్క ఉత్తరవేదియని ప్రసిద్ధికెక్కిన పుణ్యభూమి ఆపుణ్యభూమియందు యుద్ధములో చచ్చిన వారికి పుణ్యగతి గలుగుట నిశ్చయమని వింటిమి గనుక మనము యిదివరకు యుద్ధముచేసిన భూమి కురుక్షేత్రములోనిది. ఈ ద్వైపాయన సరస్సునకు సమీపభూమి ఆ కురుక్షేత్రములో చేరినదికాదు. మన మిదివరకు యుద్ధము చేసిన భూమికి వెళ్ళెదము అని దుర్యోధనుడు ధర్మరాజుతో చెప్పెను. ఆద్వైపాయన సరస్సుయొక్క చుట్టుప్రక్కల భూమి కురుక్షేత్రములోనిది కాదని ధర్మరాజు యెరింగియున్నాడని, కాన ఆ దుర్యోధనుని మాటకు ధర్మరాజు సమ్మతించి, యుద్ధభూమివైపు వెళ్ళుచుండెను. దుర్యోధనుడు తన భుజముమీద గదాయుధము నుంచుకొని మదపుటేనుగువలె ధర్మరాజు వెనుకనే వెళ్ళుచుండెను.

దుర్యోధనుడు యుద్ధమందు స్తుతింపదగినవాడై వెళ్ళుచుండగా, పాండవబలమందు శంఖములును, భేరీలు మొదలగు వాద్యములును మిక్కిలి మ్రోగుచుండెను. ఇట్లు దుర్యోధనుడు పాండవులచేత చుట్టబడి నడిచి యుద్ధభూమికిపోయి, కోపరోషములచేత ప్రకాశించుచు, నిలిచియుండెను. సకలజనులును దుర్యోధనుని చుట్టును నిలిచియుండిరి. దుర్యోధనుడు తన గదాయుధముచేతను, తానుతొడిగిన బంగరు కవచముచేతను ప్రకాశించుచుండెను. భీముడును, అప్రకారమే ప్రకాశించుచు, బంగారు కొండయొక్క శిఖరమువలె తోచుచుండెను. ఆ సమయమున దుర్యోధనుడు అధికమైన బలశౌర్యములచేత ప్రకాశించుచు, ధర్మరాజుతో యిట్లనెను

ధర్మరాజా! నేనును భీముడును చేయు గదాయుద్ధమును చూడవలెనని వేడుకచేత యీజనులందరును మాచుట్టును నిలిచియున్నారు. అంతకంతకు మీరు సందడి చేయుదురేమో, తెలియదు. అందరును

కూర్చుండి నిశ్చలముగా చూచుచుండిరి. అని దుర్యోధనుడు ధర్మరాజుతో చెప్పి అక్కడున్న రాజులందరిని చూచెను. ధర్మరాజు పాంచాలాదులనందరిని కూర్చుండుటకు వ్యవస్థచేసెను. ధర్మరాజు అందరిని కూర్చుండుటకు వ్యవస్థచేసి, కృష్ణ బలరాముల దగ్గర నుండుకొని తాను కూర్చుండెను. ఆ రాజులగుంపునందు బలరాముడు కూర్చుండి తన తెల్లని దేహకాంతిచేత నక్షత్రముల నడుమ నుండు పరిపూర్ణచంద్రునివలె ప్రకాశించుచుండెను.

ధృతరాష్ట్రమహారాజా! భీమదుర్యోధనులిద్దరును కోపములచేత ధరియింపరాని కోపముఖులు గలవారై రెండు కాలసర్పములవలె తోచుచుండిరి. వారిద్దరును మదముచేత విజృంభించిన రెండు మదపుటేనుగులవలె తోచుచుండిరి. వారిద్దరును శిఖరములవంటి రెండు గొప్ప గదాయుధములచేత ప్రకాశించుచు పర్వతములవలె నుండిరి. ఆ భీమదుర్యోధనులిద్దరును యిద్దరు విష్ణుదేవులవలెను యిద్దరు వరుణదేవులవలెను, యిద్దరు కుబేరులవలెను, యిద్దరు రఘురాములవలెను ప్రకాశించుచుండిరి భీమదుర్యోధనులిద్దరును, తమతమ గాత్రకాంతులచేత ప్రకాశించుచు రెండు సముద్రములవలెనుండిరి. ఈ ప్రకారము వారిద్దరును ఒకరినొకరు చురచుర చూచుచు, ఒకరొకరి హృదయములు దూల్లుపడెడి క్రూరసంభాషణములను చేయుచు అవష్టంభనముచేత విజృంభించి ప్రకాశించుచు నిలిచియుండిరి. అని సంజయుడు చెప్పగా, ధృతరాష్ట్రుడు యిట్లనెను.

సంజయా! అదివరకు నాకొడుకగు దుర్యోధనుని పదునొకండు అక్షౌహిణుల సైన్యము కొలుచుచుండెను సకల రాజులును దుర్యోధనుని ఆజ్ఞప్రకారము ప్రవర్తించుచుండిరి. అయ్యో! అటువంటి దుర్యోధనుడు నేడొక్కడే పాదచారియై శత్రువుల నడుమ నిలిచియుండెను కదా! అయ్యో! దుర్యోధనుడు మహైశ్వర్యసంపన్నుడై రాజరాజను పేరును పొంది కౌరవరాజను గౌరవము పొందెను.

అయ్యో! అట్టి దుర్యోధనుడు యేకాకియై గదనుతీసుకొని తెంపుచేసి యుద్ధము చేయుటకు సిద్ధమాయెను. ఇక నేనేమి యని చెప్పను! సకల వింతలను చేయుటకు ఆ దైవము నేర్చునేగాని మరియొకని వశము గానేరదు. అని ధృతరాష్ట్రుడు సంజయునితో చెప్పి దుఃఖించి ఊరకుండెను. అట్లు ధృతరాష్ట్రునకు సంజయు డిట్లనెను.

ధృతరాష్ట్ర మహారాజా! నీపుత్రుడు దుర్యోధనుడు యుద్ధ మందమితోత్సాహము కలవాడై సంతోషముచేత ఉప్పొంగిన అవయవములు కలిగి గొప్ప కంఠధ్వనిచేత యుద్ధమునకు రమ్మని భీముని పిలిచెను. అప్పుడు భూమండల మంతయు వడకెను. పర్వము లేకనే రాహువు సూర్యుని పట్టుకొనెను. పర్వతములు కదలెను. సర్వదిక్కులయందును మునలినక్కలు అరచెను. నల్లని ఆకాశము నుండి రాళ్ళ వర్షము కురిసెను. పిడుగులు మొదలగు ఉత్పాతము లప్పుడు కలిగెను ఆ ఉత్పాతముల నన్నిటిని భీముడు తెలుసుకొని ధర్మరాజునకు దుర్యోధనుని చూచి యిట్లనెను.

అన్నా! ధర్మరాజా! యిక్కడుండు వారందరును చూచి నన్ను పొగడునట్లు నేను అనాయాసముగా ఈ దుర్యోధనుని గెలువగలను. నేను యీ దుర్యోధనునితో పోరాడి వీనిని పడగొట్టి వీనితొడలు పాడి చేసి చంపివేసెదను. నాగదయొక్క ప్రభావమును చూడుము. ఈ దుర్మార్గుడైన దుర్యోధనుని అవలీలగా చంపెదను. ఈ దుర్యోధనుని ఆయుస్సు అంతమయ్యెనని తెలిసికొనుము. వీడు కులనాశకుడు. ఈ దుర్యోధనునిమీదకి యిప్పుడు నేను వెళ్ళి మరల ప్రాణములతో యీ దుర్యోధనుని హస్తినాపురమునకు పోనివ్వను. ఇక ధృతరాష్ట్రుడు దుఃఖములచేత కుందవలయును. ఇక యిక్కడనుంచి దుర్యోధనుడు బ్రతికి పోజాలడు. వీడు ఇదివరకు మనలను పెట్టిన కష్టముల నన్నిటిని యిప్పుడు వీనిచేత కక్కించెదను. నీ మనస్సునకు సంతోషము కలిగించెదను. అని భీముడు ధర్మరాజుతో చెప్పి దుర్యోధనునకు యెదురుగా వెళ్ళి యిట్లనెను.

దుర్యోధనా! ఇప్పుడు నిన్ను చంపి పడగొట్టుటకు సిద్ధముగా వచ్చి యున్నాను. ఇప్పుడు నిన్ను పడగొట్టెదను. నీవు యిదివరకు మమ్ములను పెట్టిన కష్టములను అందరును జ్ఞాపకము తెచ్చుకొనిమమ్ము పొగడునట్లుగా చేసెదను. నిన్ను జంపుటకు నేను సిద్ధముగా వచ్చి యున్నాను. ఇక నీవు నా చేత చచ్చిపడుదువేగాని, మరియొక్కడికి పోజాలవు. అని భీముడు దుర్యోధనునితో చెప్పెను. ఆ మాటలను దుర్యోధనుడు వినిభీమునితో యిట్లనెను. భీమా! యుద్ధముచేయుటకు వచ్చి యుద్ధము చేయజాలక కాలము జరుపుచు యిట్లు విశేషముగా వాగుచున్నావు. ఇట్లు వాగుటవలన ప్రయోజనము లేదు. నీవు మాటల వలన నన్ను భయపెట్టదలచితివో తెలియుదు, దుర్యోధనుడు మాటల లకు భయపడువాడు కాడు. దుర్యోధనుడు మహాపరాక్రమశాలి భుజ బలశాలి ఇదిగో యిప్పుడే నిన్ను అవలీలగా చంపివేసెదను. కనుక యిక మాటలను చాలించి ధైర్యము గలవాడవై యుద్ధముచేయుము.

భీమా! నాకు సైన్యము లేదని నన్ను బలహీనునిగా తలంపకుము. నాగదాయుధము యమధర్మరాజుయొక్క దండాయుధముతో సమాన మైన దగును. ఈగదాయుధముచేత నీదేహమును యేప్రకారముగా తీనదశకు తెచ్చెదనో చూచుచుండుము. ఇప్పుడునిన్ను చంపి మీవారి కిని చూచువారికిని హాహాకారధ్వనులుకలుగునట్లుచేసెదను. అర్జునుడై నను తన ధనస్సును కాకగ గదాయుధమును తీసికొని నామీదకు వచ్చినను అర్జునుని నేనుగదాయుధమందు గెలువగలను. అర్జునుని కంటె నేను అధికముగా గదాయుద్ధమును నభ్యసించి యున్నాను. గదాయుద్ధమందు రుద్రునికంటె నాభుజబల మధికము. నేను గదా యుద్ధమును చేయుటకు పూనివచ్చినపుడు నీవు యెక్కడికిపోయి దాగి యుండజాలవు. ఎప్పుడప్పుడు కుంతీకుమారుడును బలవంతుడును అగు భీమునితో నేనుగదాయుద్ధము చేయుదునోయనికోరి గదాయుద్ధమును

మనస్సున దుఃఖించుచుండెను. ఇప్పుడు నీతో ఆ గదాయుద్ధము దైవము ఏర్పరచెను. నేను కృతార్థుడనైతిని. గనుక యిక నీవు నా పైపునకు చక్కగా రమ్ము. అని దుర్యోధనుడు భీమునితో చెప్పెను. ఆ దుర్యోధనుని మాటలమీద ధైర్యశౌర్యములకు అందరును మెచ్చుకొని దుర్యోధనుని స్తుతించిరి. ఇట్లు శత్రువీరులచేత దుర్యోధనుడు స్తుతింపబడి సంతోషించెను. ఆ శత్రువీరుల స్తోత్రపుమాటలను దుర్యోధనుడు వినుచు వీరగర్వముచే ప్రకాశించుచుండెను. భీముడు భయంకరమైన తన గదాయుధమును త్రిప్పుచు దుర్యోధనునిమీదకు నడిచెను. భీముడు దుర్యోధనుని మీదకు నడిచినప్పుడు ఏనుగువలె ఘీంకరించుచుండెను. గుర్రమువలె సకిలించుచుండెను. తనమీదకు వచ్చు భీముని జూచి దుర్యోధనుడు విజృంభించుచు గదాయుద్ధమునకుగల ఉల్లాసమును ప్రకాశింపజేయుచు భీమునకు ఎదురుగా వెళ్ళెను.

భీమ దుర్యోధనుల గదా యుద్ధము

ధృతరాష్ట్ర మహారాజా! భీమదుర్యోధనులిద్దరును మొట్టమొదట గదాయుద్ధము చేయుటకు ప్రారంభించినప్పుడు వారి రెండు గదలును భయంకరముగా కొట్టుకొనుచుండగా నిప్పుమంటలు కలిగి, ఆమంటలు ఆకాశమందు వ్యాపించుచుండెను. వారిద్దరి పాదములను భూమిమీదను ఘోరముగా తన్నుటచేత భూభాగము అదరుచుండెను. వారిద్దరికిగల క్రోధముచేత, వారి నేత్రములనుండి ఎఱ్ఱని కాంతులు బయట వ్యాపించుచుండెను. వారిద్దరు ఒకరినొకరు భయంకరముగా బెదిరింపు మాటలాడుచుండగా ఆ మాటలధ్వనులచేత పర్వతగుహలయందు ప్రతిధ్వనికలుగుచుండెను. ఈ కార్యములను దేవతలనేత్రములుచూడజాలక మిడిగుడ్లు పడినట్లుండెను. వారి ఆటోపములను భూమినిభరించు ఆదిశేషుడును, తాబేలును, సంకటపడుచుండిరి. సూర్యుడు ప్రకాశములేని కిరణము కలిగియుండెను. దిగ్గజములు బెదరెను. భీమదుర్యోధనులిద్దరును గదాయుద్ధమునకు మొట్టమొదట కాలినపుడు యీరీతిగా

లోక భయంకరముగా నుండెను. ఇట్లు భీమ, దుర్యోధను లిద్దరును గదాయుద్ధము చేయుటకు ప్రారంభించి గుండ్రముగా సంచరింపుచు మరియనేక ప్రకారములుగా తిరుగుచుండిరి.

ఆ తిరుగుటవలన భూమికి క్రొత్త సౌందర్యము కలిగినట్లుండెను. వారిద్దరును అనేక ప్రకారములుగా విచిత్ర గతులను గదలను త్రిప్పుటచేత ఆకాశమునకు క్రొత్త సౌందర్యము కలిగినట్లుండెను. భీమ, దుర్యోధనులు తమ బల శక్తుల చేతను, నైపుణ్యము చేతను, గర్వముల చేతను. గదాయుద్ధము చేయుచు చూచువారికి ఆశ్చర్యమును కలిగించుచుండిరి. అట్లు గదాయుద్ధము చేయుచుండగా వారిద్దరి భుజములును, నేర్పరితనమును అధికములగుచుండెను. అట్లధికము లగుటచూచి బాగి నంపినను మెచ్చుకొనుచుండిరి. వారిలో ఒకరి కంటె యొకరికి వీరము సమధికముగా నుండగా ఆ వీరత్వమును వారి నొకరి నొకరు లక్ష్యపెట్టుటలేదు. ఇట్లు దుర్యోధన భీములిద్దరును జంభాసుర దేవేంద్రునివలె భయంకరముగా యుద్ధము చేయుచుండిరి. అనేకవిధములగు గదల దెబ్బలచేత వారి కవచములు, నీసకములు, ఖండములుగాను, తుండెములుగాను, నుగ్గునుగ్గుగాను, పొడిపొడిగాను, అగుచుండెను. అప్పుడు దుర్యోధన భీము లిద్దరును గదలను త్రిప్పి, ఒక్కపెట్టుగా వేయునట్లు ప్రేక్షకులకు చూపించుచు వేరొక తట్టున వైచుచుండిరి. ఆ గదదెబ్బలు తమ దేహములకు తగులకుండునట్లు దేహములనువంచి, దెబ్బలను తప్పించుకొనుచుండిరి. వెంటనే వడిగా వేయు గదదెబ్బలను తప్పించుకొనుచు యుద్ధవేగమును విడువక ఒకరినొకరు నొప్పించుకొనుచుండిరి. మాత్సర్యములచేత ఒకరొకరు గదలను పడగొట్టుచు చెదరగొట్టుచుండిరి.

భీముడు తన పరాక్రమము అధికముగా నున్నప్పుడు దుర్యోధనుని ఎగతాళి చేయుచుండెను. దుర్యోధనుని పరాక్రమము అధికమైనప్పుడు దుర్యోధనుడు భీముని ఎగతాళి చేయుచుండెను. ఆ భీమ దుర్యోధనులు తమ గురుశిక్షా విశేషముల వలన మిక్కిలి విచిత్రము గదాయుద్ధము చేయుచుండిరి. వారిద్దరును గతుల గత

చుట్టి వచ్చినట్లుగా వెంట వెంటనే గదలను వేయుచుండిరి. తమ పరాక్రమములచేత దాటి మరికొంతదట్టుకు దూకుచుండిరి. ఒకరి నొకరు మాటిమాటికి ఎదిరించి తాకుచుండిరి. మరల వెనుకకు బోవుచుండిరి. పాదములచేతను, భుజములచేతను కటిమధ్య ప్రదేశములచేతను, వక్షస్థలములచేతను, ఆయా స్థలములను కనిపెట్టి గదలను విడుచుచుండిరి వేగముగాను విచిత్రముగాను, అనేకరీతులుగా గదలను వేయుచు, దెబ్బలను తప్పించుకొనుచుండిరి. గదదెబ్బలు తమ దేహమును తాకినప్పుడు, వారిద్దరును అనేకవిధములుగా సంతోషింపుచు ఉత్సాహ, బల, శౌర్యములు గలిగియుండిరి. వారిద్దరికిగల కోపములు వారి మనస్సులందు, సకల అవయవములయందు వ్యాపించి కప్పియుండెను. గదదెబ్బలు తగులుటచేత వారిద్దరి దేహముల యందును రక్తము కారుచుండెను. వారి గదాయుద్ధమును జూచి దేవతలందరును అప్పటప్పటికి క్రొత్తయగు వింతలు కలవారై, ఆశ్చర్యములను బొందుచుండిరి. ఇట్లు బలపరాక్రమ శౌర్య, మాత్సర్య, ఉత్సాహములచేత భీమ దుర్యోధను లిద్దరును, భయంకరమైన గదాయుద్ధమును చేయుచుండిరి.

ధృతరాష్ట్రమహారాజా! అంతట వారిద్దరును అధికమైన వీరాగ్రహావేశ గర్వచిత్తములు కలవారై ఒకరినొకరు గెలువవలెనని, ఘోరయుద్ధముచేసిరి. భయంకరమైన ఆటోపములును, వేగములును అధిక బల శౌర్యములును, వారి దేహములయందు మిక్కిలిగా నుండెను, విజయమందు కోరికలును, తమ్ము రక్షించుకొనుట యందు నేర్పరితనములును, అధికములై యుండెను. వారిద్దరును తమ దేహమును కాపాడుకొనుచు విజయమును కోరుచు పోరినను ప్రాణముల యందపేక్ష లేకుండ నుండిరి. ఒకరొకరి గదదెబ్బలు తగిలినప్పుడు వారిద్దరును ఒకవైపు వృక్ష నిలిచియుండి తమ ఎడమచేతులచేత మరల గదాయుద్ధము చేయుచుండిరి. అందరికిని ఈ విషయము గొప్ప యాశ్చర్యము కలిగించుచుండెను.

ఇట్లు అధిక ధైర్య శౌర్యోత్సాహములు కలవారై పోరుచుండగా రౌద్రరసము రెండురూపములు పొందినదో యన్నట్లుండెను. వారిద్దరి దేహములయందును, క్రొత్త రక్తము అప్పుడప్పుడు కారుచుండెను. ఆ దేహములయందలి రక్తముచేత వారి దేహములు రక్తములయందు మునిగియున్నట్లుండెను. వారిద్దరును త్రిప్పుగదలు సంధ్యాకాలమునందు గల రెండు ఎర్రని మేఘములవలె నుండెను. దేవతలు ఆశ్చర్యమును బొంది స్తుతించుచు మెచ్చుకొనుచుండగా, భీమ దుర్యోధను లిద్దరును చాలసేపు ఘోరయుద్ధమును జేసిరి. వారిద్దరి యుద్ధమును జూచి ఎవరు గెలుతురో, ఎవరు ఓడిపోవుదురో, నిశ్చయింపలేక దేవతలు అత్యాశ్చర్యము బొందుచుండిరి. భీముడు దుర్యోధనుడు సమానముగా యుద్ధము జేయుచు క్రొత్తగా యుద్ధమునకు వచ్చినట్లు వెంటవెంటనే ఒకరికొకరు ఎదిరించి గదలను త్రిప్పుచు భయంకరముగా మెలగుచుండిరి. వారిద్దరు దేహములును రక్తమయమై పుష్పించిన మోదుగ వృక్షముల జంటవలె ఎఱ్ఱగ ప్రకాశించుచుండెను.

ధృతరాష్ట్ర మహారాజా! ఇట్లు భీమదుర్యోధను లిద్దరును ఒకరికొకరు లోబడక తమ బలపరాక్రమ శౌర్య ధైర్యముల చేత, గదాయుద్ధము జేసిరి. దుర్యోధనుడు కుడిప్రక్కను చుట్టుకొనవచ్చుచుండెను భీముడది యట్లనే ఎడమప్రక్కను చుట్టుకొని తిరిగి వచ్చుచుండెను. దుర్యోధనుడు మిక్కిలి యుక్తికలవాడై తన గదాయుధమును భీముని ప్రక్కయెముకలయందు వేసెను. భీముడు తన గదను దుర్యోధనుని చేతిమీద వేసెను. ఆ దెబ్బకు దుర్యోధనుడు తన చేతియందుగల గదను విడువక పూసికతో త్రిప్పెను. ఆత్రిప్పుట వలన గదయొక్క కాంతులు ఆకాశమందు వ్యాపించెను. దుర్యోధనుడతని సర్వశక్తిచేత తన గదను భీమునియొక్క శిరస్సు మీద వేసెను. ఆ దెబ్బతగిలి భీముడు భయపడక మరియొక కీడు పొందకుండుటకు ఆశ్చర్యమాయెను. భీముడు మిక్కిలి కోపము గల

వాడై తన గదను భయంకరముగా త్రిప్పి తన కరలాఘవముచేత దుర్యోధనుని రొమ్మునందు గొట్టెను ఆ దెబ్బను దుర్యోధనుడు తన నేర్పరితనముచేత తప్పించుకొనెను. భీముడు మిక్కిలి వేగముగా తనగదను మరల తీసుకొను సమయమందు దుర్యోధనుడు తనగద చేత భీముని రొమ్మునగొట్టి, భయంకరముగా నొప్పించెను. ఆదెబ్బలకు భీముడు మూర్ఛిల్లెను. ధర్మరాజాది పాండవులు ధృష్టద్యుమ్నాది పాంచాలురు దిగులుపడిరి వెంటనే భీముడు మూర్ఛ తెలిసికొని బలపరాక్రమములచేత ప్రకాశించుచు దుర్యోధనుని డొక్కయందు గదచేత భయంకరముగా గొట్టెను. ఆదెబ్బకు దుర్యోధనుడు నొచ్చి, ధైర్యమువిడువక మహాధైర్యముగలిగి ఎగసెను. అట్లు ఎగసిన దుర్యోధనుడు తనగదను భీమునిరొమ్ముక్క నొసటికిని, చెవులకును నడిమి ప్రదేశమందు వేసెను. ఆదెబ్బతగిలి భీమునిశిరోభాగము పగిలెను, అందున నొచ్చి భీముడు మూర్ఛిల్లెను, అంతకుముందు సరస్సువద్ద దుర్యోధనునిజూచి, నవ్వినవారందరును అప్పుడు సిగ్గుపడి భయపడిరి. వెంటనే భీముడు మూర్ఛ తెలుసుకొని లేచి తనశిరోభాగమందు రక్తము కారుచుండగా గండస్థలమునందు మదజలము కారు మదపుటేనుగువలె ప్రకాశించుచుండెను. భీముని గద ఏనుగు తొండమువలె తోచుచుండెను. ఆగదాయుధమును భీముడు త్రిప్పి దుర్యోధనునిమీద వేసెను. ఆగద దుర్యోధనునివెండియొక్క ప్రక్క యెముకలయందు తగిలినందున గొప్పవాయువువలన పడిన సాల వృక్షమువలె దుర్యోధనుడు మూర్ఛిల్లి క్రిందపడెను. అందుకు ధర్మ రాజాదులందరును పరమానందమును బొందిరి. ధృతరాష్ట్రమహారాజా! దుర్యోధనుడు శీఘ్రముగామూర్ఛ తెలిసి లేచి యమధర్మరాజునుబోలు ఆకారముగలవాడై విచిత్రముగాతిరుగుచు ఆశ్చర్యమునుగలిగించుచు అనేకములైన గదదెబ్బలచేత భీముని కొట్టుచు విహారించెను. ఆ గద దెబ్బలకు భీముడు మూర్ఛిల్లి క్రిందపడెను. అంతట భీముడు చచ్చెనని దుర్యోధనుడు తలచి సింహనాదమును చేసెను. భీముడు చావక బ్రతికియుండుట దుర్యోధనుడు చేయు యుద్ధపద్ధతులు, ఈరెంటిని దేవ

తలం బుచ్చుకొని దేవగణలు దుర్యోధనునిమీద పుష్పవర్షమును కురిపించిరి. పాండవులకును, ధృష్టద్యుమ్నాది పాంచాలాదులకును మిక్కిలి భయము కలిగెను. భీముడు మూర్ఛ తేలుసుకొని కోపముచేత ఎర్రని నేత్రములు కలవాడై గ్రుడ్లు త్రిప్పుచు వీరావష్టంభముచేత ప్రకాశించుచుండెను. అప్పుడు సాత్యకియు ధృష్టద్యుమ్నుడును, నకులసహదేవులును "మేము మేము" అని చెప్పుచు దుర్యోధనుని యుద్ధమునకు పిలిచిరి. ఆ మాటలను భీముడువిని మీరు ఈ యుద్ధమునకు రావద్దని వారిని వారించెను. అంతట దేవేంద్రుడు నముచిని యెదిరించినట్లు భీముడు దుర్యోధను నెదిరించి బహువిచిత్ర గతులచేత సంచరించుచు గదాయుద్ధము చేయుచుండెను. అట్లు యుద్ధము చేయుచుండు భీమ దుర్యోధనులనుజూచి అర్జునుడు కృష్ణునితో యిట్లనెను.

శ్రీకృష్ణుడు అర్జునునితో భీమ దుర్యోధనుల తారతమ్యములజెప్పుట

మహాత్మా! కృష్ణా! భీమ దుర్యోధనుల గదాయుద్ధమునుజూచితివిగదా, వీరిద్దరిలో ఎవరియందు ఏమేమి విశేషములు తోచుచున్నవో, నీమనస్సునగల యభిప్రాయమును నాకు జెప్పుము. అని అర్జును డడుగగా కృష్ణుడిట్లనెను. అర్జునా! భీమ దుర్యోధనులు లిద్దరికిని గురుశిక్షణ సమానమేయయి యున్నది. వీరిద్దరిలో భీమునకు దేహబలశక్తి దుర్యోధనునికంటె అధికమైయున్నది. దుర్యోధనునకు భీమునికంటె గదాయుద్ధమందు అభ్యాసము, సమర్థత్వము మిక్కిలి అధికమైయున్నవి. దుర్యోధనుడు గదాయుద్ధమును అధికముగా అభ్యసించి యున్నాడు. భీముడు బలశక్తియం దధికుడైనను, ఒంటరిగా దుర్యోధనునితో పోరునప్పుడు దుర్యోధనుని అభ్యాస బలసమర్థత్వము వలన బాధ నొందుచున్నాడు. కనుక ధర్మయుద్ధమందు దుర్యోధనుని గెలుచుట కష్టము. అన్యాయముగా భీముడు దుర్యోధనుని చంపవలయును. అర్జునా! మాయావంతులగు శత్రువులను

మాయగా ప్రకారముల చేతనే చంపవలయును దేవేంద్రుడు వృత్రా
సురుని చంపినవిధానము మనము పెద్దలవలన వింటిమిగదా! అదిగాక
పూర్వము జూదమాడినపుడు దుర్యోధనుని తొడలు విరుగగొట్టెద
నని భీముడు ప్రతిజ్ఞ పట్టియున్నాడు. ఆ విషయము నీవెఱుంగుదువు. గదా
యుద్ధమందు నాభి క్రిందనుండు శరీరభాగము నొప్పించుట ధర్మము
గాదు. ఆ ధర్మము నేవిధముగా విడిచి, అవమాన విధముగా
తొడలు విరుగగొట్టి తన ప్రతిజ్ఞను భీముడు చెల్లించుకొనవలయును.
ఈ యభిప్రాయము మనసునందుంచుకొనక యుద్ధము చేసినయెడల
భీముడు ధర్మరాజునకు హీనస్థితిని కలిగించును. కనుక అర్జునా!
ఇప్పుడు భీముడు తన ప్రతిజ్ఞను మఱువక దానిని నెపముచేసికొని
దుర్యోధనుని తొడలు విరగగొట్టి చంపవలయును. ఈ యుపాయము
వలన తప్ప మరియొక ఉపాయముచేత దుర్యోధనుడు చావడు. ధర్మ
రాజు వలన మనకు భయము కలుగుచున్నది. అది ఎట్లనగా చెప్పె
దను వినుము.

అర్జునా! ఇదివరకు భీష్మద్రోణులు మొదలగు గొప్ప శత్రువు
లనుజంపి విజయకీర్తులను బొందితిని. ఆకీర్తులు సందిగ్ధములగునట్లుగా
ఒకని జయించి రాజ్యమును తీసికొమ్మని ధర్మరాజు దుర్యోధనునితో
చెప్పెను. అట్లు ధర్మరాజు చెప్పి గదాయుద్ధము చేయుమని భీముని
ప్రవేశపెట్టెను. ధర్మరాజు యింతటిదుర్బుద్ధిగలవాడాయెను. తనబంధు
మిత్ర పరివారంబులందరును చావగా రాజ్యమందాశను విడిచి దుర్యో
ధనుడుపోయి సరస్సులో దాగియుండెను. ఆదుర్యోధనుని వెదకి తెచ్చి
బుజ్జగించి ఉపచారములు చేసి ఘోరయుద్ధము చేయుటకు ధర్మరాజు
దుర్యోధనుని పిలిచికొని వచ్చెను. ఇట్లు యుద్ధమునకు పిలిచికొనివచ్చి
ఒక్కని జయించి రాజ్యమును తీసికొమ్మని చెప్పెడివారు యీలోకంబు మరి
యొకరు లేరు. దుర్యోధనుడు మాత్సర్యముచేత భీముని జయించుటకు
తప్పక పదమూడుసంవత్సరములుమిక్కిలి పరిశ్రమ చేసిగదాయుద్ధము
నభ్యసించెను. అట్టి అభ్యాసముచేత దుర్యోధనుడు ఊర్ధ్వముగాను,

అడ్డముగాను మిక్కిలి ఉల్లాసముతోడ ఎగురుచు సంచరించుచు ప్రకా శింపుచున్నాడు. భీముడు బహుకాలము గదాయుద్ధము నభ్యసించ లేదు. కనుక భీముడిప్పుడు ధర్మయుద్ధమును విడిచి మాయావియైన దుర్యోధనుని చంపవలయును. అట్లు చేయకుండినచో కొంతసేపటికి భీముడే చనిపోవును. భీముడు చచ్చిన వెంటనే పాపాత్ముడగు దుర్యోధనుడు రాజగును. వాడు రాజగుటకు తగినట్టి యోగ్యుడు కాడు. అని కృష్ణుడర్జునునితో చెప్పెను. కృష్ణుని మాటలను అర్జునుడు విని తనవైపు భీముడు చూచినప్పుడు తన తొడను తన అరచేతులతో అప్పళించెను. అర్జునుడు తొడలనప్పళించుట భీముడు చూచి అది సంజ్ఞ యని తెలిసికొని మనస్సులో నిట్లని తలంచెను.

అధర్మముగా తొడలు విరుగగొట్టుమని కృష్ణుని అనుజ్ఞ చేత అర్జునుడు సైగ చేసెను. కనుక యిక నేను ధర్మయుద్ధమును చాలించి అధర్మముగా దుర్యోధనుని తొడలు విరుగ గొట్టెదను. ఏ విధముచేత నైనను శత్రువునివలన అవమానమును పొందకుండవలయును. కృష్ణార్జునుల యిష్టప్రకారము జరిగించెదనని భీముడు తనమనస్సులో నిశ్చయించెను. అందువలన భీముడు నానావిధగతులతో పోరుచు దుర్యోధనుని వంచింపుచుండెను. దుర్యోధనుడు విచిత్రముగా తన భుజబలమును జూపుచు భీమునితో భయంకరముగా గదా యుద్ధము చేయుచుండెను. అప్పుడు వారి గదాయుద్ధము మాంసము కొరకు పోరుచుండు గరుడపక్షుల వలె చూపట్టుచుండెను. ఆ సమయమునందు భీముడు మిక్కిలి ఉల్లాసముగలవాడై గదాయుధమును త్రిప్పి దుర్యోధనునిమీద వేసెను. అప్పుడు దుర్యోధనుడు ఎగిరిదాటి ఆదెబ్బను తప్పించుకొనెను. అంతట శీఘ్రముగా భీముడు పరుగెత్తి తన గదను తీసికొనెను. ఆలోపల దుర్యోధనుడు భీమునిమీద తన గదను వేసెను. ఆ దెబ్బకు భీముడు మూర్ఛిల్లెను. భీముడు మూర్ఛిల్లుట దుర్యోధను డెరుగక ఆటలాడువట్లు ఎగిరి గంతులు వేయుచు భీముని

మీదకి పరుగెత్తెను. ఆలోపల భీముడు మార్పు తెలిసికొని దుర్యోధ
నుని మీదికి ఎగిరి గదను వేసెను

దుర్యోధనుని భీముడు గధచే తొడలు విరుగగొట్టుట

ధృతరాష్ట్ర మహారాజా! దుర్యోధనుడప్పుడు పైకెగిరి ఆగద దెబ్బను తప్పించుకొనెను. దుర్యోధనుడట్లు పైకెగిరి అద్భుతముగా తిరుగుచు భీముని మీదకు వచ్చుచు భీముని చంపుటకు ప్రయత్నించెను. భీముడది మంచి సమయమని తలచి అతివేగముగా గదాయుధమును దుర్యోధనుని తొడలమీద విసిరివేసెను. ఆదెబ్బకు వజ్రాయుధముచేత పర్వతశిఖరము విరిగిపడినట్లు దుర్యోధనుడు తొడలు విరిగి క్రిందపడెను. ఆసమయమున ఆకాశమునుండి పెద్దతోకచుక్కలుపడెను. అధికముగా దుమ్ము, మాంసము, రక్తము, ఆకాసములోనుండి వర్షమువలె కురిసెను. ఏనుగులు విశృంఖలములైన ఘీంకారములు చేసెను. గుఱ్ఱములు విపరీతములైన సకిలింపులుంగావించెను. మరియు అనేక ఉత్పాతములు కలిగెను. దుర్యోధనుడట్లు తొడలు విరిగిపడినప్పుడు పాండవులును, పాంచాలురును పరమానందమునొందిరి. ఆసమయమున ఆకాశమంతయు ఒక్కమారుగా మ్రోగునట్లు దేవతలును, గరుడగంధర్వాదులును, ఆగదాయుద్ధ విశేషములను పొగడుకొనుచు తమతమ నివాసములకు వెళ్ళిరి. సింహముచేత పడిన మదపుటేనుగువలె గదదెబ్బ తగిలి దుర్యోధనుడు క్రిందపడియుండెను. అట్టి దుర్యోధనుని దగ్గరకు భీముడుపోయి యిట్లనెను.

ఓరీ! పాపాత్ముడా! దుర్యోధనా! పూర్వము ఏకవస్త్రముతో రజస్వలయైయుండెడి, ద్రౌపదిని సభకు యీడ్పించి తెప్పించితివి. నిండు సభలో ఆద్రౌపదిని అవమానించితివి. ఆపాపఫలము యిప్పుడనుభవింపుము అని భీముడు దుర్యోధనునితో చెప్పుచు తనఎడమ కాలిపాదము చేత దుర్యోధనుని శిరస్సును గట్టిగా త్రొన్నెను. అప్పటికిని కోపము

చల్లారసందున మరల భీముడు దుర్యోధనుని ముఖము చూచి యిట్ల
నెను. ఓరీ! పాపిష్టుడా! దుర్యోధనా మమ్ములను పశువులని చెప్పిన
మీ వారిని అందరిని చంపితిమి రాజధర్మముచేత యిప్పుడు యిక్కడ
మిమ్ములను పశువులని మేము మరల అనుచున్నాము మాయారూప
ములగు సొగటాల శాతులచేత మాయజూదము నాడుట సమర్థత్వ
మగును. ఇది గొప్ప యుద్ధమేగాని ఆ మాయాజూదము కాదని
తెలిసికొనుము అని భీముడు దుర్యోధనునితో చెప్పి బిగ్గరగా పక
పక నవ్వి కృష్ణధర్మరాజు పాంచాలకుమార అర్జున సాత్యకి నకుల
సహదేవులను జూచి యిట్లనెను.

కృష్ణ ధర్మరాజాదులారా! పూర్వము ద్రౌపది రజస్వలయై
ఒంటిచీరతో నున్నప్పుడు ఆ ద్రౌపదిని యీ దుర్యోధనుడు సభకు
యీడ్పించి తెప్పించి అవమానము చేసెను. ఈ దుర్యోధనుడు ఆజ్ఞా
ప్రకారము దుశ్శాసనుడు ఆ ద్రౌపదిని శిఖపట్టుకొని యీడ్చుకొని
వచ్చెను అట్టి పాపాత్ముడగు దుర్యోధనుడు యిప్పుడు తొడలు విరిగి
పడియున్నాడు. కన్నులపండువుగా జూడుడు. ఆ ద్రౌపది చేసిన
గొప్ప తపస్సువలన నీశుభ మిప్పుడు లభించెను. అని భీముడు చెప్పగా
కృష్ణార్జునాదులందరును పరమసంతోషము నుపొందిరి. భీముడుమిక్కిలి
సంతోషము గలవాడై నాట్యముచేయువిధముగా గంతులు వేసెను.
భీముడు సంతోషముచేత దింకులు త్రొక్కుచు అక్కడుండు వారం
దరును వినునట్లుగా యిట్లనెను.

జనులారా! పూర్వము ధృతరాష్ట్రుని కుమారులగు యీ
దుర్యోధనాదులు అందరును మాకు మగతనము లేదని నిందించిరి. అట్టి
ధృతరాష్ట్రుని కొడుకులందరిని యిప్పుడు యుద్ధమందు జయించితిమి వారి
బంధువులను, మిత్రులను సైన్యము నిశ్శేషముగా కష్టపడి చంపి
తిమి. ఇంకవలన మాకు స్వర్గ నరకములలో యేదికలిగినను సమ
త్వమే యగును అని భీముడు జనులందరు వినుచుండగా చెప్పి గదను

తీసికొని ఆ గదచేత దుర్యోధనుని మోకను అదిమిపట్టి మరల కాలి పాదముచేత దుర్యోధనుని శిరస్సును తన్నెను. మునుపు తన్నినందులకే ధర్మరాజు పరితాపము గలవాడై యుండగా రెండవసారి తన్నుటకు ధర్మరాజు సహింపక భీమునితో యిట్లనెను.

భీమా! నీపాదముచేత దుర్యోధనుని శిరస్సు తన్నవద్దు. ఇట్లు తన్నుట అధర్మము, అధర్మము చేయుటకు సమ్మతింపరాదు. దుర్యోధనుడు రాజరాజు అను పేరుచేత ప్రసిద్ధిపొందెను ఇతని తమ్ములను, బంధువులను, సైన్యమును చచ్చినను గౌరవముగా యుద్ధము చేసెను దుర్యోధనుడు పడియుండెను. అటువంటి దుర్యోధనుని తన్నుటలు వంచనమగును. ఈతుల్యపనిచేత జనులు మెచ్చరు. ఇంతవరకు ధర్మపరుడవని లోకమందు ప్రసిద్ధి పొందితివి. ఇప్పుడు యీ దుష్కార్యమును చేయరాదు. ఇందువలన నీకు గలుగు ప్రయోజనము లేదు. ఈ చెడు గర్వమువలన ప్రయోజనము లేదు. అని ధర్మరాజు భీముని దూషించి దుర్యోధనునిజూచి కన్నీరు కార్చుచు దుర్యోధనునితో యిట్లనెను.

దుర్యోధనా! దైవము ప్రతికూలమైనందున నీకును మాకును విరోధము కలిగెను. నీవు మాకు ద్రోహము చేయవలెనని తలచితివి. మేము నిన్ను ద్రోహముచేయవలెనని తలచితిమి, అట్లు తలచుటవలన యింత యుద్ధము జరిగెను. నీ యధర్మమువలన నీ మదలోభ క్రోధముల వలనను నీకు యింతకష్టము కలిగెను. నీవలన నాకును బంధు జనహాని కలిగెను ధృతరాష్ట్రుని కోడండ్రందరును విధవత్వముచేత అధికముగా దుఃఖించుచు నన్ను దూషింతురు. అని ధర్మరాజు అనేక విధములైన మాటలను దుర్యోధనునితో చెప్పుచు తల్లడిల్లుచుండెను. అని సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పగా ధృతరాష్ట్రుడు సంజయుని జూచి యిట్లనెను.

సంజయా! బలరాముడు గదాయుద్ధ ధర్మమును సమగ్రముగా యెరిగినవాడు ఆబలరాముడు చూచుచుండగా భీముడు అధర్మముగా గదచేత దుర్యోధనుని తొడలు విరగగొట్టెనని చెప్పితివి, అప్పుడు బల

రాముడు చూచి యేమనెనో చెప్పుము అనగా తన గురువగు కృష్ణ సాత్యకులను, తన మరదులగు ధర్మరాజాదులను చూచి బలరాముడు ముఖమాటముచేత భీముని దూషింపను జనమా తెలియలేదు. అని ధృతరాష్ట్రుడడుగగా సంజయుడిట్లనెను. ధృతరాష్ట్ర మహారాజా! అప్పుడు బలరాముడు మిక్కిలి కోపముకలవాడై ఎఱ్ఱని ముఖముచేత ప్రకాశించుచు లేచి నిలిచి యుండి చేతులెత్తి అక్కడుండు రాజులతో నిట్లనెను. రాజులారా! భీముని బలపరాక్రమములను స్పష్టముగా జూచితిరిగదా! భీమునివంటి అధర్మపరుని జనసమూహములయందెక్కడను జూడలేదుగదా! యుద్ధమందు నాభిక్రింది శరీరభాగమును నొప్పించుటకు ధర్మము కాదని గదాయుద్ధ శాస్త్రమునందు చెప్పబడియున్నది. భీముడు తన యిష్టప్రకారము లెక్కచేసి దుర్యోధనుని తొడలు విరుగగొట్టెను. అని బలరాముడు రాజులతో చెప్పుచుండగా వాని మనస్సునందు కోపాగ్ని అధికముగా నుండెను. అంతట బలరాముడు తన రథముమీదనుంచు నాగేటి ఆయుధమును భుజమునందుంచుకొనెను. అంతట బలరాముడు భీమునిమీదకు సింహమువలె పోవుచుండెను. అతని వేగమునకు భూమంతయు అదరిపోయెను.

శ్రీకృష్ణుడు బలరామునకు కోపోపశమనము చేయుట

భీముడు తన సహోదరుల బలమును, తన బలమును, ఏకరూపముగా నమ్మి, ఎప్పటివలె తన మనోబలముచేత చలింపకుండెను. ఆ సమయమున అతివేగముగా కృష్ణుడు బలరామునకడ్డుపడి తన గొప్ప విశాలమైన చేతులచేత బలరాముని పట్టుకొనెను. కృష్ణుడు ఆ బలరాముని పట్టుకొని కైలాసపర్వతమును ఆనుకొని యుండు అంజనపర్వతమువలె ప్రకాశింపుచుండెను. కృష్ణుడు గొప్ప కంఠధ్వనితో బలరామునకిట్లనెను. అన్నా బలరామా! తాను వృద్ధిపొందవలయును. తన మిత్రులు అభివృద్ధి పొందవలయును. తన మిత్రులకు మిత్రులగువారు

అభివృద్ధిగలిగి యుండవలయును. తన శత్రువులు నశింపవలయును. శత్రువులకు మిత్రులగువారు నశింపవలయును. శత్రువులయొక్క మిత్రులకు మిత్రులగువారు నశింపవలయును. ఈ చెప్పబడిన ఆరు విధములును ఉన్నయెడల తనకు అత్యంతశుభములు కలుగును. ఈ విషయములు ఆరును విపరీతముగా నుండుటతగదు, కనుక మిత్రులకు కీడు కలిగినప్పుడు స్నేహితుడగువాడు తనకేర్పడినదిగనముచేత ఆ కీడును తొలగొట్టవలయును మహాత్మా! బలరామా! పాండవులు సత్యపరాక్రమవంతులు. ఆ పాండవులు మనకు సగమిత్రులు విశేషించి మన మేనత్తయగు కుంతీదేవి కుమారులు నీతివంతులు. అట్టి పాండవులు దుర్యోధనాదులచేత మిక్కిలి అవమానింప బడిరి.

కనుక ఈ పాండవులకు అవశ్యముగా నీవు అభివృద్ధి కలిగింపవలయును. రాజులగువారు తమ ప్రతిజ్ఞలను చెల్లించుట పరమధర్మమైయున్నది. ఆ విషయమును నీవు మనస్సునందు యోచింపుము. దుర్యోధనుని తొడలను గదచేత విరుగగొట్టెదనని పూర్వము భీముడు సభయందు ప్రతిజ్ఞ చేసియున్నాడు. అదియుగాక భీముని గదచేత దుర్యోధనుని తొడలు విరుగునట్లుగా మైత్రేయమహాముని దుర్యోధనుని శపించి యున్నాడు. ఆశాపమువలన భీముని గదచేత దుర్యోధనుని తొడలు విరుగవలసియుండెను. ఇప్పుడా ప్రకారముగానే జరిగెను. ఇందువలన దోషము లేదు నీవు కోపము విడుము. పాండవుల కభివృద్ధి మనకు సమృద్ధిని కలుగ చేయును. అని కృష్ణుడు చెప్పగా బలరాముడిట్లనెను. కృష్ణా! పురుషుడగువాడు ధర్మార్థ కామములను వాటివాటికి నాశము కాకుండునట్లుగా నిలుపవలయును అట్లు చేయక ధర్మమును విడిచిచి అధర్మముగా అర్థకామములను పొందగోరువాడు, నిందకుపాత్రుడగును. మరియు, మైత్రేయునియొక్క శాపమున్నదనియు, భీముడు ప్రతిజ్ఞ చేసి యున్నాడనియు చెప్పితివి. ఆ రెండును కలిగియున్నను ధర్మమార్గమును విడువక ఆ ప్రతిజ్ఞను చెల్లించుకొనవలయును. భీము

కొనవలయును భీముడట్లుగాక గదాయుద్ధసంగ అధర్మముగా తొడలు విరుగగొట్టెను. ఇది దోషముగుడ బలరాముడు కృష్ణునితో చెప్పగా ఆమాటలను కృష్ణుడు, విని బలరామునితో నిట్లనెను.

మహాత్మా! బలరామా! యోగ్యముగను నీవు ధర్మాత్ముడ వనియు, శాంతచిత్తుడవనియు, రోషములేనివాడ వనియు, సర్వజనులందరును నిన్ను స్తుతించుచుందురు. క్రోధమును పోగొట్టుకొనుము. భీముడు తన ప్రతిజ్ఞను చెల్లించుటకు గదచేత దుర్యోధనుని తొడలు విరుగగొట్టెను. ఇది ధర్మమేగాని యధర్మము కాదు. నిలిచి యుద్ధము చేయునప్పుడు, పరుగుచున్నప్పుడును, తొడలు విరుగగొట్ట లేదు. దుర్యోధనుడు పైకెగసి, భీమునిపైకి దూకుచున్న సమయమందు తనను రక్షించుటకొరకు, ప్రతిజ్ఞ చెల్లించుటకొరకును తొడలు విరుగగొట్టెను. భీమునకు ప్రాణాపాయ సమయమందు దుర్యోధనుని తొడలను కొట్టుటకు సమయమై యుండగా, యీ తొడలను కొట్టరాదని విడువరాదు. అట్లు విడిచిన మొదల దుర్యోధనుని చేత భీముడే చచ్చును. గదచేత దుర్యోధనుని తొడలు విరుగగొట్టెదనని తన ప్రతిజ్ఞను పదమూడు సంవత్సరములనుండి భీముడు దాచి, కని పెట్టియున్నాడు. ఆ ప్రతిజ్ఞను యీ దుర్యోధనుడు గలవక భీముని మీదికి యెగిరివచ్చెను అట్లు మరచి దుర్యోధనుడు ప్రవర్తించినందున చెడిపోయెను. అందువలననే మీకు

కలియుగము ప్రవేశించుటకు సమీపించియున్నది. ఇట్టి కార్యములు ధర్మములై చెల్లగలవు. దుర్యోధనుడు పుట్టినది మొదలుకొని కపటముచేత ధర్మాత్ములైన పాండవులకు అపకారము చేయుచున్నాడు గనుక యీ దుర్యోధనుని కపట ప్రకారము చేత చంపుటవలన అధర్మ దోషము కలుగ జాలదు. అభిమన్యుడు పాండవ యాదవ వంశములను అభివృద్ధి చేయువాడగును. అభిమన్యుని యీ దుర్యోధనుడు అధర్మముగా వధించి అనేక రథికులచేత చంపించెను. అది యంతయు మనము మరచియే యున్నాము. అని కృష్ణుడు బలరాము

నితో చెప్పెను. ఆ మాటలను బలరాముడు విని గొప్ప ముఖముగల వాడై కృష్ణునితో యిట్లనెను. కృష్ణా! ఇటువంటి కత్రితజయమును పొందిన భీముడు పొగడబడడుగాక! యుద్ధధర్మమును తప్పక యుద్ధము చేసిన ధర్మాత్ముడైన దుర్యోధనుడు అక్షయలోకమును పొందును. అని బలరాముడు కృష్ణునితో చెప్పుచు తన రథముమీద యెక్కి ద్వారకాపట్టణమునకు వెళ్ళెను. ఆ బలరాముని పోవుటగని పాండవులును పాంచాలురును సాత్యకి మొదలగు యాదవులును చిన్నబోయిరి. పిమ్మట కృష్ణుడు ధర్మరాజును చూడగా ధర్మరాజు దీనముఖముగల వాడై దుఃఖమైన మనస్సు గలిగి వూరకుండెను. అట్టి ధర్మరాజుతో కృష్ణుడిట్లనెను.

ధర్మరాజా! దుర్యోధనుడు బంధువులను నశింపజేయువాడు. పాపాత్ముడగును, ఇట్టిదుర్యోధనుని భీముడు యుద్ధమందు పడగొట్టి శిరస్సును తన్నెను. ఇట్లు చేయుట అధర్మముగాదు, గనుక నీవుచింతింప వలసిన పని లేదు. ఎడమ పాదముచేత దుర్యోధనుని శిరస్సునుతన్నెద ననెడి ప్రతిజ్ఞ భీమునకు గలిగియున్నది. అని కృష్ణుడు ధర్మరాజుతో చెప్పగా ధర్మరాజు ఆ కృష్ణునితో యిట్లనెను. కృష్ణా! కురువంశము నశించినందుకు నామనస్సు దహింపబడుచున్నది. అదియట్లుండగా భీముడు యీదుర్యోధన మహారాజును కాలిచేత తన్ని యీప్రకారముగా అవమాన పరచెను. ఇందుకు నామనస్సు దుఃఖపడుచుండును యీదుర్యోధనుడు యిదివరకు మమ్ములను కనిపెట్టి మిక్కిలిఅవమానించెను. అవి యన్నియు భీముడు తన మనస్సునందుంచుకొని అన్యాయముగా దుర్యోధనుని శిరస్సును తన్ని అవమానించెను. అందుకు మనము యికనేమి చేయవచ్చును! ఇక పుణ్యపాపములనువిచారించుట వలన ప్రయోజనము లేదు. అని ధర్మరాజు కృష్ణునితో చెప్పెను. కృష్ణుడు ధర్మరాజుతో యిట్లనెను. ధర్మరాజా! నీవు చెప్పినట్లుయిక పుణ్యపాపములను విచారించుటవలన ప్రయోజనము లేదు. నేనుయీ కార్యమును యింత దూరము కొనియాడవలసినపని లేదు, అనికృష్ణుడు

ధర్మరాజుతో చెప్పి భీముని యందుగల పక్షపాతముచేత ధర్మరాజు
యొక్క చింతను బాపి వచ్చెను. అర్జునుడు మిక్కిలి సంతోషము లేని
చిత్తముగలవాడై ఏదియు మాటలను చెప్పక ఊరకుండెను.
అప్పుడు భీముడు అధికమైన సంతోషము గలవాడై రెండు చేతులను
జోడించి శిరస్సున నుంచుకొని నమస్కరించుచు వికసించిన నేత్ర
ములచేత ధర్మరాజు దగ్గరకుబోయి యిట్లనెను.

అన్నా! ధర్మరాజా! మనలను అవమానించిన కులద్రోహి
యగు దుర్యోధనుడు యుద్ధమందు పడెను. మఱియును, దుర్యోధనుని
కును వైరమును పెంచి పాపకార్యములను చేసిన దుశ్శాసన
కర్ణ శకునులు ముగ్గురును ఇదివరకే యుద్ధమందు చచ్చిరి. ఇక నీవే
ప్రభుడవు. సకలరాజ్యమును అనుభవింపుము అని భీముడు చెప్పగా
ఆమాటలను ధర్మరాజు విని భీమునితో యిట్లనెను భీమా! కృష్ణుని
కృపాకటాక్షము నీయందున్నందున దుర్యోధనుని పడగొట్టితివి. నీ
ప్రతిజ్ఞను చెల్లించుకొని పగతీర్చుకొంటివి నీకు దైవబల భుజబలములు
యింత అధికమై యుండెనుగదా! అని ధర్మరాజు భీముని గౌరవించెను.
అని సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పగా ధృతరాష్ట్రుడు సంజయు
నితో యిట్లనెను.

సంజయా! ఆ ప్రకారము దుర్యోధనుడు పడియుండగా పాండ
వులును, పాంచాలురును, ఏమి చేసిరో చెప్పుము. అని ధృతరాష్ట్రు
డడుగగా సంజయు డిట్లనెను ధృతరాష్ట్రమహారాజా! నీకు నేనేమని
చెప్పుదును! పాండవులును, పాంచాలురును, పాండవ పక్షపు రాజు
లును! కృష్ణునితో గూడుకొని సంతోషముచేత పొంగుచుండిరి.
వారిలో కొందరు గుడ్డలు విసరుచు విదిలించుచుండిరి. మరికొందరు
శంఖములను పూరించుచుండిరి. కొందరు భేరీలు మొదలగు వాద్య
ములు మ్రోయించుచుండిరి. మరికొందరు పెద్దగా సింహనాదములు
చేయుచుండిరి. ఇట్లందరును పరమసంతోషముచేత అనేకవిధములైన
ఉత్సాహ కార్యములను చేయుచుండిరి. ఇట్లు చేయుటవలన భూమికి

భారముగా తోచెను. ఈ ప్రకారము వారందరును చెలరేగి భీమునికి యిరుప్రక్కలు జేరి యిట్లనిరి.

భీమా! దుర్యోధనుడు గదాయుద్ధమందు అధిక సమర్థుడు. అధిక బలపరాక్రమవంతుడు. మహాబలి, పైకెగసి, భయంకరముగా నీ మీదికి వచ్చెను. నీవు వంచించి దుర్యోధనుని పెద్దవైన తొడలు విరుగగొట్టి పడగొట్టితివి. అందుకు మాకెంతో సంతోషానందము కలిగెను. ఆ గదచేత మా దేహములు పులకాంకురములు గలవయ్యెను. పరులకు సాధ్యముగాని వృత్రాసురుని దేవేంద్రుడు చంపినట్లను మహాశూరుడగు దుర్యోధనుని పడగొట్టితివి. వృత్రాసురుని చంపినప్పుడు దేవేంద్రుని బొగడినట్లు మేము నిన్ను బొగడుచుంటిమి. మీకు అవమానము కలుగజేసిన దుశ్శాసన కర్ణ శకునులను ముగ్గురను యిదివరకే చంపితివి. ఇప్పుడు నీవు దుర్యోధనుని పడగొట్టి నీ అరికాలిచేత దుర్యోధనుని శిరస్సును తన్నితివి. నీ యంతటి సమర్థుడు ఈ లోకమందు లేరు అని పాంచాలాదులందరును, అనేక విధములుగా భీముని స్తుతించిరి. అసమానమగు గదా యుద్ధమందు భీముడు అధర్మముగా దుర్యోధనుని చంపెనని సంశయము గల్గిన రాజుల మనస్సుల యందుండునేమో యని ఆ రాజుల నందరిని కలియజూచి కృష్ణుడిట్లనెను.

రాజులారా! భీముడు అధర్మముగా దుర్యోధనుని పడగొట్టెనని మీరు తలచవద్దు, దుర్మార్గుడగు దుర్యోధనుడు ద్రౌపదిని సభకు యీడ్చి తెప్పించెను. అవమానము చేసెను. అట్లు అవమానించినను, ధర్మరాజు అందుకు సహించి అరణ్యవాసము చేసివచ్చి, తన తండ్రి యొక్క రాజ్యభాగ మిమ్మని యడిగెను. దుర్మార్గుడగు దుర్యోధనుడు రాజ్యభాగమును పంచి యివ్వలేదు. పాపాత్ముడగు దుర్యోధనుడు కపటము గలవాడు గనుక యిటువంటి చావు చచ్చుటకు తగియున్నాడు. విదురాదులందరును దుర్యోధనునకు అనేక విధములుగా బోధించి, పాండవులకు రాజ్య భాగము నిమ్మనిరి. ఎందరు చెప్పినను, పంచి యివ్వలేదు పాండవులకు యింత

మాత్రము భూమిని యిచ్చెదనని యైనను, యిక, యుద్ధ మిచ్చెదనని యైనను చెప్పలేదు. తుదకు భీముని ప్రతిజ్ఞ వలన గద దెబ్బచేత తొడలు విరిగి క్రిందపడి భ్రమనువలె యిట్లుండియున్నాడు. పాపాత్ముని గురించి ధర్మమార్గము స్పష్టము చేయవలసిన పనిలేదు. దుర్యోధనుని విషయమై న్యాయ ధర్మ విషయములైన మాటలను మీరు మాటలాడవద్దు. ఇక మీరు లేచి రథము నెక్కుడు. అని కృష్ణుడు పాండవ పక్షమునందుగల రాజులతో చెప్పెను. తన్ను కృష్ణుడు దూషించెడు మాటలను దుర్యోధనుడు విని అధిక కోపము గలవాడై, తన పిఱ్ఱలను భూమియందు మోపి, చేతులచేత భూమిని అదిమిపట్టి లేచి, కూర్చుండెను. అట్లు కూర్చున్న దుర్యోధనుడు కనుబొమలు ముడిపడుచుండగా కృష్ణుని జూచెడి క్రూరచేత వెనుక భాగము విరుగగా కోపము చేత గొంతెత్తి చూచెడి క్రూరసర్పమువలె దుర్యోధనుడు తోచుచుండెను. దుర్యోధనునకు మరణకాలమందు కలిగెడి బాధవంటి బాధ కలిగియుండెను. ఆ బాధను సహించుకొని దుర్యోధనుడు మున్ను చెప్పిన ప్రకారము లేచికూర్చుండెను. తాను గదాయుద్ధము చేయ నప్పుడు. కృష్ణార్జునునితో మాటలాడుటను, దుర్యోధనుడు విని యుండెను. ఆ యర్జునుడును తన తొడలను అప్పళించుచు సైగచేత భీమునకు తెలుపుటయు, దుర్యోధనుడు ఓరకంటితో జూచియుండెను.

అటుపిమ్మట, భీముని గద దెబ్బచేత దుర్యోధనుడు, తొడలువిరిగి నప్పుడు యిట్లు తొడలు విరుగగొట్టి చంపుమని, కృష్ణుడు అర్జునునితో, మాటలాడెననియు, అర్జునుడు సైగచేత భీమునకు తెలిపెననియు స్పష్టముగా తెలిసికొనెను. తెలిసికొనియు దుర్యోధను డప్పుడేమియు చేయు జాలక కోపముచేత పెదవులు కొరుకుకొనుచుండెను. ఇవి యన్నియు మనస్సునందుంచుకొని, కృష్ణుడు దూషించిన మాటలను విని దుర్యోధనుడు అధికకోపము గలవాడై లేచి కూర్చుండి కృష్ణునిజూచుచు యిట్లనెను.

తొడలు విరిగిపడిన దుర్యోధనుడు కృష్ణుని ఆక్షేపించుట

కృష్ణా! నీ తండ్రియగు వసుదేవుడు కంసునకు దాసుడగును. నీ దురాచారములను నీవు యెఱుగవు. కృపయు, సిగ్గును లేక నోటికివచ్చి నట్లు కూయుచున్నావు. నీవు అర్జునునితో చెప్పగా, అర్జునుడు సైగ చేసెను. ఆ సైగను భీముడు చూచెను. యుద్ధధర్మమును విడిచి గదచేత నా తొడలు విరుగగొట్టెను. ఆ భీముడు పాపకర్ముడు, న్యాయముగా నాతో యుద్ధము చేసినయెడల అవలీలగా మిమ్మందరిని చంపివేయు గలను, శిఖండిని ముందుంచుకొని శిఖండి వేసినట్లుగా అర్జునునిచేత భీష్మునిమీద బాణములు వేయించి, ఆ భీష్ముని చంపించితివి. అశ్వత్థామ చచ్చెనని, ధర్మరాజుచేత అబద్ధము చెప్పించి ద్రోణుని చంపించితివి. రథచక్రములు భూమిలో క్రుంగినప్పుడు కర్ణుని జంపించితివి. ఇక నీ దురాచారములను యేమని చెప్పవచ్చును? కృష్ణా! భూరిశ్రవుడు సాత్యకితో యుద్ధము చేయునప్పుడు అర్జునునిచేత భూరిశ్రవుని చేతిని నరికించితివి. మాయామయమైన చీకటిని కలిగించి మనవారలందరిని యేమరింపజేసి అర్జునునిచేత సైంధవుని చంపించితివి. అట్టి అధర్మకార్యములను నీవు చేయించి ఇప్పుడు అధిక ప్రసంగము చేయుచున్నావు. ఇకను కూయుకుండుము. నన్నును, భీష్మ, ద్రోణ, కర్ణ భూరిశ్రవ సైంధవులను ధర్మయుద్ధమందు చంపింపజాలవు. నీవు కపటశూరుడవు. దురాచారుడవు. అని తొడలు విరిగిపడియున్న దుర్యోధనుడు లేచి కూర్చుండి, కృష్ణుని దూషించెను. ఆ మాటలను కృష్ణుడు విని దుర్యోధనుని ముఖముజూచి యిట్లనెను.

దుర్యోధనా! నీవుపాములచేత భీముని కరపించితివి. విషమును పెట్టించితివి. నీటియందు పడద్రోయించితివి. అనేక పర్యాయములు చంపించుటకు ప్రయత్నము చేసితివి. కుంతిదేవియు, పాండవులును, నిద్రించునప్పుడు లక్కయింట్లను కాల్పించితివి. కపటజూదమును ఆడించి ధర్మరాజుయొక్క రాజ్యసంపదలను అపహరించితివి. మరియు ఏకవస్త్రములతో రజస్వలయైయున్న ద్రౌపదిని నిండుసభకు యీడ్చి తెప్పించి,

మానభంగము చేసితివి. ఆ సమయమందే నీతొడలు విరుగగొట్టి యూరుదుర
వస్థను అప్పుడే నీకు కలిగించవలసి యుండెను. అప్పుడు సమయము
గాదని పాండవులు అడవికిపోయి కాలము గడపికొనివచ్చి, నీవుచేసిన
సకల పాపములను సహించిరి. అట్లు సహించి ధర్మరాజు నీదగ్గరకు
నన్ను పంపించెను. అంతట నేనువచ్చి పాండవులకు రాజ్యభాగమును
పంచియిమ్మని నిన్నడిగితిని. అప్పుడునీవు రాజ్యభాగమును యివ్వజా
లక నీ తప్పిదముచేత యుద్ధమును పొందితివి. నీలోభమద పాపబుద్ధి
నిశ్చయము వలన శాంతిచిత్తులగు భీష్మద్రోణులకు ప్రాణహాని కలిగెను.
నేను చెప్పుమాటలను వినుము, దుర్యోధనా! ద్రుపదునియొక్క తపో
యజ్ఞ ప్రభావమువలన భీష్మద్రోణులను చంపునిమిత్తము శిఖండిధృష్ట
ద్యుమ్నులిద్దరును పుట్టిరి. వారిద్దరును భీష్మద్రోణులను చంపకమా
నరుగదా! అనేక రాజులతో సాత్యకిపోరి శ్రమజెంది యుండగా,
సాత్యకిని చంపుటకు భూరిశ్రవుడు ప్రయత్నించెను. ఆ భూరిశ్రవుని
చంపక మేము మానము. మీరనేక మహారథికులందరును చేరి, వం
చనచేత ఒక్కబాలుడైన అభిమన్యుని చంపితిరి. ఆ కోపముచేత అర్జు
నుడు రేపు సూర్యాస్తమయము లోపల సైంధవుని చంపెదనని ప్రతిజ్ఞ
పట్టెను.

పాండవులు అడవిలో నున్నప్పుడు పాపాత్ముడైన సైంధవుడు
ద్రౌపదిని అవమానించెను. ఆసైంధవుని చంపినయెడల అర్జునుడు అగ్ని
యందు ప్రవేశింపవలసి యుండెను. ఆ సైంధవుని చంపక విడిచి అర్జు
నుడు అగ్నియందు ప్రవేశింపడుగదా! ఈపాండవులు నీతిమంతులు. వీరి
చరిత్రలు నిర్మలములు. అదిగాక నీవు ఘోషయాత్రకు పోయినప్పుడు
గంధర్వులచేత నీవు పట్టుబడితివి. అప్పుడు నీవారందరును నిన్ను విడిచి
పారిపోయిరి. ఆసమయమున అర్జునుడు గంధర్వులను గెలిచి నిన్ను విడి
పించెను. ఈవిషయము నీవు ఎరుగుదువుగదా! భీష్మ, ద్రోణ, కర్ణ,
కృపాచార్యులు, అశ్వత్థామ, నీవును, నీచతురంగబలములును విజృ
భించుకొనివచ్చి విరాటుని గోవులను పట్టుకొని పోవుచుండిరి. అప్పు
డర్జునుని సమ్మోహనాస్త్రముచేత మీరందరును మూర్ఛ పొందిరి

అప్పుడర్జునుడు మిమ్ములను అందరిని రక్షించెను. మిక్కిలి జ్ఞాపకము నకు తెచ్చుకొనుము. నీవు చేసిన పాపకార్యము లన్నిటికిని కర్ణుడు కారకుడు. కర్ణుని రథచక్రము భూమిలోనికి క్రుంగినప్పుడు కర్ణుని మీద బాణము వేయక అర్జునుడు డెందుకు కనిపెట్టుకొని యుండును ? కనిపెట్టి బాణము వేయకున్నను బ్రాహ్మణ శాపమువలన క్రుంగిన రథము మరల చక్కబడి నేరదు.

ఆ నీచుడైన కర్ణుని చంపుటే మంచికార్యము. ధర్మరాజు శల్యుని చంపిన పద్ధతి మంచిది కాదని చెప్పక మేలుచేసితివి. పాండవులు పుట్టినది మొదలుకొని యీ దినము వరకు నీ విషయము ఒక అధర్మకార్యమైనను చేయలేదు. కులమును నశింపజేయుటకు గంధ్ర గొడ్డలివంటి మాయా జూదమును నీవే ఆడించుటకు ప్రారంభము చేసితివి ఆ జూదమువలన యింత యుద్ధముజరిగి యిందరు చచ్చిరి. భీముడు పట్టిన ప్రతిజ్ఞను నీవును యెరుగుదువుగదా! భీముడు గదచేత దుర్యోధనుని తొడలు విరుగగొట్టెదనని ప్రతిజ్ఞ చేసి విరిగిటచేత పాద వడుగదా! కనుక నీవు చెప్పిన మాటలన్నియు వ్యర్థములే యగును ఇక ఊరకుండుము. అని కృష్ణుడు దుర్యోధనునితో చెప్పగా, దుర్యోధనుడు మరల కృష్ణునకు యిట్లనెను.

కృష్ణా! నేను సకలవేదములను చదివితిని. యజ్ఞములను చేసితిని. రాజ్యలక్ష్మిని అనుభవింపుచు సకలరాజులచేతను సేవింపబడితిని. శత్రువుల గర్వము అణుగునట్టుగా కొట్టితిని. యుద్ధమందు తొడకు నా బంధుమిత్ర పుత్రసహితముగా స్వర్గమునకు పోవుచున్నాను. నీకు నేను యెటువంటి వాడనుగా తోచినను నాకు బాధకము లేదు. ఇక మీరు పశ్చాత్తాప దుఃఖమును పొందుదురుగాక. అని యిట్లు దుర్యోధనుడు కృష్ణునితో చెప్పెను. దుర్యోధనుని మీద పుష్పవర్షములు కురిసెను. దేవవాద్యములు ఆకాశమందు మ్రోగెను. దిక్కులు తెలివిబొందెను చల్లగాలి మంచి పరిమళ యుక్తముగా విసరెను. ఆ విశేషముల నన్నిటిని పాండవులుచూచి, తాముఅధర్మముచేత భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, దుర్యోధనాదులను,

చంపుట అప్పుడు క్రోత్తగానోచెను. ఇట్లు పాండవులు తలచుచు దుఃఖించిరి. మరియు సిగ్గునుపొందిన ముఖములతో చిన్నబోయిరి. కృష్ణుడు ఆ పాండవులదగ్గరకు బోయి యిట్లనెను.

ధర్మరాజాదులారా! భీష్మ, ద్రోణ, కర్ణ, దుర్యోధనులను న్యాయయుద్ధమంగు చంపలేదని మీరు చింతింపవద్దు. భీష్మాదిరథికులు దివ్యాస్త్రములను యెరిగినవారు. ప్రసిద్ధముగు భుజబలముగల వారు కనుక న్యాయయుద్ధమందట్టివారిని గెలుచుట కష్టసాధ్యము గనుక నేను అనేక విధములైన ఉపాయములను పన్ని యీ ప్రకారమున ఆ భీష్మాదుల నందరిని చంపితివి అట్లుగాక యెడల ఆ భీష్మాదులు అందరును సులభముగా పడిపోజాలరు అదిగాక దైవము భీష్మాదులను యీ ప్రకారము చచ్చునట్లుచేసెను. దైవఘటన బలమును తప్పించుటకు మీకు సాధ్యముకాదుగదా! దేవతలు యీ ప్రకారమే మాయావంతులగు రాక్షసులను చంపిరి. ఇప్పుడు మనము సంతోషింపవలసిన సమయమైయుండగా చింతింపరాదు. మనశత్రువుల నందరిని చంపి మనము కృతార్థులమైతిమి. సూర్యుడిప్పుడు పశ్చిమ దిక్కునకు వ్రాలెను. మనసేనయు, సైనికులును విశ్రమింపవలయును, పోవము రెండు.

పాండవులు కృష్ణసాత్యకులతో కౌరవ శిబిరమునకు బోవుట

కృష్ణుడు యిట్లు చెప్పగా పాండవులు చింతను విడిచి తెలివి గలిగియుండిరి. పాంచాలురును తక్కిన రాజులును పరమ సంతోషమునుబొందిరి. ఆ సమయమున కృష్ణుడు తన పాంచజన్య శంఖమును పూరించెను అర్జునుడు దేవదత్తమను శంఖమును పూరించెను. నకుల సహదేవులు సుఘోష మణిపుష్పకములను శంఖములను పూరించిరి. పాండవపక్షపు రథిక శ్రేష్ఠులందరును తమతమ శంఖములను పూరించిరి. అప్పుడు పాండవసైన్యములయందు భేరీలు మొదలగు అనేకవిధము

లైన వాద్యములు మ్రోగెను. అనేకవిధములైన ధ్వనులు ఆకాశమందు చేరి, నిండియుండెను. సకలజనులును పాండవులను పొగడుచుండిరి. ఆ శబ్దము స్వర్గము చేరి, దిక్కులు పిక్కటిల్లెను. ఇట్లు పాండవ పాంచాలాదులందరును, సంతోషముచేత పొంగి చెలరేగుచు అక్కడ నుండి కదిలిపోయిరి. అప్పుడు పాండవులు కృష్ణునితో చేరుకొని కౌరవ శిబిరమునకు వెళ్ళిరి. అంతట సాత్యకియు, పాండవులతో కౌరవశిబిరమునకు వెళ్ళెను. అప్పుడు ధృష్టద్యుమ్నుడు మొదలగు పాంచాలురును, ద్రౌపదీపుత్రులును తక్కిన పాండవపక్షపు రాజులును తమశిబిరమందు చక్కగా విశ్రమింపవచ్చునని తలచిరి. మరియు ధర్మరాజుతో యిట్లనెను.

మహారాజా! ధర్మరాజా! మేమందరము విశ్రమించుటకు మన శిబిరమునకు వెళ్ళెదము. అంత మాత్రపు వసతి మరియొక స్థలమందు మాకు లభింపదు. కనుక మేము మనశిబిరమునకు వెళ్ళి యీ రాత్రి యందు మనశిబిరమందు విశ్రమించెదము. రేపుఉదయమున హస్తినాపురమునకు వెళ్ళెదమని ధర్మరాజుతో ధృష్టద్యుమ్నాదులందరును విజ్ఞాపనము చేసికొనిరి. అందుకు ధర్మరాజు సమ్మతించెను. అంతట ధృష్టద్యుమ్నాది పాంచాలురును ద్రౌపదీపుత్రులును తక్కిన రాజులు సేనాసమేతముగా పాండవ శిబిరమునకుపోయిరి. వారట్లు పోయిన పిమ్మట పాండవులు అయిదుగురును కృష్ణసాత్యకులును వెళ్ళి కౌరవ శిబిరములోనికి ప్రవేశించిరి. సంగీతముపాడు జనసంఘములు వెళ్ళిన పిమ్మట నిర్జనమైన రంగస్థలమువలె కౌరవశిబిరము పాడుపడియుండెను. కౌరవశిబిరములోనికి పాండవులు ప్రవేశించిరి, మరియు దుర్యోధనుని నగరులోనికి వెళ్ళిరి. అక్కడున్న పరిచారకులును, అపరిచారకులతో కూడియుండు జనులును మణి సువర్ణాది ధనములకు అధ్యక్షులగు వారును ధర్మరాజునుజూచి ఆదరింపబడిరి. ఆ పాండవులు రథములు దిగు సమయమందు కృష్ణ దర్జునునితో యిట్లనెను.

అర్జునా! యీ రథముమీదనుండు అంబుల పొదులు రెండును నీ గాండీవమును అవతలికి పంపించుము. ముందర నీవు రథము దిగుము. నీవు దిగిన పిమ్మట నేను రథము దిగెదను. ఇట్లు చేసిన యెడల శుభమగును. నే చెప్పిన ప్రకారము చేయుము అని కృష్ణుడర్జునునితో చెప్పెను. వెంటనే అర్జునుడు తన ధనుస్సును రెండు అంబుల పొదులును తీసికొని రథముదిగెను. అర్జునుడు రథము దిగిన పిమ్మట కృష్ణుడు గుర్రముల పగ్గములను నొగలమీద ముడిచిపెట్టి రథము దిగెను. ఆ రథముమీదను టెక్కెముగా నుండు కోతియు, భూతగణ యుక్తముగా తొలగిపోయెను. అంతట ఆ క్షణమందే అర్జునునియొక్క ఆ దివ్యరథము భగభగ మండెను.

అగ్నిదత్తమైన యర్జునుని రథము కాలిపోవుట

ఆ దివ్యములగు గుర్రములతోకూడా ఆ దివ్యరథమంతయు దేదీప్యమానముగా భగభగమండు అగ్నిజ్వాలలచేత చురచుర కాలిపోయెను. అట్లు కాలిపోయిన తన దివ్యరథమును అర్జునుడుచూచి ఆశ్చర్యపడి కృష్ణునకు యెదురుగా నిలిచి శిరస్సునందు చేతులు జోడించి యుంచుకొని నమస్కరించి యిట్లనెను.

మహాత్మా! కృష్ణదేవా ఇట్టి ఆశ్చర్యములు యెక్కడను చూడలేదు. ఈ రథము కాలిపోవుటకు కారణమేమో తెలియలేదు. నేను వినదగిన కారణమును అనతిమ్ము, అని అర్జును డడుగగా కృష్ణుడిట్లనెను. అర్జునా! ద్రోణ కర్ణునియొక్క బాణాగ్నులచేత యీ రథము యిదివరకే దహించబడి యుండవలెను. అట్లుగాకుండ నేను ప్రయత్నించి రక్షించితిని. ఇప్పుడు యుద్ధము పూర్తియైన పిమ్మట దహించుటకు విడిచితిని. అని కృష్ణుడు అర్జునునితో చెప్పెను.

ధర్మరాజ భీమ నకుల సహదేవులు నలుగురును, ఆశ్చర్యరసమందు మునిగినవారైరి. ధర్మరాజాదులను కృష్ణుడుజూచి. వికసిం

చిన ముఖము గలవాడై చిరునవ్వు నవ్వుచు ఆ చిరునవ్వు కాంతిచేత ప్రకాశించుచు, ధర్మరాజును కౌగిలించుకొని కృష్ణుడిట్లనెను. ధర్మరాజా! పూర్వము నేను ఉపప్లావ్యమునకువచ్చి నిన్ను జూచితిని. నీవు నాకు మధుపర్కవస్త్రములనిచ్చి అర్జునునిజూచి యీఅర్జునుని రక్షింపవలయును సుమీ అని యిట్లు నన్ను పొగడితివి నేను అర్జునుని రక్షించుటకు సమ్మతించితిని. అర్జునుడు నాకు స్నేహితుడు. ఇతడు నాచేత రక్షింపబడి మహాయుద్ధమందు భీమ నకుల సహదేవులను, నిన్నును సహాయము చేసికొని జయముపొందెను. ఇకమీదట చేయవలసిన కార్యములను నగుపుము. అని కృష్ణుడు ధర్మరాజును కౌగిలించుకొని చెప్పెను. ధర్మరాజు కృష్ణునితో యిట్లనెను.

మహాత్మా! కృష్ణా! ద్రోణ కర్ణుల దివ్యాస్త్రములు క్రూరముగా మా మీదకు వచ్చినప్పుడు నీవు మమ్మును రక్షింపని యెడల మేము బ్రతుకజాలము. నీయనుగ్రహము మామీద యున్నందున మేము సకల శుభములను పొందితిమి. కృష్ణుడు యే పక్షమందుండునో ఆపక్షము వారికి జయముగలుగునని వేదవ్యాసమునీంద్రుడు నాకు చెప్పెను. అని యిట్లు ధర్మరాజు చెప్పగా, కృష్ణు డిట్లనెను. ధర్మరాజా! మనకును, కౌరవులకును పదునెనిమిది అక్షౌహిణుల సైన్యములు గలవు. ఆ పదునెనిమిది అక్షౌహిణులలో, అర్జునునితో సమానమైన రథికుని ఒక్కనినైనను జూపుము. అతనితో సమానుడు ఒకడును లేడు. పూర్వము శివుడర్జునునకు దివ్యాస్త్రముల నిచ్చినపుడు నాతో సమానుడన్న గమ్మని అర్జునునితో చెప్పెను. సత్యముగా నీ తమ్ముడగు అర్జునుడు శివునితో సమానుడు. అర్జునుడు కృపచేత శత్రువులను చంపుటకు సమ్మతింపలేదు. నేను అద్వైత తత్వజ్ఞానమును బోధించుటచేత అర్జునుడు యుద్ధముచేసి, భీష్మాదులను పడగొట్టెను. ఆశ్చర్యముగా అందరిని ఒక్కసారే చంపుటకు అర్జునుడు ప్రయత్నించలేదు. నేను హితమును చెప్పుటచేత నా మాటను బుద్ధియందుంచుకొని పదునెనిమిది దినములు పర

తము యుద్ధక్రీడను జరిపెను. నేనుహింగముచెప్పినను ఒకగౌరవమును
అర్జునుడు చేసినేని అర్జునుడు నాయంత వాడగును. ఏపనికైనను
అర్జునుడు నాయంతవాడేనని నిశ్చయముగా తెలియుము ధర్మరాజా!
అర్జునునకు కోపము వచ్చిన యెడల అగ్నిమేఘ జాలములో సకల
దేవరాక్షస సహితముగా మూడు లోకములను భస్మమగునట్లు
చేయగలడు. అర్జునుడు కౌరవసైన్యమును గెలుచుట ఆశ్చర్యము
గాదు. అని కృష్ణుడు ధర్మరాజుతో చెప్పెను. ఇట్లు కృష్ణ ధర్మరాజు
లిద్దరును సల్లాప సౌఖ్యములను అనుభవించిరి.

ధృతరాష్ట్రమహారాజా! పిమ్మట పాండవులు రథములుదిగి, నీ
కొడుకగు దుర్యోధనునియొక్క బొక్కసమును చూచిరి. ఆ బొక్క
సపు కొట్లయందు మంచి మంచి ఆభరణములును, బంగారు రాసు
లును, రత్న సమూహములును మొదలగు గొప్ప వెలగల
వస్తువిస్తారములు గలిగియుండెను. ఆ ధనవస్తువులు సన్నిటిని, పాండ
వులు తీసికొనిరి. యుద్ధమునకు పోని కొన్ని రథములును, గుర్రములును
ఏనుగులును విడిగుర్రములును ఆ కౌరవశిబిరమందుండెను. ఆ రథ
ములు మొదలగు వానిని పాండవులు చూచుకొనిరి. ఆ కౌరవ శిబిర
మందుగల దాసులను దాసీ స్త్రీలను బొక్కసమున్నగల వారిని
అనగా కర్మజులను, పొట్టివాండ్రను ఈ గుప్తులను గ్రహించి మిక్కిలి
సంతోషము చేత ఉల్లాసము కలిగియుండిరి. కొంతసేపునకు కృష్ణుడు
పాండవులతో యిట్లనెను.

ధర్మరాజాదులారా! ఈ కౌరవ శిబిరము పాడుపడియున్నది.
ఇక్కడ మనము విశ్రమింపరాదు. శుభము కలుగుటకొరకు మరియొక
స్థలమునకు వెళ్ళి, అచ్చట తగినట్లు విశ్రమింపవలయును. అని కృష్ణుడు
పాండవులతో చెప్పి, కౌరవ శిబిరములోనుండి పాండవులను సాత్యకిని.
మరియొక చోటికి తీసికొనిపోయెను. అట్లుపోవునప్పుడు కృష్ణుని సారథి
యగు దారుకుడు కృష్ణుని రథమునకు గుర్రములను పూన్చి అక్కడికి
తోలుకొనివచ్చి యుండెను. ప్రతినిత్యము దారుకుడు పాండవశిబిరములో
నుండి కృష్ణుని రథగుర్రములను పరీక్షించుచుండెను. ఆదినమందులోయు

వాండ్రువచ్చి, సరస్సునందు దుర్యోధనుడు దాగియున్నాడని చెప్పి నప్పుడు పాండవులు ఆ ఆ సరస్సుదగ్గరకు వచ్చిరిగదా! పాండవులతో పాండవుల శిబిరములోనుండు జనులందరును ఆ వేడుక జూచుటకొరకు సరస్సు దగ్గరకు వచ్చిరి. వారివెంబడి దారుకుడును శైబ్య సుగ్రీవ మేఘ, పుష్పవలాహకములను కృష్ణుని గుఱ్ఱములను యతని రథము నకు పూన్చి యా రథము నక్కడికి తోలుకొని వచ్చెను. భీమ దుర్యోధనుల గదాయుద్ధ మయిన పిమ్మట దారుకుడు కృష్ణుని రథ మును తోలుకొని పాండవులతో కౌరవ శిబిరమునకు వచ్చెను. ఆ దారుకుడు గుఱ్ఱములను చక్కగా పూన్చి కృష్ణుని ఎదుటవచ్చి నిలి చెను. ఆ కృష్ణుడు తన రథముమీద ఎక్కి కూర్చొని యుండెను. పిమ్మట ధర్మరాజాది పాండవు లయిదుగురును, సాత్యకియు తగిన రథములను తెప్పించుకొని, ఎక్కిరి. కృష్ణ సాత్యకులును ధర్మరాజాది పాండవు లయిదుగురును వెళ్ళి, ఓఘవతియను నదియొక్క పుణ్య తీర్థ సమీపమునకు పోయిరి. అట్లాక తగిన ప్రదేశమందు సంతోషము చేత నివసించుండిరి. అని యిట్లు సంజయుడు పాండవుల విజయమును ధృతరాష్ట్రునకు చెప్పినట్లు వైశంపాయన మునీంద్రుడు జనమేజయ మహారాజుతో చెప్పెను.

జనమేజయ మహారాజా! పాండవులు ఓఘవతీనదీ సమీపము నకు వెళ్ళిన మీదట. ధర్మరాజు కృష్ణునిజూచి యిట్లనెను. మహాత్మా! కృష్ణా! నీవు యిప్పుడు హస్తినాపురమునకు వెళ్ళవలెను. నా ప్రార్థ నను యంగీకరించి యట్లుచేయుము. అని ధర్మరాజు కృష్ణునితో చెప్పెను. అని వైశంపాయనుడు చెప్పగా జనమేజయుడు యిట్లనెను. వైశంపాయన మునీంద్రా! యుద్ధమందు ధృతరాష్ట్రుని కొడుకులగు దుర్యోధనాదుల నెల్ల ధర్మరాజు చంపెను. అట్లుచంపి హస్తినా పురమునకు కృష్ణుని పంపుటకు కారణమేమో తెలియ కున్నది. ధర్మరాజుయొక్క తలంపును వినవలెనని నాకు వేడుకగలుగు చున్నది. ఆ ధర్మరాజుయొక్క యభిప్రాయమును స్పష్టముగా తెలు పుము, అని జనమేజయుడు యడుగగా వైశంపాయనుడు యిట్లనెను

జనమేజయ మహారాజా! అర్జునుడు సైగ చేయుటవలన భీముడు అధర్మముగా గదచేత దుర్యోధనుని తొడలు విరుగగొట్టెను. ఈ సమాచారమును గాంధారీదేవి విని, భీముని శపించునేమో యని ధర్మరాజు భయపడి కృష్ణుని హస్తినాపురమునకు వెళ్ళుమని ప్రార్థించెను. తగిన మాటలచేత గాంధారికి శాంతము కలుగ చేయుటకై కృష్ణుని హస్తినాపట్టణమునకు పంపెనని తెలుసుకొనుము. ఇందు నిమిత్తమే కాని, ధృతరాష్ట్రుని యుద్దేశించి కాదని ఎరంగుము.

శ్రీకృష్ణుడు గాంధారి నూరడింప హస్తినాపురమునకు పోవుట

ఓ జనమేజయ మహారాజా! ఇట్లు ధర్మరాజు ప్రార్థించిన పిమ్మట కృష్ణుడు యారోజుననే హస్తినాపట్టణమునకు వెళ్ళి కార్యమును నడపెను. ఆ విధానమును చెప్పెదను వినుము. ధర్మరాజు ప్రార్థించగా కృష్ణుడు తనను హస్తినాపురము పంపుటకు కార్యమేమని ధర్మరాజు నడిగెను. అప్పుడు ధర్మరాజు గాంధారియొక్క కోపమును శాంతము చేయుమని, కృష్ణుని చెప్పెను. కృష్ణుడు తన రథము మీదనెక్కి వెంటనే హస్తినాపురమునకు వెళ్ళెను. కృష్ణుడు ముంగసాలయందు నిలిచి, తాను వచ్చిన సమాచారమును, ధృతరాష్ట్రునకు తెలియజేసెను. పిమ్మట ధృతరాష్ట్రుని గృహములోనికి కృష్ణుడు ప్రవేశించెను. అంతకుముందు ధృతరాష్ట్రుడు గాంధారిని మాత్రము తనవద్దనుంచుకొని, తనకొడుకులగు దుశ్శాసనాదులందరు చచ్చుటను విచారించుచుండెను ఆ ధృతరాష్ట్రుని యందుగల కరుణచేత వేదవ్యాసమహామునీంద్రుడు అక్కడికి వచ్చెను. ధృతరాష్ట్రుడు క్రిందకూర్చొని యుండెను. అప్పుడు కృష్ణుడు వెళ్ళి, వినయసంతోషములతో వ్యాసుని పాదములకు నమస్కరించెను. పిమ్మట కృష్ణుడు ధృతరాష్ట్రునకు గాంధారికిని నమస్కరించెను. పిమ్మట ధృతరాష్ట్రునివద్ద కృష్ణుడు కూర్చొనియుండెను. అట్లు కూర్చున్న కృష్ణుడు తన యరచేత ధృతరాష్ట్రుని చేతిని పట్టు

కొని యధికముగా కన్నీరు గార్చుచు దుఃఖించెను. కృష్ణుడు ధ్వని వినిపించునట్లుగా దుఃఖించి, దగ్గఱనుండు జంగమ కమండలమునందు గల జలములచేత ముఖము కడుగుకొని కంఠధ్వని చక్కగా తెచ్చుకొని ధృతరాష్ట్రుతో ఇట్లనెను.

ధృతరాష్ట్రమహారాజా! అగ్రజుడా! చిన్నప్పటినుండి కౌరవకులమునకు శకుని చేసిన అపకారము చేయుటకు మహాత్ములైన పాండవులు కష్టములు పడిరి. సర్వమును నీవే యెఱిగియుంటివి. పాండవులు కోపగోష్ఠులను విడిచి, సంధి చేయుటకు పూర్వము నీదగ్గరకు నన్ను పంపించిన పాండవుల భాగ్యమునకు నేమనందునో నీవే తెలిసికొనుము. అని కృష్ణుడు చెప్పి, మరియు ఇట్లనెను.

ధృతరాష్ట్రమహారాజా! లోకమందు జూదమాడి అనేకులు యిదివరకు గెలిచియున్నారు. పుణ్యస్త్రీని తనవస్త్రహీనగా సభలోకి యీడ్చుకొనివచ్చి, వస్త్రములను విప్పినవారు యెవ్వరును కనబడలేరు. నీ కుమారులగు దుర్యోధనుడు మొదలుగువారు, యీ విధముగా మానభంగము చేసిరి. అందుకు పాండవులు బాధనొంది అడవికి పోయి పండ్రెండుసంవత్సరములు వనవాసము చేసి, అనేక కష్టములను పొందిరి. పాండవులు విరాటుని పట్టణమందు ఒక సంవత్సరమువరకు అజ్ఞాతవాసము చేసిరి. ఆ అజ్ఞాతవాససమయమందు అనేక కష్టములను పొందిరి. అనేక కష్టములను పొందినప్పటికి పాండవులు కోపగోష్ఠులు విడిచి, సంధికోరిరి. వారి అయిదుగురికి ఒక్కొక్క ఊరువంతున యిమ్మని అడిగిరి. అట్లడిగినను నీకొడుకగు దుర్యోధనుడు యివ్వలేదు. నేను సంధిచేయుటకు వచ్చినప్పుడు నేను మంచిమాటలు చెప్పినను నీ కుమారులగు దుర్యోధనాదులు లోభకార్యములను మానలేదు. నీవును పుత్రస్నేహముచే నా మాటలను వినలేదు. విదురాదులును భీష్మద్రోణాదులును, మునులును చేయవలసినది చెప్పినను నీకొడుకులగు దుర్యోధనాదులొకరైనను వినలేదు. కాలస్వభావమువలన చెడుబుద్ధిగలవారు, మంచి

మార్గమునకు రాదు. అందుచేత యిక నిందించుటవలన ప్రయోజనము లేదు. దైవనిర్ణయమును మనుష్యులు తొలగింపలేరు. కృష్ణుడు ధృతరాష్ట్రునితో చెప్పి, మరల యిట్లనెను.

ధృతరాష్ట్ర మహారాజా! పాండవులు కల్మషము లేనివారనియు దుర్యోధనాదులు అవివేకులనియు, నీవు ఎరిగినదే. నేను నీకు వయస్సు, బుద్ధి చెప్పకొనుచున్నాను. ఆ పాండవులు వినయముతో మీకు కోపం రాకుండ నుండవలయునని అదిగాక నీకును గాంధారికిని మీద చేయవలసిన పరలోక క్రియలు పాండవులయందే నిలిచెను. గనుక మీరు ఆ పాండవులకు శుభము గోరుట మంచిది. నీచిత్తమును నొప్పించితినని ధర్మరాజు యెంత పరితపించెనో, యిక నీ కెరుక గలదు. అని కృష్ణుడు ధృతరాష్ట్రునితో చెప్పి, గాంధారీదేవిని ఉద్దేశించి యిట్లనెను.

మహాపతివ్రతా! గాంధారీ దేవీ! సమానస్థానపతి వలెను రాజ కులమంతయు దగ్ధమగుట చూడలేక రాజులందరును వినుచుండగా దుర్యోధనునకు బుద్ధి చెప్పితివి. నేను సంధిచేయుటకు వచ్చినప్పుడు నీవు దుర్యోధనునకు చెప్పిన మాటలను వింటిని. అప్పటినుండి సర్వదా నీ మాటలను గౌరవించి సంతోషించుచుండుదును చపలుడగువాడు అవివేకముచేత గర్వించి లోకవిరుద్ధకార్యమును చేయుచు, నీవు చెప్పిన మంచిమాటలను దుర్యోధనుడు త్రోసిపుచ్చెను. సగము భూమిని పాండవులకు యిచ్చినయెడల యింతకీడు కలుగకుండును గదా! పాండవులకు రాజ్యభాగమును యివ్వనియెడల నీకు కీడు కలుగునని నీవు చెప్పితివి. నీవు చెప్పినట్లు తప్పక కీడు కలిగెను. నీ మాట తప్పదు. పాండవులయందు తప్పు లేదని నీవు ఎరుగుదువు గదా! ఆ పాండవులయందు నీవు కోపించుకొనవద్దు. నీవు కోపించినయెడల ముల్లోకములును భస్మీభూతములగును. అట్టి గొప్ప తపఃప్రభావముచేత నీవు ప్రసిద్ధురాల వగుదువు. గనుక పాండవులయందు కోపించుకొనవద్దని నిన్ను నేను ప్రార్థించుచున్నాను. అని కృష్ణుడు గాంధారితో చెప్పెను. ఆమాటలను గాంధారీదేవి విని కృష్ణునితో యిట్లనెను.

కృష్ణా! నీవు చెప్పిన దంతయు నిశ్చయమే యగును అని చెప్పి గొప్పదైన విచారముచేత యిట్లనెను. కృష్ణా! గొప్ప దుఃఖముచేత నామనస్సు పరితపించుచుండగా నీవాక్యమువలన నామనోదుఃఖము నశించెను. ఇప్పుడు ధృతరాష్ట్రమహారాజు దీనుడై ముసలి వాడై యుండెను. ఇతనిని రక్షించుటకొరకు నీవును పాండవులును యోగ్యులు అని గాంధారిదేవి కృష్ణునితో చెప్పి పమిట చెంగుచేత ముఖమును అదిమికొని ఏడ్చెను. అప్పుడు కృష్ణుడు నానావిధ వాక్యములచేత గాంధారిని ఊరార్చి ధృతరాష్ట్రుని మనఃపరితాపమును శాంతపర చెను. ఆ సమయమందు అశ్వత్థామునియొక్క ఉత్సాహము కృష్ణుని దివ్యమనస్సునకు కనబడెను. అంతట కృష్ణుడు దిగ్గున లేచి వ్యాసుని పాదములకు నమస్కరించి ధృతరాష్ట్రునికి నమస్కరించి అతనితో యిట్లనెను. ధృతరాష్ట్ర మహారాజా! యీ రాత్రియందు పాండవులను ఎదిరించుటకు అశ్వత్థామ మిక్కిలి కోపముగలిగి యుండెను. మరియు మిక్కిలి కోపముతో పాండవుల మీదికి పోవును గనుక నేను వెళ్ళె దను. దుఃఖింపకుము. అని కృష్ణుడు చెప్పగా ఆమాటలను ధృతరాష్ట్ర గాంధారులు విని కృష్ణునితో యిట్లనిరి. మహాత్మా! కృష్ణా అట్లైన పక్షమున నీవు శీఘ్రముగా వెళ్ళుము పాండవులను ఏవిధముచేతనైనను రక్షించుటవలన నీకు కీర్తి కలుగును. నిన్ను వేయివిధములుగా ఆపాండ వులు ఆశ్రయించి యుండిరి. అట్టి పాండవులకు శుభములు కలుగునట్లు చేయుము. అట్లుచేసినయెడల నీకు గొప్పకీర్తి కలుగును. గనుక వెళ్ళుము మరల దర్శనము కాగలదు. అని ధృతరాష్ట్ర గాంధారులు కృష్ణునితో చెప్పి కృష్ణుని పంపించిరి.

కృష్ణుడు హస్తినాపురమునుండి పాండవుల యొద్దకువచ్చుట

కృష్ణుడక్కడనుండి బయలువెడలి పాండవుల దగ్గరకుపోయెను. కృష్ణుడు వెళ్ళిన పిమ్మట వేదవ్యాసమునీంద్రుడు ధృతరాష్ట్రగాంధారులతో యిట్లనెను. ధృతరాష్ట్ర గాంధారులారా! యిప్పుడు దుఃఖ

శాంతికై కృష్ణుడు మీకు చెప్పిన మాటలును మిక్కిలి ఆదరింప దగి యున్నవి. అని వేదవ్యాసుడు చెప్పి మరల అనేక వాక్యములచేత ధృతరాష్ట్ర గాంధారుల దుఃఖములను పోగొట్టెను. వేదవ్యాస మునీంద్రుడు అంతర్ధానము అయి వెళ్ళెను. ఓ జనమేజయ మహారాజా! యీ ప్రకారము కృష్ణుడు తాను వెళ్ళి కార్యమును నెరవేర్చుకొని గద మిక్కిలి అతిశీఘ్రముగా ఓఘవతీ తీరమునకు వెళ్ళెను. అప్పుడు కృష్ణుడు పాండవులను చూచి యిట్లనెను. ధర్మరాజాదులారా! నేను హస్తినాపురమునకు వెళ్ళి ధృతరాష్ట్రుని అతని దగ్గర నుండు గాంధారీదేవిని చూచితిని. దుర్యోధనుడు పడిన వృత్తాంతమును స్పష్టముగా చెప్పితిని. కఠినముగా మాటలాడుచు ధృతరాష్ట్రుని ఉపేక్షించిన పద్ధతిని తెల్పితిని. దుర్యోధనాదులగు కొడుకుల కీడువలన కౌరవకులమునకు నాశనము కలిగెనని చెప్పితిని. అందున పాండవుల వలన తప్పిదము లేదని తెల్పితిని. మీయందు కోపించుకొనకుండునట్లు ధృతరాష్ట్ర గాంధారులను ప్రార్థించితిని. ఉపచార వాక్యములచేత ధృతరాష్ట్ర గాంధారులకు పాండవులు పరలోక క్రియలను చేయుదురని చెప్పితిని. మరియు ఉపచార వాక్యములచేత విశేషించి గాంధారికి దుఃఖోపశాంతి చేసితిని. నామాటల నన్నిటిని వారిద్దరు విని తుదకు వారు చేసినదంతయు సామాన్యముగా సమ్మతించిరి. ఆపదసమయమునందు వెళ్ళి చూచినట్లు చూచి మరియొకటి తెలియని వానివలె నటించితిని. గాంధారీదేవి తనయుగని రక్షించు నిమిత్తము నాకు అప్పగించెను. నేను అక్కడకు వెళ్ళుటకు ముందే ధృతరాష్ట్రునకు దగ్గరగా వేదవ్యాస మునీంద్రుడు వచ్చియుండెను. నేను అక్కడనుండి లేచి వచ్చిన పిమ్మట నేను చెప్పిన మాటలను దృఢముగునట్లుగా ధృతరాష్ట్రగాంధారులకు వేదవ్యాసుడు చెప్పగలడు. నేనిక్కడ వున్నట్లుగానే నేను వెళ్ళివచ్చిన కార్యము సఫలమాయెను అని యిట్లు తాను వెళ్ళి వచ్చిన వృత్తాంతము నంతయు కృష్ణుడు పాండవులకు తెలియ చెప్పెను. అట్టి వృత్తాంతమంతయు వైశంపాయనుడు జనమేజయునితో చెప్పి యిట్ల

నెను. జనమేజయమహారాజా! ఆ ప్రకారముగా పాండవులు ఓఘవతీ నదీ సమీపమున వారి వెళ్ళి సంతోషముగా వుండిరని సంజయుడు చెప్పగా ధృతరాష్ట్రుడు వినెను. అప్పుడు ధృతరాష్ట్రుడధిక దుఃఖము గలవాడై సంజయునితో యిట్లనెను.

ఓ సంజయా! భీముడు గదాదెబ్బతోను తొడలువిరిగి దుర్యోధనుడు క్రిందపడి యుండెను. ఆ పిమ్మట దుర్యోధనుని శిరస్సును భీముడు తన్నెనని యెట్లు విని, భీమునకు ధర్మరాజాదులను అక్కడ నుండి తోడ్కొని వెళ్ళిన పిమ్మట దుర్యోధనునకు ఏమాయెనో చెప్పుము అని ధృతరాష్ట్రుడు సంజయుని అడిగెను. ధృతరాష్ట్ర మహారాజా! దుర్యోధనుడు పడియున్న ద్వైపాయన సరస్సుదగ్గర నొక పొదలో నేను దాగియుంటిని. ధర్మరాజు యుద్ధమునకు పిలుచుచు పౌర్వాటుల దుర్యోధనునితో చెప్పిన పిమ్మట దుర్యోధనుడు ధర్మరాజాదులందరును యుద్ధమునకు వెడలిరి. నేనును ఆ పొదలనుండి బయలుదేరి పాండవుల పరిజనులతో చేరి యుద్ధభూమికి వెళ్ళితిని. అట్లు వెళ్ళినప్పుడు దుర్యోధనునకు నేను కనబడలేదు. నేను యుద్ధభూమికి వెళ్ళి భీమ దుర్యోధనులకు జరిగిన గదాయుద్ధమును జూచితిని. పాండవులు, దుర్యోధనుని విడిచి వెళ్ళిన పిమ్మట నేను దుఃఖించుచు దుర్యోధనుని దగ్గరకు పోతిని. దుర్యోధనుడు మొగముమీద దుమ్ము కప్పియుండెను. అతని ముఖముమీద వెంట్రుకలు కప్పబడి యుండెను. నేను వెళ్ళిన పిమ్మట దుర్యోధనుడు తన మొగముమీద కప్పబడియున్న వెంట్రుకలను ప్రక్కలకు త్రోచుకొని నాముఖమును జూచి ధర్మరాజును నిందింపుచు పెదవులు కరచుచు కన్నీరు కారగా నిట్టూర్పు విడుచుచు నాతో యిట్లనెను.

సంజయా! నాలుగు దిక్కులయందు సకలభూమిని పరిపాలించితిని. భీష్మద్రోణ కృపాచార్యాదులయందు కార్యభారముంచి ప్రవర్తించితిని అట్టినాకు తుదకు యిట్లుండవలసి వచ్చెను. కాలము వలన సంభవించు పనులను తప్పించుకొనుటకు యెవ్వరికి సాధ్యము గాదు.

ఇదివరకు పదునొకండు అక్షౌహిణుల సైన్యములు నన్ను కొల్వగా రాజులందరును నాయాజ్ఞా ప్రకారము ప్రవర్తింపుచుండగా నీవే చూచితివి భీముడు గదాయుద్ధముయొక్క ధర్మమును విడిచి నిందకు సహించి యిట్లు నన్ను తొడలు విరుగగొట్టెను ఇప్పుడు నేను రోగార్తునై తొడలు విరిగపడి దీనుడనై యుండగా నీవే చూచితివి. యీ వృత్తాంతము మనవారికి చెప్పుము.

సంజయా! ఆ పాండవులు అధర్మమునకు భయపడక భీష్మ, ద్రోణ, కర్ణ, భూరిశ్రవులను అన్యాయముగా యుద్ధమందు చంపిరి. భీముడు అధర్మముగా గదచేత నాతొడలను విరుగగొట్టెను. ఆపాండవులు చేసిన యీఅన్యాయకార్యములను విని, జనులందరును పాండవులను తిట్టుదురు. వ్యర్థమైనవిజయము పాండవులకుఅపకీర్తికలిగించును. భీముడు చేసిన అన్యాయమువంటి కార్యమును లోకమందు కీర్తిగల పురుషుడెవ్వడైనను చేయజాలడు. ఓ సంజయా! వారియొక్క విశేషమును చెప్పెదను వినుము, భీముని గదదెబ్బచేత తొడలువిరిగి క్రింద పడితిని. వెంటనే భీముడువచ్చి తన యెడమకాలిచేత నా శిరస్సును తన్నెను శత్రువులు గర్వించి యున్నపుడు గర్వమును మానవలయునుగాని, చావును సిద్ధమై, క్రిందపడినప్పుడు అవమానింప రాదు గదా! ఇట్లు శత్రువు లేవలేనప్పుడు అవమానించిన యెడల జనులునవ్వుదురుగదా! సంజయా! మనరాజగుధృతరాష్ట్రునకును, స్త్రీలకును, యుద్ధధర్మజ్ఞులకు ఈ రహస్యములను యే ప్రకారముగా సమర్థులగుదురు గనుక పాండవులు చేసిన అక్రమ కార్యముల నన్నిటిని స్పష్టముగాచెప్పుము. సంజయా యింతవరకు నేను రాజ్యము యేలుచు నా స్నేహితులను చుట్టములను రక్షించి యాచకులను శ్రీమంతులుగా జేసితిని. బ్రాహ్మణులను చక్కగా పోషించితిని. యజ్ఞములు చేసితిని. అనేక ధనాది పదార్థములను బీదలకు యిచ్చితిని. అనేకవిధములైన దానములను చేసితిని. అనేక [illegible] మనుష్యులను చెల్లించితిని. నా భుజబలముచే తేజస్సువలన సకల రాజ్యములను యేలితిని. పగవారిని. ఆక్ర

యించి నా భుజబల పరాక్రమములు ప్రసిద్ధ మగునట్లుగా యుద్ధము చేసి ప్రకాశించితిని. చతుస్సముద్రపర్యంతము రాజ్యలక్ష్మిచేత ప్రకాశించితిని. శమంతపంచక సమీపమగు యీ పుణ్యభూమియైన కురుక్షేత్రమందు ధర్మయుద్ధము చేసితిని. అందువలన నాకు మిక్కిలి అధికమైన పుణ్యలోకము కలుగును. ఇక వేయిమాటలను చెప్పుటవలన ప్రయోజనము లేదు. నేను నిర్మలుడనై తిని

ఎదిరించి యుద్ధము చేయజాలక నిద్రించువానిని చంపినట్లును, విషము పెట్టినట్లును, యింటియందు నిప్పుపెట్టి కాల్చినట్లును, పాండవులు నాకింత కీడు కలిగించిరి. ఇట్లు అన్యాయయుద్ధమందు నన్ను చంపి పాండవులు రాజ్యమును అనుభవింతురుగాక, అని దుర్యోధనుడు నాతో చెప్పి మరల నిట్లనెను. సంజయా! పాపకర్ములగు పాండవులు యుద్ధమును విడిచి, నన్ను పడగొట్టిరని కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలకు చెప్పుము. పాండవులు దేవసములైన భీష్మ, ద్రోణ, కర్ణులను అధర్మముగా చంపిరి. నీవు ఆ విషయమును కృపాచార్య అశ్వత్థామ కృతవర్మలకు జ్ఞాపకము చేయుము. మరియు వారితో నిట్లు చెప్పుము. పాండవులు కపటమైన ధర్మమను కవచమును తొడిగికొని ప్రకాశించిరిగాని, సత్యపరులుగారు. పాండవులు తమ గుండెకాయను మన అరచేతిలో పెట్టినను పాండవులను నమ్మరాదు. ఈ మాటను నేను చెప్పినట్లుగా, కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలతో చెప్పుము. ధృతరాష్ట్రమహారాజా! ఇట్లు దుర్యోధనుడు నాతో చెప్పెను. అప్పుడు ఆ సమీపమందుండు గ్రామజనులు దుర్యోధనుని చూచుటకు వచ్చిరి. వారిని దుర్యోధనుడు కలయజూచి యిట్లనెను.

జనులారా! భీష్మ ద్రోణ కర్ణాదులగు నా బంధుమిత్రులందరును యిదివరకే యుద్ధమందు చచ్చిరి. లక్ష్మణుడు మొదలగు మా కుమారులందరును యుద్ధమందు చచ్చిరి. వారందరికిని కలిగిన పుణ్యలోకమే నాకును కలుగును: నేను చచ్చిపోయిన సందున నా భార్యలును నా చెల్లెలగు దుస్సలయును దుఃఖింతురు. అనిదుర్యోధనుడు యీలాటి మాటలలో తన దురవస్థను జనులతో చెప్పి దుఃఖించెను. ఆ మాట

లను గాసిలు విని వారును కన్నీరు కార్చుచు దుఃఖమనస్సుతో వెళ్ళిరి. జనులు ఆ సమీపమునందు కృతవర్మ, అశ్వత్థామ, కృపాచార్యులను చూచిరి దుర్యోధనుడు వారినిగూచి తొడలు విరిగిపడియున్న వృత్తాంతమును అశ్వత్థామాదులతో చెప్పిరి.

కృప, కృతవర్మ అశ్వత్థామలు దుర్యోధనునిచేరి, విలపించుట

ధృతరాష్ట్ర మహారాజా! కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామలు ముగ్గురును, మిక్కిలి శీఘ్రముగా దుర్యోధనుని దగ్గరకువచ్చి రథములు దిగిరి. అట్లు రథములు దిగిన కృపాచార్యాదులు ముగ్గురును దుర్యోధనుని చూచిరి. పడియున్న దుర్యోధనుడు గొప్పగాలి చేత పడిన సాలవృక్షమువలె నుండెను. కిరాతకుని ప్రబల బాణము చేత పడిన ఏనుగువలె నుండెను. ప్రళయకాలమందుగల అగ్నిచేత ఎండిపోయిన మహాసముద్రమువలె నుండెను. కాలపరిపక్వమువలన క్రిందపడిన పరిపూర్ణ చంద్రబింబమువలె నుండెను. ఇట్లు దుర్యోధనుడు క్రిందపడియున్నను ముఖకాంతిని విడువక యెప్పటివలె ప్రకాశించుచుండెను. దుర్యోధనుని చూచిన వెంటనే కృపాచార్య కృతవర్మ అశ్వత్థాములు ముగ్గురును దుఃఖించుచు దేహములు వణకుచుండగా తొట్రిలపడుచు దుర్యోధనుని దగ్గరకుపోయి అతని చుట్టును కూర్చుండిరి. అపు డశ్వత్థామ దుర్యోధనునితో యిట్లనెను. దుర్యోధన మహారాజా! అయ్యో! ఇదివరకు అనేక రాజులచేత సేవింపబడు చుంటివి. ఇప్పుడు యేకాకివై పడియుంటివి. అయ్యో! నవరత్నమయమైన సింహాసనము నందు యిప్పటివరకు కూర్చుండి దేదీప్యమానముగా ప్రకాశింపుచుంటివి. అటువంటి నిన్ను దొంగవాండ్రచేత పడగొట్టబడిన చందముగా భూమిమీద పడియుండునట్లు బ్రహ్మదేవుడు నిర్మించెను. నీ బలము లన్నియు యెచ్చటికి పోయెనో తెలియుటలేదు. నీ సేనాపతు లందరును ఇక్కడికి రాని కారణమేమో తెలియుటలేదు.

దుర్యోధనమహారాజా! ఇదివరకు నీచుట్టును యెంత యెముక లను పోకకుండునట్లు నీకు బట్ట పట్టు గొడుగులు యిప్పుడెక్కడుం

డునో తెలియకున్నది. నీకిప్పుడు పరిచారకులు వింజామరలు నెందుకు వీచుటలేదో తెలియదు. అయ్యో! నీ దేహమందును, నీ ముఖమున గాయములు పరిణామముగా నెట్లు వ్యాపించి యున్నదో తెలియలేదు. నీకిప్పుడు స్నానము చేయుటకు కారణమేమో తెలియదు. దుర్యోధన మహారాజా! భీష్మ ద్రోణులు లిద్దరును, సర్వదా నీకు కంటిరెప్పలవలె నీవద్ద సంచరించుచుండిరి. కర్ణుడును, వికర్ణుడును, దుశ్శాసనుడును, ఇప్పుడైనను నిన్ను విడచియుండరు. వారందరును యిప్పుడు నీదగ్గరకు రాలేదు. వారి అవివేకమేమో తెలియలేదు. అయ్యో! రాజలక్ష్మి! నిన్నింతవరకు తొలగిపోయెను ఆ రాజ్యలక్ష్మి యిప్పుడు నెవరిని పొందెనో తెలియదు దైవమిట్లు చేయదలచినప్పుడు తప్పించుటకు నెవరికిని సాధ్యము కాదు. అయ్యో! ఇక నేనేమి చేయుదును అని అశ్వత్థామ దుర్యోధనునితో చెప్పుచు దుఃఖించెను. ఆమాటలను దుర్యోధనుడు విని కండ్లవెంట నీరు కార్చుచు ఆ కన్నీటిని తన చేతితో తుడుచుకొనుచు గద్గద కంఠస్వరము గలవాడై అధిక ప్రయత్నముచేత కంఠస్వరము తెచ్చుకొని అశ్వత్థామనుచూచి యిట్లనెను.

మహాత్మా! అశ్వత్థామా! పూర్వము బ్రహ్మదేవుడు యీ విధముగానే మనుష్యులను సృష్టించెను. సుఖదుఃఖములు రెండును జంతువులకు వెంట వెంటనే వచ్చుచుండును. పురుషుడైనవాడు యీ విషయములు నెరుగవలయును. అని దుర్యోధనుడు అశ్వత్థామతో చెప్పి కృపాచార్యాదుల ముగ్గురును జూచి యిట్లనెను కృపాచార్యాదులారా నాబంధువులను, మిత్రులను, సహోదరులను, పుత్రులను,సైన్యములను, పైపైనెన్ని ఆపదలు వచ్చినను ఉత్సాహమును విడువక శత్రువులు చెదునట్లుగా యుద్ధముచేసిరి. అట్లుయుద్ధముచేసి ఆ యుద్ధమందు అందరును చచ్చిరి. అట్లు నా నిమిత్తమై అందరును చనిపోగా నేనొక్కడను బ్రతికియుండరాదు. నా భుజబల శౌర్యములకు శత్రువులు సహింపజాలక ధర్మయుద్ధము విడిచి అధర్మముగానాతొడలు విరుగగొట్టిరి. ఇంక నేను పుణ్యగతి పొందుట సంభవించె. అదిగాక మిత్ర

కొంత విషయము చెప్పెదను వినుము. నేను క్రతువులచేత దానక మిత్రులను చూచితిని. ఇందువలన నాకు పరమసంతోషముగా నున్నది.

కృపాచార్యాదులారా! ఆకృష్ణుడు మహానుభావుడైన విష్ణుదేవుడని నేను పలుమార్లు వినుచుంటిని. అయినను మిత్రుల సహాయమును చేసికొని నిర్భయముగా పాండవులతో విరోధముపెట్టుకొంటిని. మీరును మీమీ బలశౌర్యములచేత పోరాడితిరి. దైవము కౄరముగా తిప్పజూచినప్పుడు మీరేమిచేయుదురు! కాని విచారింపకుడు. అని దుర్యోధనుడు కృపాచార్యునితోడను, మిగిలినవారితోడను, చెప్పెను. అని సంజయుడు ధృతరాష్ట్రునితో చెప్పెను ధృతరాష్ట్ర మహారాజా! నేను ద్వైపాయన హ్రదసమీపమున పొదలో దాగియున్న విషయము మొదలుకొని గదాయుద్ధమందు అధర్మముగా భీముడు దుర్యోధనుని పడగొట్టి తల తన్నిన విషయము వరకు గల వృత్తాంతమంతయు అశ్వత్థామ విని పాండవులయందు అసూయ కలవాడై ఘోరమైన దుఃఖముకలిగి పెదవులుకరచి కఠినాతర యుక్తముగా దుర్యోధనుని ఇట్లనెను.

దుర్యోధన మహారాజా! పాండవులు నాతండ్రియగు ద్రోణుని అధర్మముగా చంపిరి. ఇప్పుడు నిన్నును అధర్మముగా పడగొట్టిరి. నాకు యిప్పుడు అధికమైన రోషకోపములు కలవు. ఇప్పుడు నేను వెళ్ళి నా దివ్యాస్త్రశక్తివలన ఒక్కడైనను లేకుండునట్లుగా పాండవులనందరిని చంపక ఊరకుండజాలను. దుర్యోధనమహారాజా! నేను సత్యముగా చెప్పు మాటలను వినుము. నేను వెళ్ళి కృష్ణుడు చూచుచుండగా [illegible] పాంచాలురు, మొదలగు బంధుమిత్ర సహితముగా ఆ పాండవులనందరిని చంపెదను. నన్నిప్పుడు ఆ పాండవులమీదకు పంపుము అని అశ్వత్థామ దుర్యోధనునితో చెప్పెను. ఆ మాటలకు దుర్యోధనుడు పరమసంతోషము కలవాడై కృపాచార్యునితో ఒక కలశముతో నీళ్ళు ముంచుకొని తెమ్మని చెప్పెను. అప్పుడాసమీప ఆశ్రమము నందుగల మునికుమారులు ఆ దుర్యోధనాదులను చూచుటకు అచ్చటకువచ్చి యుండిరి. ఆమునికుమార

లను కృపాచార్యుడు ప్రార్థించి ఒక చెంబును తెప్పించి ఆ చెంబు నిండా నీళ్ళు తెప్పించెను. దుర్యోధనుడు కృపాచార్యునితో ఇట్లు అనెను, కృపాచార్యా! నీవు శీఘ్రముగా నాకు అశ్వత్థామను సేనాపతి యగునట్లు అభిషేకము చేయుము. రాజు పంగా బ్రాహ్మణుడు యుద్ధము చేయుట లోకప్రసిద్ధమైయున్నది కనుక అశ్వత్థామను పాండవులమీదకు పంపవలెను నీవు వెంటనే అశ్వత్థామకు సేనాధిపత్యాభిషేకము చేయుము. అని దుర్యోధనుడు కృపాచార్యునితో చెప్పెను. ఆమాటలకు కృపాచార్యుడు సంతోషమును పొంది దుర్యోధనుని కౌగలించుకొని గొప్ప సింహనాదము చేసెను. అశ్వత్థామ అక్కడనుండి లేచెను. అతని వెంబడి కృపాచార్య కృతవర్మలిద్దరును నడచిరి. ఇట్లు కృపాచార్య కృతవర్మలిద్దరును తన పక్కలయందు నడచివచ్చుచుండగా అశ్వత్థామ భయంకరరూపుడై శీఘ్రముగా వెళ్ళెను. ఇట్లు అశ్వత్థామ కృపాచార్య కృతవర్మలు ముగ్గురును, బంధుమిత్రపుత్ర సేనాసమేతముగా పాండవులందరిని నిశ్శేషముగా చంపుటకు పాండవ శిబిరమువైపు వెళ్ళిరి అని అశ్వత్థామయొక్క మహోత్సాహమును సంజయుడు ధృతరాష్ట్రునికి చెప్పెనని వైశంపాయనుడు జనమేజయ మహారాజుతో చెప్పెను. అట్లు చెప్పగా విని జనమేజయుడు పిమ్మట జరిగిన వృత్తాంతమును చెప్పుమని వైశంపాయన మునిని యడిగెను.

ఇది శ్రీ కాశ్యపస గోత్ర పవిత్ర మంత్రి వంశ పయః
పారావార సంపూర్ణ సుధాకర లక్ష్మణామాత్య
పుత్ర లక్ష్మీనారాయణామాత్య ప్రణీతమైన
తెనుగువచన కావ్యంబగు శ్రీమహా
భారతమందు శల్యపర్వము
ముగిసెను.

Apply for Copies with Re. 1/- for Postage

To

SRI C. V. RAMARAO,
KOVUR NAGAR,
ANANTAPUR

Or

KALLUR KAMALAMMA,
SRIPADA BHAVAN,
Railway Station View,
ANANTAPUR.